

స్వాతి
1986
సెప్టెంబర్
సెప్టెంబర్-86
రూ.5/-
శంలో అత్యధికంగా కొని చదవబడుతున్న తెలుగు మాసపత్రిక
బాంబినో
వెర్మిసెల్లిని
తీపైనా ఖారా అయిన

బాంబినో ఒక అద్భుతమైన వెర్మిసెల్లి. పరిశుభ్రమైన పద్ధతిలో అధునాతన ఇటాలియన్ యంత్రములతో తయారు చేయబడినది. ఎక్కువ ప్రోటీన్లు కలిగి యుండి కొవ్వు పదార్థము లేకుండుటయే బాంబినో విశిష్టత. వండినప్పుడు కాని, తరువాత కాని, ముద్దగా కాక పొడిపొడిగా ఉండుటయే బాంబినో ప్రత్యేకత. నిమిషములలో బాంబినోతో ఎన్నో రకములైన నోరూరించే వంటకాలు, ఫలహారాలు తయారు చేయవచ్చును. ఇంకా బాంబినోతో ఎంతో పొదుపు కూడా. నేడే వాడి చూడండి. మీకే తెలుస్తుంది.



బాంబినో కట్‌లెట్ :
5 కప్పుల బాంబినోను ఉడకబెట్టి అరబెట్టి ఉంచండి. కీమాను కూడా ఉడకబెట్టి ప్రక్కన పెట్టండి. ఆరు లవంగాలు, ఏలక్కాయ, వెల్లిగడ్డ 5 పాయలు, అల్లం ముక్కలు దంచి ముద్ద చేయాలి. కళాయిలో నూనె మరగించి, కీమాను, బాంబినోను మసాల ముద్దను ఈ కళాయిలో వేసి గరిటతో కలపాలి. తరువాత దీనిని దించి గ్రుడ్డు పచ్చసొన, మొక్కజొన్న పిండి కలిపి మూడు కట్‌లెట్‌లు చేయండి. తర్వాత దీనిని తెల్లసొనలో ముంచి రొట్టె ముక్కలు రుద్ది బాగా వేయించండి.



బాంబినో వంటల విధానం తెలిపే పుస్తకం కొరకు వ్రాయండి.
జన జీవన్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్
1వ ఫ్లోర్, బషీర్‌బాగ్ ప్యాలెస్, హైద్రాబాద్.

IS:1485 ISI

బాంబినో

వెర్మిసెల్లిని



తీపైనా ఖారా అయినా బాంబినోతో రుచే రుచి!





సత్తాగల రచనలంటే ?

కుక్కపిల్ల గురించి చెప్పినా—
అగ్గిపుల్లని గురించి రాసినా—
సహజత్వం చెడకుండా విషయాన్ని
అక్షర విన్యాసంతో పాఠకులకు
మనోరంజకంగా అందించటమే
బలమైన రచన లక్షణం!
కొత్త కలాల నుంచైనా—
పాతకలాల నుంచైనా—
అటువంటి మేలిమి రచనలను
ఎంపికచేసి కూర్చిన మణిహారం!

వినాయక చవితి సంచికతో ప్రారంభం

ఉదయం వీక్లీ
సంపూర్ణ వారపత్రిక

gdc/PAP/0186

స్థాపకుడు
వి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్.
లీలావతి రాఘవయ్య

సంపుటి 28 సెప్టెంబర్-86 సంచిక 9

అయ్యో ! ఇదీవరస''

కథలు

సీరియల్స్

ఫీచర్స్

ఈ నెల ప్రత్యేక నవలానుబంధం :

కృష్ణ సంచిక

ఈ నెల ముఖచిత్రం : రజని

జ్యోతి పి. బి. నెం. 1824, హైదరాబాదు-20, ఫోన్-61180





నరరూప రాక్షసులు

ఈ రాక్షసులు మరెవరో కాదు! తెల్లారి లేస్తే మనకు సాక్షాత్కరించే డాక్టర్లు. వీళ్ళు రోగులకు సేవ చేస్తారా? వీళ్ళు ప్రాణ దాతలా? వీళ్ళు దీనజన బాంధవులా?

కాదు వీళ్లు రోగులను పీక్కుతినే రాబందులు.

ఎక్కడోకాదు మన దేశంలోనే పొరుగు రాష్ట్రాల లోనే రాబందులు రక్త విన్యాసాలు జరిపారు. రోగుల రక్తంతో స్నానాలు చేశారు. వికటాట్టహాసాలు చేస్తూ ప్రభుత్వ హాస్పిటల్లోని రోగులను ఈగల్ని చంపినట్లు చంపారు. పోలీసులతో తగాదావస్తే కోపం తీర్చుకునేది దిక్కుమొక్కు లేని పేషెంట్ల మీదా?

రాబందులక్కూడా ఓ నీతి ఉంటుందేమో – చచ్చిన వాడినే తినాలని! బీహారులోని పాట్నా మెడికల్ కాలేజీ హాస్పిటల్లోని డాక్టర్లు పోలీసులతో తగాదాపడి సమ్మెకుదిగి ప్రాణాపాయ అవస్థలో ఉన్న పేషెంట్లను తామే చంపి ఆపరేషన్స్ మధ్యలో ఆపి, రక్తం పోతూ రోగి ఛస్తూంటే సరదాగా నవ్వుతూనే మరో రోగి ఆక్సిజన్ మాస్క్ లాగివేసి ......

ఈ కిరాతకులకు ఏ శిక్ష వేస్తే సమంజసంగా ఉంటుంది? పబ్లిక్ ప్రదేశంలో రాళ్లతో కొట్టి చంపాలా? కాళ్ల చేతులూ తొలగించి జీవితాంతం చిత్రవధ చేయాలా?

సూదులతో తూట్లు పొడిచి ఛంపాలా?

ఇదేం చేసినా తక్కువే

అలాంటి నీచులకు సరయిన శిక్ష ఇంకా మనం కనుక్కోవాల్సి ఉందేమో— —ఎడిటర్

(ది హిందూ జూలై - 20 ఆదివారం దినపత్రికలో వార్త ఆధారంగా.)

ఉత్తరాలు



నవలాను బంధం-వేరుగా వెట్టిగా ఉంటేనే బావుంటుంది. నిజం చెప్పాలంటే ఇప్పటి పద్ధతి బాగుండటమే లేదు. ఈ విషయం మొదటనే చెప్పినా మీరు పట్టించుకొనలేదు. ఈ విషయం మీద ఇప్పటికైనా పాఠకుల అభిప్రాయాలను ఆహ్వానించినందుకు సంతోషం.

ఈతకోట లత
నెల్లూరు

ఆగష్టు నెల జ్యోతి మీద విజయశాంతి ముఖచిత్రం అద్భుతంగా ఉంది. అనుబంధనవల 'కలల కౌగిలి' బాగుంది. భాస్కర్ గారి 'హైజాక్' ఇంటరెస్టింగ్‌గా ఉంది. కంప్యూటర్ టీజింగ్ బాగుంది.

మణుగూరి లక్ష్మీనారాయణ
గుంటూరు

కంఠంనేని రాధా కృష్ణమూర్తిగారి 'కలల కౌగిలి.' జీవితాంతం దాచిపెట్టుకునేదిలా ఉంది.

వి. రామ
గుంటూరు

ఈ నెల జ్యోతిలో చాలా కథలు-జోకులు వేశారు సంతోషం-కానీ పేపర్ నాసిరకంగావుండి వెలితిని కల్గించింది. శిశు కథలలో శాంతమ్మగారి ఖచ్చితం. శిశుమేధం బావున్నాయి నవలానుబంధంగా ఇచ్చేది పుస్తకరూపంలోనే (వేరే కవర్‌లో) కాని ఇప్పుడున్న జ్యోతి సైజులోనే ఇవ్వండి. పోయిన సారి కన్నా, హ్యూమరాలజీ ఈ సారినవ్వు తెప్పించింది.

వాలి హిరణ్మయీ దేవి
హైదరాబాద్

విజయశాంతి ముఖచిత్రం బాగానే వుంది! దాదాపు పది కథలు ఇవ్వడం సంతోషదాయకం! వి. మోహన్ కుమార్ కథ ... చాలా రోజులకి చదివి ఆనందపడ్డాం! జ్యోతి నిజంగా అన్ని మాసపత్రికలకంటే చాలా కొత్తగా ఎప్పుడూ ఓ ప్రత్యేక సంచిక లా వుంటోంది! సీరియల్స్ రెండు మాత్రమే వుండడం నచ్చలేదు! మీ వీలునిబట్టి విడిగానే నవలను ఇవ్వండి! కథల పోటీలు ప్రకటించండి!

రామశంకర్, మ్యాజిక్ రాజా
గోదావరి ఖని

'జ్యోతి' నవలానుబంధం ఇదివరకటిలాగానే విడిగా, జ్యోతి సైజులోనే వుంటే బావుంటుందని నా అభిప్రాయం.

'ఆగస్టు' సంచికలో 64వ పేజీలోని "జోకు" రెండు వారాలక్రితం ఒక వీక్లీలో వచ్చిందే. ఇలాంటివి అవాయిడ్ చేయటం కష్టమే కానీ ముందు జాగ్రత్త తీసుకొంటారని ఆశిస్తాను.

సెప్టెంబర్ సంచికతోపాటు కృష్ణ సంచికను ప్రత్యేకంగా ప్రచురిస్తున్నందుకు కృతజ్ఞతలు.

ఆగస్టు సంచికలో కె. యస్సీ. లత గారి "బొమ్మ-బొరుసా," ఇంద్రగంటి జానకీబాల "స్టాండ్ బై" బావున్నాయి. ఇప్పటికే చాలామంది ఎదురు చూస్తున్నారు "శ్రీ వీరేంద్రనాథ్" గారి సీరియల్ కోసం. మీరు ఇంకా ఏచరా[illegible]కో నట్టుంది.

రఘునా[illegible] వల్లి
[illegible]ంగుటూరి

ఆగ[illegible] జ్యోతిలో కథల సంఖ్య ఎక్కు[illegible]టం అందులో పాఠకులను [illegible]త్తగా ఆకర్షించే మినీ కథల సంఖ్య [illegible]గానే ఉండటం ఆనందించదగ్గ [illegible]షయం. [illegible]కంఠంనేని కలల కౌగిలి [illegible]పర్బ్‌గా ఉంది. కృష్ణ సంచికకోసం [illegible]రు చూస్తున్నాం.

ప్రత్యూష నారాయణ
శేషగిరిరావు
గోదావరిఖని


నవలానుబంధం ఇదివరకులాఉంటేనే బాగుంటుంది. 'అసలుకన్నా కొసరు రుచి' అన్నట్లుగా. సైజు మాత్రం ఇప్పటి జ్యోతి సైజులోనే ఉంచండి. ప్రత్యేక నవలను కొని చదివిన తృప్తినిస్తుంది. హ్యూమరాలజీలో హాస్యం కొంచెం తగ్గినట్లుంది, ఏంచేత ?

శ్రీదేవి భూషణ్
హైదరాబాదు

నవల వేరుగా వేయండి. ఆగస్టు సంచిక హ్యూమరాలజీలో పెళ్ళాలని అమ్ముకోవటం తెలుగు సంస్కృతిలో ఒక భాగమా ? కుండెడు పాలల్లో ఉప్పురాయి మాదిరి శాయిగారికి ఈ ఆలోచన ఎలా వచ్చిందో ?

కె. రామారావ్
హైదరాబాద్

జీవితంలో జరిగే కొన్ని విషయాలు ఎన్‌లార్జ్ చేసి వ్రాయటం సెటైర్. హ్యూమరాలజీ ఓ సెటైర్.
ఎడిటర్.



అది పెరిగే ప్రాయం గదా? నా కర్థమవుతుందిగా, వయసులోని
ఆడపిల్లకు ఎంత యిబ్బందో—తల్లిని గదా మరి.

"మా అమ్మాయి కోసం కేర్‌ఫ్రీ ఎందుకు ఎంచుకున్నానంటే"

నిజానికి ప్రతి తల్లికీ తెలుసు అసలు, వయసొచ్చిన కొత్తల్లో, ఆ తరుణంలో, ఆడపిల్లకు ఎలా వుంటుందీ అన్న సంగతి— బాల్యం నుంచి యవ్వనంలోకి అడుగెట్టే ఆ తరుణంలో పడే తొట్రుపాటు, ఏదోలా అనిపించే ఆ యిబ్బందీను.

తల్లిని గదా, నేనూ ఒకప్పుడు ఆ వయసులో వున్నదాన్నే గదా, తెలుసును నాకందుకే. మరందుకే తెలుసును నాకు నెలలోని ఆ అయిదు రోజులూ పడే యిబ్బందీ, తొట్రుపాటూను.

నేనైతే ఎప్పుడూ ఆ అయిదు రోజులకోసం యింట్లో తయూరు చేసుకున్నదే వాడేదాన్ని. ఎంత ఎబ్బెట్టో చెప్పలేనిక—అదంతా ఉతకడం, ఆరెయ్యడమూను.

అదండీ సంగతి, యిన్నేళ్ళబట్టీ-యింట్లో తయారుచేసిన దాన్నే వాడేదాన్ని, ఎంతో ఎబ్బెట్టుగా వుండేది—అదంతా ఉతకడం, ఆరెయ్యడమూను. ఆ [illegible] మళ్ళీ వర్షాయింకోయ్ అని చుట్టుపక్కల వాళ్ళందరికి తెలిసేలా చెప్పినట్టుండేది. మరి ఎంతెంత అసౌకర్[illegible] వుండటం... పూర్తిగా రక్షణ వుండనే [illegible] కాదిక... ఎప్పుడు ఏ [illegible] [illegible]ని జరుగుతుందోననే భయ[illegible] [illegible]వుండి అదేదో, నేనేం అనదల్చుకున్నానో.

అయితే యిప్పుడు నాకు క్రమేణా [illegible]పోయింది అనుకోండి, యింట్లో చేసింది వాడటం. అయినా మా కాలంలో అంతగా పట్టించుకునేవారు కాదు. ఎందుకంటే, ఆ అయిదు రోజుల్లో మమ్మల్నసలు బయటకు వెళ్ళనిస్తే గదా?

మారేయి రోజులు యిప్పుడు—యీ కాలపు ఆడ పిల్లలు, నెలలో యిబ్బంది పెట్టే ఆ అయిదు రోజుల్లో కూడా చలాకీగా ఉండాలనుకుంటారు.

మారేయి రోజులు యిప్పుడు! వచ్చింది మార్పు, యీ కాలంలో కేర్‌ఫ్రీలాంటి అనువైన, రక్షణనిచ్చేది వుంది గదా.
ఆడపిల్లగా నేను పడ్డ అవస్థ, యిబ్బంది మా అమ్మాయి కూడా పడాలనుకోవడంలో ఏం అర్థం వుంది గనక. అదేగాక మా అమ్మాయి యిప్పుడుండే కాలానికీ మా కాలానికీ బోలెడంత తేడా వుంది. నెలలో ఆ 5 రోజులు కూడా సరదాగా చలాకీగా వుండాలనుకుంటారు యీనాటి ఆడపిల్లలు. మా అమ్మాయి సంగతే చూడండి—మేం ఆ కాలంలో చేసిన దానికన్న ఎంతెంతో చేసి నిలదొక్కుకోవలసి వస్తుంది...చదువేమిటి, యితర కార్యక్రమాలేమిటి, ఒకటి కాదయ్యో. అది కాకుండా, ఏ వయస్సులో ఆ ముద్దుట వుండాలని నా ఉద్దేశ్యం—ఆ కాలంలో మాలాగ యింట్లో కూర్చోవడం కాదు.

అందుకే మరి మా అమ్మాయికోసం ఎంచుకున్నా కేర్‌ఫ్రీ. తను ఏం చేయదల్చుకున్నా నిశ్చింతగా చేస్తూ, ఆ శుభ్రతని పొందుతూ పంచాయిందుకోవాలని. మరి దాని కోసం కేర్‌ఫ్రీ కన్నా మించినదేముందని! కేర్‌ఫ్రీ అన్నది రెడీ-మేడ్ నేప్కిన్, వాడటానికి ఎంతో వీలు, మార్చడానికి వీలు. బట్టల్ని మడతపెట్టి, దూది వత్తి పెట్టి దాపరబందీగా సముదుం వృథా చెయ్యనక్కర్లేదు. తల్లిగా నేను ఆలోచించేది ఏమిటంటే కేర్‌ఫ్రీ ఆరోగ్యరీత్యా మరింత శుభ్రమైనదని.

కేర్‌ఫ్రీ వుంది గనక, యిక మా అమ్మాయి ఉతకడం, ఆరబెట్టడం అనే యిబ్బందిలో పడక్కర్లేదు. ప్రతిసారీ కొత్త శుభ్రమైన, తాజా నేప్కిన్ వాడటమే.

మొదట్లో అయితే యీ రెడీ-మేడ్ నేప్కిన్, అవసరమైన ఆ రక్షణ యివ్వగలుగుతుందా అని సంకోచించా—యిప్పుడు మరి మా అమ్మాయి కొంతకాలంగా వాడుతోంది దీన్ని. నాకు తెలిసిందేమిటంటే, పీల్చుకునే లక్షణం ఉండటానికి, సానిటరీ నేప్కిన్ అనేది అంత పెద్దదిగా, మందంగా ఉండనవసరం లేదనీ—ఒక అమ్మాయిని యిబ్బంది పెట్టే అవాంతరాలనుంచి రక్షణ యివ్వడానికీను. మా అమ్మాయే అంటుంది గదా తనకిది ఎంతెంతో సౌకర్యంగా, భద్రంగా ఉందని...బయటకు వెళ్ళినప్పుడు గూడాను. అందుకే మరింక మా అమ్మాయిని గూర్చి యిక బెంగలేదు.

కేర్‌ఫ్రీ మా అమ్మాయి జీవితాన్ని ఎంతో హాయిగా, తీరుగా చక్కగా వుండేలా చేసిందిక—ఎందుకనంటే అది ఎంతెంతో వీలు గనక.

నిజానికి, కేర్‌ఫ్రీ మా అమ్మాయి జీవితాన్ని హాయిగా, తీరుగా చక్కగా వుండేలా చేసిందిక—ఎందుకనంటే అది ఎంతెంతో వీలు గనక—నాకూ ఎంతో హాయిగా ఉందిక.

మా అమ్మాయికి, మా కాలంలో మాకు లేనిది యివ్వగలిగానని నాకెంతో సంతోషంగా వుంది. కేర్‌ఫ్రీ సౌకర్యం. కేర్‌ఫ్రీ రక్షణ. మరి మనం కూడా, మారే కాలంతోబాటు మారద్దా యిక.



10 నాప్కిన్ల ప్యాక్‌లోనూ, పొదుపైన 20 నాప్కిన్ల, 30 నాప్కిన్లగల ప్యాక్‌లలోనూ దొరుకుతుంది.

కేర్‌ఫ్రీ ఎక్స్‌ట్రా లార్జ్ 10 గల ప్యాక్ కూడా దొరుకుతుంది.

కేర్‌ఫ్రీ శానిటరీ నేప్కిన్లు— పూర్తి సౌకర్యం, పూర్తి రక్షణ, మారుతున్న నేటి కాలంకోసం.

హాస్యమారాజి 44

తెలుగు సంస్కృతి సభలు అలా అర్థంతరంగా ముగిశాక కొద్ది రోజులపాటు మా కాలనీ చాలా ప్రశాంతంగా ఉంది. శాయిరామ్ ఏదోక విధంగా ఏదోక మీటింగ్ ఏర్పాటు చేయాలని శత విధాల ప్రయత్నిస్తున్నాడు గానీ మేమె వ్వరం పడనీయటం లేదు. ఆ రోజు నేను గోపాల్రావ్ నింపాదిగా కూర్చుని కబుర్లు చెప్పుకుంటుంటే శాయిరామ్ హడావుడిగా వస్తూ కనిపించాడు.

నేను భయంతో గోపాల్రావ్ వైపు చూశాను.

"మీటింగ్‌కి ఏదో గట్టి సాకే దొరికి నట్లుంది." అన్నాడు గోపాల్రావ్ అనుమానంగా.

"పదండి గురూ! ఇంకో అరగంటలో మీటింగ్ ఏర్పాటు చేస్తున్నాం-" అన్నాడు శాయిరామ్ ఆనందంగా.

"ఇప్పట్లో మీటింగ్‌లేమీ అవసరం లేదని చెప్పాంగదా!" అన్నాను చిరాకుగా

"మనం పెడుతోన్న మీటింగ్ కాదిది. కాలనీ మెంబర్సే డిమాండ్ చేశారు-వాళ్ళడిగినప్పుడు తప్పదుకదా - అహ్హహ్హ-" అనేసి వడివడిగా కాలనీ వేదిక వేపు వెళ్ళిపోయాడు.

మరి కాసేపట్లో కాలనీలో జనం ఒక్కొక్కరే వేదిక దగ్గరకు రావటం మొదలు పెట్టారు. ఇంక గత్యంతరం లేక నేనూ గోపాల్రావ్‌కూడా చేరుకున్నాం అక్కడికి. అప్పటికే సగం మంది వచ్చేశారు మీటింగ్‌కు. శాయిరామ్ పరవళ్ళు తొక్కుతోన్న ఆనందంతో మైక్ దగ్గర కొచ్చాడు.

"సోదర సోదరీ మణులారా! ఇవాళ నిజంగా శుభదినం! ఎందుకంటే ఈ సమావేశాన్ని మన కాలనీవాళ్ళే కోరి ఏర్పాటు చేసుకున్నారు కనుక-"

తప్పట్లు మ్రోగిపోయినయ్. అవి మోగటం ఆగితే తను మళ్ళీ మాట్లాడవచ్చని శాయిరామ్ ఆశ పడ్డాడుగానీ ఎంతసేపయినా ఆగక పోవటంతో దాని అర్థం తెలుసుకుని వేదిక దిగిపోయాడు.

పార్వతీదేవి ఉత్సాహంగా మైక్ ముందుకొచ్చింది.

తెలుగు సంస్కృతి మహాసభల్లో మా కాలనీ మగాళ్ళు చాలామంది అరబ్ షేక్‌ల ప్రలోభానికి లొంగిపోయి తమ భార్యలను రెండు మూడు లక్షలకు అమ్మివేయ డానికి సిద్ధపడ్డప్పటినుంచీ మా కాలనీ ఆడాళ్ళందరిలో మరింత ఐకమత్యం

'బెగ్గా'రచయితలోచ్!

వచ్చేసింది మగాళ్ళమీద గౌరవం కూడా తగ్గిపోయిందిప్పుడు. కొంతమంది భర్తలను "ఏయ్" అనీ "ఒరేయ్" అని పిలుస్తున్నారన్న విషయం కూడా మా చెవిని పడింది. అయితే ఆ దురదృష్ట వంతుడెవరో ఎవరూ చెప్పటం లేదు. పార్వతీదేవి చిరునవ్వుతో మాట్లాడ సాగింది.

"సోదర సోదరీమణులారా! మన తెలుగులో వచ్చే కొన్ని వార పత్రికలు చూస్తోంటే-వాటికంటె బూతు పత్రికలు నయమనిపిస్తూంది. ఈ పరిస్థితిలో చక్కని కుటుంబ వార పత్రిక ఒకటి మనమే ప్రచురించటం ప్రారంభించాలని చాలామంది కాలనీ సభ్యులు కోరారు. మన కల్చరల్ అసోసియేషన్‌కి డబ్బుకూడా చాలా పెద్ద మొత్తమే ఉండటంవల్ల. అదేమంత కష్టమయిన విషయం కాదని నా అభిప్రాయం. అదీగాక మన కాలనీలో రచయితలూ, రచయిత్రులూ చాలామంది ఉన్నారు. మొన్న డిటెక్టివ్ రచయిత్రి రాజేశ్వరీదేవి ఇన్వెస్టిగేషన్ ప్రకారం మన కాలనీలో ప్రతి ఆరు ఇళ్ళకూ ఓ రచయితగానీ రచయిత్రిగానీ ఉన్నట్లు తేలింది. రచయిత(త్రి)లు ఇంత క్రిక్కిరిసి పోయి వున్న కాలనీ మన ఆంధ్ర ప్రదేశ్‌లో కేవలం మన నిర్భయ నగర్ కాలనీయేనని నేను సగర్వంగా మనవి చేస్తున్నాను. మరి ఇంతమంది కున్న టాలెంట్స్‌ని మనం వృధా చేస్తామా?" ఆవేశంగా అడిగింది పార్వతీదేవి.

"వీల్లేదు - వీల్లేదు" అని అరచాడు వెనుకనుంచీ చంద్రకాంత్ భట్టోపాధ్యాయ్.

"మనమేవారపత్రిక ప్రారంభించాలీ!" అని అరచాడు కాలనీ కవి విప్లవ జ్యోతి.

"రంగారెడ్డి చిరాగ్గా లేచి మైక్‌దగ్గర కెళ్ళాడు.

"ఇదిగో - చూడిండిబాబూ! వార పత్రిక నడపటమంటే మాటలేంకాదు. చాలా ఎక్స్‌పీరియన్స్ ఉండాలి-" అన్నాడు నచ్చచెప్పటానికి ప్రయత్నిస్తూ

"వారపత్రిక నడపటానికి కావలసింది ఎక్స్‌పీరియన్స్ కాదోయ్—సెక్స్‌పీరియన్స్ సెక్స్‌పీరియన్స్" అంటూ

యర్రంశెట్టిశాయి

వెనుకనుంచి అరిచాడో విద్యార్థి.

అంతా నవ్వులూ తప్పట్లూ మోగినయ్ అయినా రంగారెడ్డి బెదరలేదు.

"మా ఫ్రెండొకతను వార పత్రిక పెట్టి ఒక బ్యాంక్‌నీ. వాళ్ళ మామగారి రెండెకరాల పొలాన్నీ ముంచాడు-మీకూ తెలుసుకదా ఆ విషయం?"

పార్వతీదేవి తక్కున అడ్డుపడింది.

"ఆ పత్రిక నిండా సామాజిక స్పృహ ఉన్న రచనలే కావాలని నింపేస్తే మునగకుండా ఎలా వుంటుంది?" అడిగింది పార్వతీదేవి." మన పాఠకులకు కావలసింది రొమాన్స్-సస్పెన్స్-థ్రిల్-బ్లాక్ మాజిక్ ఇలాంటివన్నీ వేయాలిగానీ లక్ష్మణరావ్ పెద్దకూతురికి ఫీజు కట్టలేకపోవటంవల్ల స్కూలునుంచి ఆమెను బయటకు పంపించారు-వాళ్ళ చెల్లెల్ని కట్నం కానుకలు ఇంకా తెమ్మని భర్తగాడు పుట్టింటికి తోలేశాడు — ఇవా ప్రచురించేది?"

అందరూ ఘొల్లున నవ్వారు.

ఇదే అదననుకుని రాజేశ్వరి రంగారెడ్డిని వెనక్కు తోసి మైక్ ముందు కొచ్చింది.

"నాకు తెలుసు - మన పాఠకులకు సస్పెన్స్ థ్రిల్లర్స్ అంటే ప్రాణమని! అందుకే నేనవే రాస్తూంటానెప్పుడూ. మొన్న రాసిన కథలోకూడా అంతే! వనజకు అర్ధరాత్రి హఠాత్తుగా మెలకువ వస్తుంది. అంతా చీకటి-పక్కగదిలో అడుగుల చప్పుడు-భయంతో లేచి వెళ్ళి లైట్ స్విచ్ వేస్తుంది. కరెంటు లేదు-దూరంగా గడపలో నల్లని ముసుగు-కెవ్వున కేకవేసిందామె - స్లాష్, స్లాష్ స్లాష్! కత్తులు దూసుకొచ్చినయ్-"

"ఇంక చాల్లే ఆపు" ఓ స్టూడెంట్ అరచాడు.

అందరూ ఘొల్లుమన్నారు.

"కనుక కాలనీ మెంబర్ల కోరిక ప్రకారం వెంటనే వారపత్రిక ప్రారంభించే ఏర్పాట్లన్నీ మన కమిటీ ఆఫీస్ బేరర్స్ చూస్తారు. వాళ్ళకు కాలనీలో ప్రతి ఒక్కరూ సహాయం చేస్తారని నేను హామీ ఇస్తున్నాను-"

నేనూ రంగారెడ్డీ, గోపాల్రావ్, శాయిరామ్ ముఖముఖాలు చూచుకున్నాం. అంతకంటె చేయగలిగింది కూడా ఏమీ లేదుకదా!

ఆ రోజే మా కాలనీ వారపత్రికకు "తెలుగు దీపం" అన్న పేరు నిర్ణయం అయిపోయింది. ఆ తరువాత కార్యక్రమాలు చాలా వేగంగా జరిగిపోయింది. ఢిల్లీనుంచీ పేరు డిక్లరేషన్ ఓ.కే. అవటం మా కాలనీ లైబ్రరీ రూమ్ పక్క గదిలోనే 'తెలుగు దీపం' పత్రికాఫీసు ప్రారంభించటం-

ఆరోజు మళ్ళీ మా కమిటీ సమావేశం జరిగింది.


"మన పత్రికకు ఎడిటర్‌గా ఎవరుంటారు?" అడిగింది పార్వతీదేవి.

"నేను" అన్నారు జనార్థన్ యాదగిరిలు ఒకేసారి.

అందరూ ఆశ్చర్యపోయారు.

"మీరెలా చేస్తారు? మీకేం క్వాలిఫికేషన్ ఉందని?" అడిగాడు గోపాల్రావ్

"ఎడిటరవటానికి క్వాలిఫికేషనేముంటుంది? మన తెలుగులో అలాంటిదేమీ అవసరం లేదు. ఎవరయినా అవ్వొచ్చు! మా సినిమా ఫీల్డులో సంగతి చెప్తే ఆశ్చర్యపోతారు! ఆడపిల్లలను అడిగిన వారందరికీ సప్లయ్ చేసేవాడొకడు



సినిమా పత్రిక పెట్టి ఎడిటరయి పోయాడు-"

మేమెవ్వరం మాట్లాడలేదు. అంత వరకూ మాకూ తెలీలేదు-ఎడిటరవటానికి అర్హతలేమీ అవసరం లేదని. "ఆ మాట నిజమేననుకుంటాను! నాలుగు సెక్స్ కథలు రెండు సస్పెన్స్ నవలలు, రెండు చేత బడి కమ్ సైన్స్ నవలలు వేయటానికి పెద్ద అర్హతల అవసరం ఏముంది?" అన్నాడు రంగారెడ్డి.

అతని మాటలతో అందరం మళ్ళీ ఆశ్చర్య పోయాము, "నీకు వారపత్రికల గురించి ఈ పూర్తి విషయాలన్నీ ఎలా తెలిసినయ్?" అడిగాను రంగారెడ్డిని

"చెప్పానుకదా! మా ఫ్రెండ్ అవన్నీ చేయకుండా దెబ్బతిన్నాడని-"

"అయితే మీరే ఎడిటర్‌గా ఉండండి!" అంది పార్వతీదేవి. రంగారెడ్డి మొఖమాట పడ్డట్టు నటించాడు. ఎడిటరవాలని అతని కెప్పటినుంచో కోరికగా ఉన్న విషయం మా కందరకూ తెలుసు.

"నా సంగతేమిటి మరి?" కోపంగా అన్నాడు యాదగిరి.

"నువ్వో అసోసియేట్ ఎడిటర్‌గా ఉందూగాన్లే-" అన్నాడు రంగారెడ్డి అతనికి సర్దిచెప్తూ.

ఆరోజే మా వార పత్రికను ప్రింట్ చేయగల ప్రెస్‌తో కాంట్రాక్ట్ సంతకం చేశాము. ఇద్దరు ప్రముఖ రచయితలతో సీరియల్స్ రాయించాలి కాబట్టి ప్రముఖ రచయితలెవరో కాలనీ అంతా అభిప్రాయ సేకరణ చేశాం - (మిగతా రెండు సీరియల్స్‌లో ఒకటి చంద్రకాంత్ ఛటోపాధ్యాయ్, రెండోది డిటెక్టివ్ రచయిత్రి రాజేశ్వరీ రాయాలన్న నిర్ణయం జరిగిపోయింది-వాళ్ళ బలవంతం వల్ల)

ఓ మంచి రోజు చూసుకుని అందరం

నెంబర్ వన్ అని పేరున్న రచయిత దగ్గరకెళ్ళాం. అరగంటసేపు రోడ్డుమీద నిలబడ్డాక అతను మేడమీద బాల్కనీలో కొచ్చి నిలబడ్డాడు.

"నమస్కారం సార్" అన్నాడు రంగారెడ్డి.

"నమస్కారం! ఎవరుమీరు ?"

"తెలుగు దీపం" వారపత్రిక ఎడిటర్నండీ !"

"సర్క్యులేషన్ ఎంత?"

"ఇంకా స్టార్ట్ కాలేదు కదండీ-'

"కొత్తపత్రికా ?" చిరాగ్గా అన్నాడతను.

"అవునండీ ; సరికొత్తది ! అన్నాడు శాయీరామ్.

"అయితే కుదరదు - వెళ్ళిపోండి !"

"అదేంటండీ ?"

"మొన్న ఓ కొత్త పత్రికవాళ్ళు నాలుగు వారాలు సీరియల్ వేసి పత్రిక మూసేశారు. సీరియలూ ఆగిపోయింది, డబ్బులూ ఎగ్గొట్టేశారు - రాస్కెల్స్ - పొండి-పొండి !"

మా అందరికీ కోపం ముంచుకొచ్చింది గానీ ఏమీ అనడానికి ధైర్యం లేక ఊరుకుండి పోయాం.

హఠాత్తుగా పార్వతీదేవి మాకు దగ్గరగా వచ్చి నిలబడింది.

"వీడెవడోగానీ నెంబర్ వన్ రచయిత కాదండీ ! నెంబర్ వన్ రచయిత ఎలా వుంటాడో నేను ఫొటోలో చూశాను కదా-ఇలా ఉండడు-"

"అవునవును" ఇతను ఆ రచయిత కాదు" అన్నాడు యాదగిరికూడా.

"నువ్వెవరివయ్యా అసలు ?" గట్టిగా అడిగాడు రంగారెడ్డి.

దాంతో అతను జవాబివ్వకుండా లోపలికెళ్ళిపోయాడు, వెంటనే అసలు రచయిత వచ్చి నిలబడ్డాడు.

సంగతి తెలుసుకుని "లోపలకు రండి" అన్నాడు.

అందరం లోపలికెళ్ళాం.

"వాడు మా నౌఖరులెండి! అందరితో ఇలాగే అతిగా వాగుతూంటాడు - మీరేం అనుకోకండి !" అన్నాడతను.

"ఏం ఫరవా లేదనుకోండి; కానీ ఇలాంటి వాడిని మీ నౌఖరుగా పట్టుకుంటే మీకు ముందు ముందు చాలా ప్రాబ్లెమ్స్ వస్తాయేమో-డిస్‌మిస్ చేసేయకూడదూ!" అడిగాడు గోపాల్రావ్.

"ఊహు ! కుదరదండీ ! తోటి రచయితను చూస్తూ చూస్తూ ఎలా డిస్‌మిస్ చేస్తానండీ !"

అందరం అదిరిపడ్డాం.

"తోటి రచయితా ?"

"అంటే ఇప్పుడు కాదులెండి ! ఒకప్పుడు !- అతనప్పట్లో నెంబర్ వన్ రచయిత ! నేను నెంబర్‌వన్ అవగానే అతని డిమాండ్ పడిపోయింది. ఆ కోపంతో నా దగ్గరే నౌఖరుగా చేరి నా రచనా పద్ధతులన్నీ తెలుసుకోడానికి ట్రై చేస్తున్నాడు. నన్ను అన్ పాప్యులర్ చేయాలని అతని ప్లానట ! ఈ విషయాలన్నీ నాకీ మధ్యనే తెలిశాయనుకోండి ; సరే పాపం వంట బాగా చేస్తున్నాడు కదాని నేనూ పట్టించుకోలేదు-" ఇంతకూ మీకేం కావాలిప్పుడు ?"

"సీరియల్ నవల కావాలండీ !" అంది పార్వతీదేవి.

"ఏం సీరియల్ కావాలి ?"

"మీ ఇష్టమండీ ! మంచిది కావాలి !



జనానికి పిచ్చెక్కి పోవాలి !"

అతను ఓ క్షణం ఆలోచించాడు.

"పిచ్చెక్కే సబ్జెక్ట్ ఇప్పటికే ఓ పత్రికలో రాస్తున్నాను. చదవగానే కాసేపు 'కోమా' లోకెళ్ళే సీరియల్ ఒక మాస పత్రికలో రాస్తున్నాను. చదువుతూనే భయంతో మూర్ఛబోయే సీరియల్ ఇంకో వార పత్రికలో రాస్తున్నాను. కనుక ఈ మూడూ దొరకవ్! పోనీ కొత్త ఎక్స్పెరిమెంట్ చేద్దాం! చదివేవాళ్ళందరూ హిప్నటైజ్ అయ్యే సీరియల్ ఇస్తాను-ఈ మధ్యే దీన్ని మా పక్కింటి పాఠకులమీద ప్రయోగించి చూశాను! పాపం ఇంకా చదివిందే చదువుతున్నారు ఆరు వారాల నుంచీ! ఎవ్వరూ ట్రాన్స్‌లోనుంచి బయటకు రావటంలేదు. చాలా సక్సెస్‌ఫుల్ అయినట్లే లెఖ్ఖ!- ఇంతకూ మీకేసబ్జెక్ట్ కావాలి ?"

"మీరేదిచెప్తే అదే-"

పచ్చాలాకు చిరాకేసుకొచ్చింది.

"మాఇష్టం ఎక్కడేడ్చిందండీ ఇప్పుడు! ఫలానాది రాయ్ అని మీ ఎడిటర్లే మాకు చెప్తున్నారు. మేము అదే రాస్తున్నాం-త్వరగా సెలక్ట్ చేసుకోండి: ఫామిలీ నవల, ప్రేమ కథున్న నవల, సస్పెన్స్ నవల-ట్రాజెడీ నవల-దెయ్యాల నవలా- సెక్స్ నవలా - ఏదయినా సరే మీ ఇష్టం!"

అందరం పక్కకెళ్ళి ఆలోచించుకున్నాం మాలో మేము.

"సస్పెన్స్ నవల రాయండీ," అంది రాజేశ్వరి ఉత్సాహంగా.

"దెయ్యాల నవల రాయమనండి! ఈ మధ్య జనం అవే తెగ చదువుతున్నారు" అంది పార్వతీదేవి.

"దానికంటే సెక్స్ నవల మంచిగుంటది" అన్నాడు యాదగిరి కళ్ళు మిటకరిస్తూ. పార్వతీదేవి అతనివేపు చురచురా చూసింది.

"పోనీ కలిపి లాగించండి గురూజీ"

అన్నాడు రంగారెడ్డి.

రచయిత ఓ క్షణం ఆలోచించాడు.

"సరే - ప్రతివారం ఏరోజు ఇవ్వాలి సీరియల్ మీకు ?

మళ్ళీ అందరం మొఖాలు చూసు కున్నాం" అంటే నవలంతా ఒకేసారి ఇవ్వరా ?

"ఒకేసారి ఇవ్వాలంటే మీరు మరో పదేన్ను ఆగాక రావాలి-"

"సరేలెండి - మీ ఇష్టం - వారం వారమే ఇవ్వండి - మా పత్రిక ప్రతి మంగళవారం రిలీజవుతుంది కనుక మీరు ప్రతి శనివారం ఇస్తే సరిపోతుందండీ-"

"ఆల్‌రైట్ ఎడ్వాన్స్ కట్టండి-మన రేట్లు తెలుసుగా ?"

"తెలుసండీ" అంటూ చెక్ ఇచ్చాడు రంగారెడ్డి.

"ఆల్‌రైట్ రేపు ఉదయం తొమ్మిది గంటలకు మీ కాలనీ వాళ్ళందరినీ మీ పత్రికాఫీస్ ముందు ధర్నా చేయించి వాళ్ళ ఓ పాతిక ఫొటోలు లాగించండి!"

మా కెవ్వరికీ అతని మాటలు అర్థం కాలేదు.

"మా కాలనీ వాళ్ళతో మా పత్రికా ఫీస్ ముందు ధర్నా చేయించాలా ?"

రచయిత మొఖంలో విసుగు కనిపించింది.

"అవునండీ ! ఆ మాత్రం తెలీపోతే ఎలా ? ఇదంతా మామూలు ప్రొసీజరే ధర్నా చేయించి ఆ ఫొటోల్ని మీ పత్రికలోనూ మిగతా పత్రికల్లోనూ ప్రకటనలుగా వేయించి పబ్లిసిటీకి ఉపయోగించాలి! ఆ ఫొటో కింద ఇలా రాయాలి "నెంబర్ వన్ రచయితతోనే సీరియల్ రాయించాలని * పాఠక సమూహం "తెలుగు దీపం" వార పత్రిక ఆఫీస్‌ముందు ధర్నా జరుపుతున్నప్పటి దృశ్యం -" అర్థమయిందా ?"

"అయిందండీ !"

"అయితే వచ్చే శనివారం మధ్యాహ్నం రెండుగంటలకు మీ సబ్ ఎడిటర్ని మా ఇంటికి పంపించండి. సీరియల్ మొదటివారం మేటర్ ఇచ్చేస్తాను"

"థాంక్యూసర్-"

అందరం బయటికొస్తూంటే గేటు దగ్గర అతని నౌఖరు మా కోసం ఎదురు చూస్తూ కనిపించాడు.

"అంతకంటె అద్భుతమయిన సబ్జెక్టు నా దగ్గరుంది. రేటుకూడా తక్కువ ! కావాలా ?" అడిగాడతను.

"ప్రస్తుతానికి వద్దులే" అన్నాడు రంగారెడ్డి.

అతనికి వళ్ళు మండిపోయింది "ధూ- నీయవ్వ - ప్రతోడికీ నెంబర్ వన్ రచయితే కావాలి ; ఆడి బాబులాగా నేను రాస్తానన్నా అఖ్ఖర్లేదు-"

మేము మాట్లాడకుండా బయటికొచ్చేశాము.

"చూస్తూండండి! ఈ సీరియల్ ఫ్లాప్ అయిపోతుంది - మొన్న కొత్తగా పెట్టిన వార పత్రిక ఎందుకు మూసేశారనుకున్నారు ? ఈ రచయిత సీరియల్ ఫ్లాప్ అవటంవల్లే -"

మాకు భయం వేసిందిగానీ పైకి ఏమీ మాట్లాడకుండా ఆటోల్లో నెంబర్ - టూ రచయిత ఇంటికి చేరుకున్నాం. ఇల్లు దొరికిందిగానీ ఇంటిముందు తగిలించి ఉన్న బోర్డ్‌మీద నెంబర్‌వన్-ఎ రచయిత

అని రాసివుంది.

"ఇదేమిటి? అందరూ - టూ అని మనసు చెప్తుంటే ఇక్కడ పోట్లాడుతుంది?" అనడిగాడు సాయిరామ్ ఆశ్చర్యంగా.

యాదగిరి డోర్ బెల్ నొక్కాడు.

రచయితే వచ్చి తలుపు కొంచెంగా తెరచి ఆ సందులోనుంచి మా వేపు చూశాడు.

"ఎవరు?"

"తెలుగు దీపం" అనే కొత్త వార పత్రిక తాలూకా ఎడిటోరియల్ బోర్డ్ మెంబర్స్ మండీ- మీ సీరియల్ కోసమని"

"ఇంకెవరి సీరియల్స్ వేస్తున్నారు?"

"నెంబర్ వన్ రచయితదొకటి - మీదొకటి - మిగతా రెండూ మా కాలనీ రచయితలవే-"

"నెంబర్ వన్ రచయితెవరింకా! నెంబర్ వన్ - నెంబర్ వన్ -ఎ - అన్నీ నేనే ఇప్పుడు!"

అందరం ఆశ్చర్యపోయాము.

"మీరా?"

"అవును-నిన్న రాత్రి 'ఆంధ్రకోతి' వారపత్రికవాళ్ళు నిర్వహించిన బాలెట్లో పాఠకులంతా నన్నే నెంబర్ వన్గా, 'వన్-ఎ' గా కూడా ఎన్నుకున్నారు-మీకు తెలీదా ఈ సంగతి?"

అందరం మొహాలు చూసుకున్నాం.

"'ఆంధ్రకోతి' అనే వారపత్రిక పేరు మేమింతవరకూ వినలేదండీ!" అన్నాడు యాదగిరి.

"ఏమిటి? ఆంధ్రకోతి పేరే వినలేదా? ఫీవర్ హాస్పిటల్ సందులోనుంచీ రెండేళ్ళ నుంచీ వస్తోంది. ఈమాత్రం తెలీనివాళ్ళు ఇంక పత్రికేం నడుపుతారు? వెళ్ళండి!"

తలుపు మూసివేస్తూ అన్నాడతను.

మళ్ళీ బెల్ మీట నొక్కాడు రంగారెడ్డి.

మళ్ళీ సగం తెరుచుకుంది తలుపు.

"సారీసర్! మా జనార్థన్ ఆ పత్రిక ఉందని తెలుసట-వర్థమాన మహానటులు శీర్షికలో జనార్థన్ ఫొటోలు ఆరుసార్లు పబ్లిష్ చేశారట వాళ్ళు!

"జనార్థన్ని నేనే సార్! ఫిలిమ్ ఆర్టిస్ట్ని-" అంటూ ముందుకొచ్చి రచయితతో చేయి కలిపాడు జనార్థన్.

"నేను సీరియల్ ఇవ్వాలంటే కొన్ని కండిషన్స్ ఉన్నాయ్-" అన్నాడు రచయిత తలుపు ఇంకొంచెం తెరచి.

"చెప్పండి! ఏమిటవి?"

"నేను నిన్ననే నెంబర్ వన్-అండ్-'వన్-ఎ' రచయితగా ఎన్నికయినట్టు ప్రకటించాలి-"

"అలాగేనండీ!"

"ఆ బాలెట్లో మిగతా రచయితలందరికీ డిపాజిట్లు కూడా దక్కలేదని రాయాలి-"

"అలాగే!"

"ఇంగ్లీషు నవలలు కాపీ కొట్టని ఏకైక రచయిత అని-నా పేరు పక్కన రాయాలి!"


"అలాగేనండీ-"

"మిగతావాళ్ళంతా తెగ కాపీలు కొడుతున్నారనికూడా రాయాలి!"

"అలా రాస్తే ప్రాబ్లెమ్స్ వస్తాయేమోనండీ - ఇంకెవ్వరూ మాకు సీరియల్స్ ఇవ్వరు.

రచయిత ఓ క్షణం ఆలోచించాడు.

"సరే-అవి రాయనక్కర్లేదులెండి-కాపీ కొట్టని ఏకైక రచయిత అని నా పేరు



దగ్గర రాస్తే అర్థం అదేకదా ఓ. కే. !"

"అవునండీ !"

"ఆల్‌రైట్ ! "ఏ సబ్జెక్టుమీద కావాలి సీరియల్ ?"

"మాంఛికొత్త గ్రిప్పింగ్ సబ్జెక్టండీ!"

"ఏమిటది ? ఒరిజనల్ తెచ్చారా ?"

అందరం తెల్లబోయాం.

"ఒరిజినల్ ఏమిటండీ ?"

రచయితకు చిరాకేసుకొచ్చింది.

"అందుకే కొత్త పత్రిక వాళ్ళంటే మాకు తగని చిరాకయ్యా ! అన్నీ మేమే స్పూన్ ఫీడింగ్ చేయాలి ! ఎవరికయినా సీరియల్ కావాలంటే ఎడిటర్లే ఇంగ్లీషు నవలలు మాకు తెచ్చివ్వాలి ! దానినిబట్టి మేము రాసి ఇస్తాం ! అలాగయితే తరువాత మనకి గొడవుండదు. మీరు మాకు మంచి సీరియల్ ఇవ్వలేదు - అవతలి పత్రికిచ్చిన సీరియల్ బాగుంది అని కొట్లాడుకోవల్సిన పని లేదు-"

మాకేంచేయడానికి తోచలేదు.

అందరం గోపాలరావ్ వేపు చూశాము. మా కాలనీలో అతనొక్కడే ఇంగ్లీష్ నవలలు చదువు తుంటాడు. "సరే-అయితే "ఐరన్ కర్టెన్" అదా కొత్తగా వచ్చింది. అది రాయండి-బాలా బావుంది- రేపు తెచ్చిస్తానాపుస్తకం" అన్నాడు గోపాలరావ్.

"అది ఎప్పుడోరాసేశానయ్యా! ఇంకా లేటెస్ట్ దేమయినా ఉందేమో చెప్పండి! నిన్న మొన్న రిలీజయిన పుస్తకం ఏదయినా-" ఓరాగ్గా అన్నాడు రచయిత.

గోపాలరావ్ మళ్ళీ ఆలోచించాడు

"సరే - నిన్నే వచ్చిందో పుస్తకం "ప్లాస్టిక్ బబుల్స్" అనీ చాలా గొప్ప నవల ! సగమే చదివానసుకోండి ! రేపు మీకు తెచ్చిచ్చేస్తాను-"

"సరే - ఎడ్వాన్స్ ఇవ్వండి -"

అడ్వాన్స్ ఇచ్చాడు రంగారెడ్డి.


"ఎప్పుడివ్వాలి మీకు సీరియల్ ?"

"శనివారానికల్లా ఇవ్వాలండీ!"

"సరే-" తలుపులు ఠపీమని మూసేసుకున్నాడతను.

అందరం ఉత్సాహంగా మరో రచయిత ఇంటికి చేరుకున్నాం.

మమ్మల్ని చూస్తూనే "మీరు 'వెలుగు దీపం' పత్రిక వాళ్ళు కదూ ?"



మేము ఆశ్చర్యపోయాం "అవునండీ! మీకెలా తెలుసు?"

"పత్రికాలోకంలో ఎక్కడేం జరుగుతుందీ మనకు వెంటనే తెల్సిపోతోంది సార్ నెంబర్ వన్ రచయిత దగ్గరకూ, వన్-ఎ రచయిత దగ్గరకూ వెళ్ళారనీ- ఆతర్వాత 'నెంబర్ టూ' రచయితనయిన నాదగ్గరకొస్తారని కూడా తెలుసు—"

రంగారెడ్డి తన జేబులోనుంచి లిస్ట్ తీసి చూశాడు.

"మీరు నెంబర్ ఫోర్ రచయిత అని ఉంది కదండీ మాలిస్ట్‌లో?"

అతను నవ్వాడు. గంటక్రితమే "తెలుగు నేల" వార పత్రిక వాళ్ళు నిర్వహించిన బాలెట్ రిజల్ట్స్ వచ్చాయ్. అందులో నన్ను నెంబర్ టూ, గా ఎన్నుకున్నారు పాఠకులు—"

"తెలుగు నేల అనే వారపత్రిక పేరే విన్లేదే?" ఆలోచిస్తూ అన్నాడు జనార్థన్.

యాదగిరికి ఛటుక్కున గుర్తుకొచ్చింది. "అదే అన్నా-మన ఫీలిమ్ రిలీజయిన కొత్తలోమనగ్గర యాభయ్ రూపాయల్దీసుకుని మన స్టిల్ ఫోటోలు ముఖచిత్రంగా వేసిన్రు చూసు-అ పత్రికయుంటది!"

"అ! అవునవును" అన్నాడు జనార్ధన్

"అలాగే సార్-మీ పేరు పక్కనే నెంబర్-టూ రచయిత అని వేస్తాం!" అన్నాడు రంగారెడ్డి.

"అంతే కాదు-త్వరలో నెంబర్-వన్ అవబోతున్న రచయిత అని కూడా వేయాలి—"

"వేస్తాం వేస్తాం-"

"కాని అలా మరి రచయితను హారీగా చేసి పొగిడేస్తే - మా పత్రిక - విటులకు అమ్మాయిలను సప్లయ్ చేసే బ్రోకర్ పత్రికలాగుంటుందేమో సార్-" అనుమానంగా అన్నాడు రంగారెడ్డి.

"అయితే వెళ్ళండి! మీకు సీరియల్ లేదు - వెళ్ళండి వెళ్ళండి-" యాదగిరి లేచి నిలబడ్డాడు.

"చల్ చల్ఖామ్- ఈయన సీరియల్ లేకపోతే ఏమాయె - ఛల్-" అన్నాడు కోపంగా. అందరూ బయటకు వచ్చేశాము.

మరో రచయిత ఇంటికి చేరుకునేసరికి మధ్యాహ్నం పన్నెండయి పోయింది.

"ఆయన లేరు - వెరైటీ బార్‌లో ఉంటారు ఈ టైమ్‌లో వెళ్ళండి!" అంది అతని భార్య.

అందరం వెరయిటీ బార్ కెళ్ళాం. రచయిత అతని తాలూకా మిత్ర బృందం మందు కొడుతున్నారు.

సంగతంతా చెప్పి "మీ సీరియల్ కావాల్సార్" అన్నాడు రంగారెడ్డి.

"ఆల్‌రైట్ - వచ్చే వారం నుంచీ ఇస్తాను - అన్నట్లు ఇదిగో మా పిన్ని కూతురు రాసింది ఈ కథ - ఇది ఫస్ట్ సంచికలో వేసేయండి. ఒండర్‌ఫుల్ స్టోరీ - హీరో హీరోయిన్లూ ఒకరి నొకరు ద్వేషించుకుని ఒకరి కొకరు విష ప్రయోగం చేశాక తెలుసుకుంటారు-వారిది ద్వేషం కాదనీ - అంతరాంతరాల్లో చిగిరిస్తున్న ప్రేమ అనీ - ఫ్రాయిడ్ సైకాలజీ బేస్ చేసుకుని రాశానని చెప్పింది - ఫ్రాయిడ్ తెలుసుగా మీకు - వెస్ట్ జర్మనీ రైటర్ - చాలా పవర్‌ఫుల్ సైకాలజీ నవలలు రాశాడట!" అంటూ తన బాగ్‌లో నుంచి కథ తీసిచ్చాడు.

"అలాగేనండీ-"

అక్కడినుంచి నెంబర్ వన్ ఆర్టిస్ట్ దగ్గరకు చేరుకున్నాం. ఎప్పటికే అక్కడ ఇద్దరు వ్యక్తులు కూర్చుని ఉన్నారు.

"సీరియల్ చదవకుండా బొమ్మ వేయమంటే ఎలాసార్ ! ఎలా ? ఎలా ? మీరే చెప్పండి! ఎలా?" ఒకతను నవ్వాడు

ఈ ఒక్కసారికి ఏదోకటి వేసిచ్చే యండి. రచయితగారు ఇంకా ఈ వారం మేటర్ రాయలేదు ! హీరోయిన్ ఏడు స్తూంటే హీరో బుజ్జగిస్తూంటాడు- ఆ సీన్ వేయండి చాలు !"

"ఆ సీను సీరియల్లో ఉందా ?"

"తెలీదండీ ! లేపోయినా ఫర్లేదుసార్! పాఠకులేవేం పట్టించుకోరు-బొమ్మ ఉందా లేదా - అంతే అదే కావాలి !"

"సరే వేస్తాన్లే-సాయంత్రం ఆయిదూ యాభయ్ మూడుకి రండి ! యాభయ్ రెండుకొచ్చినా నేనుండను, యాభయ్ నాలుకొచ్చినా నేనుండను-"

"అలాగేసార్-"

వాళ్ళు వెళ్ళిపోయారు.

ఆర్టిస్ట్ మావేపు చూశాడు కళ్ళజోడు లోనుంచి

మమ్మల్ని మేము పరిచయం చేసు కున్నాం.

"మీరా ! మీరు తెలీకపోవటమేమిటి ? మీ నిర్భయ్ నగర్ కాలనీ గురించి ఎప్పుడూ చదువుతూనే ఉంటాను. 'ఈ క్షణం' పేపర్లో! మీ కాలనీ కమిటీ మెంబ ర్లందరి పేర్లుకూడా చెప్పేయగలను చెప్ప మంటారా ? మీరు శాయీరామ్ ! కదూ?"

"వద్దులెండి-అంతా ఇక్కడే ఉన్నాం కదా !" మొఖవాటంగా అన్నాడు శాయీ రామ్ లోలోపల పొంగిపోతూ

"వారపత్రిక పెడుతున్నారా ! చాలా బాగుంటుందండీ ! మంచి అయిడియా ! కొంచెం చీప్‌గా, అసహ్యంగా ప్రింట్ చేయండి! సర్క్యులేషన్ త్వరగా పికప్ అవుతుంది. గెటప్ ఎంత దరిద్రంగా ఉంటే అంత మంచిది!"

"అలాగేసార్ - సీరియల్స్ రెండింటి కయినా మీరే బొమ్మలు వేయాలి.


"ఓ తప్పకుండా !"

ఆరోజు కార్యక్రమం ముగిసి పో యింది. అందరం ఇంటికి చేరుకున్నాం. నాలుగు వారాలకు సరిపడా న్యూస్‌ప్రింట్ కొనుక్కొచ్చి కాలనీ లో అందరిళ్ళలో తలోకొంత స్టాక్ చేశాము.

మొదటి సంచికలో ఏమేం శీర్షికలు పెట్టాలా అనే విషయం నిర్ణయించటానికి మళ్ళీ కాలనీలో పెద్ద సమావేశం ఏర్పాటు చేశాడు శాయీరామ్. మామూలుగా నే మైక్‌ముందు విన్యాసాలు చేశాక ఇప్పుడు మన 'తెలుగు దీపం' వారపత్రిక ఎడిటర్ రంగారెడ్డి మాట్లాడతారు అంటూ మైక్ నుంచి తప్పుకున్నాడు. రంగారెడ్డి మైక్ దగ్గరకొచ్చాడు. ఈ పది రోజుల్నుంచీ రంగారెడ్డి వాలకంపూర్తిగా మారిపోవటం మేము గమనిస్తూనే ఉన్నాం ! మాతో అదివరలా మాట్లాడటం లేదు. బిగదీసుకు పోతున్నాడు. 'మీ సాధారణ పాఠకులకూ మా ఎడిటర్లకూ అక్కడే తేడావస్తుంది!" అంటున్నాడు ప్రతి విషయానికీ! మాకు కొంచెం కోపం వచ్చింటిగానీ చేసేదేమీ లేక ఊరుకున్నాం.

"సోదర సోదరీమణులారా ! మీ పాఠకులందరూ కలసి ఏర్పాటు చేసు కున్న ఈ సభకు రావటం నిజంగా నా కెంతో ఆనందం కలిగిస్తోంది. అట్టడుగు





నున్న పాఠకుడు ఏం కోరుకుంటున్నాడు? వారికి ఏం కావాలి? వాళ్ళ ఆలోచనా విధానం ఏస్థాయిలో ఉంటుంది? ఇవన్నీ తెలుసుకునే అదృష్టం నాకిప్పుడు కలుగబోతోంది! మన పత్రికలో ఎలాంటి శీర్షికలు కావాలనుకుంటున్నారో చెప్తే-దానిని బట్టి మేము శీర్షికలు ప్రవేశ పెడతాము-"

సావిత్రమ్మగారు లేచి నిలబడింది. "మా ఆడాళ్ళకు ప్రత్యేక శీర్షికలు కావాలి!" అందామె.

"నేను చీర కట్టిన మొదటి రోజు" అనే శీర్షికయితే బావుంటుంది అంది ఇందిర.

"ఇంకా నయం విడిచిన మొదటిరోజు అన్నావ్ కాదు" ఎవరో వెనకనుంచి అరిచారు.

ఆడాళ్ళంతా ఆ మాట అన్నవాడిని ఖండించుగా చిత్రవధ చేసినంతపని చేశారు.

"నా మొదటి ప్రేమలేఖ" అనే శీర్షిక బాగుంటుంది!" అంది సంధ్యాదేవి. మిగతా ఆడాళ్ళంతా అందుకు అభ్యంతరం చెప్పారు.

"వద్దు! దానివల్ల పచ్చని సంసారాలు పాడయిపోతాయ్" అంది జ్ఞానేశ్వరి కంగారుగా.

"అవునవును" అన్నారు ఇంకొంత మంది.

"పోనీ నా మొదటి ప్రియుడికి లేక ప్రియురాలికి ప్రేమలేఖ" అంటే ఆడా మగా ఇద్దరికీ పనికొస్తుంది!" అన్నాడు మరో విద్యార్థి.

"నా ప్రియుడు లేక ప్రియురాలు మోసం చేసిన రోజు" అనేది చాలా బాగుంటుంది అన్నాడు ఇంకొకతను.

అన్నీ నోట్ చేసుకున్నాక వాటిల్లోనుంచి కొన్ని శీర్షికలు ఎన్నుకున్నారు వాళ్ళు.

1) నేను మందెందుకు కొడుతున్నాను?
2) నా మొదటి ప్రేమ అనుభవం
3) మా శ్రీవారిదే పక్క మంచం

దుకు ?

వీటితోపాటు డాక్టర్ సమాధానాలు కూడా పెట్టాలి" అన్నాడు జనార్థన్.

"అది అందరూ పెడుతున్నారుకదా మనమెందుకు మళ్ళీ?" చిరాగ్గా అన్నాడు రంగారెడ్డి.

"డాక్టర్ సమాధానాలుండాలి !" అంటూ అరచారు విద్యార్థులు వెనుకనుంచి

"డాక్టర్ సమాధానాలు శీర్షిక అంటే ఎందుకంత ఇష్టం వీళ్ళకు ? ఆశ్చర్యంగా అడిగాడు శాయిరామ్ జనార్థన్‌ని. జనార్థన్ కొంచెం సిగ్గుపడ్డాడు "అందులో కొంచెం సెక్స్ మోతాదు మించి రాస్తారు కదా – చదవటానికి భలే బావుంటుంది – మన సర్క్యులేషన్‌ని సగం అదే లాక్కొస్తుంది"

"అయితే డాక్టర్ సమాధానాలు ఎవరితో ఇప్పించాలో మీరే నిర్ణయించండి!" అడిగాడు రంగారెడ్డి. అడగటం ఆలస్యం ఆడాళ్ళు అందరూ నేనిస్తానంటే నేనిస్తానని తోసుకుని ముందుకొచ్చారు.

సావిత్రమ్మ కన్నీరు పెట్టుకుంది "నాకెప్పట్నుంచో డాక్టర్ సమాధానాలు శీర్షికలో జవాబు లివ్వాలని కోరిక అన్నయ్యగారూ! దయచేసి నాకే ఆ అవకాశం ఇవ్వండి" అందామె.

"అమ్మో-పాపం. నువ్విస్తే మేమివ్వక్ఖర్లేదేమిటి ?" అంది ఇందిర.

"అవును మేమూ ఇస్తాం" అన్నారు సరోజ రాజేశ్వరిలు.

రంగారెడ్డి కోపంగా 'సైలెన్స్' అని అరచాడు. అంతా నిశ్శబ్దమయిపోయారు.

"అమ్మో ! ఇవేమో డాక్టర్ ఇవ్వాల్సిన సమాధానాలు ! మరి మీరంతా జవాబులు నేనిస్తా నేనిస్తానంటారేమిటి ?

"ఏం ఫరవాలేదు. అందులో పెద్ద మెడికల్ నాలెడ్జి ఏముంటుందని ? అన్నీ ఆడాళ్ళ ప్రాబ్లెమ్సేగా? ఆమాత్రం రాయలేమేమిటి ?" అంది సరోజ.

"అలా కుదరదు. ఆ సమాధానాలివ్వాలంటే కావాల్సింది సెక్స్ నాలెడ్జి ! కనుక మన కాలనీలో రెండో లైన్లో ఉంటున్న చినబాల స్వామితో రాయిస్తే చాలా అద్భుతంగా ఉంటుంది." అన్నాడు శాయిరామ్.

"అవును ! బాలస్వామి ఎప్పుడూ సెక్స్ పుస్తకాలు చదువుతూంటాడు. వాడే కరెక్ట్" అన్నాడు గోపాలరావ్ కూడా.

మరో గంటలో ఆ పత్రికలో ఎవరేం రాయాలో అన్నీ సెటిలయి పోయినయ్.

మొదటి సంచిక బాగానే వచ్చింది.

చాలా బాగుంది అంటున్నారు చదివే వాళ్ళంతా, కానీ అదేరోజు శ్యామ్‌లావ్ కూడా మరో పత్రిక రిలీజ్ చేసే సరికి మా అందరికీ మతి పోయినట్లయింది. దాన్నిండా పూర్తి సెక్స్ కథలూ నవలలూ ఉన్నాయ్. బూతు జోకులూ, కార్టూన్లూ—

మేము చూస్తుండగానే అతని వారపత్రిక కాపీలన్నీ ముందే అయిపోయాయ్.

(ముగింపు వచ్చే సంచికలో......)

ఒక అరబ్ షేక్‌కి ఒక అందమైన అమ్మాయిని పరిచయం చేశాడు సుబ్బారావు.
వెంటనే ఆ సుందరి 'మీ పేరెంతన్నారు' అని అడిగింది.

డెత్ ట్రాప్

తోటకూర ఆశాలత

అప్పటివరకు జన సం
చారం లేని ఆ రోడ్డు
తొమ్మిదిన్నర అయిందో లేదో ఉద
యంపూట కలువ కొలనులా కళకళ
లాడుతోంది. ఫ్లవర్ వేజులోని పువ్వుల్లా
రంగు రంగుల దుస్తులు ధరించిన ఆడపిల్లలతో
నల్లని ఆ తారురోడ్డు మిలమిల మెరిసి
పోతోంది. జామచెట్టుమీద చేరిన రామ చిలుకల్లా నవ్వులు పువ్వులు విరజిమ్ము తున్న ఆ ఆడపిల్లల్ని గోరింకల్లాంటి అబ్బాయిలు కొందరు బాడీగార్డుల్లా వెంటాడుతున్నారు. అమ్మాయిలు ధరించిన కాలి చెప్పుల దగ్గర్నించి వారు వేసుకున్న జడ వరకు ప్రతి దానినీ పరీక్షగా చూస్తూ ఏదో ఒక కామెంట్ చేస్తూనే వున్నారు. అబ్బాయిలు అలా తమ అలంకరణని గుర్తించకపోతే ఆ అమ్మాయిలకు ఏదో వెలితిగా ఉంటుంది. తమని తమ అలంకరణని



మెచ్చుకుంటుంటే ఏదో పులకింతగా వుంటుంది. అబ్బాయిలకు కూడా తామలా కామెంట్ చేస్తుంటే అమ్మాయిలు విసిరే ఓర చూపులు, చిందించే చిరునవ్వులు తమకంలో ముంచేస్తుంటాయి. అలా అమ్మాయిల్ని చూడకపోతే ఆ రోజు ఆ అబ్బాయిలకు ఏదో వెలితిగా వుంటుంది. ఆ అమ్మాయిలకుకూడా ఆ రోజంతా డల్‌గా వుంటుంది. సాధారణంగా ఆ రోడ్డున ఆ సమయంలో అబ్బాయిలు అమ్మాయిలు మాత్రమే నడుస్తుంటారు. అదో ప్రపంచం. అక్కడ ఎవరు ఎవర్ని ఏమని కామెంట్ చేశారన్నది ఎవరూ పట్టించుకోరు అసలు అంతమంది అమ్మాయిలు, అబ్బాయిలు ఆ సమయంలో ఆ రోడ్డునే నడవడానికి కారణం లేకపోలేదు.

• • • •

ఊరికి దూరంగా విసిరి వేసినట్లుంది ఉమెన్స్ కాలేజీ.

ఒంటరిగా కాలేజీకి వెళ్ళే ఆడపిల్లకి అండగా వుంటారని కాబోలు, ఆ ఉమెన్స్ కాలేజీకి ఓ రెండు కిలోమీటర్ల దూరంలో మెన్స్ కాలేజీ వుంది. మరోవైపున పాలిటెక్నిక్ కాలేజీ, దానిని అంటిపెట్టుకుని ఐ. టి. ఐ. వున్నాయి ఎడ్యుకేషన్ సెంటర్ అయిన అక్కడ రెండు కాఫీహోటళ్లు, నాలుగు బడ్డీకొట్లు వున్నాయి. అందమైన అమ్మాయిలు నాజూగ్గా నడుస్తుంటారని కాబోలు కారు ప్రమాదాలు జరక్కుండా చూడటానికి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు, ఓ ట్రాఫిక్ పోలీసుని పోస్టు చేశారు. అందమైన, వయసులోవున్న అబ్బాయిలు-అమ్మాయిలు కాలేజీకి కలిసి వస్తుంటారు, కలిసి పోతుంటారు గనక కబుర్లు చెప్పుకోవడానికి, కాసేపు ఏకాంతంగా కూర్చోవడానికి వీలుగా అక్కడ ఏ పార్కులు లేవు, కాని మెన్స్ కాలేజీకి, ఉమెన్స్ కాలేజీకి మధ్య ఏపుగా పెరిగిన చెట్లున్నాయి.

ఆ పార్కులో ప్రియుని కౌగిట్లో తనను తాను మర్చిపోయిన నీలిమ, తాను వేసుకున్న లో-నెక్ జాకెట్ బ్యాక్ హుక్స్‌ని శరత్ మెల్లగా తప్పించే ప్రయత్నం చేస్తుండే సరికి, అప్పటి వరకు అతడి ఎదపై వాలిపోయిన ఆమె తటాలున తలెత్తింది. "ప్లీజ్ ...." అంటూ అతడి చేయి రెండవ హుక్ మీదకు పోకుండా గట్టిగా పట్టుకుంది.


"ఊహు..." అంటూ ఆమె మరోమాట మాట్లాడటానికి వీలు లేకుండా ఆమె రెండు పెదవుల్ని తన పెదవులతో మూసేశాడు.

ఒకరి సమక్షంలో మరొకరు తమని తాము మర్చిపోతున్నారు. యవ్వన ఆరాటం అతడ్ని మరో అడుగు ముందుకేయమని తొందర పెడ్తోంది. వయసుతో పాటు వచ్చిన ఒంపు సొంపుల్ని అతడు తాకుతుంటే ఆమె తనని తాను సంబాళించుకోలేకపోతోంది. అలాగని అతడికి పూర్తిగా లొంగి పోవడానికి ఏదో తెలియని జంకు, భయం.

అతడంటే పిచ్చిప్రేమ -

తాను అతడ్నే పెళ్ళి చేసుకోవాలనుకుంటోంది —

ఆస్తిలో, అంతస్థులో తనకన్నా తక్కువ వాడయిన అతడ్ని పెళ్ళి చేసుకోవడం ఆమెకు అసాధ్యం కాదు -



ఆయినా ఎందుకో అంతకు మించి ముందుకు పోవడానికి సాహసించలేకపోతోంది.

మెల్లగా అతడి పెదవులు పట్టు తప్పాయి.

అతడి కళ్ళు ఆర్తిగా ఆమె నీలి కళ్ళలోకి చూస్తున్నాయి.

"శరత్, ప్లీజ్...ఇంక నన్నొదులు...." అస్పష్టంగా వినిపించాయి ఆమె మాటలు.

అతడు మాట్లాడే స్థితిలో లేడు. రెండు చేతులతోనూ ఆమెను ఆర్తిగా పెనవేశాడు.

ఆ స్పర్శ ఆమెలో ఏదో ఏదేదో స్పందనను కలిగించింది

ఆమె గుండెల్లో అనిర్వచనీయమైన భావపరంపర పెల్లుబికింది — గాలిలో తేలిపోసాగింది - ఆమె శరీరం, ఆమె మనసు ఆమె వశం తప్పుతున్నాయి. అతడ్ని నిరోధించలేక పోతోంది ఆ ఒక్కటీ జరక్కుండా వుంటే బాగుండు ననుకుంటోంది గాని కాదనలేక పోతోంది. మైనపు ముద్దలా అతడి కనుగుణంగా మారిపోతోంది. వారి కాళ్ళక్రింద ఎండుటాకులు వెన్ను విరిగి పెళపెళలాడుతున్నాయి.

ఆమె నుంచి ప్రతిఘటన లేకపోయే సరికి రెట్టింపు ఉత్సాహంతో ముందుకు సాగాడు శరత్.

ఆ వ్యవధి వాలు-సుషుప్తావస్థలోనున్న ఆమె ఈ లోకానికి రావడానికి-మొద్దుబారిన మెదడు మేల్కొంది. జరగబోయేదేమిటో గ్రహించి తటాలున లేచి కూర్చుంది.

"శరత్, ప్లీజ్ ....పెళ్ళిమీద నాకు కొన్ని నిశ్చితాభిప్రాయాలున్నాయి. నాకు తెలుసు, మావాళ్లు నీతో నా పెళ్ళికి అంగీకరించరని. ఎవరు అవునన్నా కాదన్నా నేను నిన్ను పెళ్ళి చేసుకుని తీరతాను. ఆ విషయమై నీవు ఏ విధమైన అపోహలు పెట్టుకోకు. నీవు లేకుండా నేను బ్రతకలేను. అలాగే ఫస్ట్‌నైట్ - పూల పాన్పుమీద

ఎంజాయ్ చేయాలని, అదొక స్వీట్ మెమొరీగా మిగుల్చుకోవాలని ఆశ పడ్తున్నాను. నిన్ను నేను కాదనలేను. అలాగని నా మధుర స్మృతుల్ని చెదర గొట్టకు...." అంటూ లో-స్వరంలో ప్రాధేయ పడసాగింది.

ఆమె మాటను కాదనలేక పోయాడు. బుసలు కొడ్తున్న కోర్కెల్ని అతి కష్టంమీద అణగద్రొక్కాడు.

"రా, ఇక్కడ కూర్చో..." అంటూ ప్రక్కన చోటు చూపించింది. బుద్ధి మంతుడిలా వచ్చి కూర్చున్నాడు.

అతడు మౌనంగా వుండటం గమనించి, "ఏమిటి మాటలు రానివాడిలా కూర్చున్నావ్"-అని అడిగింది!

"నీలిమా : నిజంగా మన పెళ్ళి జరుగుతుందంటావా—"

"ఆ అనుమానం వున్నవాడివి ఇంత్వగా తొందర పడ్డావెందుకు నీ అనుమానమే నిజమయితే రేపు నా పరిస్థితి ఏమవుతుందనుకున్నావ్ ?"

ఊహించని ఈ ప్రశ్నకు ఖిన్నుడయ్యాడు శరత్.

"శరత్...నా శరత్, నువ్వలా బేల మొహమేస్తే నేను భరించలేను" అంటూ అతని చేతిని అందుకుని "నాకు పెళ్ళంటూ జరిగితే నీతోనే జరుగుతుంది. నాకు పెళ్ళి కాకుంటే మా వాళ్ళు భరించలేరు. నా కాలిలో ముల్లు గుచ్చుకుంటే మా వాళ్ళకి గుండెల్లో గుచ్చుకున్నట్లుంటుంది. అసలు నీకీవేళ ఎన్నో ముచ్చట్లు చెప్పాలనుకున్నాను...నిన్నట్నుంచీ ఎప్పుడు తెల్లవారుతుందా, ఎప్పుడు కాలేజీ టైమ్ అవుతుందా అని ఎంతగా ఎదురు చూశానో...ప్చ్, రాగానే దగ్గరకు తీసుకుని మూడ్ పాడుచేశావు. నీకు తెలుసుగదా నా వీక్‌నెస్...నీ ఎదుట పడితే నిన్ను కాదనలేను. నన్ను అర్థం చేసుకో శరత్" అంటూ బేలగా అతడివైపు చూసింది.

తన చేతిలోని ఆమె చేతిని మెత్తగా నొక్కి, దగ్గరకు తీసుకున్నాడు. ఆమె చేతిపై ముద్దు పెట్టుకున్నాడు. "నీలిమా ... మీ వాళ్ళకి నీవంటే ప్రాణం. ఆ కోపంలో నన్ను వాళ్ళు..." అంటూ అర్ధోక్తిలో ఆగిపోయాడు.

"అవును అటువంటి పరిస్థితే వస్తే ఏం చేస్తావ్...." నవ్వుతూ అడిగింది.

"ఆ పరిస్థితే వస్తే ఏం చేస్తానో చెప్పను; చేసి చూపిస్తా—"

"పెద్ద మొనగాడివి..." అంటూ బుంగమూతి పెట్టింది. ముద్దుగా ఉన్న ఆ ముద్దుల మోముని రెండు చేతుల్లోకి తీసుకున్నాడు. స్వీట్ నథింగ్స్‌లో మునిగి కాలాన్నే మర్చిపోయారు.

సూర్యుడు చల్లబడ్డాడు.

వెలుగు రేఖలు పండుటాకులా గోధుమ వర్ణం దాల్చాయి.

"ఇహ వెళ్దామా..." అంటూ లేచి చీరకు అంటుకున్న ఎండుటాకుల్ని విదిలించింది.

తప్పనిసరయి ఆమె చెయ్యి పట్టుకుని లేచాడు శరత్.

అలాగే చేతులు పట్టుకుని నడక సాగించారు.

లవర్స్ గార్డెన్ వెలువలికి వస్తున్నకొద్దీ వారి అడుగుల వేగం తగ్గింది.

అలా ఒకటి కాదు, రెండు కాదు. డజన్లకొద్దీ జంటలు విడలేక విడి పోతున్నాయి.

"ఇహ నీకు కనిపించేది రేపే...." అని చెప్పాననుకున్నది నీలిమ. కాని మాటమాత్రం బయటకు రాలేదు. ఆమెనే చూస్తున్న అతడి కళ్ళతో ఆమె కళ్లు కలుస్తు న్నాయి. ఇప్పుడు తాము లవర్స్ గార్డెన్‌లోని చెట్ల చాటున లేమని, పబ్లిక్ రోడ్డుకి దగ్గర్లో ఉన్నామని మర్చిపోయాడతడు. ఆప్యాయంగా ఆమె చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు.

సరిగ్గా అదే సమయంలో—

మెయిన్ రోడ్డుమీద 'రాయల్ రోస్టర్' కారులో డ్రైవింగ్ సీట్లో కూర్చునున్న వ్యక్తి కళ్ళు రెండూ ఆ ప్రేమికులిద్దర్నీ చూడగానే వింతగా కదిలాయి. తక్షణం ఇంజన్ ఆన్ చేసి ముందుకు నడిపాడు. పడవ అంత పొడవున్న ఆ ఇంపోర్టెడ్ కారు ఒకసారి క్రిందికి మీదికి ఊగి ఆగింది. ఇంజను ఆఫ్ చేయకుండా, గేరు న్యూట్రల్‌లో పెట్టి డోరు తెరచుకుని దిగాడు. నిర్లక్ష్యంగా కళ్ళకున్న గాగుల్స్ తీసి డ్రైవింగ్ సీట్లో పడేశాడు. 'ధన్' మని కారు డోరు వేసి, "బుజ్జీ" అంటూ కేక పెట్టాడు. కేక పెట్టి అతడు ఆగలేదు. నీలిమ వైపు దూకుడుగా వెళ్ళాడు.

ఆ వెళ్ళడం వెళ్ళడం తిన్నగా నీలిమ దగ్గరకు వెళ్ళి చాచి ఆమె చెంపమీద కొట్టాడు. ఆ దెబ్బకు నీలిమ క్రింద పడిపోయింది. ఈ హఠాత్పరిణామాన్ని ఊహించని శరత్, తాను అక్కడే వుంటే ఎక్కడ ప్రాణం తీస్తాడోనని తిరిగి చూడ కుండా పరుగు ప్రారంభించాడు.

"ఏమే చదువు కుంటావు గదా అని కాలేజీకి పంపితే నీవు వెలగబెట్టే రాచ కార్యం ఇదా..." మాటలలో నిప్పులు కురిపిస్తూ ఆమె జడ పట్టుకుని లేపాడు. పబ్లిక్ రోడ్డుమీద జరుగుతున్న ఆ గొడవని అందరూ విస్మయంగా చూస్తుండి పోయారు.

సుకుమారంగా పెరిగింది—

తన ఇంట తన మాటకి ఎదురు లేదు.


తన ఊహ వచ్చిన తర్వాత ఎన్నడూ ఎవ్వరూ పల్లెత్తుమాట అనడంగాని తన మీద చెయ్యి ఎత్తడం గాని జరగలేదు.

ఆమె బుర్ర పని చేయడం లేదు.

ముఖంలో ఏ భావమూలేదు.

చేష్టలుడిగి అలాగే చూస్తుండి పోయింది.

"ఛ ఎంత అప్రదిష్ట పని చేశావే...ఏగో డిగ్రీ పూర్తి చేయించి ఏ డాక్టరు తోనో పెళ్ళి జరిపించి అమెరికా పంపాలని ఎన్ని కలలు కన్నానే-చివరకు ఎవడో అనామకుడితో చెట్లక్రింద పుట్లక్రింద పొర్లాడతావా? ఛ...నీ మొహ మసహ్యం మేస్తోంది, పద..." జేవురించిన మొహంతో అన్నాడతడు.



అప్పటికిగాని ఆమె కొద్ది కొద్దిగా తేరుకోవడం లేదు.

"ఏమిటే, దెయ్యంలా అలా చూస్తూ నిలబడ్డావ్....పద నా చెల్లెలు అని చెప్పుకునేకంటే ఏ రైలు క్రిందో తల పెట్టడం నయం" ఈసడింపుగా అన్నాడు.

అప్పటికిగాని ఆమె తేరుకోలేదు.

చుట్టూచేరి తనవో వింత జంతువుని చూసినట్లు చూస్తున్న వార్ని చూసింది.

ఆమె నోరు తెరచి ఏదో అనేలోపునే, 'నీ చెట్టుకింద భాగోతం ఇంకా పది మందికి తెలియాలా?' అంటూ ఆమె భుజం మీద చేయి వేసి, "పద...కారెక్కు" అన్నాడు.

శరత్ కోసం చూసింది నీలిమ. అతని జాడ కనిపించలేదు.

చుట్టూవున్న జనాన్ని చూసింది.

తన భుజం మీద వున్న అతడి చేతిని చూసింది.

అతడి ముఖంలోకి చూసింది.

కోపంతో ఆమె కళ్ళు ఎర్రబడ్డాయి. ముక్కు పుటాలు అదిరాయి.

"ముందు భుజంమీద చెయ్యి తీయి...." గొడ్డలి వ్రేటులా వున్నాయి ఆమె మాటలు.

సమాధానంగా ఆమె భుజం మీదున్న అతడి చెయ్యి బిగుసుకుందేగాని, విడి పోలేదు.

కోపంతో ఊగిపోతూ, "ఎవడ్రా నువ్వు...తియ్యరా, ముందు చెయ్యితీయ్" అంటూ భుజం మీదున్న అతడి చేతిని విదిలించేసింది.

"ఎంతగా తెగించావే-సొంత అన్నను పట్టుకుని ఎవడ్రా అంటావా..."

మెను ఎడా పెడా రెండు చెంపలూ వాయించాడు.

కృ బోయింది.

అప్రయత్నంగా చెంపకు చేతిని చేర్చి, "యూ....యూ స్కౌండ్రల్, ఎవర్రా నువ్వు, నాపై చెయ్యి చేసుకోవడానికి...మరోమారు చెయ్యి ఎత్తావంటే నీ అంతు చూస్తాను." కోపంతో ఊగిపోతూ అన్నది.

"నేను నీ అన్ననే, రేపు ఎవడివో కాళ్ళు పట్టుకొని నీ మెడలో మూడు ముళ్ళు వేయించాల్సిన వాణ్ణి - నీవు కాదన్నంతమాత్రాన నేను నీ అన్నను కాక పోను" చుట్టూవున్న జనం రియాక్షన్ చూస్తూ వత్తి పలికాడు.

"ఛీ, నీవు నా అన్నవా..." అంటూ వుమ్మి వేసింది.

"తప్పమ్మా, అన్నను పట్టుకుని అంత పెద్ద పెద్ద మాటలు అనకూడదు" చుట్టూ చేరిన జనంలోని ఎవరో అన్నారు.

"అవును, ఏదో చిన్నతనంలో తొందర పడ్డావే అనుకో - తప్పయిపోయింది అన్నయ్యా అని ఒక్కమాట అంటే పోలా" మరెవరో అంటున్నారు.

"కళ్ళారా చూసిన ఏ అన్న అయినా చెయి చేసుకోకుండా ఎలా వుండగలడు?" ఇంకొకరు అన్నారు.

చుట్టూ వున్న జనం అతడికి వత్తాసు పలికే సరికి ఆమె భరించలేక పోయింది. "ఇదంతా నాటకం- వీడెవడో నాకు తెలియదు. వీడసలు నా అన్నేగాదు" అని అరిచింది. కాని వారిలో ఏ ఒక్కరూ ఆమె మాటల్ని పట్టించుకునే స్థితిలోగాని, నమ్మే స్థితిలోగాని లేరు.

"బుజ్జీ, అదంతా మనం ఇంటి దగ్గర మాట్లాడుకుందాం. ముందు కారెక్కు" అన్నాడు అతడు.

"అవునమ్మా, అన్నయ్య చెప్పినట్లు చెయ్యి..." ఎవరిదో ఉచిత సలహా.

మరి కాసేపుంటే వారంతా కలిసి బలవంతాన తనను అతడి కారెక్కించేలా వున్నారని గ్రహించింది. తన దుస్థితికి తల పట్టుకుని ఏడ్వసాగింది.

అప్పటి వరకూ ప్రేక్షకుడిలా చూస్తున్న ట్రాఫిక్ పోలీసు వారి విషయంలో జోక్యం చేసుకోబోయాడుగాని అతడికా అవకాశం ఇవ్వకుండా ఆమె జబ్బ పట్టుకుని లాక్కెళ్ళి కార్లో కూర్చోబెట్టాడు. ఆమె కారు డోరు తెరచుకుని క్రిందకు దిగకుండా సెంట్రల్ లాక్ చేసి స్టీరింగ్ ముందు కూర్చున్నాడు. స్క్వేర్ డ్రైవ్ తీసుకుని అరవై కిలో మీటర్ల వేగంతో ప్రయాణం ప్రారంభించాడు.

"ఎవడ్రా నువ్వు....బాస్టర్డ్...."

"ఎవర్నా, నీవే అన్నావుగదా బాస్టర్డ్ అని....నేను బాస్టర్డ్ అయితే నీవు బిచ్ వి కాబోతున్నావు" అంటూ కారు ఏ.సి. ఆన్ చేశాడు.

"స్టుపిడ్ స్కౌండ్రల్...ఇటు ఎక్కడికి తీసుకెళ్తున్నావు నన్ను..."

కారు వేగాన్ని మరింత పెంచుస్తూ, మ్యూజిక్ ఆన్ చేశాడు. ధ్వనితో నీలిమకి అరికాలి కోపం నసాళానికి అంటింది.

"విల్ యూ స్టాప్ ది కార్ ఆర్ మే ఐ జంప్...." డోరు అ అడిగింది.

"మిస్....నీ పేరేమిటో నాకు తెలియదు. ఒక్కసారి స్పీ

డూడు కారు వంద కిలోమీటర్ల వేగంతో ముందుకు పోతోంది. లేదా ఒక్కసారి క్రిందకు చూడు....రోడ్డు ఎంత వేగంతో క్రిందకు పోతోందో తెలుస్తుంది. నేనా బ్రేకులు వేసే ప్రశ్నేలేదు.

"నీ ఇష్టం, బుద్ధిగా కూర్చున్నావో సరే—లేదా క్రిందకు దూకితే మాంసపు ముద్దగా మిగిలి పోతావు జాగ్రత్త" మ్యూజిక్ స్లో చేస్తూ అన్నాడు.

కారు వేగాన్ని చూసి క్రిందకు దూకే ప్రయత్నం విరమించు కున్నది. నిశ్చలంగా కూర్చున్న అతణ్ణి చూడగానే కోపం, దుఃఖం కలిగాయి.


"ఇంతకీ ఎవర్నువ్వు—నన్నెందుకిలా హింసిస్తున్నావ్, నన్నెక్కడికి తీసు కెళ్తున్నావ్" హిస్టీరిక్‌గా అడిగింది.

విలాసంగా సిగరెట్ తీసి వెలిగించి, "ఆవేశ పడకు బేబీ, నీవు ఎవరు అన్నది నేను అడగలేదు—అందువల్ల నేను ఎవరన్నది ప్రస్తుతానికి అప్రస్తుతం." అంటూ అగ్గిపుల్ల తీసి యాష్ ట్రేలో పడేశాడు. "సారీ, ఎయిర్ కండిషన్డ్ కారులో సిగరెట్ తాగుతున్నందుకు" అపాలజిటిక్‌గా అన్నాడు.

"ముందు నేను అడిగినదానికి సమాధానం చెబుతావా, లేక మీ కారు గ్లాసు పగలగొట్టమంటావా ?" కాలికి వున్న హైహీల్ చెప్పల్ తీస్తూ అడిగింది.

"ఆవేశపడే టైము ముందుంది...ఐమీన్ ఓ పావుగంట వుంది. బైదిబై ఈ కారు గ్లాసెస్ ఫైబర్ గ్లాసెస్. కొడితే సాగుతాయిగాని పగలవు....అందువల్ల చేతిలోని చెప్పు కాలికి వుంటేనే అందం" కూల్‌గా అన్నాడు. అంతలో ఆమెకో ఆలోచన వచ్చింది. డోరు గ్లాసులు దించి రక్షించమని కేకలు పెట్టాలని ! ఆ ప్రయత్నంలో భాగంగా గ్లాసులు దించబోయింది.

"సారీ బేబీ, గ్లాసులుకూడా లాక్ చేయబడి వున్నాయి" చాలా తాపీగా చెప్పాడు.



అంతలో ఆమెకు ఓ ఆలోచన వచ్చింది. ఆ ఆలోచనని ఆచరణలో పెట్టడానికి వెంటనే డోరు తెరచింది. ఎంత నిర్భయంగా కూర్చుని తాపీగా సమాధానాలు చెబుతున్నాడో అంత జాగ్రత్తగా వున్నాడు. ఇక్కడేమాత్రం అతడు అశ్రద్ధగా వున్నా అతడి పథకం మొత్తం తలక్రిందు లయ్యేది. డోరు తెరచి పట్టుకుని రక్షించమని కేకలు పెట్టడానికి ఆమె తలుపుతెరచిందో లేదో హఠాత్తుగా కుడిచేతి వైపుకి స్టీరింగ్ తిప్పి బొంగరంలా టర్న్ తీసుకున్నాడు. దానితో నీలిమ వచ్చి అతడి ఒడిలో పడటమేగాక డోర్ లాక్ అయింది.

"పిచ్చిదానా, ఈ టర్న్ తీసుకోవడం రైట్ టర్న్ కావడం వల్ల బ్రతికిపోయావ్...అదే లెఫ్ట్ టర్న్ అయితే ఈ పాటికి నడి రోడ్డుమీద మాంసపు ముద్దలా పడుండేదానివి. జాగ్రత్త" అన్నాడు.

"చూడు బేబీ, నా గురించి నీవేం బెంగ పడనవసరం లేదు. మనల్ని చూసి ఎవరేం అనుకోరు—వాళ్ళ దృష్టిలో నేను నీకు అన్ననుగదా, నీ పెళ్ళికి నావల్ల ఏం ప్రమాద ముండదు. ఏమంటావ్" అనడిగాడు.

"తల్లికి-చెల్లికి-పెళ్ళానికి తేడా తెలియని పశువ్వి. ఇంతకీ నన్నెక్కడికి తీసుకెళ్తున్నావ్ ?"

స్వర్గం చూపిద్దామని—"

కొద్ది క్షణాలపాటు ఆమె గుండె కొట్టుకోవడం ఆగిపోయింది. "ఏమిటి ఆలోచిస్తున్నావ్—నీ బోయ్‌ఫ్రెండ్ గురించా, వాడెప్పుడో పారిపోయాడు. అయినా ఆ బచ్చాగాడితో రోడ్డు ప్రక్కన, చెట్లక్రింద దొర్లిన దానివి నాతో లక్షల విలువచేసే ఏ.సి. కార్లో ఓ అరగంట గడపడానికి అభ్యంతర మేమిటో..."

అతడి మాట తీరు ఆమెకి కంపరం పుట్టిస్తోంది.

అతడి కళ్ళు రెండూ పొడిచేయాలన్నంత కసి !


ఇదెక్కడి అమానుషం- పట్టపగలు, అందరూ చూస్తుండగా జబర్దస్తీగా కార్లో తీసికెళ్తున్నాడు. ఇప్పుడేం చేయాలి ? అన్న ప్రశ్నలతో సతమత మవుతున్న నీలిమ "చూడుబేబీ, మనం సిటీ వదిలి చాలాదూరం వచ్చేశాం. ఇఫ్ ఎ రేప్ ఈజ్ అన్ ఎవాయిడిబుల్, ఎంజాయ్ ఇట్—అంటాను. నీవేమంటావు" అన్న అతడి ప్రశ్నకు "షటప్ అంటాను" అంటూ సమాధాన మిచ్చింది.

అతడు ఎంత నెమ్మదిగా అడిగాడో ఆమె అంత దురుసుగా సమాధాన మిచ్చింది.

ఏమనుకున్నాడో ఏమో మౌనం వహించాడు.

అతడయితే మౌనం వహించాడుగాని, ఉమెన్స్ కాలేజీ దగ్గర అతడి గురించి చర్చ జరుగుతోంది.

"గురువుగారూ. ఆ కార్లో వచ్చినోడు అంత రెడ్ హేండెడ్‌గా నె...కున్నాడుగదా, ఏం చేస్తాడంటారు ?"



ట్రాఫిక్ పోలీసుని అడిగాడు 'బడ్డీ కొట్టువాడు'.

రకతం పంచుకు పుట్టిన చెల్లెలు పరాయి మగాడితో తిరుగుతుంటే చూసిన ఏ అన్న అయినా ఏం చేస్తాడు? తాట ఒలిచేస్తాడు. మనలాంటి బడ్డోలయితే పరువు పోయింది, మానం పోయిందని గొంతు చించుకొని మరింత అల్లరి పడిపోతాం. అదే పెద్దింటోళ్ళయితే గుట్టు చప్పుడు కాకుండా పెళ్ళి పెటాకులు చేసేసి ఏ అమెరికానో, లండనో పంపించేస్తారు.

"అయినా తప్పు వాళ్ళది కాదు. సిటీకి దూరంగా కాలేజీ కట్టించిన పెద్దలది. అమ్మాయిల కాలేజీ ప్రక్కనే అబ్బాయిల కాలేజీకి పర్మిషన్ ఇచ్చిన ప్రభుత్వానిది. అబ్బాయిలు అమ్మాయిలు కలుసుకోవడానికి చక్కగా చెట్లు పెంచిన మున్సిపాల్టీ వాళ్ళది..." అంటూ తనకు నోటికొచ్చినట్లల్లా వినేవాడొకడున్నాడు గదా అని పేలిపోసాగాడు ట్రాఫిక్ పోలీసు.

* * * * *

కారు మెయిన్ రోడ్డు దిగి కంకర రోడ్డు పట్టి కొంచెం ముందుకు వెళ్ళి ఆగింది. అప్పటికి వెలుగు రేఖలు దాదాపుగా అదృశ్యమయి చీకటి తొంగుచూస్తోంది.


కారు ఒక ప్రక్కగా ఆపి మరో సిగరెట్ తీసి వెలిగించాడు. అప్పుడు చెప్పాడు తాపీగా, "చూడు బేబీ, అందమైన ఈ వేళ ఏ రభసా లేకుండా ఆనందాన్ని పంచుకోమని అడిగాను. కాని అది నీకు అంగీకార మయినట్లు లేదు. సరే నీ యిష్టం ఆనందాన్ని పంచుకుందామంటే చెప్పు, బ్యాక్ రెస్ట్ తెలుస్తాను. చక్కటి బెడ్ తయారవుతుంది. లేదా డోరు తెరుచుకుని వెళ్ళి పోవచ్చు" అన్నాడు.

అతడు చెప్పిన దానికి సమాధానంగా తలుపు తెరుచుకుని దిగింది. చుట్టూ నిర్జన ప్రదేశం.

కమ్ముకొస్తున్న చీకటి. ఏడెనిమిది కిలోమీటర్లు ఆ కంకర రోడ్డుని వెనుకకు వెళ్తేగాని మెయిన్‌రోడ్డు రాదు. ఏం చేయటమా అని ఆలోచిస్తూ యాదాలాపంగా కారులోకి చూసింది. అతడు డేష్ బోర్డులోనించి విస్కీ బాటిల్ తీసి అలాగే తాగేస్తున్నాడు.

ఇహ ఆలోచనల్తో టైమ్ వేస్టు చేయదల్చుకోలేదామె. ఎంత త్వరగా మెయిన్ రోడ్డుకి వెళ్దామా—అని పరుగు ప్రారంభించింది. అదే ఆమె చేసిన మొదటి పొరపాటు. కంకర రోడ్డున వెళ్ళేకంటే పొలాలకి అడ్డం పడివెళ్తే ఇంకా త్వరగా వెళ్ళవచ్చునన్న అభిప్రాయంతో రోడ్డు దిగి పొలాలకి అడ్డం పడి పరుగెత్త సాగింది. అదే ఆమె చేసిన రెండవ పొరపాటు.

చీకటి పడిన తర్వాత పులి వేటకి బయల్దేరినట్లు, కడుపులో మందు పడిన తర్వాత నెమ్మదిగా కారు దిగాడు. కమ్ముకొస్తున్న ఆ చీకట్లలో ఆమె ఎటు పోతుందో నని ఒక్కసారి కళ్ళు చికిలించి చూశాడు. పొలాలకి అడ్డం పడి పరుగెత్తుతూ కనిపించింది. వికృతమయిన నవ్వు అతడి పెదవులపై నాట్యం చేస్తుండగా వెనుక పరుగెత్త సాగాడు.



అతడేం చేస్తున్నాడోనని యాదృచ్ఛికంగా వెనుకకు తిరిగి చూసిన నీలిమ అతడు తన వెనుకే పరుగెత్తుతు రావడం చూసి కంపించి పోయింది. మరింత వేగంగా పరుగెత్తాలని ప్రయత్నించింది. కాళ్ళకు చీర అడ్డం పడటంతో చీర ఎగదోపింది. హైహీల్స్ చెప్పులు కాళ్ళతో రావడం లేదని వదిలేసింది. అదే ఆమె చేసిన మూడవ పొరపాటు-పెద్ద పొరపాటు.

అటువంటి నిర్మానుష్య మయిన ప్రదేశంలో - ఒక మగవాడు అత్యాచారానికి తెల్పడితే ఏ ఆడపిల్లా ముందుగా తాను అలిసి పోగూడదు. అతడు అలిసిపోయేలా చేయాల. అదను చూసి అతడ్ని దెబ్బతీయాలి. ఇహ అతడు తనను వదిలిపెట్టడు అనుకున్నప్పుడు అసలు పెనుగులాడ కూడదు. ఆ పెనుగులాటలో ప్రాణాలు, పోవచ్చు. సమయస్ఫూర్తితో ప్రాణం, మానం కాపాడుకోగలమా అని ప్రయత్నించాలి. ఈ పొరపాటే ఆమెకు ముప్పు తెచ్చింది. షూస్, ప్యాంటు వేసుకున్న అతడు వేగంగా పరుగెత్తుతూ ఆమెను చేరుకోగలిగాడు. ఇద్దరూ ఒకరికొకరు అభిముఖంగా నిలబడ్డారు. పొలాలకి అడ్డంగా పరుగెత్తించి ప్రయాస పెట్టిందన్న కోపం ఒకవైపు—

ఆయాసంతో రొప్పడంతో ఎగసి పడుతున్న ఆమె గుండెలు మరొకవైపు—

కట్టుకున్న చీర ఎగదోపడంతో అరటి స్తంభాల్లా తెల్లగా మెరిసి పోతున్న ఆమె కాళ్ళు ఇంకొకవైపు అతడ్ని రెచ్చగొట్టాయి.

కనుచూపుమేర అంతా ఖాళీ ప్రదేశమే- అడపాదడపా మెయిన్‌రోడ్డుమీద పోయే వాహనాలు మినహా!

అతడు కక్కుతున్న పొగలు అతడిలో చెలరేగే కామ సెగల్ని తెలియ జెప్తున్నాయి. తటాలున ముందుకు దుమికి చీర కుచ్చెళ్ళు పట్టుకున్నాడు! అతడ్నుంచి ఆమె పారిపోజూసింది. దానితో చీర మొత్తం ఊడిపోయింది.

ఊహించని ఈ పరిణామానికి ఆమె దిత్తరబోయింది. అంతలోనే తేరుకుని అలాగే పరుగెత్తడం ప్రారంభించింది.

వేటగాడికి వేట ఏ కష్టం లేకుండా చేతికి చిక్కితే ఆనందం వుండదు. దానిని వెంటాడి పడితేనే అతడికి ఆనందం—పైశాచిక ఆనందం. ఇతడిదీ ఆ మనస్తత్వమే కాబోలు-ఆమెను వెంటాడుతున్నాడు. రొప్పుతూ రోజుతూ పరుగెత్తుతున్న ఆమె వీపు మీద అతడి చెయ్యి పడింది. అంతకు కొద్ది గంటల క్రితం తన ప్రియుడు తన జాకెట్ హుక్ తీస్తుంటే అభ్యంతర పెట్టిన ఆమె, అతడు బలవంతాన తన జాకెట్ హుక్స్ తెంపి జాకెట్‌ని చేతిలోకి తీసుకుంటే ఉక్రోషంతో చూసింది. అయినా నాలుగు గోడల మధ్య బంధింపబడ్డ పిల్లిలా పరుగెత్తడం మాని ఎదురు తిరిగింది. అయితే అప్పటి వరకు పరిగెత్తడం వలన అలసి పోయిన ఆమె అతడ్ని ప్రతిఘటించ లేక పోయింది.

లక్షాధికారి ఏకైక కుమార్తె—

డిగ్రీ చదువుతున్న ఆమె—

తాను ప్రేమించిన వాడు జాకెట్ హుక్స్ తీస్తుంటే అభ్యంతర పెట్టిన ఆమె పూల పాన్పుమీద ఇంటిమేట్ పరిమళంలో మొదటిరాత్రి మొదటి అనుభవాన్ని చవి చూడాలనుకున్న ఆమె—

కటిక నేలమీద సర్వం కోల్పోయి నగ్నంగా పడివుంది. రాక్షసానందంతో అతడు లేచాడు.

బేబీ నేను ముందే చెప్పాను-'వెన్ ఎ రేప్ ఈజ్ అన్ అవాయిడబుల్ ఎంజాయ్ ఇట్' అని. అఫ్‌కోర్స్ ఐ లైక్ దిస్ టైప్ ఆఫ్ ప్లెజర్. బైదిబై నీవెవరో నా కనవసరం-నేనెవరో నీవూ తెలుసుకునే ప్రయత్నం చేయకు. తెలుసుకుంటే ఫలితాలు ఇంతకన్నా దారుణంగా వుంటాయి. ప్రస్తుతం మనం సిటీకి పాతిక కిలో మీటర్ల దూరాన వున్నాం. నిన్ను తిరిగి తీసికెళ్ళడం నాకు సేఫ్టీ కాదు. సిటీకి వెళ్ళ డానికి, రేపు ఎప్పుడయినా లేడీ డాక్టరుతో పని పడితే ఇదిగో ఈ డబ్బు వుంచు-అంటూ నోట్ల కట్ట ఒకటి తీసి ఆమె ప్రక్కన పెట్టాడు. నెమ్మదిగా కారువైపు బయల్దేరాడు.

ఆమె అలాగే నగ్నంగా కటిక నేలమీధ పడివుంది.


* * * * *

అర్ధరాత్రి 2-30 గంటలకు రావలసిన హైదరాబాదు టు విజయవాడ ఆర్.టి.సి. డీలక్సు బస్ కోదాడ సమీపంలో ట్రాఫిక్ జామ్ అవ్వడంతో నలభై నిమిషాలు ఆలస్యంగా 1-10 గంటలకు విజయవాడ బస్‌స్టాండ్ చేరుకుంది. డీలక్స్ లాంజ్ దగ్గర బయట అశోకా చెట్టు క్రింద సిగరెట్ కాలుస్తూ పక్కనున్న వాడితో బాతాఖానీ కొడుతున్న డేవిడ్, డీలక్స్ లాంజ్‌కి వందగజాల దూరంలో ఆగిన డీలక్స్ బస్ నుంచి దిగిన ఫిగర్‌ని చూశాడు. తిరిగి జాన్‌వైపు చూశాడు. సమాధానంగా జాన్ కూర్చున్న చోటు నుంచి లేచి వెళ్ళిపోయాడు.

డీలక్సు బస్ నుంచి దిగిన ఆ ఫిగర్ వేషధారణ చూస్తే ఆంగ్లో ఇండియన్‌లా వుంది. స్కర్ట్, బాబ్‌డు హెయిర్, తలకు స్కార్ఫ్ కట్టుకుంది. కళ్ళకు గోల్డ్ ఫ్రేమ్ ఉన్న వైట్ గ్లాసెస్. చేతిలో చిన్న బాస్కెట్. బస్ దిగిన ఆమె ఓ నిమిషం ఆగి ఇరువైపులా చూసింది. తర్వాత నెమ్మదిగా బయటకు నడిచింది. నిద్రతో జోగు తున్న రిక్షాలు ఎక్కువ; బాడుగ కోసం ఎదురు చూస్తున్నవి తక్కువ. రిక్షావాళ్ళతో బేరం చేసింది. బేరం కుదిరినట్లు లేదు, నెమ్మదిగా నడుచుకుంటూ ముందుకెళ్ళింది. బస్‌స్టాండుకి దగ్గర్లోనే ఓ సినిమాహాలు వుంది. దాని ప్రక్కనే ఓ సందు. ఆ సందుకి ఆనుకుని పెద్ద కమర్షియల్ కాంప్లెక్స్. ఆ కాంప్లెక్స్ ముందు మొజాయిక్ ఫ్లోరింగ్. అక్కడ అర్ధమరచి నిద్రబోతున్న అభాగ్యు లెందరో! ఆ కాంప్లెక్స్ ముందుగా వెళ్తున్న ఆమె కాలు పొరపాటున స్తంభం ప్రక్కన నిద్ర పోతున్నవాడి చేతిమీద పడింది. అసలే పాయింటెడ్ చెప్పల్. దానితో అతడు 'అబ్బా' అంటూ కళ్ళు తెరిచాడు. "ఎక్స్‌ట్రీమ్‌లీ సారీ..." అంటూ ముందుకు నడిచింది.

ఆ సందు చివరకు వెళ్తోందామె. చివరకు వెళ్తే తూర్పు దిక్కుగా రోడ్డుంది. ఆ రోడ్డు ప్రక్కన కాలవ వుంది. ఆ రోడ్డు మీదగా కొంచెం ముందుకి వెళ్తే వంతెన వస్తుంది. ఆ వంతెన దాటుతే చాలు, ఆమె గమ్యం చేరుకుంటుంది.

ఏదో ఆలోచనల్లో మునిగి నెమ్మదిగా ముందుకు వెళ్తున్న ఆమె ఏదో అలికి డయినట్లుంటే తలెత్తి చూసింది. సందు చివర చీకట్లో ఎవరో మనిషి నిలబడినట్లుంది. అర్థంగాక అలాగే నిలబడి పోయింది.



ఆ చీకట్లోనుంచి ఓ మనిషి ముందుకొస్తాడు. క్రమక్రమంగా అతడు ఆమెకు దగ్గరవుతున్నాడు. పరిస్థితి గమనించిందామె. అతడివైపే చూస్తూ వెనుకకు అడుగు వేయసాగింది. ఆమె ఎప్పుడయితే వెనుకకు నడక ప్రారంభించిందో అప్పుడు అతడు రెట్టింపు వేగంతో ముందుకు రావడం ప్రారంభించాడు ఆమె తటాలున వెనుదిరిగి పరుగెత్తబోయింది. కానీ ఆ సందు మొదట్లో మరో వ్యక్తి ఆమె వైపే రావడం గుర్తించింది. ఆ వస్తున్న వ్యక్తి ఇతని తాలూకు వ్యక్తా లేక మరెవరైనానా? అన్న అనుమానం కలిగిందామెకు. ఎటూ తేల్చుకోలేక అలాగే నిల్చుండి పోయింది. ఇద్దరూ ఆమెకు దగ్గరయ్యారు. ఇద్దర్నీ మార్చి మార్చి చూస్తున్న ఆమె వారి నవ్వుని బట్టి వారిరువురూ ఒకటేనని గుర్తించింది. ఆమె అరిస్తే గొడవ జరుగుతుందేమోనని అనుమానించిన వారు ఆమె నోరు నొక్కడానికి వీలుగా కర్చీఫ్‌లు చేతబట్టుకుని సిద్ధంగా వున్నారు.

ఆమె సహాయం కోసం కేకలు పెడ్తుందా లేక పారిపోవడానికి ప్రయత్నిస్తుందా? అన్నది వారికి అర్థం కావడంలేదు. చేష్టలుడిగి చూస్తుండి పోయిందామె. వారి పథకం ప్రకారం ఆమె పారిపోవడానికి గాని, కేకలు పెట్టడానికి గాని అవకాశం లేకుండా ఆమెపై పడాలి, కర్చీఫ్‌తో ఆమె నోరు నొక్కాలి. ఇద్దరూ చెరొకవైపూ పట్టుకొని ఆమెను బలవంతాన కాలువ గట్టుకి మోసుకెళ్ళాలి. అక్కడ మజా చేయాలి.

ఆమెను సమీపించారు. వారు ఊహించని విధంగా మెరుపు వేగంతో ఒకడి ముఖాన పంచ్ ఇచ్చింది. తిరిగి అదే వేగంతో రెండవవాడ్ని కాలితో ముఖాన తన్నింది. ఏం జరిగిందో గ్రహించేలోపే ఇద్దరూ నేల కూలారు,

ఆమె నెమ్మదిగా తలకు కట్టుకున్న స్కార్ఫ్ ఊడదీసింది. తలకు పెట్టుకున్న విగ్ తీసేసింది.

—అతడు

ఇన్‌స్పెక్టర్ రంజిత్,

ఇన్‌స్పెక్టర్ని గుర్తించిన ఇద్దరూ తటాలున లేచి పారిపోజూశారు. కాని సందు మొదట్లోనుంచి వస్తున్న మరో పోలీసు అధికారి మరో రెండు వడ్డించడంతో వారిరువురూ వచ్చి రంజిత్ దగ్గర పడ్డారు, ఈ మరో పోలీసు అధికారి ఎవరో కాదు-ఆంగ్లో ఇండియన్ వేషంలో వస్తున్న రంజిత్ కాలి చెప్పుక్రింద చెయ్యి నలిగిన

బల్లమీద బిళ్ళలున్నాయి. కుర్రాడు అక్కడే తారట్లాడుతున్నాడు.

"ఏరా-అవి దొంగతనంగా తీసుకుందామని చూస్తున్నావా?"

అంది అక్కవచ్చి.

"కాదక్కా. తీసుకోకుండా ఉందామని చూస్తున్నాను!"

చెప్పగలడు? ఆనందరావుకు రాజకీయాలే జీవితం కావచ్చు కానీ రాజకీయ వాదుల్నాయన నమ్మడు. అందుకే కూతురికి రాజకీయాలతో సంబంధం లేని వాళ్ళనే యిచ్చి పెళ్ళి చేయాలనుకుంటున్నాడు. డాక్టరు అల్లుడైతే తనిప్పుడతడికో మంచి దారి చూపగలడు. కానీ తను శాఖ మారగానే కొందర తడినెదురుదెబ్బ తీయవచ్చు.

అందుకని ఇంజనీరు సంబంధమంటేనే ఆయన మోజు చూపుతున్నాడు.

ఇలా ఉండగా డాక్టర్లకు వ్యతిరేకంగా ఆయనకు మరో హెచ్చరిక లభించింది.

రాజధానీ నగరంలో చాలా ప్రయివేటు నర్సింగ్‌హోంలున్నాయి. వాటిలో కొన్ని



ఖరీదైనవి. అలాంటి వాటిలో తలమానికం గాడ్ ఫాదర్ నర్సింగ్‌హోం!

ఆ నర్సింగ్‌హోంలో అడుగు పెట్టగం వారు వరుసలో ఉన్న రాజకీయ నాయకులూ, విదేశీ ద్రవ్యమార్పిడి ంచే వ్యాపారస్థులూ మాత్రమే!

చాలామంది భాగ్యవంతులకది స్టేటస్ సింబల్!

గాడ్ ఫాదర్ నర్సింగ్‌హోంలో సరైన సదుపాయాలు లేవని ఫిర్యాదు వచ్చింది. అక్కడి డాక్టర్ల అశ్రద్ధవల్ల గత రెండు మాసాల్లోనూ కనీసం ఆరుగురు వ్యక్తులు మరణించారని పత్రికల్లో రిపోర్టులు వచ్చాయి.

అంతేకాదు. విచిత్రమైన కథలు నర్సింగ్‌హోం గురించి ప్రచారంలో ఉన్నాయి.

ఓ భాగ్యవంతుడికి భార్య ప్రవర్తన మీద అనుమానం కలిగింది. త్వరలోనే అది రూఢి చేసుకున్నాడు. ఆమెను పురిటికి గాడ్ ఫాదర్ నర్సింగ్‌హోంలో జేర్పించాడు. తల్లీ బిడ్డాకూడా దక్కలేదు. భాగ్యవంతుడు మరో పెళ్ళి చేసుకున్నాడు.

కోర్టులో ఓ రాజకీయ ప్రముఖుడిపై కేసు నడుస్తోంది. ఆ సమయంలో ముఖ్య సాక్షికి యాక్సిడెంటయింది. చావు బ్రతుకుల్లో ఉన్న సాక్షిని పోలీసులు గాడ్‌ఫాదర్ నర్సింగ్‌హోంలో జేర్పించారు. సాక్షి మరణించాడు. మరేనర్సింగ్ హోంలో చేర్పించినా సాక్షి బ్రతికేవాడని చాలా మంది అభిప్రాయం.

ఇలాంటి కథల కారణంగా ఊళ్ళో సంచలనం కలిగింది. ఫలితంగా ఆరోగ్య శాఖామాత్యులు ఆ విషయంలో కలగజేసుకోక తప్పలేదు.

ఆనందరావు చెప్పాపెట్టకుండా గాడ్ ఫాదర్ నర్సింగ్ హోంపై సర్‌ప్రైజ్ విజిట్ చేశాడు.

అక్కడి స్టాఫ్ తల్లడిల్లి పోయారు. మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీనివాస్ తెల్లబోయాడు.

ఆనందరావు తను వచ్చిన కారణం చెప్పాడు.

"కిట్టని వాళ్ళెందరో దుష్ప్రచారాలు చేస్తుంటారు. మీరు విన్నది నిజం కాదు–" అన్నాడు శ్రీనివాస్.

"అందుకే స్వయంగా తెలుసుకునేందుకు వచ్చాను–"

శ్రీనివాస్ ఆనందరావుకు సకల మర్యాదలూ చేశాడు. అతి వినయాన్ని చూపాడు.

నర్సింగ్‌హోం ఫైవ్‌స్టార్ హోటల్లా ఉంది. అయితే అక్కడెక్కువగా హోటల్లో ఉండే సదుపాయాలే ఉన్నాయి.

"తమరొక విషయం గమనించాలి. మా నర్సింగ్‌హోంకు వచ్చేది అధికంగా భాగ్యవంతులు. వారి జబ్బు శారీరకం కాదు. మానసికం. చిన్న సమస్యకు మనసు పాడుచేసుకుని తమకేదో అయిందనుకుని వచ్చి యిక్కడ చేరతారు. జబ్బు లేదంటే వారు నమ్మరు, తృప్తి పడరు. కాబట్టి లేని జబ్బును చెప్పి–శరీరానికి వైద్యం చేస్తున్నట్లు నటిస్తూ మనసుకు వైద్యం చేస్తాం. అదీ మా పద్ధతి." అని సంజాయిషీ యిచ్చుకున్నాడు శ్రీనివాస్.

నర్సింగ్‌హోంలో కొన్ని ఎమర్జెన్సీ మందులున్నాయి. చాలా వరకూ అవి ఎక్స్‌పయిరీ డేటు దాటినవి.

"మాకు ఎమర్జెన్సీ కేసులు తక్కువ. చెప్పాలంటే మందుల అవసరమే

విదేశీ గూఢచారులు - ఇలా ఎందరో ఉన్నారు. అంటే సమాజాన్నేలుతున్నది కేవలం ఒకవర్గం కాదు. ఎన్నోవర్గాలున్నాయి. ఇన్ని వర్గాలు కలిపి ప్రజలను దోపిడీ చేస్తున్నాయి. అందరిదీ ఒకటే లక్ష్యం కాబట్టి-అంతా ఎంతో కొంత అవగాహనకు రాక తప్పదు. అందువల్ల ఆదర్శాలు వేరైనా సమాజంలోని అన్ని వర్గాలవారూ ఒకరొకరు సహకరించుకుంటూనే ఉంటారు. మీరు కేవలం ఒక వర్గానికి చెందిన వ్యక్తి. అన్ని వర్గాలవారికీ మానర్సింగ్‌హోంతో అవసరముంది. మీరు నాజోలికి వస్తే అన్ని వర్గాలూమీ మీద తిరగబడతాయి. ఆ విధంగా యిప్పటికి ముగ్గురు రాజకీయనాయకులు పదవులు కోల్పోయారు-" అన్నాడు శ్రీనివాస్.

ఆనందరావు ముఖం ఎర్రబడింది.-" ఇది నాకు సవాలు! అన్నాడు.

"నేను సవాలు చేయడంలేదు. ఉన్నదున్నట్లు చెబుతున్నాను. మీరు మరిన్ని ప్రైవేట్ నర్సింగ్‌హోంలు సందర్శించండి ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సదుపాయం గురించి విచారాన్ని ప్రకటించండి. కొత్త మార్పులు తీసుకొస్తున్నట్లు చెప్పండి. అందువల్ల మీకు ప్రజల్లో మంచి ప్రచారం లభిస్తుంది. పార్టీలో గుర్తింపు వస్తుంది.-" అన్నాడు శ్రీనివాస్.

"నువ్వు నాకు సలహా నిస్తున్నావా.." అన్నాడు.

"అవునుసార్! మంత్రి పదవి మీకు కొత్త. అందులో ఇంకా మీరర్థం చేసుకోని కొత్త పద్ధతి వివరిస్తున్నాను. ప్రజల ముందు ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని బయట పెట్టడం ఇప్పుడో కొత్త పద్ధతి. అందువల్ల మీపలుకుబడి పెరుగుతుంది. పదవీ శాశ్వతం కూడా కావచ్చు" అన్నాడు శ్రీనివాస్.

"అందువల్ల ప్రజలకు ఒరిగేదేమిటి? అన్నాడు ఆనందరావు.

"మీకు తెలియనిదేముందిసార్! ప్రజలే ఎన్నుకోవచ్చు-తమకు చక్కని సదుపాయాలు ఏర్పడతాయని - అంతమాత్రాన మన ప్రభుత్వాలు కూడా గాడ్‌ఫాదర్ నర్సింగ్‌హోంలా ఏవీ కాకపోతాయా?" అన్నాడు శ్రీనివస్.

ఆనందరావుకి మాటలు సూటిగా తగిలాయి.

ప్రజలకు వైద్యసదుపాయం చూడాల్సిన నర్సింగ్‌హోం-కలవారి విలాసాలకు మాత్రమే ఉపయోగపడుతోంది.

ప్రజలకు న్యాయం చేకూర్చాల్సిన ప్రభుత్వం కూడా అలాంటిదేనా?

ఆనందరావ్ శ్రీనివాస్‌తో మరి మాట్లాడలేదు. అతడు మర్నాటించీ నర్సింగ్‌హోంలు, ప్రభుత్వ ఆస్పత్రులు సందర్శించి- ప్రజల్లో మంచిపేరు తెచ్చుకున్నాడు.

ఈ ప్రచారం చూసి అతడి భార్య హడలిపోయి- "మనదేశంలో డాక్టర్లంత దుర్మార్గులు లేరనిపిస్తోంది. అమ్మాయికి డాక్టరు సంబంధం రద్దు-" అంది.

ఆనందరావు నవ్వి- "నువ్వెలాగంటే ఎలా? డాక్టర్నే అల్లుడిగా చేసుకుని గాడ్‌ఫాదర్ నర్సింగ్‌హోం లాంటిదొకటి పెట్టించామంటే-పదవి లేక పోయినా మన పలుకుబడికిఢోకా ఉండదు-" అన్నాడు.

సర్‌ప్రైజ్ విజిట్స్‌వల్ల మంత్రుల పరిజ్ఞానం బాగా పెరుగుతోందనడానికి ఆనందరావో పెద్ద ఉదాహరణ. ●

కుమారి ప్రియలక్ష్మి కూచిపూడి నాట్యరంగప్రవేశం



కుమారి ప్రియలక్ష్మి శ్రీ వరాహగిరి ప్రభాకరరావుగారి కుమార్తె. నాట్య ప్రవీణ శ్రీమతి కె. సూర్యశ్రీ వద్ద ఈమె కూచిపూడి నృత్యాన్ని అభ్యసించింది. కుమారి ప్రియలక్ష్మి కూచిపూడి నాట్యరంగ ప్రవేశం (అరంగేట్రం) మదరాసులోని రాణీ సీతై హాలులో జూన్ 20వ తేదీన వివిధ రంగాలకి చెందిన ప్రముఖుల సమక్షంలో జరిగింది.

ఆ ప్రదర్శనని చూసిన వారందరూ కుమారి ప్రియలక్ష్మి నృత్యాన్ని ప్రశంసించారు. ఆకర్షణీయమైన ముఖారవిందం కలిగి, అతి సున్నితమైన హావభావాలని సైతం సునాయాసంగా ప్రదర్శించిన కుమారి. ప్రియలక్ష్మికి కూచిపూడి నాట్యరంగంలో ఉజ్వల భవిష్యత్తు ఉన్నది.

నేనూ:యాక్సిడెంటూ


రోజూ లాగానే ఆఫీసు కెళ్దామని బస్సుస్టాండు కొచ్చాను. అక్కడి దృశ్యం చూస్తే నాకు చాలా ఆశ్చర్యం ఆనందం వేసింది.

ఎందుకంటే బస్సుస్టాండులో అస్సలు జనం లేరు. రోజూ జనాన్ని తోసుకుని బస్సు ఎక్కాల్సి వచ్చేది.

నేను బస్సు స్టాండులో నించున్నాను అయిదు...పది....పదిహేను నిమిషాలైంది. ఒక్క బస్సుకూడా రాలేదు.

అప్పుడు గమనించాను....

జనం రోడ్లమీంచి గుంపులు గుంపులుగా నడుచుకుంటూ వెళ్ళిపోతున్నారు.



నాకు అనుమానం వచ్చింది. రోడ్డుమీద వెళ్ళే ఒకతన్ని ఆపాను.

ఆర్టీసీ స్ట్రయికుకదా ఈవేళ అన్నాడు.

నేను పనిచేసే ఆఫీసు చాలాదూరం. బస్సులు లేవు .... అంతదూరం నడిచి వెళ్ళడం కష్టం. అందుకని ఆటోని పిలిచాను. వాడు

"మనిషికి అయిదు రూపాయలివ్వాలి" అన్నాడు.

"నేను ఒక్కడినేకదా? ... మనిషికి అయిదు రూపాయలంటా వేం?..." అన్నాను.

"అర్రె....గదేంమాట !... గిప్పుడు ఒక్కడివే ఉన్నవ్ ... జర్ర సేపైతే వేరోళ్ల రారా...ఆళ్ళను బీ ఎక్కించుకుంటా...." అన్నాడు వాడు రుస రుస చూస్తూ.

అంటే నాతోబాటు మరో ఇద్దర్ని ఎక్కించుకుంటానన్నమాట ... ముగ్గురికీ మూడైదులు పదిహేను రూపాయలా?... మీటరేస్తే నాలురూపాయలే కదయ్యా అవుతుంది." అన్నాను గుండెలమీద చెయ్యేస్కుంటూ.

"అర్రె ఇస్కీ...గట్ల గుండెల్మీద చెయ్యేసుడేంది...గట్లపరేషానైతే సుప్పేం ఆటో ఎక్కుతావ్ సాబ్!..." అన్నాడు.

మల్లిక్

ఇంకా ఏమైనా మాట్లాడితే నా పరువు తీస్తాడని ఆటో ఎక్కి కూర్చున్నా. వాడు మాత్రం మిగతా రెండు బేరాలు తగిలే దాకా కదల్లేదు. మిగతా యిద్దరూ దొరకడానికి పదిహేను నిమిషాలు పట్టింది. అప్పుడు కదిలింది ఆటో.

ఆఫీసుకు వెళ్ళేటప్పటికి బాగా ఆలస్యం అయిపోయింది. మా ఆఫీసరు నాకు బాగా చివాట్లు పెట్టాడు.

ఆర్.టి.సి. వాళ్ళ స్ట్రయికు వారం రోజులు జరిగింది. కండక్టర్లు టిక్కెట్లు కొట్టకుండా డబ్బులు తిన్నా ఏమనకూడదు ... చెకింగ్సులు చెయ్యకూడదనిట స్ట్రయికు. చివరికి కండక్టర్లే గెలిచారు.

ఈ వారంరోజులు ఆఫీసుకు వెళ్ళడానికి చాలా బాధలు పడ్డాను. డబ్బులు ఖర్చుపెట్టడమే కాక ఆటోవాళ్ళతో నానా రకాలుగా బాధలు పడాల్సి వచ్చింది. బస్సులున్నా అంతే....అవి టైంకి రావు. వచ్చినా బస్సుస్టాపులో ఆగవు.

"ఇన్ని బాధలు పడేకంటే ఏ స్కూటరో మోటర్ సైకిలో కొనుక్కోరాదూ ?" అంటూ నా స్నేహితుడు చంద్రరావు సలహా ఇచ్చాడు.

"నీ సలహా బాగుందిగానీ మరి డబ్బులో ?" అన్నాను.

"ఆఫీసులో లోనుపెట్టు .."

వాడి సలహా నచ్చింది.

మా ఆఫీసులో స్టాఫ్‌కి ఒకే ఒక రకం లోను ఇస్తారు. అది పర్సనల్ లోన్. దాన్ని పెళ్ళి చేసుకోడానికిగానీ, మీద ఆధారపడిన వాళ్ళ పెళ్ళిళ్ళు చేయడానికిగానీ, అంటే చెల్లెళ్ళ, కూతుళ్ళ పెళ్ళిళ్ళ అన్నమాట. దానికే ఇస్తారు.

ఆలోచన రాగానే దాన్ని ఆచరణలో పెట్టేశాను. లోను అప్లికేషను ఫారం పూర్తిచేసి శాంక్షన్ చేసినట్టు సంతకం పెట్టించుకోడానికని మా ఆఫీసరు గదిలోకి వెళ్ళాను. అప్లికేషన్ని ఆయన ముందుం చాను.

"ఏంటిది ?" అన్నాడాయన కళ్ళెగరేస్తూ.

నేను చెప్పాను.

"వాహ్వాట్ ! !...ఈ మధ్యనే కదా నువ్వొక మ్యారేజీలోను పెట్టావ్ ?" అన్నాడు.


"ఆ మ్యారేజీలోను మా చుట్టాలాయన ఎవరికో డబ్బు అవసరం అయి నన్ను సర్దమంటే పెట్టానండీ...."

మరి పోయిన సంవత్సరం కూడా ఒక మ్యారేజీలోను పెట్టినట్టున్నావ్ ?"

"ఆ మ్యారేజిలోను స్టీలు ఆలమరా. కుర్చీలు వగైరాలు కొనడానికి తీసుకున్నానండీ...."

"మరి ఈ మ్యారేజిలోను ?"

"ఈమ్యారేజీలోను స్కూటరు కొంటానికి పెట్టానండీ..." అన్నాను.



"వెరీవైస్...వెరీవైస్...అయితే ఇక ముందు ఆఫీసుకు ఆలస్యంగా రావన్న మాట...." అనేసి నా అప్లికేషనుమీద లోన్ శాంక్షన్ చేసినట్టు రాసి సంతకం చేసేసాడు.

లోను డబ్బు చేతికి అందింది.

చంద్రం, నేను కలిసి వెళ్ళి స్కూటర్ కొన్నాం. ఆరోజునుంచీ నా కష్టాలు గట్టెక్కాయ్...నేను రోజూ ఆఫీసుకి కరెక్ట్ టైంకే చేరుకుంటున్నాను. స్కూటర్‌మీద వెళ్తూ బస్సుస్టాండ్‌లో నిలబడ్డ జనాన్ని చూస్తుంటే నాకు జాలివేస్తుంది...అదో వాళ్ళని చూస్తే కసిగా నవ్వాలని అనిపిస్తుంది.

కానీ....

ఆ రోజు...

రాత్రి సెకండ్ షో సినిమాకి వెళ్ళడం వల్ల ఉదయం మెలకువ రాలేదు. చాలా ఆలస్యంగా నిద్ర లేచాను. టైం చూస్తే పదిన్నరైంది.

గబగబా భోజనంచేసి ఆఫీసుకిబయలుదేరా స్కూటర్‌మీద.

త్వరగా వెళ్ళాలి! కంగారు!!...

నా కర్మకాలి ట్రాఫిక్ సిగ్నల్ ఉన్న ప్రదేశాన నేను వెళ్ళగానే రెడ్‌లైట్ పడుతోంది.

దాంతో మరింత హడావిడి పడిపోయాను.

స్కూటర్ స్పీడు పెంచాను. ఎక్కడి నుంచి వచ్చిందో హఠాత్తుగా ఓ ఎద్దు పక్కసందు ఇరుకు సందులోంచి రివ్వున మెయిన్‌రోడ్డు మీదికి దూసుకు వచ్చి నా స్కూటర్‌కి అడ్డుపడింది. అప్పటికీ నేను బ్రేకు నొక్కానుగానీ ఒకటిన్నర క్షణాలు ఆలస్యం చేసినట్టున్నా...

క్రీ.........రో.......ష......
ఢన్!


నా స్కూటర్ ఎద్దుని గుద్దుకుని ఆగిపోయింది కానీ నేనుమాత్రం ఆగలేదు. సూపర్ మ్యాన్‌లా రివ్వున గాల్లో పదిఅడుగుల దూరం వెళ్ళి దబ్బున నేలమీద పడ్డాను. మోచేతులూ, మోకాళ్ళూ కొట్టుకుపోయాయ్. వాటిని చూసుకుందాం అనుకుంటుండగా రివ్వున ఓ లారీ నా మీదికి వచ్చేయ్యడం కనిపించింది.

వెంటనే నేను నేలమీద కూర్చునే కప్పలా పక్కకి గెంతాను. కానీఅట్నుండి ఆటో సర్రున దూసుకు వస్తోంది. మరో సారి కప్పలా ఇంకో వైపుకి గెంతాను. లారీ, ఆటో రెండూ వెళ్ళిపోయాయ్ రోడ్డుమీంచి లేచి కుంటుకుంటూ నాలుగ


ఇరవైఏళ్ళ యువకవితో పత్రికా సంపాదకుడు: "ఈ పద్యాలు మీరు రాసినవేనా?"

"అవును. అవి పూర్తిగా నేను రాసినవేనండి."

"నమస్కారం రాయప్రోలు సుబ్బారావుగారూ! మీకు ఎనభైఏళ్ళ దాటయని ఎవరో అబద్ధం చెప్పారు నాతో."



డుగులు వేశానో లేదో కను కొసలనుండి ఇందాక నేను స్కూటర్‌తో గుద్దిన ఎద్దు నావైపు దూసుకు రావడం కనిపించింది. నేను కుంటుతున్నానన్న విషయం కూడా మర్చిపోయి పక్కకి ఒక్క జంపింగు చేశాను. ఎద్దు కూడా ఎంతో సమయ స్ఫూర్తితో పక్కకి జంపింగు చేసి నన్ను పొడవబోయింది. నేను నడుం కాస్త వెనక్కి వొంచా... ఎద్దు సర్రున నా వెనక భాగాన్ని రాసుకుంటూ దూసుకు పోయింది. ఆ రాపిడికి నేను ఎగిరి బోర్లా పడ్డాను.



లేవాలని ప్రయత్నించానుగాని ఒక ఏనుగుని నావీపుమీద కూర్చోబెట్టినట్టు లేవ లేక పోయాను. ఆ దారిన పోయేవాళ్ళు నన్ను లేపి నిలబెట్టారు. ఓ సోడా కొట్టి నాకు తాగించారు. అందులో ఒకరు నన్ను దగ్గర్లోని ఆసుపత్రికి నా స్కూటర్‌మీదే తీసుకెళ్ళి నా చేతులకీ, ఒక కాలుకీ కట్లు కట్టించి, మొహానికో ప్లాసరు ప్లస్ ఆకారంలో అతికింపజేసి నన్ను స్కూటర్ వెనకాల మళ్ళీ కూర్చోబెట్టుకుని ఇంటి దగ్గర దింపి వెళ్ళిపోయాడు.

రాత్రికి జ్వరం వచ్చిందిగానీ డాక్టరు గారిచ్చిన మాత్ర వేసుకుని పడుకున్నాను. తెల్లారి ఆలస్యంగా లేచాను. జ్వరం తగ్గిందిగానీ ఒళ్ళంతా నొప్పులు కలవెం దుకు వేస్తు చెయ్యాలని ఆఫీసుకు బయలు దేరా. చేతులకీ, ఓ కాలుకి కట్టుంది కాబట్టి స్కూటర్‌ని ఇంటిదగ్గరే వదిలేసి ఆఫీసుకి బస్సులో వెళ్ళాను.

ఆఫీసుకెళ్ళేసరికి అరగంట లేటైంది. అటెండెన్సు రిజిస్టరు లోపలికి వెళ్ళి పోయింది.

నేను కుంటుకుంటూ ఆఫీసరు గది లోకి వెళ్ళాను.

"ఆఫీసుకు లేటుగా వచ్చినందుకు ఈవేళేం కుంటిసాకు చెప్పదల్చు కున్నావ్?" అన్నాడు ఆఫీసరు కొరకొరా చూస్తూ.

నేను నా చేతులు చూపించాను.

"ఊ......హు!" అన్నాడతను.

తరువాత కాళ్ళు చూపించాను.

ఓహో...." అన్నాడు కళ్ళెగుర వేస్తూ.

"స్కూటర్ యాక్సిడెంటయ్యిందండీ..." అన్నాను.

"ఏదీ చేతులిలా చాపు..."

నేను చేతులు ముందుకు చాపాను. అతను వాటిని కుక్కలా స్నిఫ్ చేస్తూ వాసన చూశాడు.

తరువాత సీట్లోంచి లేచి ఇవతలికి వచ్చి మోకాళ్ళమీద కూర్చుని ముందుకి వంగి నా కాలుకి ఉన్న కట్టుని వాసన చూశాడు.

"నిజంగా దెబ్బలేనండీ... ఊరికే బ్యాండేజీ కట్టుకోలేదు." అన్నాను నేను.

సందేహం తీరక మళ్ళీ ముందుకి వంగి వాసన చూశాడు. అయొడిన్ వాసన వస్తుందో లేదోనని.

సరిగ్గా అప్పుడే మా అకౌంటెంటు తలుపు తోసుకుని గదిలోకి వచ్చాడు.

ఆఫీసరు కంగారుగా తలెత్తి చూశాడు.

"అబ్బే...నేనేం కాళ్ళు మొక్కడం లేదు...నాకేం అవసరం ఇతని కాళ్ళు మొక్కడానికి. ఇతనేమైనా మినిష్టరు క్యాండిడేటా?... కాలుకున్న బేండేజీ వాసన్జూస్తున్నా... హిహిహి... అవును కదోయ్..." అన్నాడు నావంక చూస్తూ.

"అవునండీ..."

"నువ్వుకూడా వాసన్జూడు" అన్నాడు పైకిలేస్తూ అకౌంటెంటుతో.

"అబ్బే .... ఎందుకులెండి ... నిజంగానే దెబ్బలు తగిలినట్టున్నాయ్" అన్నాడు ఎకౌంటెంటు మొహమాటంతో.

ఆఫీసరు గుర్రుగా చూశాడు.

"ఊ...." అంటూ నా వైపుకి తిరిగాడు ఆఫీసర్. "ఇంతకీ నీకు యాక్సిడెంటు ఎలా జరిగిందోయ్?"


నేను నాకు జరిగిన యాక్సిడెంటు గురించి వివరంగా చెప్పసాగాను.

వాళ్ళు కళ్ళు ఇంతింత చేసుకుని వింటూ మధ్య మధ్యలో గుండెలమీద చెయ్యేసుకుని "అమ్మో...భలేప్రమాదం తప్పిందే ... ప్రాణం పోవల్సిందేనన్న మాట...బాగా తప్పించుకున్నావే..." అంటున్నారు.

వాళ్ళు అలా వింటుంటె నాకు చాలా మూడ్ వచ్చింది. బాగా వర్ణించి చెప్పాను.

తరువాత నా సెక్షనుకి వెళ్ళి సీట్లో కూర్చున్నాను. సెక్షన్లోని జనం మొత్తం నా కట్లు చూశారు. వాళ్ళు ఏమైందని అడిగాడు.

నేను హీరో పోజుపెట్టి నేను స్పీడుగా స్కూటర్‌మీద వెళ్తుంటే ఎద్దు ఏ విధంగా అడ్డు వచ్చిందీ, నేను స్కూటర్‌మించి ఎలా దూకిందీ తరువాత లారీ మీదికివస్తే ఎలా జంప్ చేసిందీ, ఆ తరువాత నా మెళకువలన్నీ ఉపయోగించి ఆటోకి అందకుండా ఎలా దూకిందీ, చివరికి ఎద్దు పొడవడానికొస్తే మెరుపులా నా నడుం వెనక్కి వంచి పోటునుండి ఎలా తప్పించుకుందీ, వాళ్ళకి చెప్పాను. నేను కాబట్టి అలా తప్పించుకున్నానుగానీ వేరే



వాళ్ళయితే లారీకో, ఆటోకో, ఎద్దు కొమ్ముకో బలయిపోయి ఉండేవారని చెప్పాను.

వాళ్ళు నేను చెప్పేది అలా నోళ్ళు తెరుచుకుని వింటుంటే నాకు సరదాగా అనిపించింది.

ఆరోజు మొత్తం ఆఫీసులో స్టాఫ్‌కి నాకు జరిగిన యాక్సిడెంటు గురించి చెప్పడంతో సరిపోయింది.

ఆఫీసునుండి బయటకు వచ్చాను.

బస్సుస్టాపులో జనం నా చేతులకీ, కాళ్ళకి ఉన్న కట్లు చూసి ఏమైందని అడి

గాను. వాళ్ళకీ చెప్పాను.

బస్సు ఎక్కిన తరువాత బస్సులో పరిచయం ఉన్న ఒకతని దృష్టిలో నా కట్లు కనబడ్డాయి.

ఆయనకీ చెప్పాను.

మా కాలనీలో బస్సుస్టాపులో దిగగానె అక్కడ ఒకళ్ళిద్దరు నన్ను చూసి ఏమైందని అడిగారు. వాళ్ళకి చెప్పేసరికి నాకు కాస్త సహనం చచ్చింది.

బస్సుస్టాపునుండి ఇంటికి వెళ్ళేదార్లో పలుకరించినవరికి యాక్సిడెంటు గురించి చెప్పాల్సి వచ్చింది.

అందరికీ ఇలా చెప్పుకుంటూ వచ్చే సరికి దవడలు పీకుతున్నాయ్.

మర్నాడు మళ్ళీ అందరూ అడగడం మొదలైంది. ఇంటినుండి బస్సుస్టాండు కెళ్ళేదాకా అడిగిన వాళ్ళకి, బస్సు స్టాండులో అడిగినవాళ్ళకి, బస్సులో అడిగిన వాళ్ళకి, మళ్ళీ అక్కడ బస్సు దిగి ఆఫీసుకెళ్ళే దార్లో అడిగిన వాళ్ళకి అందరికీ యాక్సిడెంటు గురించి చెప్పాల్సి వచ్చింది.

ఆరోజు ఆఫీసులో క్రితంరోజు శలవులో ఉన్నవాళ్ళు అడిగారు ఏమైందని. మళ్ళీ వాళ్ళందరికీ విపులంగా జరిగింది చెప్పాల్సి వచ్చింది.

క్రితంరోజు యాక్సిడెంటు గురించి చెప్పడంలో ఉన్న ఉత్సాహం ఆ రోజు లేదు. ఎవడైనా కట్టువంక చూసి అడిగితే చాలు గూబ పగలగొట్టాలనిపిస్తోంది.

పది నిముషాలకోసారి ఎవడో ఒకడు అడుగుతూనే ఉన్నాడు.

ఇంటికి వెళ్ళాక నాకోసం గుమ్మంలో చంద్రరావు ఎదురుచూస్తూ కనబడ్డాడు.

నాకు చిర్రెత్తుకొచ్చింది

"అడిగావంటే తంతా" అన్నాను రూమ్ తాళం తీస్తూ.

చంద్రరావు నవ్వాడు.

"ఎందుకురా అంతకోపం ... నేనేం డబ్బులు అప్పు ఇవ్వమని అడగడానికి రాలేదు...నీకు యాక్సిడెంటు అయ్యిందని ఎవరో చెప్తే చూద్దామని వచ్చాను ... అవునూ ఎలా అయ్యింది? అన్నాడు కట్ల వంక జాలిగా చూస్తూ.

నేను నిస్పృహతో కుప్పకూలి పోయాను.

వారం రోజులపాటు ఇలా నరక యాతన అనుభవించాను అందరికీ చెప్ప లేక.

వారం తరువాత నా కట్లు విప్పేశారు. నేను తేలికగా ఊపిరి పీల్చుకున్నాను. ఇంక ఒంటిమీద కట్లు కనిపించవు కాబట్టి ఎవరూ యాక్సిడెంటు గురించి అడగరు.

కట్లు విప్పేశారు కాబట్టి ఆ రోజు ఆఫీసుకి స్కూటర్‌మీద వెళ్ళాను.

నా సెక్షనులో పని చేసుకుంటుండగా నా దగ్గరికి పక్క డిపార్టుమెంట్లోని విశ్వనాథం వచ్చాడు.

"నేను పదరోజులక్రితం ఊరెళ్ళాను. ఈవేళే జాయిన్ అయ్యాను. రాగానే చెప్పారు...నీకు పోయిన వారం యాక్సిడెంటయిందటగా?... ఎలాగయింది?" అని అడిగాడు.

నేను కోపంతో, బాధతో భయంకరంగా అరిచాను...

"ఈ........."

విశ్వనాథం తెల్లబోయాడు.

"పాపం... యాక్సిడెంటువల్ల మతి కాస్త స్థిరం తప్పినట్టుంది ..." అని గొణుక్కుంటూ వెళ్ళిపోయాడు.


ఇంక ఆ రోజంతా ఆఫీసులో వారం రోజులుగా రానివాళ్ళు "నీకు యాక్సిడెంటయిందటగా మేం ఆఫీసులో లేనప్పుడు ఎలాగయింది" అని అడగడం మొదలు పెట్టారు. నాకు పిచ్చెక్కి పోయింది.

సాయంత్రం స్కూటర్‌మీద ఇంటి కెళ్తున్నాను.

వెధవలు ... నాకు యాక్సిడెంటయితేనేం...ఛస్తేనేం వీళ్ళకేందుకు? ... ప్రతి ఒక్కడికీ వివరాలు కావాలి. ఆఫీసులో ఇంతసేపూ చంపుకు తిన్నారు. తరవాత ఇంటికెళ్ళాక కాలనీలో చంపుకు తింటారు .... బజార్లో ఎక్కడ బడితే అక్కడ తెలిసిన వాళ్ళందరూ అడుగుతారు ... ప్రాణాలు తీస్తారు ... ఛీ...

కోపంతో జుట్టుపీక్కున్నా స్కూటరు హేండిలు వదిలేసి...అలా రెండు క్షణాలే అంతే ....

ఎదురుగుండా లారీ దూసుకు వస్తోంది. మరో పక్కనుండి ఈసారి పంది అడ్డు వచ్చింది. గబుక్కున హేండిలు పట్టుకున్నా....బ్యాలెన్సు తప్పింది....



"క్రీ...ఈ....ష్...."

* * *

నేను మెల్లగా కళ్ళు తెరిచాను.

నేను ఆసుపత్రిలో బెడ్‌మీద ఉన్నాను

నా చుట్టూ.......


నా పరిచయస్థులు, ఆఫీసుస్టాఫు, నా ముఖంలోకి ఆతృతగా చూస్తున్నారు.

యాక్సిడెంటు ఎలాగయిందో తెలుసుకుందామని....

రాజకీయాల్లో శత్రువర్గాలకు సంబంధించిన ఇద్దరు రాజకీయనాయకులకు ఎలాగైనా స్నేహం కలపాలని ఒక పెద్దమనిషి ప్రయత్నించాడు. ఇద్దర్నీ విందుకు ఆహ్వానించి ఒకరితో మరొకరు కలుపుగోలుతనంగా మాట్లాడమని ఆదేశించాడు.

"మీరు నాకు ఏం జరగాలని వాంఛిస్తున్నారో నేనూ మీకు అదే జరగాలని వాంఛిస్తున్నాను." అన్నా డొక నాయకుడు.

"చూశారా...మొదటి మాటలోనే మళ్ళీ శత్రుత్వాన్ని ఎలా వెళ్ళకక్కుతున్నాడో! ఎంతెంత శాపాలు పెట్టేస్తున్నాడో!" అన్నాడు రెండో వ్యక్తి.





మేనంపాటి భాస్కర్

ఎయిర్ బస్ విమానం ముక్కు నేలకు రాచుకుంటూ పోవడం వల్ల అదే బ్రేకులా పని చేసి విమానం వేగం తగ్గింది.

రన్‌వే అంచుని తాకబోతుండగా ఆగిపోయింది విమానం.

"దటీజ్ సవ్యసాచి ! అన్నాడు ఏయిర్‌పోర్టు కంట్రోల్ టవర్‌లో ఉన్న ఒక అధికారి, మెప్పుదలగా.

సవ్యసాచి నేర్పరితనమూ, ఆ విమానంలో పయనిస్తున్నవారి అదృష్టమూ రెండూ కలిసి గండాల సుడిగుండంలోనుంచి మరోసారి ఆ విమానాన్ని బయట పడేశాయి.

మళ్ళీ అలవాటయిన తతంగమే.

విమానానికి స్టెప్స్ అమర్చారు. కాక్‌పిట్ డోర్ తెరుచుకుంది. పైలట్లు బయటికి వచ్చారు.

ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ సిబ్బంది త్వరత్వరగా విమానాన్ని సమీపించి

జరిగిన కథ:

సుజాత. కాషియర్‌గా పనిచేస్తున్న బాంక్‌ను దోచుకుంటారు శత్రుఘ్న, ఇక్బాల్, విక్టర్. ఆశించినంత డబ్బు దొరక్క ఒక విమానాన్ని హైజాక్ చేయాలని నిర్ణయించుకొని హైజాక్ చేస్తారు.

పది కోట్ల రూపాయలు తమకు ఇచ్చి, పాకిస్తాన్‌కి పోనివ్వాలని అడుగుతారు. ఫ్యూయెల్ అయిపోవస్తుండటంతో విమానాన్ని ఒక పాతకాలపు ప్రైవేట్ ఎయిర్ స్ట్రిప్ మీదదిగుతుంటే తమ డిమాండ్లు తీర్చేవరకూ గంట కొకరి చొప్పున చంపుతానని బెదిరిస్తాడు శత్రుఘ్న. యాదృచ్ఛికంగా జైన్, బోస్, రంజన్ అనే వ్యక్తులు చనిపోతారు. ఈలోగా ప్రభుత్వం తమ డిమాండ్స్‌కి ఒప్పుకున్నట్లుగా మెసేజ్ వస్తుంది.

శత్రుఘ్న బలవంతం మీద సరైన కండిషన్‌లో లేని విమానాన్ని టేకాఫ్ చేస్తాడు. మద్రాసు విమానాశ్రయం మొత్తాన్ని ఖాళీచేసి విమానం దిగడానికి ఏర్పాట్లు చేస్తారు. పూర్తిగా ఫ్యూయెల్ అయిపోతుంది. విమానంలో చాలా సిస్టమ్స్ ఫెయిలవుతాయి. వెనుక చక్రాలు సరిగ్గానే దిగుతాయి కానీ, ముక్కు దగ్గిర చక్రాలు క్రిందికి దిగక ముక్కు విపరీతమైన వేగంతో రన్‌వేను తాకుతుంది.

(ఇక చదవండి !)

దాన్ని చెకప్ చేశారు.

అందరూ ఏకగ్రీవంగా తెల్చుకున్నది ఒకటే. ఏ అదృష్ట దేవతో ఏ అదృశ శక్తో ఈ విమానాన్ని ఇంతవరకూ ఇన్ని ప్రమాదాల నుంచి కాపాడుతూఉంది లేకపోతే, ముక్కు నేలకు తగిలిన రాపిడికి విమానం ధ్వంసమై ఉండవలసిందే

ప్రమాదంలోనుంచి బయట పడింది గానీ, ఈ ఎయిర్‌బస్సు ఇంక ఎయిర్ జర్నీ చెయ్యలేదు — కనీసం కొన్ని మేజర్ రిపెయిర్లు చేసేవరకూ !

"నాన్సెన్స్ !" అన్నాడు శత్రుఘ్న. అది వినగానే "ఎయిర్ బస్సు కాకపోతే ఎయిర్ షిప్పు అరేంజ్ చెయ్యండి. మేము ఈ దేశం వదిలి వెళ్ళిపోవాలి. అది తప్పదు."

"ఈ దేశం నుంచి ఏమిటి, ఈ లోకంలోనుంచే నిష్క్రమిస్తావ్, చూస్తూఉండు!" అనుకున్నాడు ఆ మాటలను రేడియోద్వారా విన్న హోమ్ మినిస్టరు కోపంగా.

మినిస్టరుగారి ఆలోచనలను అర్థం చేసుకున్నట్లు తల పంకించాడు అయోమయం ప్రొఫెసరు సుందరం. ఆయన మెదడులోని ప్రతి గ్రేసెల్‌కూడా యాక్టివేట్ అయి అమలులో పెట్టవలసిన ప్లానుగురించి తీక్షణంగా ఆలోచిస్తోంది. ఆ తీవ్రమైన ఆలోచనలో నుంచి బయట పడకుండానే ఆయన లెటర్ పాడ్‌మీద కొన్ని పాయింట్లు నోట్ చేసుకున్నాడు. ఇంకు అయిపోతున్న పాతకాలపు పార్కరుపెన్ను ఒక చుక్క సిరాను కక్కింది. పరధ్యానంగా దాన్ని కర్చీఫుతో అద్ది, బ్లాటింగ్ పేపరుతో నుదురు తుడుచుకుంటూ తల ఎత్తాడు ఆయన.

ఇది గమనిస్తున్న ఇన్‌స్పెక్టర్ రెడ్డి నవ్వు దాచుకుంటూ మొహం పక్కకి తిప్పుకున్నాడు.

ఇదంతా జరుగుతోంది ఢిల్లీ పాలం ఎయిర్‌పోర్టులో.

ఇక్కడ మెద్రాసు మీనంబాక్కం ఎయిర్‌పోర్టులో—

మళ్ళీ హడావిడిగా చర్చలు మొదలయ్యాయి. ఢిల్లీతో రేడియో కాంటాక్టు ద్వారా ఆదేశాలు అందిన తర్వాత బాంబేనుంచి ఇంకో విమానం తెప్పించడానికి నిర్ణయం జరిగింది. దాన్లో వెళతారు హైజాకర్లు.


వెంటనే బాంబే ఎయిర్‌పోర్టుని కాంటాక్ట్ చేశారు. ఎయిర్‌బస్ విమానాలు ఏవీ స్పేర్ చెయ్యడానికి వీలుగా లేవని సమాధానం వచ్చింది.

"ఎయిర్‌బస్ విమానాలేవీ రెడీగా లేవు." అన్నాడు ఎయిర్‌పోర్టు అధికారి ఒకాయన, శత్రుఘ్నతో.

"ఎయిర్‌బస్ లేకపోతే, బోయింగ్ 737లు లేవా ? బోయింగ్ 747లు లేవా? అవ్రోలు లేవా ? ఏదోఒక ఎయిర్‌క్రాఫ్ట్ తెప్పించు." అన్నాడు శత్రుఘ్న విసురుగా.

"ఓకే! ఓకే! మాటవరసకు మరో ఎయిర్‌క్రాఫ్ట్ తెప్పించామే అనుకుందాం. దాన్ని నడపగలిగిన పైలట్ దొరకొద్దూ ? హైజాక్ కాబడుతున్న ప్లేన్‌ని నడపడానికి మెడకాయమీద తలకాయ ఉన్న ఏ పైలట్ ముందుకొస్తాడు ?"

"దటీజ్ యువర్ ఫ్యూనరల్ ! నీ చావు నువ్వు చావు ! కానీ నాకు వెంటనే



మరో ఎయిర్‌క్రాఫ్ట్ కావాలి ! దటీజ్ దట్ !"

మాట్లాడకుండా, గిరుక్కున వెనక్కి తిరిగి వెళ్ళిపోయాడు ఆ అధికారి. విసురుగా వెనక్కి తిరగడంలోనే, ఆయన కోపమంతా బయట పడిపోతోంది.

మరో గంట గడిచిన తర్వాత బోయింగ్ 737 మోడలు విమానం ఒకటి ఖాళీగా వచ్చి మెద్రాసు విమానాశ్రయంలో దిగింది.

"దీని కెపాసిటీ ఎయిర్‌బస్‌లో సగంకంటే తక్కువ. నూట ఇరవైఆరు సీట్లు మాత్రమే ఉంటాయి. బందీగా ఉన్న ప్రయాణీకులందరినీ దీన్లో తీసుకెళ్ళడం కుదరదు. చాలా మందిని వదిలెయ్యాలవసి వస్తుంది నువ్వు." అన్నాడు ఎయిర్‌పోర్టు అధికారి.

చాలాసేపు ఆయన కళ్ళలోకి చూసి, తర్వాత నిదానంగా అన్నాడు శత్రుఘ్న. "ఓకే! ఏదో ఒక విధంగా సగంమంది హోస్టేజెస్‌ని వదిలేసేలా చూస్తున్నావన్న మాట ! కానీ గుర్తుంచుకోండి : ఇంకా చాలా ప్రాణాలు నా గుప్పెట్లో ఉన్నాయ్ : మంకీ బిజినెస్ చెయ్యొద్దు !

"ఓకే ?"

అతి కష్టంమీద కోపాన్ని ఆపుకుంటూ చూశాడు ఆయన.

బోయింగ్ 737ని నడిపే పైలట్ కోసం వెదకడం మొదలయింది.

పైలట్లు చాలామందే ఉన్నా తెలిసి తెలిసి సింహం నోట్లో తల పెట్టడానికి ఎవరు ముందుకొస్తారు ?

ఇంక గంట గడిచిన తర్వాత సవ్యసాచివైపు తిరిగాడు శత్రుఘ్న.

"ఎయిర్‌బస్ నడిపే సీనియర్ పైలట్‌వి నువ్వు. ఇంతకుముందు నిశ్చయంగా దీనికంటే చిన్న విమానాలు నడిపి ఉంటావు. జెట్ విమానాల్లో బోయింగ్ 737 కూడా నడిపే ఉంటావ్. అవునా? నిజం చెప్పు! లేకపోతే నిర్దాక్షిణ్యంగా నిన్ను

చంపేస్తాను."

తప్పనిసరై తల ఊపాడు సవ్యసాచి, "అవును! బోయింగ్ 737 జెట్స్ కూడా నడిపాను నేను." అన్నాడు అస్పష్టంగా.

"మరేం రోగం! ఈ బోయింగ్‌ని కూడా నువ్వే నడపబోతున్నావ్. నువ్వు మాకు పాత కాపువి. లాంగ్‌లివ్ అవర్ ఫ్రెండ్‌షిప్! ఈ కుర్రపైలట్ నీకు అసిస్ట్ చెయ్యగలడు! నాకానమ్మకం ఉంది!"

సవ్యసాచి ఏదో గొణిగి, ఊరుకున్నాడు.

"ఎక్స్‌క్యూజ్ మీ సర్!" అంది ఎయిర్ హోస్టెస్ మోనికా, వినయంగా అందరూ ఆమెవైపు చూశారు.

"మధ్యలో నీ నస ఏమిటి? అన్నాడు శత్రుఘ్న.

"చెబుతున్నందుకు ఏమీ అనుకోకండి! పైలట్ల జాబ్ చాలా కష్టమైంది. అందరూ అనుకునేటట్లు వారానికి కొద్ది గంటలపాటు అషామాషీగా గాల్లో ఎగిరి వేలకు వేలు జీతం, అలవెన్సులూ తీసుకునే ఉద్యోగం కాదు అది. వారానికి అతి కొద్ది గంటలే పైలట్లు పని చెయ్యడానికి ఒక ముఖ్య కారణం ఉంది."

"ఏమిటది?"

"టెన్షన్! అనుక్షణం అలర్టుగా ఉండాలి పైలట్లు! క్షణాలమీద అంచనాలు వేస్తూ, మారుస్తూ, గాలి కరెంట్లను గమనిస్తూ, విమానం మోస్తున్న బరువునూ, దాని సెంటర్ఆఫ్ గ్రావిటీని గుర్తుపెట్టుకుని లెఖ్ఖప్రకారం సరైన ట్రిమ్‌నూ, ఇంజన్ పవర్‌నీ ఉపయోగిస్తూ, ఎన్నెన్నో కాల్‌క్యులేషన్లు, ఎన్నెన్నో జాగ్రత్తలు తీసుకుంటూ అపారమైన టెన్షన్‌కి లోనవుతుంటారు. అందుకే ఎక్కువ గంటలసేపు పైలట్లు ప్లేన్‌ని నడపకూడదు. బాంబేనుంచి లండన్ హీత్రూ ఎయిర్ పోర్టుకి చేరేలోపల రోమ్ ఎయిర్‌పోర్టులో పైలట్లు మారతారు. అంతెందుకు మిస్టర్ శత్రుఘ్నా! హైదరాబాద్ నుంచి తిరపతి వెళ్ళే నైట్ బస్సు డ్రైవర్లుకూడా మధ్యలో మారతారు.

కానీ ఇది బస్సు కాదు మిస్టర్ శత్రుఘ్నా! బోయింగ్ జెట్! మరొక్కసారి ఆలోచించండి!"

"ప్రతిదానిలో నువ్వు వేలు పెట్టకు! నీపని నువ్వు చూసుకో! యూ స్వీట్ లిటిల్ ఇడియట్!" అన్నాడు శత్రుఘ్న, తనకు తెలియకుండానే గొంతులో అతి కొద్ది కొద్దిగా ఆర్ద్రత పలికిస్తూ.

మొహం చిన్నబుచ్చుకుంది మోనికా,

అతనికి తెలుసు ఆమె ఆరాటానికి కారణం ఏమిటో! ఆ పైలట్లలో జూనియర్ ఆమెకి కాబోయే లైఫ్ పార్ట్‌నర్ అని అర్థమయిపోతూనే ఉంది. అందుకే అతని క్షేమం పట్ల ఆమెకి అంత ఆతృత!

"మోనికా చెప్పిన దానిలో చాలా నిజం వుంది!" అన్నాడు ఎయిర్‌పోర్టు అధికారి. "సవ్యసాచీ, వినోద్‌రవీ నిన్న సాయంత్రం నుంచి ప్లేన్‌ని పైలట్ చేస్తూనే ఉన్నారు. అదికూడా అతి అసాధారణమైన పరిస్థితులలో! జస్ట్ ఇమాజిన్!



అంత ఫాటిగ్(అలసట)లో ఉన్న పైలట్లని, అలవాటు తప్పిన మొదటి విమానంలో తీసుకెళ్ళమని అడగటం ఎంత ప్రమాదకరం! మిస్టర్ శత్రుఘ్నా! నువ్వు చిన్నపిల్లాడివి కావు-ముందుకెళ్ళి వట్టు : ఓకే!"

"నో!" అన్నాడు శత్రుఘ్న, ఒకే అక్షరంతో జవాబు చెబుతూ.

"మీ అందరి శ్రేయస్సు కోరే చెబుతున్నాను. సవ్యసాచినీ, వినోద్ రవినీ కాస్త రెస్టు తీసుకోనీ! రేపు పొద్దున్నే మిమ్మల్ని పాకిస్తాన్‌కి పంపించేస్తాం. కనీసం దీనికన్నా ఒప్పుకో!"

కొద్దిసేపు ఆలోచించి, "సరే అలాగే ఏడు!" అన్నాడు పరుషంగా, "కానీ సొమ్ము! తప్పేది?"

ఆ అధికారి తన సబార్డినేట్‌కి సైగచేశాడు. అతను వెళ్ళి ఒక ఖరీదైన పెద్ద సూట్‌కేస్ తెచ్చాడు.

"తెరిచి చూడు!" అన్నాడాయన శత్రుఘ్నతో.

శత్రుఘ్న నవ్వాడు.

"బ్రీఫ్‌కేసు ఓపెన్-చెయ్యగానే బాంబు పేలే ఏర్పాటేదన్నా చేశారా? నువ్వే తెరు బుజ్జీ!"

అప్రసన్నంగా బ్రీఫ్‌కేసు తెరిచాడు ఆయన. లోపల బాంబు లేదు. కానీ డబ్బు ఉంది. అమెరికన్ డాలర్లు కట్టలు కట్టలు.

"దట్స్‌గుడ్!" అన్నాడు శత్రుఘ్న సంతృప్తిగా-సూట్‌కేస్ మూసి ఇక్బాల్‌కి అందించాడు.

"నౌ, మీరందరూ లాంజ్‌లో భోజనాలుచేసి విశ్రమించవచ్చు. తెల్లవారు ఝామునే మీ ప్రయాణానికి అన్ని ఏర్పాట్లూ చేస్తాం." అన్నాడు ఎయిర్‌పోర్టు అధికారి.

"వద్దు! ఇక్కడే సర్వ్ చెయ్యండి డిన్నర్లు" అన్నాడు శత్రుఘ్న.

"నీఇష్టం!" అని వెళ్ళిపోయాడు ఆయన.

బోయింగ్ 787 సీటింగ్ కెపాసిటీ తక్కువ కాబట్టి సగానికి సగంమంది పాసెంజర్లను మెడ్రాసులో విడుదల చేసెయ్యాలి. ఆ ప్రయత్నంలోనే ఉన్నాడు శతృఘ్న.

తమలో మరి కొంతమంది విడుదల కాబోతున్నారని తెలియగానే ప్రతివాళ్ళలో ఆశ! గ్రహపాట్లుకొద్దీ తాము విడుదల కాకుండా బందీలుగానే ఉండవలసి వస్తుందనే భయం! ఇండియాపట్ల నిరంతర శతృత్వం ప్రదర్శించే దేశానికి వెళ్ళిపోవలసి వస్తుందేమో అన్న దిగులు! ఆ తర్వాత ఏమవుతుందనే ఆతృత!

నరాలు తెగిపోయే సస్పెన్సు ఫీలవుతున్నారు ప్రతి ఒక్కళ్ళూ!

"శతృఘ్న అందరినీ పరికించి చూస్తున్నాడు.

"ఇక్బాల్!"

"చెప్పు షాట్‌గన్!"

"ఆడవాళ్ళనూ, పిల్లలనూ రిలీజ్ చేసేస్తే బాగుంటుంది అనుకుంటా!"

"అది తెలివైన పని కూడానూ!" అన్నాడు ఇక్బాల్.

శాలినిని విడుదల చేయించడం ఎలాగా అని బుర్ర బద్దలు కొట్టుకుంటున్న విక్టర్ సమస్య గోటితో తీసేసినట్టు తీరిపోయింది.

"ఆడవాళ్ళూ పిల్లలూ అందరూ ఒక పక్కకి వచ్చి నిలుచోండి!" అన్నాడు శతృఘ్న.

ఆమాట వినగానే, అందరికంటే ముందు శాలిని అటువైపు నడిచింది,

"ఏయ్! నువ్వు! నువ్వు కదలద్దు!" అన్నాడు శతృఘ్న గట్టిగా.

తన నెత్తిమీదే పిడుగు పడ్డట్టు దిగ్భ్రాంతి చెంది చూస్తూ నిలబడి పోయింది శాలిని.

"షాట్‌గన్!" అన్నాడు విక్టర్ పెదిమలు తడి చేసుకుంటూ. "అదేమిటి? ఆడవాళ్ళనీ, పిల్లలనీ వదిలేస్తానని నువ్వేగా అన్నది."

"అన్నాను! కానీ మన దగ్గర శాలినిలాంటి పేరు ప్రఖ్యాతులున్నవాళ్ళు కొందరు బందీలుగా ఉండాలి. అప్పుడే మన డిమాండ్సుకి ఇంకా ఎక్కువ బలం ఉంటుంది. మనం న్యూస్‌లో వుంటాం."


"కానీ......"

"ప్లీజ్ షటప్! విల్ యూ!"

అప్రసన్నంగా మొహం పెట్టి తల పంకించాడు విక్టర్. శాలినీ, తనూ తప్పించుకోవడానికి ఏంచేస్తే బాగుంటుందా అని ఆలోచించడం మొదలెట్టింది అతని మెదడు.

"త్వరగా! ఆడవాళ్ళు పిల్లలూ ఒక వైపుకి వచ్చెయ్యాలి! ఒకళ్ళ తర్వాత ఒకళ్ళు! సింగిల్ లైన్‌లో! ఊ! మూవ్!"

కాసేపటి తర్వాత ఆడవాళ్ళూ, పిల్లలూ అందరూ ఒకవైపుకి వచ్చేశారు.



కానీ సుజాతా, స్మితా, మోనికా, అనుపమా మాత్రం ఉన్నచోటనే ఉండిపోయారు, కదలకుండా.

వాళ్ళవైపు పదునుగా చూశాడు శతృఘ్న. "ఈ పిల్ల పిల్ల కాదనీ, పిడుగనీ నాకు తెలుసు! కానీ మీకే మొచ్చింది? మీరు ఆడవాళ్ళు కారా ఏమిటి?" అన్నాడు చిరాగ్గా.

"ఇందులో ఆడా, మొగా, పిల్లాజెల్లా ప్రసక్తి ఏముంది మిస్టర్ శతృఘ్నా అందరి వంట్లోనూ ప్రవహిస్తోంది రక్తమే! అందరి మనసుల్లోనూ మెదులుతున్నది ప్రాణ భయమే! ఎవరి ప్రాణం వాళ్ళకు తీపి! ఇక్కడున్న వాళ్ళలో చివరి మనిషి ప్రాణంకూడా సురక్షితంగా ఉందని తేలేదాకా, ఇక్కడున్న అందరూ ఈ గండం లోనుంచి బయట పడేదాకా ఇక్కడనుంచి నేను కదిలే ప్రసక్తి లేదు. మై పొజిషన్ ఈజ్ వెరీ క్లియర్! అంది సుజాత స్థిరంగా.

ఆమెవైపు కొద్దిక్షణాలు తదేకంగా చూశాడు శతృఘ్న.

అంటే, అందరి ప్రాణాలతో చెలగాట మాడుతున్న తన ప్రాణాలకోసం కూడా ఆందోళన చెందుతోందా ఈ సుజాత?

అంటే...తనకోసంకూడా తహతహలాడే మరొక ప్రాణి ఈ లోకంలో ఉందా?

తనలాగే సంఘంలో నుంచి విడివడి పోయిన 'డెస్పరాడోస్' ఇక్బాల్, విక్టర్ కాక ఈ సోకాల్డ్ సభ్య ప్రపంచంలో మరో మనిషి కూడా తనకోసం తపించి పోతూఉందా?

ఆ ఆలోచనని అక్కడితో తుంపేశాడు శతృఘ్న.

పైకి మాత్రం, "ఓహ్! ఐసీ!" అన్నాడు వెటకారంగా. "పెద్ద పెద్ద మాటలు! సరే! నువ్వో మోనికా? నువ్వు నీ వినోద్‌రవి కోసమేనా ఆగిపోతోంది?"

మాట్లాడకుండా తల పంకించింది మోనికా.

"గుడ్! వెరీగుడ్! మరి నీ సంగతేమిటి?" అన్నాడు శతృఘ్న ఎయిర్ హోస్టెస్ అనుపమా గంగూలీవైపు తిరిగి.

అనుపమ గాద్గదికమైన గొంతుతో అంది. "మోనికా నా డియరెస్టు ఫ్రెండు! తనకేదున్నా అయితే నేను బతకలేను."


"సిల్లీ గర్ల్స్ అండ్ బ్లడీ సెంటిమెంటల్ సాడ్‌స్టఫ్!" అన్నాడు శతృఘ్న నిరసనగా.

కానీ అప్రయత్నంగానే మరొక్కసారి ఆ నలుగురి మొహాల్లోకి చూడకుండా ఉండలేక పోయాడు అతను.

అతి నాజూకుగా, అతి సుకుమారంగా కనబడుతున్న ఈ అమ్మాయిల నేనా అబలలు అని అందరూ అనుకునేది?

ఎంత పొరబాటు!

ఆత్మ స్థయిర్యానికి ఆటపట్టులాంటి వాళ్ళు వీళ్ళు!



చివరికి చిగురుటాకులాంటి ఈ చిన్నపిల్ల స్మితకూడా?

పెయింటింగులో పెర్‌స్పెక్టివ్ అని ఒకటి చెబుతారు. ఒక్కొక్క రూపం ఒక్కొక్క యాంగిల్‌లో ఒక్కొక్క రకంగా కనబడుతుందని సిద్ధాంతం.

సైకాలజీలోకూడా అంతే!

ఒక్కొక్క మనిషిని ఒక్కొక్కళ్ళూ ఒక్కొక్క కోణంలోనుంచి చూసి అర్థం చేసుకుంటారు. లేదా, అపార్థం చేసుకుంటారు.

తనూ అంతేనా?

ఈ ప్రపంచాన్ని తన కోణంలోనుంచి చూసి తప్పుగా అర్థం చేసుకున్నాడా?

ఈ లోకంలో నీతీ, నిజాయితీ, స్నేహం, ప్రేమా, ఆప్యాయతా, అభిమానం ఇంకా మిగిలి ఉన్నాయని చెప్పడానికి ఈ నలుగురు ఆడపిల్లలే ఉదాహరణగా నిలబడ్డారా?

ఈ లోకంలో అందరూ రంజన్‌లూ, వెంకట్రావులూ, శాడిస్టులూ, సన్నాఫ్ బిచ్‌లూ కారా?

అయోమయంగా ఉంది.

దాన్ని కప్పిపుచ్చుకోవడానికి గొంతుని కఠినంగా పెట్టాడతను. "ఏయ్ పాపా! ఇదేం పార్కు అనుకున్నావా ఏమిటి? రెండు కాళ్ళూ ఒక్కచోట పెట్టి కదలకుండా నిలబడు!

వెంటనే అటెన్షన్‌లో నిలుచున్నట్లు నిలబడింది స్మిత. కానీ ఆమె చెయ్యి మాత్రం ఇక్బాల్ షర్టుని మెల్లిగా గుంజుతోంది.

శతృఘ్నకి వినబడకుండా నెమ్మదిగా. "ఏమిటి?" అన్నాడు ఇక్బాల్.

"మనం ఎక్కడికెళ్తున్నాం అంకుల్ ఇప్పుడు?"

"పాకిస్తాన్! ఇంక మాట్లాడకు!" కొంచెం ఆగి అంది స్మిత

"నీకు ఫార్సీ భాష వచ్చా అంకుల్?"

"ఫార్సీనా? సరేలే! ఉర్దూనే సరిగ్గారాదూ! ఇంక ఫార్సీకూడానా?"

"ఫార్సీలో మంచి కవిత ఒకటి చెప్పనా? అంకుల్!"

"ఇప్పుడొద్దు! తర్వాత!"

వినిపించు కోకుండా, సన్నటి గొంతుతో రాగయుక్తంగా చెప్పింది స్మిత.

"అగర్ జమీపే జన్నత్ అస్తీ
యహీ అస్తీ యహీ అస్తీ యహీ అస్తీ?
అంటే ఏమిటో తెలుసా అంకుల్?"

"తెలియదు తల్లీ! ఆగెడ్డపాయన విన్నాడంటే చంపుతాడు! ఇప్పుడు మాట్లాడకు!"

అదిపట్టించుకోకుండా చెప్పింది. స్మిత.

"ఈ భూమి మీదే గనక స్వర్గం అంటూ ఉంటే.
అది ఇక్కడే ఉంది, అది ఇక్కడేఉంది, అది ఇక్కడేఉంది."

అని కాశ్మీరు గురించి బహదూర్‌షా జాఫర్ చెప్పారుట అంకుల్! నేను ఇండియాని గురించి అలాగే అనుకుంటాను. నువ్వో?"

"నేనుకూడా బేబీ!" అన్నాడు దగ్గరలోనే నిలబడి వింటున్న రాజేందర్.

ఒక్క క్షణం సేపు దోషిలా తల వంచుకుని చేతిలోని సూట్‌కేసు వైపు చూశాడు ఇక్బాల్. అందులోని ప్రతినోటూ ఒక కత్తిపోటులా తనచేతికి గుచ్చుకుంటున్నట్లు ఫీలయ్యాడు అతను. సూట్‌కేసులోని పాప భారాన్ని మోస్తున్న చెయ్యి లాగేస్తూ భుజం దగ్గర ఉన్న బంతి గిన్నె కీలు జారిపోతుందేమో అనిపించింది.

అంతా కొద్దిసేపే!

ఆ తర్వాత మామూలు మూడ్‌లోకి వచ్చేశాడు అతను.

అరగంటలో టిఫెన్లూ కాఫీలూ వచ్చేశాయి. గంటన్నర తర్వాత భోజనాలు వచ్చేశాయి.

అప్పటికి కనుచీకటి పడుతోంది.

ఆడవాళ్లూ, పిల్లలూ ఎయిర్ లైన్స్‌వారి బస్సుల్లో ఎక్కి సురక్షితమైన ప్రదేశాలకు వెళ్ళిపోయారు.

మిగిలిన ప్రయాణీకులని లెఖ్ఖపెట్టాడు శతృఘ్న.


విమానం కెపాసిటీకంటే ఇంకా ముగ్గురు ఎక్కువతేలారు. పాసెంజర్సు అందరినీ నిశితంగా పరికించాడు శతృఘ్న.

అతని దృష్టిని ఆకర్షించాలని చూస్తున్నారు ఆతృతగా అందరూ

"యూ! యూకమ్ ఫార్వర్డ్!" అన్నాడు శతృఘ్న, ఒక వయసు మళ్ళిన అయన వైపు చూస్తూ. నెరిసిన జుట్టుతో ఉన్న తలని అడ్డంగా ఆడించాడు ఆయన.

"కమాన్! రండి! మిమ్మల్ని వదిలేస్తున్నాను."

"వద్దుబాబూ! నా జీవితానికి సంధ్యాసమయం వచ్చేసింది. నేను బతికి బయటపడి ఎవర్నీ ఉద్ధరించేది లేదు. వయసులో ఉండి, నిండు జీవితం ముందున్న వాళ్ళు ఇక్కడ చాలామంది ఉన్నారు. వాళ్ళలో ఎవరినయినా వదిలెయ్ నాయనా!



మే గాడ్ బ్లెస్‌యూ!"

పటుత్వం లేని పళ్ళ మధ్యనుంచి అస్పష్టంగా వస్తోంది అయన మాట. కానీ కళ్ళలో పట్టుదల కనబడుతోంది.

మళ్ళీ అదే!

మంచితనం!!

ఈ మనుషుల్లోనా?

తను ఇంతవరకూ పొరపడ్డాడా?

లేక ఇప్పుడు పొరబడుతున్నాడా?

ఏది సత్యం? ఏదసత్యం?

ఓ మహాత్మా ఓ మహర్షీ!

అంతా అయోమయం!

"సరే! మీ ఇష్టం" అని తక్కిన వాళ్ళవైపు చూశాడు శతృఘ్న.

మిలిటరీ వాళ్ళని చెప్పకుండానే తెలిసిపోతున్న ఇద్దరు దృఢకాయులమీద పడింది అతని దృష్టి.

"జంటిల్మన్! మీరు వెళ్ళొచ్చు! యూ అర్ ఫ్రీ!"

ఛాతీలు పెద్దవిచేసి, నిటారుగా నిలబడ్డారు ఆ ఇద్దరూ. వినకూడని మాటలు విన్నట్లు వుంది వాళ్ళ మొహాల్లో కనబడుతున్న భావం.

"శతృవుకి వెన్నిచ్చి పారిపోవడం, మిస్టర్ షాట్‌గన్! మా రక్తంలో లేదు. తరతరాలనుంచి మా కుటుంబాలు సైన్యంలో ఉంటున్నాయ్! ప్రతి తరంలో ఒక్కొక్క కుటుంబంలో ఒక్కళ్ళయినా ప్రాణాలు దేశం కోసం ధారపోశారు. మా ప్రాణాలు మాకు ఈ భారతదేశపు మట్టిలోని రేణువులకంటే తక్కువ! ఆ మట్టిలో మొలిచే గడ్డి పరకలకన్నా తక్కువ!

ఈ మట్టినీ, ఈ మనుషులనీ రక్షించు కోవడానికి, మిస్టర్ షాట్‌గన్ మేము వెయ్యిసార్లు పుట్టి వెయ్యిసార్లు చావడానికి సదా, సర్వదా సిద్ధం! పదికోట్ల

ఉపాయంతో వెళ్ళి అక్కడ్నుంచి సాటి భారతీయులకి ద్రోహం చేసే నీచుల్లా వాళ్ళ లము కాము మేము! మేము దేశభక్తులం!

"బోలో భారత్ మాతాకీ!" అన్నాడు భాస్కర్ ఒకతను.

"జై!" అన్నారు రెండో అతను ఉద్వేగంగా.

"బోలో భారత్ మాతాకీ!" అన్నాడు మొదటి అతను మరింత గట్టిగా మరింత నిర్భయంగా.

ఈసారి మరిన్ని గొంతులు, సందేహంగా వంత కలిపాయి. "జై!"

నిశ్చలంగా వాళ్ళ వైపు చాలాసేపు చూస్తూ ఉండిపోయాడు శత్రుఘ్న.

భోజనాలు సర్వ్‌చేశారు. భోజనాలు అయ్యాయి. ఆ తర్వాత శత్రుఘ్న, ఇక్బాల్, విక్టర్ కాపలాగా మేలుకుని ఉన్నారు.

ప్రయాణీకులలో ఎవరూ కడుపునిండా తినలేదు. ఎవరూ కంటినిండా నిద్ర పోలేదు. ఎంగిలి పడ్డారు. నడుం వాల్చారు. అంతే! అంతా ఆ టార్మాక్ మీదే!

మనసులో భయంతోబాటు, ఆ ఆరుబయలు ప్రదేశంలో రివ్వున వీస్తున్న చలిగాలి వాళ్ళందరినీ వణికించేస్తోంది.

"ఓకే యంగ్‌మాన్! కాసేపు నిద్రపో! హెల్ ఆఫ్ ఏ జాబ్ ఎహేడ్!" అన్నాడు సవ్యసాచి, వినోద్ రవితో ఆప్యాయంగా.

పక్కకు తిరిగి పడుకుని, సమీపంలోనే ఉన్న మోనికా గన్‌సాల్వెజ్ వైపు చూస్తున్న వినోద్‌రవి, "యస్ బాస్!" అని గబుక్కున కళ్ళు మూసుకున్నాడు.


నవ్వుకుంది మోనికా.

"చలేస్తోందా? దుప్పటి కప్పనా?" అంది మృదువుగా, మెల్లిగా.

"దుప్పటొద్దు. నీ పమిటకప్పు!

అలాగే పగటి కలలు కంటూవుండు."

చేతిలో రివాల్వర్ పట్టుకుని అది వింటూ ఉన్న శత్రుఘ్న అనుకోకుండా సుజాతవైపు చూశాడు.



పాదాలు చీరలోకి లాక్కుని పమిట కొంగు మొహంమీద కప్పుకుని, మాతృగర్భస్థ శిశువులా ముడుచుకుని పడుకుని ఉంది సుజాత.

ఒక దోమ, ఆమె చేతిమీద వాలి కుడుతూ ఉంది.

మెల్లిగా లేచి, ఎవరినీ తొక్కకుండా మూడు అడుగులు వేసి, దోమను తోలేశాడు శత్రుఘ్న.

"థాంక్స్!" అంది సుజాత కళ్ళు తెరవకుండానే.

సంభ్రమంగా చూశాడు శత్రుఘ్న. ఇంకా మేలుకునే ఉందా ఈ అమ్మాయి? నిద్రపోలేదా?

తొట్రుబడుతూ అక్కడనుంచి కదల బోయాడు.

"థాంక్స్ చెప్పింది ఎందుకని అడగరేం?" అంది సుజాత, మధురమైన గొంతుతో

ఎందుకని అడగలేదు అతను. కానీ ఆగాడు

"చేతిమీద వాలిన దోమని చేత్తోనే తోలినందుకు! మీ రివాల్వర్‌తో దోమని కాల్చి వేయనందుకు! మంచి చేస్తున్నానన్న దురభిప్రాయంతో ముంచి వెయ్యడం మీ పద్ధతికదా!"

కోపంతో పెదవులు దాటి రాబోయిన తిట్లను అతి కష్టంమీద ఆపుకున్నాడు శత్రుఘ్న. పెద్ద పెద్ద అంగలు వేస్తూ వెళ్ళిపోయి తనకి అనువైన స్థానంలో కూర్చుని, అందరినీ గమనించి చూడడం మొదలెట్టాడు.

చిన్నప్పటినుంచి యోగాభ్యాసంతో శరీరాన్ని క్రమశిక్షణతో పెట్టిన సవ్యసాచి మనసులోకి ఏ ఆలోచనా, ఆరాటం రాకుండా కంట్రోలు చేసుకుంటూ, నిద్రలోకి జారిపోయాడు. అతనికి తెలుసు, ఇప్పుడు తన దేహానికి మనసుకి కొద్దిగానన్నా విశ్రాంతి అవసరం.



లేకపోతే తను అలవాటు తప్పిన బోయింగ్ విమాన్నాని రేపు సురక్షితంగా నడపలేడు.

అలర్టుగా ఉండి ఈ హైజాకర్ల అటికట్టించలేడు.

విమానంలో కూర్చుని ఉన్నాడు ఇక్బాల్. అతని చేతిలో కర్చీఫ్ ఉంది.

అందులో నాటు బాంబులు ఉన్నాయి. అక్కడంతా నిశ్శబ్దం! ఆ నిశ్శబ్దంలో ఉద్విగ్నత!

కొంత దూరంలో, ఎయిర్ పోర్టు టర్మినల్ దగ్గర మాత్రం శబ్దం ఉంది. చాలా సమయం గడిచాక, దగ్గరవుతున్న బూట్ల శబ్దం విని తల ఎత్తాడు శత్రుఘ్న.

ఉయిర్ పోర్టు అధికారి నిలబడి ఉన్నాడు.

"ఏమిటి?" అన్నాడు శత్రుఘ్న.

"మీ ఫ్లయిట్ కి క్లియరెన్స్ ఇస్తున్నాం. మీరు వెళ్ళొచ్చు."

ఒక్కసారిగా సంతోషం చుట్టు ముట్టేసింది శత్రుఘ్నని.

సాధించాడు తను! పది కోట్లరూపాయల రాన్సమ్ మనీ పరాయి దేశం వెళ్ళి పోవడానికి పర్మిషనూ, ఇబ్బందిలేని ప్రయాణానికి బోయింగ్ విమానం, సిబ్బంది–

అన్నీ సాధించాడు తను!

వెల్‌డన్ మై బాయ్! వెల్‌డన్!

ఈ మాటలకి సవ్యసాచి మేలుకుని లేచి కూర్చున్నాడు. ఆ వెంటనే వినోద్ రవి, తర్వాత వరసగా మోనికా, అనుపమా, స్టివార్డ్‌లు, లేచారు. సుజాత, స్మిత కూడా లేచి కూర్చున్నారు. జరుగుతున్న దేమిటో మొదట్లో అర్థం కాలేదు. ప్రయాణీకులకి.

అర్థం అయ్యాక ఒక్కసారిగా ఏడుపులు!

అంతిమ యాత్ర సమయంలో శోకాలలా!

అవును! ఈసారి ప్రయాణం ఎంతమందికి అంతిమయాత్ర అవుతుందో ఎవరికి తెలుసు!

ఢిల్లీలో—

"ఆపరేషన్ బ్లూమూన్ ఈజ్ గోయింగ్ టూ స్టార్ట్! ఆల్ సిస్టమ్స్ రెడీ! స్టడీ! గో!" అన్నాడు కంట్రోల్ టవర్‌లో కూర్చుని ఉన్న ఒక అధికారి.

మెడ్రాసునుంచి పాకిస్థాన్‌కి వెళ్ళబోతున్న ఆ హైజాకర్లను ఎదుర్కోవడానికి మరో ప్రయత్నం మొదలయింది.

మరో ఛాన్సు రాదనీ, ఇదే చిట్టచివరి అవకాశమనీ అక్కడున్న అందరికీ తెలుసు.

పైలట్ సవ్యసాచి లేచి బోయింగ్ 737 విమానం వైపు నడవడం మొదలెట్టాడు.

(సశేషం)

ఆఫీసర్ బాబు

డా॥ గుమ్మనూరు రమేష్ బాబు.

జీపు ఆగిన శబ్దం విని ఎండుపుల్లలు ఏరుకొంటున్న మాలచ్చిమి తలెత్తి చూచింది. తననే తీక్షగా చూస్తున్న ఆఫీసరు బాబుని చూచి ముఖం చిట్లించుకొంది. ఎందుకు ఆగినట్లు? అర్థం కాలేదు మాలచ్చిమికి.

ఆఫీసర్ బాబు కళ్ళకి మాలచ్చిమి అందంగా కనిపించింది. ఆకర్షణీయంగా ఆరోగ్యంగా ఉన్న మాలచ్చిమిని చూస్తుంటే ఆఫీసర్ బాబుకి ఏమిటో గుర్తొచ్చింది. గుచ్చి గుచ్చి తననే చూస్తుంటే మాలచ్చిమికి మాచెడ్డ చిరాకేసింది.

"ఏంటి బాబుగోరూ! ఏం కావాలా?" అంది విసుగ్గా.

ఆ మాట తీరు, పెడసరంగా అలా సమాధానం చెప్పే పద్ధతి ఆఫీసర్ బాబుకి మరింత ఆసక్తిని కలిగించింది.

"ఏమీలేదు! నా జీపులో వస్తావా? మా ఇంటికి పిలుచుకొని వెళతాను. మళ్ళీ వచ్చేద్దువుకాని! జీపులో తీసుకొచ్చి నేనే దిగబెడతాను. సరేనా! అన్నాడు ఆఫీసర్ బాబు.

గుండె గుభేలుమంది మాలచ్చిమికి!

సాయమ్మ చెప్పిన మాటలు గుర్తొచ్చాయి...

"ఒసేయ్ మాలచ్మీ! రాచకోనవద్ద ఏం జరిగిందో తెలుసా? రంగసాని అని నా యీడుదే! మా ముచ్చటగా ఉంటుందిలే! జింక పిల్లకి మల్లే చెంగు చెంగుమని కోనంతా తిరుగుతూ ఉండేది. ఎన్నలాంటి మనసు! ఎన్నెల్లా దాని సొగసు! అంత అందమైంది అంతకి ముందు ఆ కోనలోనే లేదనుకో! అయితే ఏంపాపం"

తాను ఆశ్చర్యపోతూ అడిగింది. "ఏమైంది రంగసానికి?" అని!

"ఏముందే తల్లీ! దాని అందం చందం ఎవడో ఎల్‌ఫేరు ఆపీసరట! చూచాడు. అంతే! దాని మీద కన్నేసాడు ఓరోజు అది కట్టెలేరుకొంటూ ఉంటే జీపులో వచ్చి ఆగాడు. మాయమాటలు చెప్పాడు. అది నమ్మింది. ఆ మాయదారి సచ్చినోడి బుట్టలో పడిపోయింది. జీపెక్కి చక్కగా వాడితోటి వెళ్ళింది. 'నీకు జింక పిల్లలంటే ఇష్టంకదా!' అంటూ దాన్ని గదిలోకి లాక్కెళ్ళాడు. ఆ తరువాతేముంది....నాకు సెప్పడానికి నోరు రావడం లేదే తల్లీ!"...

సాయమ్మ ఆ తరువాత ఏం జరిగిందో చెప్పకపోయినా మాలచ్చిమికి మాత్రం ఆ దృశ్యం కళ్ళెదుటే కనిపించింది.

పద్దెనిమిదేళ్ళ పడుచుతనం మయిలపడిపోయింది!

నవ వసంత పారిజాతం మురికిగుంటపాలయిపోయింది!

రంగసాని ప్రాణంకాదు .... అంతకన్నా ఎక్కువైన శీలమే పోయింది.

చెడిన దానిగా రంగసాని బతకలేదు.

చెరచబడ్డదాన్ని గిరికులం వెలి వేయకుండా ఉండదు.

అందుకే ఆమె పంచభూతాల్లో కలిసిపోయింది.

అనంతంలో ఎవరికీ అందకుండా ఎటో వెళ్ళిపోయింది.

మాలచ్చిమి ఆలోచిస్తోంది....

"ఈ వెధవ సచ్చినోడు కూడా అలాంటివాడే. ఏకంగా నన్ను ఇంటికే పిలుస్తున్నాడు. సదువు రానివోళ్ళమని, ఎంత తక్కువ సూపు! వాళ్ళ అక్కసెళ్ళిళ్ళు, భార్యాబిడ్డలు సల్లగుండాలా? మా బతుకులు ఏటిపాలు కావాలా? ఈ ఏళ వీణ్ణి వదలను. నా ఒంటిపైన సెయ్యి వేసాడో వాడి గుండెపైన బాకు దిగే ఉంటాది. అసలు ఇలాంటి రాకాసులకు తద్దినం పెడితేనే ఆ దైవమైనా మెచ్చుకోలుగా సూస్తాడు..."

"ఏమిటే పిల్లా! ఎంతసేపు ఆలోచన. ఇంతకీ వస్తావా? రావా? రానంటే చెప్పు. నా దారిన నే పోతా. ఎంతసేపని నిలవను. కాళ్ళు నొప్పెడుతున్నాయి. నేనిక్కడ నిలబడే ఉన్నాను. ఏమిటి నీ ఆలోచనలు! ఆఫీసరుబాబు విసుక్కున్నాడు!

మాలచ్చిమి గబుక్కున అంది.

"లేదులే ఆపీసరు బాబూ! తప్పైపోనాది. పద వస్తాను. ఏకంగా ఇంటికేగా"

ఆ అనడంలో వ్యంగ్యం ధ్వనించింది ఆపీసుర్ బాబుకి. అయినా పట్టించుకోలేదు.

"సరే! జీపెక్కు!" అన్నాడు.

మాలచ్చిమి జీపెక్కి కూర్చొంది. బొడ్లో దోపుకొన్న చురకత్తిని తడిమి చూచుకొంది. "ఆపీసరు బాబు పని ఈ యాల్టితో సరి!" అనుకొంది. "ఇలాంటి దౌర్భాగ్యులకి అదే సరైన సిచ్చ" అనుకొంటూ ఏం జరుగుతుందో, ఎలా మసలుకోవాలో ఆలోచిస్తూ కూర్చొంది.

అయితే ఆఫీసర్ బాబు ఆలోచనలన్నీ గతం చుట్టూ తిరుగుతున్నాయి. పదిహేను నిమిషాల్లో జీపు ఆఫీసర్ బాబు ఇంటి ముందు ఆగింది. జీపుదిగి లోపలికెళ్ళారు. ఇద్దరూ!

"ఇద్దో! నీవిక్కడే కుర్చీలో కూర్చో నేను లోపలికి వెళ్ళివస్తాను" అన్నాడు ఆపీసర్ బాబు ఎంతో సౌమ్యంగా!

"మేకవన్నెపులి కాబోలు!" అనుకొంది మాలచ్చిమి. అలాగే కూర్చొంది.

అయిదు నిమిషాలయ్యాయి. ఆఫీసర్ బాబు వచ్చాడు. చేతిలో పళ్ళెం! దాంట్లో పట్టుచీర, రవికగుడ్డ, తాంబూలం, పళ్లూ ఉన్నాయి.

"చూడుపిల్లా! నువ్వు చనిపోయిన నా చెల్లి పద్మలాగే ఉన్నావు. ఈవేళ దాని పుట్టినరోజు. ఎవరికి ఈ ఆడపడచు లాంఛనం చేయాలా అని ఆలోచిస్తున్న నాకు నీవు కనిపించావు, తీసుకోమ్మా! నిండు నూరేళ్ళు బ్రతకాలని ఆ దేవుణ్ణి కోరుకొంటాను!".

ఆఫీసర్ బాబు మాటల్లోని ఆర్ద్రతకి కరిగిపోయింది మాలచ్చిమి. కళ్ళల్లో నీళ్లు తిరిగాయి. "అన్నా!" అంటూ కాళ్ళను పట్టుకొంది.

"మగాళ్ళలో రాచ్చసులే కాదు మానుబావులు కూడా ఉంటారు!" మాలచ్చిమి మనస్సు హెచ్చరిస్తోంది. ●

ఆశల సమాధి

ఆదిభట్ల భాగవతరావు

ఎండ గాడ్పు ఇంకా కొడుతూనే వుంది. సమయం ఎంతయిందో తెలీదు. పని తక్కువగా ఉండటం వలన కొంచెం తీరిక దొరికింది. ఈ చెట్టుక్రింద ఎన్నాళ్ళనుండి చెప్పులు కుడుతున్నానో నాకు తెలియదు. జీవితం అలా గడిచి పోతోంది. నాకు ఆలోచనలు లేవు, ఆశలు లేవు, బంధువులు లేరు. నాకు పరిచయం వున్నవి ఆ వీధిలోవాళ్ళు తొడుక్కునే చెప్పులు. కళ్ళు మూసుకొని వున్న నేను 'తాతా' అన్న పిలుపుతో ఏదో పని వచ్చిందని చూసాను. ఎదురుగా ఎవరో కాలేజీ కుర్రాళ్ళు అనుకుంటా వచ్చేరు. వాళ్ళకి బూట్లు వున్నాయి. నాపని వాటికి లేదు. ఎందుకని చేత్తో సైగ చేశాను. అందులో ఒక కుర్రాడు నా దగ్గరగా వచ్చి ఎదురుగుండా రాయిమీద కూర్చు న్నాడు. అతను 'దాదా! నీతో కొంచెం పని వుంది. మేము కాలేజీలో చదువు తుంటాం. నేను ఎక్కువ వయస్సు కల వారిని అడిగి పూర్వపు విశేషాలు తెలుసు కొని, వారి పూర్వపు అనుభవాల్ని, అప్పటి విషయాల్ని, వారి ఆచారాలని పరిశోధించి అవి అందరకూ తెలిసేలా రాస్తుంటాను. నిన్ను చూస్తే చాలాకాలంగా నువ్వు ఈ పని చేస్తున్నట్లు తెలుస్తోంది. నీకు జ్ఞాపకమున్న నీ చిన్ననాటి విష యాలు మాకు చెప్పు. నాతో వచ్చిన ఈ కుర్రాడు అమెరికానుండి వచ్చాడు. అత నికి మన దేశంలో వున్న వయోవృద్ధులని అడిగి వారి అనుభవాలు తెలుసుకోవాలను కుంటున్నాడు. నువ్వు చెప్పు. నీ సమ యానికి అయిన డబ్బు ఇస్తాము' అన్నాడు ఇంతవరకూ నేనెప్పుడూ నా జీవితం గురించి ఆలోచించలేదు. నా చిన్నతనంలో



నా తల్లి, తండ్రీకూడా తెలియదేమ. అలా అల్లరిగా తిరుగుతున్న నన్ను 'దాదా' తన దగ్గరుంచుకొని చెప్పులు, జీనులు కుట్టడం నేర్పాడు. నాకు జ్ఞాపకం వున్న పాత

రోజుల్లో బస్సులు లేవు. అందరూ నడిచే వెళ్ళేవారు. కొందరు గుర్రాంపై వెళ్ళే వారు. అప్పటికి ఈ మర్రిచెట్టు చాలా చిన్నది. మధ్యాహ్నానికి దాటిసారులు

ఇక్కడ పడుకొనేవారు. మా దాదా నాకు ఆ రోజుల్లో సిపాయిల పితూరీ జరుగుతోందని అనేవాడు. అందులో చేరుతానని వెళ్ళిపోయాడు. ఒంటరినైన నేను ఆరోజు గడిస్తే చాలునని పని చేసేవాడిని. నాకు ఏ ఆశా లేదు. రేపటి గురించి బాధ లేదు. ఆ తర్వాత ఎన్నాళ్ళు అయిందో నాకు తెలియదు. నాకు రోజు గడుస్తోంది అని తెల్సుగానీ ఎన్ని రోజులో తెలియలేదు. నా వయస్సు నాకు తెలియదని చెప్పాను. కాని ఇంకా పని చేయగలనని చెప్పాను. ఆ కుర్రాళ్ళు ఏదో మాట్లాడుకున్నారు. మళ్ళీ వస్తామని చెప్పి వెళ్ళారు. సాయంత్రం పని అయిపోయింది అనుకుంటూ అందరూ హడావుడిగా తిరుగుతున్నారు. నేనూ లేద్దామనుకుంటున్నాను. ఇంతలో నా ముందు ఒక కారు వచ్చి ఆగింది. అందులోనుండి ఇందాక వచ్చిన ఆ కుర్రాడు, ఒక తెల్లదొర దిగారు. ఆ కుర్రాడు నా దగ్గరకి పరిగెత్తుకొచ్చాడు. 'తాతా! నువ్వు చెప్పినదాన్నిబట్టి నీ వయసు నూట ముప్పై సంవత్సరాలుంటుంది. నీకంటె వయస్సున్నవారు మాకు కనబడలేదు. నిన్ను ఆ దొర అమెరికా విమానంలో తీసుకెళ్తాడుట. అక్కడ నిన్ను వాళ్ళకి చూపించి నిన్ను ప్రపంచంలోకెల్లా పెద్ద వయసున్న వాడిగా చెప్పి, నీ అనుభవాలు తెల్సుకుంటాడుట. ఆ విషయాలు ప్రత్యక్షంగా టెలివిజన్లో చూపుతారుట. అందుకు నిన్ను అమెరికా తీసుకెళ్తారుట. రేపు ప్రొద్దున్న మేం వచ్చి నిన్ను తీసుకెళ్తాం నువ్వు చాలా గొప్పవాడివి అవుతావు తాతా! అని అన్నాడు. ఆ తెల్లదొర నా చెయ్యి పట్టుకొని ఏదో అన్నాడు. నాకు అర్థం కాలేదు. నాకు అర్థమయిందల్లా నేను ఈ మర్రినీడనుండి విమానంలో వెళ్తాను.

నాకు బస్సే తెలీదు. విమానం ఎలాగుంటుందో. ఇలా ఆలోచిస్తుండగానే ఆ బాబులు వెళ్ళిపోయారు. నా కెందుకో గుండెల్లో అదోలా వుంది. అమెరికా అంటే ఏంటి. ఎలాగుంటుంది. విమానం ఎక్కాలని నేను అనుకోలేదు. ఎందుకో నాకు విమానం ఎక్కాలని, అన్నీ చూడాలని, డబ్బున్నవాణ్ణి అవాలనీ అనిపించింది. అంతే రేపు ఎప్పుడొస్తుందా అని ఆరాటం ఎక్కువైంది. ఆ రాత్రి భోజనం చేయలేదు. చెట్టుక్రింద పడుకున్నాను. మొదటిసారి నాకు నిద్ర రాలేదు. అలా చూస్తూవున్నాను. రాత్రి బాగా పొద్దుపోయింది. రోడ్డుమీద ఎవరూ లేరు. కుక్కలు దూరంగా మొరుగుతున్నాయి. రేపు ఎంత వేగిరంగా వస్తుందా అని ఎదురు చూస్తున్నాను. గబుక్కున తెల్లారిపోతే బాగున్ననిపించింది. ఇంతలో వేగిరంగా ఒక కారు చెట్టుకి కొంచెందూరంలో ఆగింది. అందులోనుండి ఒకడు దిగేడు. కార్లోనుండి మరొకర్ని బయటకు లాగేడు. ముందు దిగిన అతని చేతిలో ఏదో మెరిసింది. అది రెండోవాని ఛాతిలో దిగింది. బాధతో అతడు కొట్టుకొని ఆగిపోయాడు. నేను గబుక్కున లేచాను. నన్ను ఆ కారు నుండి దిగిన వ్యక్తి చూశాడు. నా దగ్గరకు పరుగున వచ్చాడు. అవును, అతను అక్కడి పెద్దమనిషి. అందరూ అతన్ని చిబ్బా అంటారు. రక్తంతో అతని చెయ్యి తడిసి వుంది. నన్ను తీక్షణంగా చూసేడు. తాతా! ఈ విషయం నువ్వు చూడలేదనుకో. ఏదైనా పెదవి మెదపేవో నీకు ఇంక రేపు వుండదు. జాగ్రత్త అని

భర్త: నాకీమధ్య మరీ మతిమరుపు ఎక్కువవుతోంది. ఇవాళ గొడుగు తీసుకెళ్ళడం మరిచిపోయాను.

భార్య: ఎప్పుడు జ్ఞాపక మొచ్చింది?

భర్త: వానవెలిశాక గొడుగు మూసేద్దామని చూస్తే — చేతిలో గొడుగు లేదు!

అంటూ కార్లో వెళ్ళిపోయాడు. నాకు కోపం ఎక్కువైంది. నా కళ్ళతో చూసింది పోలీసులకి చెప్పి నా కర్తవ్యం నెరవేర్చాలి అనుకున్నాను. నా మానవత్వం నన్ను ఉత్తేజ పరచింది. కాని చిబ్బా అన్న ఆఖరిమాట అదే 'రేపుండ'దని అన్నది నన్ను ఆపింది. ఇప్పుడు పోలీసులకి చెప్పి నా జీవితం ధర్మానికి అంకితం చేస్తే నాకు రేపుండదు. ఆ దొర నన్ను తీసుకెళ్తానన్న అమెరికా చూడలేను. చెట్టుక్రింద పడుకొని ఆలోచిస్తున్నాను. నాకు అమెరికా చూడాలని, ధనవంతుడ్ని కావాలని కోరిక పెరిగింది. దేశంలో నాకు తెలియకుండా ఎన్నో హత్యలు జరుగుతున్నాయి. అలాగే ఇదికూడా! నేను చూడలేదు అని అనుకుంటే హాయిగా మిగిలిన జీవితం బ్రతకొచ్చు. ఇంతవరకు పందవేళ్ళ పైబడి దరిద్రం అనుభవించేను. ఏదో అదృష్టం బాగుండి విమానం ఎక్కబోతున్నాను. ఇప్పుడీ అవకాశం వదులుకోకూడదు. నేను ఈ విషయం ఎవరికీ చెప్పను. తెల్లారితే బాగుండును. హాయిగా వెళ్ళిపోతాను అనుకుంటున్నాను. ఎందుకో నాకు గుండె బరువెక్కింది. ఒళ్ళు తేలిపోతోంది. ఇది ఆనందంతో కాదు. కళ్ళు మూతలు పడుతున్నాయి. గొంతుక ఎండిపోతోంది. ఇంక తెల్లవారదేమోనని భయంగా ఉంది. ఇంతకాలం ఏ కోరికా లేకుండా, ఆశ దురాశలు లేకుండా బ్రతికేను. హాయిగా వున్నాను. ఏవేవో ఆశలు కల్పించారు. అంతలో తృంచేస్తోంది విధి. అవును ఇంక నేను బ్రతుకుతానన్న ఆశ లేదు. నిజమే! నిస్వార్థంతో తృప్తిగా ఉన్నంతకాలం నాకు సంవత్సరాలు గడిచినా తెలియలేదు. ఆశ లేకుండా వుండటమే నా ఆరోగ్యానికీ, ఇంతకాలం జీవించడానికి కారణం. ఇప్పుడు నాలో మొలకెత్తిన స్వార్థం, నాకు రేపటిమీది మమత నన్ను అధఃపాతాళానికి తోసాయి. నాకు ఏం చేయాలో తోచటం లేదు. నిలబడ్డానికి శక్తి లేదు. కళ్ళు తెరుద్దామంటే తెరవటం లేదు, లీలగా తెల్లవారుతున్న ఛాయలు కనబడుతున్నాయి. భగవంతుడా! నిన్నేదీ కోరలేదు. నన్ను బ్రతికించు తండ్రీ! నేను నిజం చెప్తాను. నాకు విమానం అక్కరలేదు. నన్నిలా బ్రతకని! ప్రభూ అని మొక్కుకుంటున్నాను. కానీ నాకు సత్తువ రావడంలేదు. గాలి పీల్చలేకపోతున్నాను. శరీరం బరువెక్కిపోతోంది గుండె తేలిపోతోంది. ఏదో అయిపోతోంది. నాకు విమానం, చిబ్బా, కారు, కనిపిస్తున్నాయి. ఎవరెవరో పాపం తాత అన్నట్టు వినపడుతోంది. ఏదీ సరిగ్గా కనపట్టం లేదు. అంతే నాకు రేపు రావన్నట్టు వుంది. చలనం ఆగిపోతోంది.

అమ్మ కావాలి!

బాబు నోట్లో వేలేసుకుని చాలాసేపట్నుంచీ తల్లిని గమనిస్తున్నాడు. ఎర్ర తేలులా ఉన్న తమ్ముడిని పదేపదే ముద్దు పెట్టుకుంది అమ్మ. వాడికి లాల పోసి మళ్ళీ ముద్దుపెట్టుకుంది. గంటసేపు కాలిమీద పడుకోబెట్టుకుని పౌడరు రాసి కాటుక పెట్టి నల్లటి బొట్టు ముఖంమీద బుగ్గమీద పెట్టి మళ్ళీ మళ్ళీ తమ్ముడిని ముద్దాడింది.

బాబుకి చాలా కోపంగా వుంది. తను వెళ్ళి తమ్ముడి వేలు ముట్టుకుంటే వాడు ఎందుకో గుక్కపట్టి ఏడ్చాడు. వెంటనే గుభీగుభీ మని తన వీపుమీద రెండు గుద్దులేసి తమ్ముడిని గుండెలకు హత్తుకుని పాలిస్తూ 'పో వెధవా మీనాన్న దగ్గరికి!' అని కసిరింది అమ్మ.

బాబు గుప్పిళ్ళు బిగుసుకున్నాయి.

తమ్ముడిమీద చెప్పలేనంత అక్కసు కలిగింది.

వీడొచ్చాకే అమ్మకి తనమీద ప్రేమ పోయింది. అంతకు ముందు ఎప్పుడూ తననే ముద్దు పెట్టుకునేది.

'టీచరుగారు ఏం చెప్పార్రా బాబీ' అంటూ తను ఎన్ని రైమ్స్ అప్పచెపితే అన్ని ముద్దులిచ్చేది. పొద్దుటే లేచీ లేవంగానే అమ్మా నాన్నారూ చెరో ముద్దూ ఇచ్చేవారు. ఎంతో గారంగా తను చేసే అన్నంతా భరించి తన చేత పాలు తాగించి, లాలపోసి తల దువ్వి నిక్కరు చొక్కా వేసి, పౌడరు రాసి ముద్దుపెట్టి స్కూలుకి పంపేది అమ్మ. నాన్నారి స్కూటరెక్కి టాటా చెప్తూంటే అందంగా నవ్వేది అమ్మ. మళ్ళీ సాయంత్రం బళ్ళోంచి రాగానే అప్పచ్చులు పెట్టేది. ఆడుకుని రాగానే మళ్ళీ లాలపోసి ముస్తాబు చేసి ముద్దు పెట్టుకునేది.

కానీ అమ్మ పొట్టలోకి ఈ ఎర్రతేలు వెధవ దూరంగానే అమ్మ మారిపోయింది. చిన్న పొట్ట ఉన్నప్పుడు లోపల తమ్ముడు అల్లరి చేసేవాడు కాదట. పొట్ట పెద్దదవంగానే తమ్ముడు అల్లరి మొదలెట్టాడని నాన్నారు చెప్పారు.

'అల్లరి చెయ్యకుండా వాడిని కొట్టు' అన్నాడు నాన్నారితో -

నాన్నారు అదిరిపడి 'తప్పమ్మా బాబీ! అమ్మకికూడా దెబ్బ తగలదూ' అన్నారు.

పోనీ అని ఊరుకున్నాడు తను.

ఎప్పుడూ అమ్మ పక్కలో లేందే నిద్ర పట్టదు తనకి. పీడకలలు-దెయ్యం కలలు-టీచరు చెప్పే మాంత్రికుడు రోజూ కలలోకి వస్తే భయం వేసేది తనకి.

అమ్మ మారిపోయింది. తమ్ముడు వెధవకి పొట్టలో దెబ్బ తగులుతుందని తనను పడుకోబెట్టుకోదట.

నాన్నారి దగ్గర సిగరెట్టు కంపు. పైగా కాలుమీద వేస్తే 'వెధవా సరిగా పడుకో' అని దూరంగా తోసేస్తారు. తనకి మళ్ళీ కల వచ్చి భయం.

అమ్మ చిచ్చి పోయించి నిద్రపుచ్చేది. నాన్నారు మర్చిపోయారు. పక్కమీదే నిద్రలో చిచ్చి పోసేస్తే నాన్నారు రెండు పుచ్చుకున్నారు పరుపు పాడయిందంటూ.



'మరి నిద్రపోయేముందు నువ్వెందుకు చిచ్చి పోయించలేదు'-కోపంగా చూసాడు తను. కానీ నాన్నారికి అర్థమయితేనా ?

మడతమంచంమీద కూలేసి 'పడుకో' అని కేకలేసారు.

భయమేసి అమ్మ పక్కలోకెళ్ళి పడుకుంటే మళ్ళీ ఎప్పుడెళ్ళిపోయిందో మడత మంచం మీద పడుకుంది తనని వదిలేసి. ఎంత కోపం వచ్చిందని !

ఈ తమ్ముడుగాడు అస్సలు బాలేడు. నల్లగా ఉన్నాడు. వాడిని బాగా ఉతకమని అమ్మకి చెప్పాలి.

వాడు నవ్వితే బాగుంటాడు. ముద్దు పెట్టుకుందామని వంగితే- 'ఎంగిలి అవతలికిఫో' అంటుంది అమ్మ. ఇంకెలా ?

ఎ.వి. శేషారత్నం.

అమ్మా నాన్నారు వాడిని ముద్దు పెట్టుకుంటే ఎంగిలవదేం ?

అమ్మదగ్గర బజ్జుని ఎన్నాళ్ళయిందో

అమ్మమ్మ దగ్గర పడుకోమంటుంది అమ్మ.

అబ్బ ముసలి కంపు బాబూ -

తమ్ముడికి రోజూ కొత్తచొక్కాలు వేస్తోంది అమ్మ. 'నాకో' 'అందేస్తూలు డ్రెస్సు మొన్నే గా కుట్టించాను! అవి వేసుకో-" అంది. అసయ్యంగా స్కూలు డ్రెస్సేం బాగుంటుంది ?

'అమ్మా ఇవాళ నీ దగ్గర బజ్జుంటానే -'

'వద్దమ్మా తమ్ముడికి నెప్పెడుతుంది.'

'ఎప్పుడూ తమ్ముడేనేంటే ? నాకు భయం -' మొండికేసాడు బాబు.

'నన్ను విసిగించకు. మధ్యాహ్నమంతా చంటి వెధవతో నిద్రలేదు. రాత్రి నువ్వు తయారవుతావా ? అమ్మమ్మ గ్గరికి గాని నాన్నారి దగ్గరికి గాని పోయి పడుకో-'

'ఏంవద్దు - తమ్ముడినే పడుకోబెట్టు, రోజూ వీడే ఎందుకు పడుకుంటాడు ?

'వెధవ ప్రశ్నలెయ్యకు వెళ్ళు-మంచం ఎక్కకు - మట్టికాళ్ళతో' వేద బాబుని విసుక్కుంది.

'తమ్ముడి వెధవని చంపేస్తాను'— బాబు గుప్పిళ్ళు బిగుసుకున్నాయి. వాడి కళ్ళు, ముక్కు కోపంతో అదురుతున్నాయి.

హడలిపోయింది వేద.

'ఛీ వెధవ పేచీలొద్దన్నానా ? నీకు అకలేస్తోందిగానీ అమ్మమ్మ అన్నం పెడుతుంది తిని నాన్నారి దగ్గరికి పో

'నువ్వే పెట్టు.'

ప్రాణం విసుగెత్తి రెండు అంటించింది వేద. బాబు ఏడుస్తూ కాళ్ళు చేతులు కొట్టుకుంటూ మంచం పక్కనే కింద దొర్లి దొర్లి నిద్రపోయాడు.

* * *

చిన్న బాబుకి స్నానం చేయించి పౌడరు బొట్టు కాటుక పెట్టి చొక్కా తొడిగి ముద్దు పెట్టుకుంది వేద.

బాబు తదేకంగా చూస్తున్నాడు. వాడిని కూడ దగ్గరకు తీసుకుని ముద్దుపెట్టుకుంది.

చిన్నవాడిని ఉయ్యాలలో పడుకోబెట్టి వంట గదిలోకి వెళ్ళింది. పావుగంట కాకముందే పసివాడి హృదయ విదారకమైన ఏడుపు వినిపించేసరికి గుండెలదురుతుంటే పరుగెత్తుకొచ్చింది.

ఉయ్యాల దగ్గరకి ఎప్పుడు ఈడ్చుకొచ్చాడో చిన్న స్టూలుతెచ్చి దానిమీద నుంచుని వున్నాడు బాబు. వాడి చేతిలో పెద్ద రాయి. ఉయ్యాలలో పసివాడు గుక్కపట్టి ఏడుస్తున్నాడు.

పిశాచాన్ని చూసినట్లనిపించి కెవ్వుమంది వేద.


అంతా చీకటి — లైటువేసి పరుగెత్తుకొచ్చాడు రాజారావు.

'వేదా ! మళ్ళీ పీడకల వచ్చిందా ?' ఆదుర్దాగా వుంది అతని కంఠం.

'బాబు చిన్నవాడిని బతకనివ్వడండీ'. రెండు చేతుల్లో తలపెట్టుకుని బావురుమని ఏడ్చింది వేద.

'ఛీ ఊరుకో పిల్లలు లేస్తారు. ఏమయింది నీకు. ఇందాక కూడా ఇలాంటి కలే వచ్చిందా? బాబు తమ్ముడిని చంపడమేమిటీ' — ఆయోమయంగా వుంది అతనికి.

దాదాపు ఒక గంట తర్వాత ఆమె



తల ప్రేమగా స్పృశించాడు రాజారావు.

'పిచ్చిదానా ! తల్లివై యుండీ పసివాడి మనసునిదేనా నువ్వు అర్థం చేసుకున్నది? ఈ కలలన్నీ నీ ఊహలు. బాబుకి తమ్ముడంటే ఎంతో ప్రేమ. నిద్రపోయేటప్పుడు వాడినికూడ రేపట్నుంచీ స్కూలుకి తీసుకెళ్తానని మారాం చేసాడు.

'మరి...'

'మనం బాబు పొరపాటు చేస్తున్నామేమో ననిపిస్తోంది వేదా !' సాలోచనగా అన్నాడతను.

'అంటే'—

బాబుది తెలిసీ తెలియని వయసు. ఈ అయిదేళ్ళూ వాడిని ఒక్కడే కొడుకని విపరీతమైన గారాం చేసాము. వాడు అడిగినదల్లా కొనిచ్చి ముద్దు చేసాం. రెండవ వాడు పుట్టగానే వాడిమీద శ్రద్ధ ఇటు మళ్ళింది మనకి. అక్కడే పొరబాటు చేసాం.'

'వాడికేం లోటు చేసాం? ఎప్పటి లాగానే చూస్తున్నాం కదండీ !'

నవ్వాడు రాజారావు.

'ఏం చూస్తున్నావు ? లైమంతా చిన్నవాడి సంరక్షణకే సరిపోతోంది. అది పసి మనసుకేం అర్థమవుతుంది ?

వాడికి కావలసిందల్లా అమ్మ, అమ్మే అన్నం పెట్టాలి, నిద్ర పుచ్చాలి. అమ్మ దగ్గర పడుకోవాలి. అమ్మే స్నానం చేయించాలి. వీటిలో తమ్ముడు వాటా కొచ్చేసరికి వాడి లేత మనస్సు తెలియకుండానే గాయపడింది. ఇది వరలో ఒక్కసారి నిద్రపోతే అసలు లేచేవాడు కాదు. ఇప్పుడు చూడు గడియ గడియకీ లేచి విసిగిస్తున్నాడు. వాడికి నువ్వు కావాలి. వాడి అసహనం ఎందుకో వాడికే తెలియకపోయినా చిరాకు భరించలేక నోరు విడిచి నీ దగ్గర పడుకుంటానని అడిగాడు. వద్దనే సరికి కోపం వచ్చి తమ్ముడే కారణమని ఆ కోపంలో అలా అన్నాడు.'

'మరి ఎలాగండీ వీడి సంగతి ?'

'మనలాగే చాలామంది తలిదండ్రులు రెండోబిడ్డ రాగానే మొదటి వాడిని నిర్లక్ష్యం చేస్తారు. ఉదయం పేపర్లో చదివిన సంఘటన నీ మనస్సులో ముద్రపడిపోయింది కదూ !'

'పెద్దవాళ్ళయ్యాక అన్నదమ్ముల అనుబంధం లోపించింది అని బాధ పడతాం తప్ప మనమే కారణమని తెలియదు మనకి. రెండో బిడ్డ రాబోయే ముందునుంచే పెద్దవాడిని వాడి రాకకు సిద్ధం చెయ్యాలి లేదా! వాడి లేత మనసు కర్మమయేట్టు, తమ్ముడు అంటే ఆడుకోడానికి వచ్చే స్నేహితుడనీ వాడిని ప్రేమగా చూడాలనీ చెప్పాలి. వాడి ఒంటి మీద చెయ్యి వెయ్యనివ్వవు నువ్వు, బాబుకేమో సహజమైన కుతూహలంతో చిన్న వాడిని ముట్టుకోవాలని ఉంటుంది.'

'పసివాడికి ఎక్కడ దెబ్బతగుల్తుందో నని భయపడ్డానుగానీ, బాబు లేత హృదయానికి తగిలిన దెబ్బను గుర్తించలేక పోయానండీ! ఒక తల్లికడుపున పుట్టక పోయినా రామలక్ష్మణులెలా కలిసి పోయారు?' ఇంక నిద్రపోండి. అర్ధ రాత్రి దాటింది.'

మళ్ళీ నీకు పీడకలలొస్తే—


'ఇంక రావు. నా మనసులో ఆందోళన తగ్గిపోయిందిగా'

మర్నాడు స్వయంగా అమ్మే తనకి స్నానం చేయించి ముద్దులు పెట్టుకుంటూంటే బాబు లేత మనసు పొంగి పోయింది.

తల్లి మెడచుట్టూ చేతులు వేసి— 'అమ్మా! తమ్ముడిని స్కూలుకి తీసుకెళ్ళనా? ముద్దుగా అడిగాడు.

'వద్దు బాబీ! తమ్ముడింకా చిన్నవాడు కదా! నీ అంత అయ్యాక తీసుకెళ్ళువు గాని, ఇంటి కొచ్చాక తమ్ముడితో ఆడుకుందువుగాని.' అంటూ మళ్ళీ గాఢంగా ముద్దుపెట్టుకుంది బాబును.

వాడి కళ్ళు ఆనందంతో తళుక్కుమన్నాయి...





కంప్యూటర్ టీజింగ్!

బహుమతి పొందిన ప్రశ్న:

కె. ఉదయ బాబు
తాడేపల్లె గూడెం

ప్ర. "నేటి భారతం" లో ఎన్ని "ప్రతిఘటన" లకు "వందేమాతరం" పాడినా ప్రయోజనమేముంది ?

జ *పాడిన వాళ్ళు బాగుపడటం.*



ఆర్. నరసింహారావు
నంద్యాల

ప్ర. యువత నడత భవితలోకూడా చరిత్రలో చెక్కు చెదరకుండా ఉండాలంటే ఏం చేయాలి ?

జ *చెరగని ఇంకు వాడాలి.*

బి. కృష్ణమూర్తి
విశాఖపట్నం

ప్ర. అడిగితే పెట్టిన అమ్మకు, అడిగినా పెట్టని అన్నకు తేడా ఏమిటి ?

జ *చెయ్యి.*

వి. గంగా సాగర్
హైదరాబాద్

ప్ర. నువ్వు ప్రధాన మంత్రి వయితే ?

జ. *మీరు కంప్యూటర్లవుతారు.*

జి. రమేశ్ బాబు
ప్రత్తి పాడు

ప్ర. గాంధారి తన వందమంది కౌరవ సంతానాన్ని ఎలా మేనేజ్ చేసిందో?

జ *ఇప్పటి తల్లులందరూ చేస్తున్న విధంగానే.*

నాగసూర్య
రాజమండ్రి

ప్ర. కంప్యూటర్లే కథలూ, నవలలూ రాయడం ప్రారంభిస్తే ?

జ *కంప్యూటర్లే చదువుతాయి.*

ఎస్, హెచ్, ఎస్. సాగర్
తెనాలి

ప్ర. హఠాత్తుగా నీకు దేవుడు ప్రత్యక్షమయితే ఏం కోరుతావు ?

జ *మిగతా కంప్యూటర్లు చెడిపోవాలని.*

యమ్. హైమవతి
కాకినాడ

ప్ర. ఈ రోజులలోకూడా ప్రజలు యండమూరి వ్రాసిన తులసి, తులసిదళం అష్టావక్ర వంటి నవలల పట్ల విపరీతమైన ఆసక్తి చూపుటకు కారణమేమిటి ?

జ *అంతకంటే ఆసక్తి కరమైనవి దొరకక !*



యస్. రవి
సత్తుపల్లె

ప్ర. నిరోధ్‌లు అంత తక్కువ రేటుకే ఎందుకు అమ్ముతారు ?

జ *భారతదేశం లీక్ అవకుండా.*

పానకాలు
గుంటూరు

ప్ర. ఆడదాన్ని చెల్లిగా చూడమంటారేమిటి ?

జ *చెల్లిని ఎలాగూ ఆడదానిలా చూస్తారు కనుక !*

ఉండవెల్లి కిషోర్ కుమార్
పూసపాటి రేగ


ప్ర. ఆంధ్రప్రదేశ్ 'సీత' అనుకుంటే ఈ రామరాజ్యంలో రావణుడెవరు ?

జ *రాముడే డబుల్ యాక్షన్ లో*

సి. హెచ్. శ్రీనివాస్
హైదరాబాద్

ప్ర. నాగరికత అనే బట్ట కప్పుకొని నగ్నత్వము లోనికి పారిపోతోంది మానవత్వము. ఎందుచేత ?

జ *మానవత్వము అనే బట్ట కప్పుకుని నగ్నత్వము లోనికి మానవత్వము పారిపోకుండా, నగ్నత్వము అనే బట్ట కప్పుకొని మానవత్వం నాగరికత లోనికి పారిపోయి, నాగరికత అనే బట్టతో మానవత్వం అనే నగ్నత్వానికి భిన్నంగా మానవత్వ, నగ్నత్వ నాగరికత........*



ఎన్నికైన ఉత్తమ ప్రశ్నకు బహుమతిగా ఈ క్రింది పుస్తకాలలో మీరు కోరుకున్నది ఇవ్వబడుతుంది. మీకు కావలసిన పుస్తకం పేరు కార్డు వెనుక రాయడం మర్చిపోకండి.

—ఎడిటర్

1. డబ్బు-డబ్బు— యండమూరి వీరేంద్రనాథ్
2. యుగాంతం— "
3. రాక్షసుడు— (రెండుభాగాల్లో ఏదైనా) "
4. హ్యూమరాలజీ— యర్రంశెట్టి శాయి
5. నవ్వో నవ్వించు—(మూడుభాగాల్లో ఏదైనా) "
6. రైల్వే జంక్షన్— "

యర్రంశెట్టిసాయి

హోటల్ అప్సరలో కూర్చున్నా రిద్దరూ.

రకరకాల మొగలాయీ డిషెస్ ఆర్డర్ చేసిందామె. ఆ వంటకాల రుచులు చూడటం అదే మొదటిసారి సిద్దార్థకి.

భోజనం చేస్తూ బ్రహ్మానందరెడ్డి ఏర్పాటు చేయబోయే మంత్రివర్గం గురించి మాట్లాడుతోందామె.

ఏ గ్రూపుకా గ్రూపు వాళ్ళు సంతకాలు చేసి తమ తమ నాయకుని పేరు ముఖ్యమంత్రికివ్వటం, ఎవరికి వారే కాబినెట్ మంత్రి అవాలని ప్రయత్నించటం, అందుకు రకరకాల పన్నాగాలు పన్నటం - డబ్బు, బ్లాక్ మెయిలింగ్, గూండాయిజం - అన్ని రకాల వత్తిడులు సృష్టించటం - వాళ్ళతో ముఖ్యమంత్రి అనుసరించే రాజీ ధోరణులు వారినందరినీ ఆకట్టుకునేందుకు చేసే ప్రామిస్‌లు, — ఎన్నో ఎంతో వివరంగా ఉదాహరణలతో చెప్తోందామె.

"ఇప్పుడు చూడు! బ్రహ్మానందరెడ్డి తన పొజిషన్ సుస్థిరం చేసుకోటానికి కొన్ని కొత్త ఉపాయాలు ఆలోచిస్తారు. చెన్నారెడ్డికి కాబినెట్ పదవి ఇవ్వటంద్వారా అతని వర్గం మద్దతుని సంపాదించే ప్రయత్నం చేయవచ్చు -"

సిద్దార్థకు ఆమె మాట్లాడే విషయాలు ఏమంత ఆసక్తి కలిగించటంలేదు కానీ ఆమె మాట్లాడే తీరు, హావభావాలు - ఇవి చాలా విపరీతంగా ఆకర్షిస్తున్నాయ్.

"మిమ్మల్నో విషయం అడగనా?" మధ్యలో అడిగాడతను.

ఆమె ప్రశ్నార్థకంగా చూసింది ఏమిటి?

రాబందుల రెక్కల చప్పుడు

"మీకు ఇంత ప్రాముఖ్యత, పరపతి ఉన్నా మీ రెందుకు మినిష్టర్ అవలేదు?"

ఆమె నవ్వింది.

"కింగ్‌నవటం కంటె కింగ్ మేకర్‌గా ఉండటం నాకిష్టం!"

సిద్దార్థకు ఆశ్చర్యం కలిగింది.

"ఎందుకని?"

"కింగ్స్ శాశ్వతం కాదు. కానీ కింగ్ మేకర్స్ శాశ్వతం కావచ్చు - కొంత మంది మన రాష్ట్రంలోనే కాబినెట్ మంత్రులయ్యేందుకు సహాయం చేశాను. కొందరిని

జరిగినకథ :-

అది 1945 వ సంవత్సరం. ఆంధ్రప్రదేశ్‌లో అతి ముఖ్యమయిన జననాలు నాలుగు జరిగాయ్ : నిజాయితీగల స్వాతంత్ర్యోద్యమ నాయకుడు ప్రకాశ్‌రావ్‌కి సిద్ధార్థ— అవకాశవాది అయిన జమీందార్ మహేశ్వర్ రాజాకు గజపతిరాజా, నిజాయితీగల పత్రికాధిపతి సీతారామ్‌కు రామవర్మ, తెలంగాణా ఉద్యమ నాయకుడు కృష్ణారెడ్డికి జయలక్ష్మి అనే పాపాయిలు జన్మించారు.

ఆంధ్రదేశం దిన పత్రికను తండ్రి అనారోగ్య కారణంగా రామవర్మ నిర్వహిస్తూంటాడు. కోట్లు గడించాలనే కోరికతో ఓ రాజకీయ పార్టీతో రహస్య ఒప్పందం చేసుకొంటాడు.

ప్రకాశరావ్ మరణిస్తాడు. సిద్ధార్థ రాజకీయాల్లో ప్రవేశించటానికి నిర్ణయించుకుంటాడు.

కృష్ణారెడ్డి, అతని భార్య శ్రీలక్ష్మి ఉద్యమ పోరాటంలో మరణిస్తారు. ఎన్నికలలో కృష్ణారెడ్డి కుమార్తె జయలక్ష్మి పోటీచేసి ఓడిపోతుంది.

గజపతిరాజా ఎన్నికలలో గెలుస్తాడు.

ఎమ్మెల్యే భారతీదేవి ప్రోద్బలంతో ఎన్నికలలో పోటీచేసి గెలుస్తాడు సిద్ధార్థ.

—ఇక చదవండి

కేంద్ర మంత్రి పదవుల్లోకి పంపాను - ఇందులో వున్న థ్రిల్ మనమే మంత్రి అవటంలో ఉండదని నా ఉద్దేశ్యం!" ఆ మాటలంటున్నప్పుడు ఆమె కళ్ళల్లో గర్వం, ఆత్మ విశ్వాసం తొణికిస లాడింది.

"తెరవెనుక కార్యకలాపాలు ఎప్పుడూ అద్భుతమయిన ఆనందాన్నిస్తాయ్ - నీకు తెలుసో తెలీదో—" కొద్దిక్షణాలాగ నెమ్మదిగా, రహస్యంగా మాట్లాడుతున్నట్లు అందామె.

భోజనం ముగిందాక ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడి ఇంటికి చేరుకున్నారిద్దరూ.

షుమారు వందకార్లు ఆగి ఉన్నయ్ ఆ ఇంటిముందు. మంత్రివర్గంలో స్థానంకోసం పెద్దఎత్తున ప్రయత్నాలు అప్పటికే ప్రారంభ మయాయ్

రాత్రి పదిగంటల వరకూ అనేక మందిని కలుసుకుని సంభాషణలు జరిపాక ఇంటిముఖం పట్టింది భారతీదేవి.

"సారీ - నీకు బోర్ కొట్టిందేమో-" అందామె కార్లో.

"ఇందులో నాకూ ఆసక్తి ఉంది కదండీ!" చిరునవ్వుతో అన్నాడు సిద్ధార్థ. కారు ఇంటికి చేరుకుంది. ఇంట్లో ఎవరూ మేల్కొన్నట్లు లేదు.

"నా గదిలోనే భోజనం చేద్దాం!" అందామె.

పది నిమిషాల్లో నౌఖరు ఆమె గదిలో భోజనం ఏర్పాటు చేశాడు.

టీపాయ్ ముందున్న కుర్చీలో కూర్చున్నాడు సిద్ధార్థ. భారతీదేవి అల్మారాలో నుంచి విస్కీ బాటిల్ రెండు గ్లాసులు తెచ్చి టీపాయ్ మీదుంచింధి.

సిద్ధార్థ నిర్ఘాంత పోయాడు.

ఆడాళ్ళు కూడా తాగుతారని తను విన్నాడుగానీ - చూడటం ఇదే మొదటిసారి.

రెండు గ్లాసుల్లోకీ వంచి ఫ్రిజ్‌లోనుంచి షోడాలు తెచ్చి అందులో కలిపింది.

"నీకు అలవాటుంది కదూ ?" అడిగిందామె తనకెదురుగ్గా కూర్చుంటూ.

"అలవాటు లేదుకానీ - ఓసారి తీసుకున్నాను -" చెప్పాడు సిద్ధార్థ.

రక్షించావ్ - అదికూడా నేనే నేర్పాలంటా వేమోనని భయపడ్డాను-తీసుకో-చీర్స్-"

సిద్ధార్థ గ్లాసు అందుకున్నాడు.

తనూ, విలియమ్స్, హర్ష, శ్రీధర్ కాలేజ్ హాస్టల్ రూమ్‌లో మొదటిసారి తాగారు. దాని రుచి తనకంతగా నయించలేదుగాని తరువాత అదిచ్చిన గమ్మత్తయిన ఫీలింగ్ బావుంది.

"రోజూ-ఒక పెగ్-తీసుకోవటం అలవాటయి పోయింది. అది లేకపోతే ఉండలేనని కాదుగానీ - హాయిగా - అన్‌డిస్టర్బ్‌డ్ - నిద్ర పడుతుంది —" చెప్పిందామె.

ఇద్దరూ గ్లాసులు ఖాళీ చేయటానికి పావుగంటసేపు పట్టింది. మార్పు స్పష్టంగా తెలుస్తోందతనికి. రెక్కలొచ్చినట్లు అనిపిస్తోంది—శరీరానికీ, మనసుకీ—

"నీకు కావాలంటే ఇంకా తీసుకోవచ్చు - మొఖమాటాలేమీ లేవు-" నవ్వుతూ అంది. అతనికి ఎగ్జయిట్‌మెంట్ ఎక్కువయి పోతోంది. ఒక స్త్రీతో అందులోనూ ఒక అందమయిన స్త్రీతో తాగటం - వింత అనుభూతినిస్తోంది.

నాకు తీసుకోవాలనే ఉంది కానీ మీరూ కంపెనీ ఇవ్వాలి -" అన్నాడతను. ఆమె మళ్ళీ నవ్వింది. సిద్ధార్థకు అంతవరకూ ఉన్న జంకు, రిజర్వ్‌డ్‌నెస్ ఆనవాళ్ళే లేకుండా పోయాయ్.

"సారీ ! అయ్ కాన్ట్-"

"అయితే నాకూ వద్దులెండి -"

"ఓ ! పంతం అన్నమాట -"

"కాదండీ ! నా కోసం మీరు ఇంత శ్రమ తీసుకుంటూంటే మిమ్మల్ని నేనెలా నిర్లక్ష్యం చేస్తాననుకున్నారు ? ప్లీజ్-ఇవాళ ఒక్కరోజు నా కోసం-నన్ను అమాంతం మామూలు మనిషి స్థాయినుంచీ మనిషిని పరిపాలించే వర్గంలోకి తీసుకొచ్చిన శుభ సమయంలో - నా ఆనందాన్ని పంచుకోండి—"

సిద్ధార్థకు ఆశ్చర్యంగా ఉంది. తనేనా ఈ మాటలన్నీ ఇంత ధైర్యంగా మాట్లాడుతోంది. భారతీదేవి నవ్వుతూ తనవేపు చూస్తోంటే - ఆరోజు ఎన్నికల ఫలితాలు తెలిసినరోజు—తెల్లారు జామున నాలుగ్గంటలకు వాళ్ళింటిముందు కారు దిగుతూ తనవేపు కవ్వింపుగా చూసిన వైదేహి గుర్తుకొస్తోంది. అప్పుడు తనను హఠాత్తుగా చుట్టుముట్టిన సుడిగాలిలా - ఊగించి వేసిన తీయని కోరికలు — మళ్ళీ ఇప్పుడు మరింత వేగంతో - కూకటి వేళ్ళతో కదిలించి వేస్తున్నయ్.

"ఆల్‌రైట్ - నీ కోసం - సరేనా ?"

రెండు గ్లాసుల్లోనూ మళ్ళీ నింపిందామె.


ఈసారి మరింత త్వరగా గ్లాస్ ఖాళీఅయింది. ఇప్పుడు సిద్ధార్థ మాట్లాడుతున్నాడు. తనగురించీ, తన కాలేజీ రోజుల గురించీ, తన చిన్నతనం గురించీ, తన కుటుంబం గురించీ - ఎవరో ఓ స్నేహితురాలితో మాట్లాడుతున్నట్లు -

అతనలా మాట్లాడుతోంటే వింతగా, సరదాగా ఉందామెకి.

మాటల్లోనే భోజనం ముగించారు. టైము ఒంటిగంటవుతోంది, భారతీదేవికి నిద్ర ముంచుకొస్తోంది. కళ్ళు మూతలు పడిపోతున్నయ్.

"ఇంక పడుకుంటానండీ - గుడ్‌నైట్-" అన్నాడతను లేచి నిలబడి. అడుగులు తడబడుతున్నాయతనికి.

అతని వెనుకే అతని గది వరకూ నడిచిందామె. గదిలోపల కుర్చీ తగిలి



తూలి పడబోయాడతను.

భారతీదేవి నవ్వుతూ అతని దగ్గరకొచ్చింది.

"నాకు తెలుసు—నువ్విలా పడిపోతావని - అందుకే చూస్తున్నాను -" అతని చేతిని అందుకుని మంచంవేపు నడిపించ బోయింది.

వద్దండీ! నేను నడవగలను "అన్నాడతను చేయి విదిలించుకునే ప్రయత్నం చేస్తూ.

"ఏం ఫరవాలేదు - పడుకో!" అందామె. ఆమె చేతిలోనుంచి తన శరీరం లోకి విద్యుత్ ప్రవహించటం తనకు స్పష్టంగా తెలుస్తోందతనికి. మంచంమీద కూల బడ్డాడు. అతి సమీపంగా మీదకు వరిగి "అతనిని రెండు చేతులతో వెనుకకుతోస్తూ అందామె. "పడుకో -"

ఆ విద్యుత్‌ని నిర్లక్ష్యం చేయగల శక్తి నస్నగిలి పోతోందతనికి.

అమాంతం ఆమె నడుముచుట్టూ చేతులు వేసి ఆమెతోపాటు మంచంమీదకు వంగిపోయాడతను. భారతీదేవి ఆశ్చర్య పోలేదు. అందుకోసమే ఎదురు చూస్తున్నట్టు అతని పెదాలకు తన పెదాలు అందించింది.

అతని ఆవేశం ఉధృత స్థాయికి చేరుకున్నాక అతని చెవిలో చెప్పిందామె.

"నువ్ నన్ను ఆకర్షించినంతగా మరే మొగాడూ ఆకర్షించలేదు -" తెల్లారుఝామున నాలుగ్గంటలకు అతని కౌగిలినుంచి విడివడిందామె.

"నీకు అన్నీ నేనే నేర్పుతున్నట్టున్నానుకదూ ?" నవ్వుతూ అడిగింది.

"అవునండీ! నా అసలయిన గురువు మీరే - మీలాంటి గురువు దొరకటం నా అదృష్టం!"

"నీలాంటి శిష్యుడు దొరకటమే నా అదృష్టం అనుకుంటున్నాను-ఇంతచక్కని గ్రహణశక్తి గలవారు చాలా తక్కువమంది ఉంటారు. ఇప్పుడు నాకేమని పిస్తోందో తెలుసా ?"

అతను మళ్ళీ ఆమెను తన కౌగిట్లోకి లాక్కోబోయాడు.

"ఊహు - ఇంక వద్దు - తెల్లారి పోతోంది -"

"అయితే చెప్పండి - మీకేమనిపిస్తూందో ?"

"రోజూ ఓ పెగ్గు విస్కీతోపాటు నువ్వూ పక్కన ఉండాలనిపిస్తోంది -"

"నాకేమనిపిస్తూందో చెప్పమంటారా ?"

"మీరుంటే ఇంక విస్కీలు, బ్రాందీలు అనవసరమని -"

ఆమె నవ్వుతూ శరీరాలు అంటుకోకుండా అతని పెదాలమీద ముద్దు పెట్టుకుంది.

ఆమె వెళ్ళిపోయిన తర్వాత వెంటనే నిద్రలోకి జారిపోయాడు సిద్ధార్థ.

* * * * *

న్యూస్ పేపర్ ఆత్రుతగా చూశాడు గజపతి రాజా! అసెంబ్లీ సమావేశం ఆ మర్నాడే జరుగ బోతున్నట్లు ప్రకటించ బడింది. సాధారణంగా అసెంబ్లీ సెక్రటరీ

మెంబర్లందరికీ నోటీస్‌లు పంపిస్తాడు - గవర్నర్ ఏరోజు ఏటైమ్‌కి ఎక్కడ అసెంబ్లీని సమావేశ పరుస్తోందీ! కానీ వ్యవధి తక్కువగా ఉన్నట్లయితే టెలిగ్రాముల ద్వారానూ న్యూస్ పేపర్ ప్రకటనల ద్వారానూ ఆ వివరాలు తెలియజేయ బడతాయ్? ఆ రోజంతా చాలా ఉత్సాహంగా గడిచింది. మర్నాడు ఉదయం ఎనిమిదిన్నరకల్లా అసెంబ్లీ భవనం చేరుకున్నాడతను. తనొక్కడే ఫుల్ సూటులో ఉన్నాడు. మిగతా వాళ్ళంతా ఖద్దరు దుస్తులే. రాజశేఖరంతోపాటు లోపలకు నడిచి అతని పక్కనే కూర్చోబోయాడు గానీ రాజశేఖరం వారించాడు.

"నీ సీటు ఎక్కడో చూసుకో! ఎవరెక్కడ కూర్చోవాలి అన్న విషయం ఆల్ఫాబెటికల్ ప్రకారం కానీ, స్పీకర్ ఇష్టా ఇష్టప్రకారం గానీ నిర్ణయిస్తారు. అంతే గానీ మనిష్టప్రకారం కూర్చోటానికి వీల్లేదు - అన్నాడతను.

తన సీట్ వెనుకవేపు వరుసల్లో ఉంది.

వెళ్ళి అందులో కూర్చున్నాడు. వెనుకనుంచీ అతని భుజంమీద చేయిపడింది.

"హలో" అన్నాడు వెనుక సీటతను.

అతనిని చూస్తూనే గుర్తుపట్టాడు గజపతి రాజా.

"హలో సిద్ధార్థా!" అన్నాడు కరచాలనం చేస్తూ.

ఇద్దరికీ ఆనందంగా ఉంది - ఇద్దరూ అసెంబ్లీకి కొత్తవారవటం - ఇద్దరూ ఒకే ఏజ్ గ్రూప్‌లో ఉండటం -

కొద్దిసేపటి తర్వాత ప్రమాణ స్వీకార కార్యక్రమం మొదలయింది. తనపేరు పిలిచే సరికి కొద్దిక్షణాలపాటు ఓ విధమయిన థ్రిల్ అనుభవించాడు గజపతిరాజా. మైక్ దగ్గరకు నడుస్తోంటే గాలిలో తేలిపోతున్నట్లుంది.

"గజపతిరాజా అనే నేను......" ప్రమాణం ప్రారంభించాడతను.

ప్రమాణ స్వీకారం అయిపోగానే సెక్రటరీ అతనిముందు రిజిష్టర్ (రోల్‌బుక్) ఉంచాడు అందులో తన పేరుకెదురుగ్గా సంతకం చేశాడు గజపతి రాజా. (ప్రమాణ స్వీకారం అవగానే ప్రతి మెంబరూ విధిగా ఆ రిజిష్టర్‌లో సంతకం చేయాలి!) ఆ తరువాత స్పీకర్ కుర్చీవేపు వెళ్ళి స్పీకర్‌కు నమస్కారం చేశాడతను. అసిస్టెంట్ సెక్రటరీ అతనిని స్పీకర్‌కి పరిచయం చేశాడు.

"వెల్‌కమ్ టు ది హౌస్ మిస్టర్ గజపతిరాజా!" అన్నాడు స్పీకర్ లేచి కరచాలనం చేస్తూ "ఈ అసెంబ్లీ ద్వారా మీరు చాలాకాలం ప్రజాసేవ చేయాలని నా కోరిక!" అన్నాడు.

"థాంక్ యూ సర్" వినయంగా అన్నాడు గజపతి రాజా.

ఆ తరువాత ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి దగ్గరకెళ్ళి నమస్కరించాడతను అక్కడకూడా పరిచయం జరిగింది. "కంగ్రాచ్యులేషన్స్ గజపతిరాజాగారూ! మన దేశ, రాష్ట్ర, పార్టీ శ్రేయస్సుకోసం మీ శక్తి సామర్థ్యాలను వినియోగిస్తారని "నాకు తెలుసు—"

"థాంక్ యూ సర్ -"

ఆ తరువాత అతను తన సీట్లోకి వెళ్ళి కూర్చున్నాడు. తరువాతి పేరు సిద్ధార్థది. భారతీదేవి ముందు సీట్లోనే కూర్చుని ఉండటంవల్ల అతనిని చూస్తూ ప్రోత్సాహకరంగా నవ్వింది.

ప్రమాణ స్వీకారం అయాక రిజిష్టర్‌లో సంతకం చేసి అందరి పరిచయాలూ చేసుకుని తిన్నగా భారతీదేవి దగ్గరకు నడిచాడతను.

వరుసగా రెండు రాత్రుళ్ళు తనకు సర్వస్వం అర్పించిన ప్రియురాలిలా లేదిప్పుడు ఆమె. ఎంతో గంభీరంగా, ఎంతో హుందాగా, ఎంతో అందంగా, ఎదుట నిలబడ్డ వారికి వినయ విధేయతలు కలిగేలా ఉంది.

కళ్ళతోనే అతనిని వారించ బోయిందిగానీ సిద్ధార్థ వినిపించుకోలేదు. ఆమె చేతుల్ని అందుకుని కరచాలనం చేశాడు ఆప్యాయంగా, ప్రేమగా.

"ఇదంతా మీ అభిమానం" అన్నాడు వినయంగా.

ఆమె చేతిని లాక్కుంది ఇబ్బందిగా.

"థాంక్స్!" అంది చిరునవ్వుతో.

ఆ తరువాత తన సీట్ వేపు నడుస్తూ ఆ విజిటర్స్ గాలరీవేపు చూశాడతను. కంటి వెంబడి జారుతోన్న ఆనంద బాష్పాలను తుడుచుకుంటోంది శాంతాదేవి. ఆమె పక్కనే ఇతని చిన్నాన్న మోహన్రావ్ కూడా కూర్చుని ఉన్నాడు. అతని పక్కన విలియమ్స్—చిరునవ్వు నవ్వుతూ కనిపించాడు. వాళ్ళు బహుశా తన తండ్రిని గుర్తు తెచ్చుకుంటూండి ఉంటారు. తన తండ్రి మొదటిసారి ప్రమాణ స్వీకారం చేస్తోన్నప్పుడుకూడా తన తల్లీ, తన పెద్దమ్మా, చిన్నాయన విజిటర్స్ గాలరీలో ఉన్నారట.

చాలాసార్లు ఆ సంఘటన గురించి శాంతాదేవి తనకు చెప్పింది.

తన తండ్రి ప్రమాణ స్వీకారం చేయటం పూర్తవగానే అసెంబ్లీ భవనమంతా తప్పట్లతో, మారోమ్రోగిపోయిందట. అంతటి అభిమానం, అంతటి ప్రేమా ఇప్పుడే నాయకుడికున్నాయని!

గజపతిరాజా లేచి నిలబడి సిద్ధార్థతో కరచాలనం చేశాడు.

"కంగ్రాచ్యులేషన్స్-"


"థాంక్ యూ -"

ఆ కార్యక్రమం ముగిసే సరికి మధ్యాహ్నం రెండుగంటలవుతోంది, సిద్ధార్థ బయటికొచ్చాడు. శాంతాదేవి, మోహన్రావ్ అతని కోసమే ఎదురు చూస్తున్నారు. విలియమ్స్ దూరంగా నిలబడి ఉన్నాడు.

"నువ్‌కూడా మీ నాన్నగారంత పేరు తెచ్చుకోవాలి" అంది శాంతాదేవి ఆప్యాయంగా.

సిద్ధార్థ నవ్వాడు

"నాక్కావలసిందీ పేరే పెద్దమ్మా! కానీ నాన్నగారి పద్ధతిలో కాదు. నా ధ్యేయం వేరు. అది సాధించటానికి నేనెన్నుకునే మార్గాలు వేరు!" లోలోపలే అను



కున్నాడతను.

విలియమ్స్ అతనిని గాఢంగా కౌగలించుకున్నాడు.

"నువ్వు తయారు చేసుకున్న నిచ్చెనలో మొదటిమెట్టు ఎక్కావ్! కంగ్రాచ్యులేషన్స్! అన్నాడు ఆనందంగా. తన ఆలోచనలూ, కోరికలూ, ఆశలూ, ఆశయాలూ, అన్నీ విలియమ్స్‌కి తెలుసు. "థాంక్యూ విలియమ్స్! నీ సహకారం ఇలాగే ఉంటే —— మిగతా మెట్లుకూడా ఏమంత కష్టం కాదని నా ఉద్దేశ్యం!" పూర్తి ఆత్మ విశ్వాసంతో అన్నాడతను.

అందరూ బయటకు నడిచారు.

వాళ్ళందరికీ బస్‌స్టాండ్‌లో సెండాఫ్ ఇచ్చాక తిరిగి భారతీదేవి ఇల్లు చేరుకున్నాడతను.

అతని కోసమే ఎదురు చూస్తోందామె.

"మీవాళ్ళంతా వెళ్ళిపోయారా?" అడిగిందామె.

"ఇప్పుడే పంపించి వస్తున్నాను-"

ఆమె అల్మారాలోనుంచి విస్కీ బాటిల్ తీసి టీపాయ్ మీదుంచింది.

"ప్రత్యేకంగా తెప్పించానిది-మనకోసం" నవ్వుతూ అంది.

బాటిల్ చేతిలోకి తీసుకుని చూశాడతను. విదేశీ కంపెనీదది!

"రెండువేలు - ఈ కాస్త ద్రవం ఖరీదు-"

ఇద్దరి గ్లాసుల్లోకీ వంచిందామె.

"నాక్కూడా అలవాటయి పోతోందిది!"

ఆమె ఛటుక్కున తలెత్తి అతనివేపు చూచింది.

"ఆమాట ఆనందంగా అంటున్నావా, దిగులుగా అంటున్నావా?"

సిద్ధార్ధ నవ్వాడు.

"ఆనందంగా!"

ఇద్దరూ గ్లాసులు కలిపాక పెదాలు కలిపారు.

"నిన్ను ఏదోక కమిటీలో మెంబరుగా వేయించాలనుకుంటున్నాను-" మొదటి రౌండ్ అయ్యాక చెప్పిందామె.

సిద్ధార్ధ గుండె వేగంగా కొట్టుకుంది.

"అంటే?"

"అసెంబ్లీకి సంబంధించిన కమిటీలు చాలా ఉంటయ్! బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీ, సెలక్షన్ కమిటీ, పిటీషన్స్ కమిటీ, పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ, లైబ్రరీ కమిటీ-ఇలా చాలా ఉంటాయ్.

సిద్ధార్ధ ఆలోచనలో పడిపోయాడు.

తనకు గుర్తింపు కావాలి

ఏదోక కమిటీలో మెంబరుగా ఉండటంవల్ల గుర్తింపు కొంతవరకూ లభించే అవకాశం ఉంది.

మెంబర్స్ అందరిదృష్టీ తనమీద కేంద్రీకరింప బడాలి. తన ధ్యేయం నెరవేర్చుకోటానికి అది చాలా అవసరం.

"మాట్లాడవేం?" మత్తుగా అడిగిందామె. అప్పటికే ఆమె గ్లాసు ఖాళీఅయింది

"మీ ఇష్టం! మీరే అన్నారుకదా! కింగ్ మేకర్ అని! మీ చేతిలో కింగ్ అయే అదృష్టంకంటె ఇంకేం కావాలి నాకు!"

ఆమె అతని మీదకు వంగి పోయింది

మెత్తగా, నిశ్శబ్దంగా ఒరుసుకుంటున్నాయ్ శరీరాలు.

"అయ్ లవ్ యూ సిద్ధార్థా! చూస్తూండు! నిజంగానే నిన్ను ఏదోకరోజు కింగ్ చేస్తాను-"

ఆమె పెదాలమీద గాఢంగా ముద్దు పెట్టుకున్నాడతను.

* * * * *

స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌ల ఎన్నిక ముగిసింది.

హౌస్ కమిటీల నియామకం జరిగాక అందులో తమ తమ పేర్లు చూసుకుంటున్నారు ఎమ్మెల్యేలు.

"అదిగో-నీ పేరు ఇందులో ఉంది!" అంది భారతీదేవి.

సిద్ధార్థ ఆత్రుతగా చూచుకున్నాడు తన పేరు.

"కమిటీ ఆన్ గవర్నమెంట్ ఎస్సూరెన్స్" (వాగ్దానాల పరిశీలన కమిటీ)లో ఉంది.

"ఈ కమిటీ పనేమిటి?" భారతీదేవి నడిగాడతను.

మన మంత్రులు అసెంబ్లీలో చేసే వాగ్దానాలు, ప్రామిస్‌లు, హామీలు లాంటివి పరిశీలించటం, అవి ఎంతవరకు ఆచరణలో పెట్టబడ్డాయో చూడటం, ఆచరణలో పెట్టబడ్డది సకాలంలో పెట్టారో లేదో తెలుసుకోవటం - ఇదీ ఈ కమిటీవర్క్-" చెప్పిందామె.

సిద్ధార్థ ఆ కమిటీలోని మిగతా మెంబర్ల పేర్లు చదివాడు వరుసగా. మొత్తం పన్నెండు మంది ఉన్నారు.

"హౌడూయూ లైకిట్?" అడిగిందామె చిరునవ్వుతో.

"ఫెంటాస్టిక్! అయ్ లవ్ దిస్ జాబ్" ఆనందంగా అన్నాడు సిద్ధార్థ.

అదెంత ముఖ్యమయిన కమిటీయో సిద్ధార్థకు అర్థమయి పోయింది. మినిస్టర్స్ అందరితో పరిచయం ఏర్పరచుకోటానికి దానిని మించిన స్థానం మరోటి లేదు.

"కానీ ఇది ఎలా మానేజ్ చేశారు?" "ఆశ్చర్యం అణచుకుంటూ అడిగాడతను" "కమిటీల్లో మెంబర్స్‌ని హౌస్ నామినేట్ చేయాలికదా?"

"అన్నీ కాదు. కొన్ని కమిటీలకు మెంబర్లను స్పీకరే నామినేట్ చేయవచ్చు-"

"థాంక్యూ మీ ఋణం ఇలా ఎంత పెరిగిపోతోందో-"

ఆమె క్రీగంట చూసిందతనిని.

"ఏం పెరగటం లేదు. ఎప్పటి కప్పుడే చెల్లగొట్టుకుంటాన్లే—" ఆమె వెళ్ళిపోయింది.

"హలో-" అన్న గొంతు విని పక్కకు తిరిగి చూశాడు సిద్ధార్థ

గజపతిరాజా నిలబడి ఉన్నాడక్కడ

"మీరేదేనా కమిటీలో ఉన్నారా?" అడిగాడు సిద్ధార్థ.

"యస్!"

"ఏ కమిటీ?"

"కమిటీ ఆన్ పబ్లిక్ ఎకౌంట్స్-"

సిద్ధార్థ ఆశ్చర్యపోయాడు.

"చాలా ప్రామినెన్స్ ఉన్న కమిటీ కదూ?"

"యస్! అయ్ వాంట్ టు బి ప్రామినెంట్" గర్వంగా అన్నాడు రాజా.

"మీరేకమిటీలో ఉన్నారు?" అడిగాడతను

"కమిటీ ఆన్ గవర్నమెంట్ ఎస్సూరెన్స్-"

"ఒండర్‌ఫుల్! ఈవినింగ్ మీ ప్రోగ్రామ్ ఏమిటి?"

"జస్ట్ నథింగ్-"

"అయితే - నాతో డిన్నర్‌కి రావటానికేమీ అభ్యంతరం ఉండదనుకుంటాను-"

"నథింగ్ దట్‌సార్ట్-"

"డిన్నర్ గురించా మీరు మాట్లాడేది?" అనుమానంగా అడిగాడు గజపతి రాజా.

"నో- అభ్యంతరం గురించి!"

"అయితే మీకోసం ఏడుగంటలకు బంజారా హోటల్లో ఎదురు చూస్తుంటాను-"

"షూర్ -"

అతను వెళ్ళిపోయాడు.

సిద్ధార్థ నాలుగడుగులు వేసి తక్కున ఆగిపోయాడు.

తనకు గజపతిరాజా పోటీ కాదుకదా! (సశేషం)

సైకాలజీతో సరసాలు-4

నిర్వహణ:- కంఠంనేని రాధాకృష్ణమూర్తి

ప్రేమలో పడ్డారా మేష్టారూ ? అయితే ఒక్క క్షణం ఆగండి - ప్రేమించటానికి మీకున్న అర్హతలేమిటో ముందు యోచించండి -


నిజమైన ప్రేమ లేక విజయవంతమైన ప్రేమలో స్వార్థపరత్వం తక్కువా ఇచ్చి పుచ్చుకునే ధోరణి ఎక్కువా ఉంటుంది. ఆ లక్షణం మీలో ఉందా ? ప్రేమికుడిలో ఆరోగ్య కరమైన ఉద్వేగాలు ఉండాలి. వంచన అనేది మనస్సులో వెతికినా కనిపించ కూడదు. ఎంతసేపూ ప్రియురాలు ప్రేమను అందించటం లేదన్న నసకంటే మీరెంత ప్రేమను అందిస్తున్నారన్న ఆత్మ విమర్శ కూడా ఉండాలి. ఏమైనా ప్రేమంటే మజాకా కాదు సార్...

దిగువ కొన్ని అభిప్రాయాలు (స్టేట్ మెంట్స్) ఇవ్వబడ్డాయి.

ఆయా స్టేట్ మెంట్స్‌తో మీరు కనక ఏకీభవించితే 'అవును' కు టిక్కు పెట్టండి ఏకీభవించక పోతే 'కాదు'కు టిక్కు పెట్టండి. కాని మీరు ప్రతి ప్రశ్నకూ సమాధానాలు ఇవ్వాలి. అదీ నిజాయితీగా ఎంత సమయమైనా తీసుకోండి ఫరవా లేదు. ఆఖరున ఇచ్చిన సమాధానాలతో పోల్చి చూసుకుని ఒక్కో ప్రశ్నకూ ఒక్కో మార్కు చొప్పున వేసుకోండి. ఇప్పుడిక ప్రయత్నించండి మీరెంత ఘాటు ప్రేమికులో తెలుస్తుంది. చిరుచిరు నవ్వుల చందమామ మోముల చక్కనాతి చుప్పనాతి చిగురు బోణులారా మీకూ ఆహ్వానం—

1. ప్రియురాలితో ప్రియుడు చాలా మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలి.

అవును... కాదు...



2. ప్రేమాటలో స్త్రీ పురుషులు సంప్రదాయికంగానే ప్రవర్తించాలి. అంటే పురుషుడు అధికారికంగానూ (అంటే డామినెంట్‌గా), స్త్రీ అణకువగానూ—

అవును... కాదు...

3. నిజంగా ప్రేమలో ఉన్న మనిషి:

(ఎ) రొమాంటిక్ కవులు వ్రాసిన అద్భుతమైన ప్రేమ వాక్యాల్ని వల్లెవేసి తన ప్రేయసి వద్ద సమయానుకూలంగా వాటిని తిరిగి వర్ణించేట్టు ఉండాలి...



(బి) పత్రికలలో నేడు వెలువడుతున్న తాజా కథల్లోంచి ప్రేమ వర్ణనల్ని తీసుకొని (ఎందుకంటే ఇవి మరింత అప్ టు డేట్‌గానూ వ్యవహారికంలోనూ ఉంటాయి కాబట్టి) వాటిని ప్రేయసి వద్ద వల్లెవేసేట్టు ఉండాలి.

(సి) లైబ్రరీలలోంచి ప్రసిద్ధుల ప్రేమ లేఖల్ని వెతికి వెతికి వాటిలో భావాల్ని మళ్ళీ తన ప్రియురాలివద్ద వ్యక్తం చేసేట్టు ఉండాలి...

(డి) ప్రేమ భాష్యాల్ని పుస్తకాల్లోంచి వెతికి పట్టుకోవటం కాకుండా ఆయా సందర్భంలో తనకు తోచిన దానిని ప్రియురాలివద్ద వెల్లడించాలి.

4. ప్రియుడనే వాడు ఎప్పుడూ ప్రియురాల్ని కలుసుకోబోయేటప్పుడు అడ్వర్ టైజ్‌మెంట్లలో వివరించినట్టుగా నీట్‌గా నోటినుండి దుర్వాసన లేకుండా ఫ్రెష్‌గా శ్వాసతో ఆహ్లాదకరంగా ఉండాలి.




అవును... కాదు....

5. ప్రియుడి ప్రవర్తన ఎప్పుడూ ప్రియురాలికి తెలిసేట్టుగా ఉండాలి. అంటే ఊహించని విధంగా ఆమెను ఉలిక్కిపరచేట్టు ఉండకూడదు.


అవును... కాదు...

6. ప్రేయసీ ప్రియులు ఇతర విషయాల జోలికి పోకుండా ఎప్పుడూ తమ ప్రేమకు సంబంధించిన విషయాలనే మాట్లాడుకోవాలి.

అవును... కాదు...



7. స్త్రీ తాను ప్రేమించానను కుంటున్న పురుషుడి వద్ద చొరవ తీసుకోవటంలో తప్పులేదు.




అవును.... కాదు...

8. ప్రేమించిన అమ్మాయిని ముద్దు పెట్టుకునే విషయంలో మీరు ఏమని అడుగుతారో 25 పదాలకు మైబడి వివరించండి..........................

9. ఆపోజిట్ సెక్స్‌తో (అంటే పురుషుడు స్త్రీతో, స్త్రీ పురుషుడితో) మాట్లాడేటప్పుడు మన ప్రవర్తనలో ఎంత ఎక్కువ నిగ్రహాన్ని పాటించ గలిగితే అంత మంచిది. ఎందుకంటే నిజంగా ప్రేమలో పడ్డప్పుడు మనకా బాపతు స్వయం నిగ్రహ ప్రవర్తన ఎంతో ఉపకరిస్తుంది.

అవును.... కాదు...



10. ఒక పార్టీలో ఒక అమ్మాయి ఒక యువకుడి పట్ల బాగా ఆకర్షితురాలవుతుంది. పార్టీ అయిపోయిన తర్వాత ఎప్పుడో ఆమె అతనికి టెలిఫోన్ చేసి మనం మళ్ళీ కలుసుకుంటే బాగుండుననో లేక అలాంటి హింట్ (సూచనను) ఇస్తూనో మాట్లాడిందనుకోండి అప్పుడు:



(ఎ) అతడు ఆమె ప్రవర్తనను అసమంజసమైనదని అనుకోవచ్చు.

అవును.... కాదు...

(బి) మీరు ఆమె ప్రవర్తన అసమంజసమైనది అంటారా ?


అవును... కాదు....

(సి) ఆమె అంత తెలివిగా ప్రవర్తించలేదు. ఎందుకంటే అతడామె గురించే చవక బారుగా అనుకోవచ్చు. అతడి దృష్టిలో ఆమె చవకబారనటం అంత మంచిది కాదు-అని అంటారా ?

అవును... కాదు...

11. కొందరు స్త్రీలు తమ చెవితమ్మెను ముద్దు పెట్టుకోవటాన్ని ఇష్టపడతారు, మరికొందరు మెడమీద ముద్దుపెట్టుకోవటాన్ని ఇష్టపడతారు. ప్రియుడు తన ప్రేయసి ఇష్టానురీతిలో శృంగారాన్ని సాగించాలా ?

అవును.... కాదు....



12. శృంగార క్రీడలో ప్రియుడి ప్రవర్తన మరీ ఆమెకు తెలిసేట్లు ఉండకూడదు, ఒకోసారి ఆమె తృప్తి పడేట్లు కూడా అతను ప్రవర్తించాలి.

అవును.... కాదు....

13. ప్రేమించిన వాడు ప్రేయసివద్ద తన ప్రేమను సూటిగా వ్యక్తం చేసే ఖాళీ తప్ప దొంగ చూపులద్వారానో నిట్టూర్పుల ద్వారానో బహుమతుల ద్వారానో డొంక తిరుగుడు పద్ధతిని అనుసరించరాదు.

అవును.... కాదు...



14. నిజమైన ప్రేమ ఎప్పుడూ ప్రేరణల ద్వారానూ ప్రత్యేక శ్రద్ధ ద్వారానూ కాక దానికది స్వతస్సిద్ధంగా పెంపొందాలి.

అవును... కాదు...



15. ఎప్పుడోగానీ నిర్మలమనస్కులూ నిజాయితీ పరులూ స్వచ్ఛమైన ప్రేమకు అర్హులుగా ఉంటారు. కాని ఆ ప్రేమను యేళ్ళతరబడి నిలబెట్టుకోవటానికి వారికి ప్రేమలో మెళకువలు తెలిసి ఉండి వాటిని వారు ఆచరించేట్లుండాలి.

అవును... కాదు....

16. ప్రియురాలికి బహుమతులు తెచ్చివ్వటానికి ప్రియుడివద్ద పెద్దగా డబ్బులు లేవనుకుందాము. అప్పుడు అతను:

(ఎ) బహుమతుల జోలికి పోకుండా ఉండాలి...

(బి) ఆమెకు ముఖ్యమైన అవసరాలు ఉదాహరణకు హాండ్ బాగ్ బ్లవుజు పీస్ లాంటివి మాత్రమే కొనాలి...

(సి) వీలు కుదిరినప్పుడు పూలు



లాంటివి కొని ఇస్తే చాలు

17. రోమాంటిక్ లవ్ అనేది కవులకూ కాల్పనికులకూ తప్ప సాధారణ వ్యక్తులకూ కష్టజీవులకూ సాధ్యమయేది కాదు.

అవును... కాదు....

సమాధానాలు :

1. కాదు. మర్యాద పూర్వకమనేది వారి మధ్య దూరాన్ని పెంచుతుంది.
2. కాదు. ఈ విషయంలో ప్రత్యేకమయిన రూలంటూ ఏమీ లేదు. అదంతా ఆయా వ్యక్తుల మనస్తత్వాలను బట్టి ఉంటుంది.
3. (డి) సరి అయినది. చిలక, పలుకులు ప్రేమ భాష్యాలు కి కి.

4. అవును. ప్రియుడు ఎప్పుడూ ప్రియురాలి చీదర భావాన్ని కల్పించ కూడదు.
5. కాదు. రొమాన్సులో ఎప్పుడూ మొనాటనీ ఉండకూడదు.
6. కాదు. (5వ ప్రశ్న వివరణే దీనికి కూడా వర్తిస్తుంది.)
7. అవును.
8. అయిదు పదాలకు మించకుండా మీరు దాన్ని వ్యక్తం చేయగలిగితే 1 మార్కు వేసుకోండి.
9. కాదు. బలవంతపు ప్రవర్తన ఎప్పుడూ ప్రేమాటను కుంటు బరుస్తుంది.
10. (ఎ) అవును (బి) కాదు, (సి)కాదు. సరి అయిన సమాధానం ప్రతి దానికీ ఒక్కొక్క మార్కు చొప్పున వేసుకోండి.
11. అవును, మంచి ప్రేమికుడు ఎప్పుడూ తన ప్రియురాలికి ఏది సంతోషమో దాన్ని ఆచరించటానికి ప్రయత్నిస్తాడు.
12. అవును. రొమాన్సులో మొనాటనీ మంచిది కాదు.
13. అవును.
14. కాదు (12వ ప్రశ్న వివరణే దీనిక్కూడను.)
15. అవును.
16. (సి)
17. కాదు. అవును అని కనక సమాధానం ఇచ్చేట్టుంటే ఇన్నాళ్ళూ మీరు రొమాన్సుకు అమడ దూరంలో ఉండాల్సి వస్తుంది.

ప్రతి కరెక్టు సమాధానానికి 1 మార్కు చొప్పున వేసుకోండి మీకు కనక

1. 14 నుంచి 19 మార్కులు వస్తే మీరు సూపర్ లవర్ అవుతారు.
2. 11 నుంచి 13 మార్కులు వస్తే మీరు మంచి ప్రేమికులు అని చెప్పవచ్చు.
(3) 8 నుంచి 10 మార్కులు వస్తే మీరు సాధారణ ప్రేమికులు!
4. 0 నుంచి 7 మార్కులు వస్తే మీరు ప్రేమకు అనర్హులండీ బాబూ!! మీ వేపు కన్నెత్తి చూసిన ఆడది మాడి మసయిపోతుంది.(అమ్మాయిలూ ఇలాంటి వాళ్ళ విషయంలో జాగ్రత్త సుమా!)

*

ఇద్దరు పెద్ద బిజినెస్ మెన్ హైదరాబాద్‌లో కలుసు కొన్నారు.
మొదటి బిజినెస్ మాన్: నేను అగ్ని ప్రమాదంలో కాలిపోయిన నా ఫ్యాక్టరీ ఇన్సూరెన్స్ 10 లక్షల రూపాయలు తీసుకోవటానికి కొచ్చాను
రెండవ బిజినెస్ మాన్: అరె నేనూ వరదలో కొట్టుకు పోయిన నా ఫాక్టరీఇన్సూరెన్స్ 20 లక్షలు తీసుకోవటాని కొచ్చాను.
కొంచెం సేపు తరువాత మొదటి బిజినెస్ మాన్: మీరేమనుకోకపోతే వరదలెలా ప్రారంభిస్తారో చెప్తారా? అని అడిగాడు.

ఉచితం!! ఉచితం!!

అంతర్యా శుద్ధి

పరిసయ్యులు యూదామతములో అగ్ర జాతికి చెందినవారు. ఆచార యుక్తమైన కర్మకాండ పాటించుటలో వారికి వారే సాటి. భుజించుటకు ముందుగా తమ చేతులను పరిశుభ్రంగా కడుక్కొనేవారు. అశుభ్రమైన చేతులద్వారా భుజించుట వలన ఆహారం కూడా అశుభ్రం కాగలదని వారి భయం. అయితే వారి అంతరాత్మను పవిత్రంగా ఉంచుకునేందుకు ఏమాత్రం ప్రయత్నించేవారు కారు. వారి వ్యాపారంలో నీతి, సత్యం ఏమాత్రం పాటించేవారు కారు.

'మతం అంటే ఏవో కర్మకాండలు, ఆచారాలతో కూడిన పూజలని అనేకులు తలంచుచున్నారు. దినానికి పదిసార్లు స్నానం చేసి ప్రార్థింపవచ్చు, మత గ్రంధాలు పఠింపవచ్చు. ఇన్ని చేసినా నిజమైన దైవ సన్నిధి ఈక్షణమాత్రం మన హృదయంలో వుండకనూ పోవచ్చు. ఎవరు నిజమైన క్రైస్తవులు? వారి ప్రవర్తనలో, స్వభావములో, హృదయంలో క్రీస్తును కలిగియున్న వారే నిజమైన క్రైస్తవులు. "దేవుని రాజ్యము భోజనము, పానము కాదుగాని నీతియును, సమాధానమును, పరిశుద్ధాత్మయందలి ఆనందమునై యున్నది."

దేవుని ప్రేమించటం, దేవుని పోలికగా సృజింపబడిన మానవులకు శక్తి కొలది తోడ్పడటం మించిన క్రీస్తుమతం ఏదియు లేదు. బాహ్యశుద్ధికోసం ఎన్ని నదుల్లో మునకలు వేసినా, కలుషితమైన ఆంతర్యం కలిగినప్పుడు, ఈ స్నానాలు నిష్ప్రయోజనం. "హృదయ శుద్ధి గలవారు ధన్యులు. వారు దేవుని చూచెదరని" పలికిన క్రీస్తు గురించి తెలుసుకున్నారా!

ఉచితం!! ఉచితం!!!

దైవస్వరూపుడైన ఏసుక్రీస్తు జీవిత చరిత్ర, ఆయన బోధలు తెలిపే అందమైన పుస్తకం ఉచితంగా పొందదలచుకుంటే మీ చిరునామా ఈ రోజే మాకు వ్రాయండి. పోస్టు ఖర్చులు మేమే భరించి ఉచితంగా వెంటనే మీకు పుస్తకం పంపుతాము.

ఇదీ అడ్రస్:

డా॥ ఎస్. జాన్ డేవిడ్,
పోస్టుబాక్సు నెం. 14,
చిలకలూరి పేట
గుంటూరు జిల్లా.
ఎ. పి.

వెయిటింగ్ ఫర్ ది ట్రైన్...

ఓ ప్రైవేట్ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో ఫోన్ గణగణ మ్రోగింది. అక్కడే వున్న ఒకతను వెంటనే ఫోన్ ఎత్తాడు.

"అది సో అండ్ సో కంపెనీ ఏనా?" సూటిగా ప్రశ్నించిందా ఆడకంఠం.

"ఎస్ మేడమ్." వినయంగా సమాధానం.

"అక్కడ ఇంజనీర్ భానుమూర్తి గారున్నారా?"

"వున్నారు మేడమ్! ఒక్క క్షణం!" రిసీవర్ క్రిందపెట్టి భానుమూర్తిని పిలిచారు. భానుమూర్తి లైన్‌లోకి వచ్చాడు

"హల్లో!"

"భానుమూర్తి గారేనా?"

"ఎస్ మేడమ్ భానుమూర్తినే!"

"నేను సో అండ్ సోని. మీ కంపెనీ వాళ్ళే పోయిన్నెల్లో మా ఇల్లు కట్టారు!"

అలాగా? మేము ప్రతి నెల్లో నూ బోలెడు ఇళ్ళు కడతాం మేడమ్.

"చాలా సంతోషం. మాఇల్లు మీపర్యవేక్షణలో కట్టబడింది."

"అలాగా? చాలా సంతోషం మేడమ్ మీకు నచ్చిందా?"

"నచ్చడానికేం! బ్రహ్మాండంగా వుంది. ఐతే నాదో చిన్న సందేహం!"

"ఏమిటది మేడమ్?"

"మీరు బస్తా ఇసకలో ఎన్ని టీస్పూన్లు సిమెంటు కలుపుతారో? అడిగి తెలుసుకుందాం అని ఫోన్ చేశాను." తడబడి పోయాడు భానుమూర్తి

"లేదు మేడమ్. మేము చాలా పెర్‌ఫెక్ట్‌గా పని చేస్తాం. మీకు కట్టిన ఇళ్ళు వందేళ్ళైనా చెక్కుచెదరవ్" అన్నాడు ఖచ్చితంగా

"నా మొహంలా వుంది మీప్రజ్ఞ. నెల్లాళ్ళు కాలేదు ఇల్లు దడదడ లాడి పోతోంది ఎక్కడి నాబుర్రమీద పడిపోతుందా అని భయపడి చస్తున్నాను."

"దడదడ లాడిపోతుందా, ఐ కాంట్ బిలీవ్?" అన్నాడు భానుమూర్తి అయోమయంగా.

"అంత నమ్మలేక పోతే స్వయంగా వచ్చి చూడండి!" అనేసి అడ్రస్ చెప్పి ఢనామని ఫోన్ పెట్టేసింది ఆవిడ.

బుర్ర గొక్కున్నాడు భానుమూర్తి కొంపదీసి ఏదైనా తేడా రాలేదు కదా! అలా జరిగితే ఉద్యోగం వూడడం ఖాయం వెంటనే బయలుదేరి ఆటో ఎక్కాడు భానుమూర్తి. ఆ ఇల్లు తనకు గుర్తే, మిలటరీ ఆఫీసరు గారిది. ఆటో ఆ ఏరియకి చేరింది. రైల్ గేట్ వేసి వుండడం వలన ఆటో ఆగింది రైలు వెళ్ళాక మళ్ళీ కదిలింది రైల్వేలైన్ దాటాక మెదటి ఇల్లే వాళ్ళది. ఇంటి ముందు దిగి లోపలికి వెళ్ళి కాలింగ్ బెల్ నొక్కాడు రెండునిముషాల అనంతరం తలుపు తెరుచుకుంది. వాకిలికి సరిపడా వున్న ఆ ఆకారానికి వినయంగా విష్ చేశాడు.

పొత్తూరి విజయలక్ష్మి

తల పంకించింది ఆవిడ. "లోపలికి రండి!" అంటూ లోపలికి దారితీసింది వెంట వెళ్ళాడు భానుమూర్తి. డ్రాయింగ్ రూమ్ దాటి డైనింగ్ రూమ్ దాటి బెడ్ రూమ్‌లోకి వెళ్ళింది ఆవిడ.

బెడ్‌రూమ్ గుమ్మందగ్గర మొహమాటంగా ఆగిపోయాడు అతను "కమిన్" అని కేకేసింది ఆవిడ. నెమ్మదిగా లోపలికి వెళ్ళాడు. చక్కగావుంది ఆ బెడ్‌రూమ్ గదిమధ్య పెద్ద మంచం. ఆ మంచంవైపు చూపించి 'అలా పడుకోండి!' అందావిడ అదిరిపడ్డాడు భానుమూర్తి.

ఇల్లు ఇలా చూడడానికి బాగానేవుంది ఇందాక నేను ఈమంచం మీద పడుకుని నవల చదువుకుంటూ వుండగా పక్క ట్రాక్ మీదనుంచి రైలువెళ్ళింది. ఆ అదురుకి భూకంపం వచ్చినట్లు ఊగిపోవడం మెదలు పెట్టింది. భలే గాభరా వేసింది నాకు. వెంటనే మీకు ఫోన్ చేశాను. నే చెప్తే నమ్మలేరుగా మీరు, స్వయంగా చూడండి" అంది ఆవిడ.

"అలాగా! నేనలా డైనింగ్‌రూమ్‌లో నిలబడతాను! రైలొస్తే చూస్తాను!" అన్నాడు కంగారుగా.

"అలా వీల్లేదు, ఇంకెక్కడ వున్నప్పుడు రైలొచ్చినా ఏమీ తేడా తెలీడం లేదు. ఇక్కడ వున్నప్పుడు మాత్రమే లోపం కనబడుతోంది. కాబట్టి మీరిక్కడే వెయిట్ చెయ్యండి. మరో పావుగంట తరవాత రైలొస్తుంది. నాపని మధ్యలో వదిలేసి వచ్చాను" అనేసి వెళ్ళిపోయింది ఆవిడ.

అయోమయంగా ఆవిడ వంక చూసి మొహమాటంగా వెళ్ళి మంచం మీద కూర్చున్నాడు భానుమూర్తి. పుట్టి బుద్ధి తెలిశాక ఇలాటి పరిస్థితి ఎదురవలేదు అతనికి. త్వరగా రైలొచ్చేస్తే బాగుండు అనుకుంటూ వాచీ వంక చూస్తూ కూర్చున్నాడు సెకండ్ల ముల్లు తిరుగుతూ వుంది మరో అయిదు నిముషాలు ఆగితే రైలొచ్చేస్తుంది అనుకున్నాడు భానుమూర్తి.

అంతలో అడుగుల శబ్దం. తలెత్తి చూశాడు భానుమూర్తి. ఎదురుగా గుమ్మంలో ఆ ఇంటి యజమాని. కూనిరాగం తీస్తూ పడగ్గదిలోకి అడుగుపెట్టిన ఆయన ఎదురుగా మంచంమీద మనిషిని చూసి అదిరి పడ్డాడు.

అతని భృకుటి ముడి పడింది. కళ్ళు తీక్షణంగా మారి పోయాయి.

"యూ?" అన్నాడు తీవ్రంగా.

వణికిపోతూ నిలబడి పోయాడు భానుమూర్తి.

"నువ్వు! నారూమ్‌లో ఈ సమయంలో ఏంచేస్తున్నావో ఏమిటిదంతా? ఎన్నాళ్ళనించీ సాగుతోంది ఈ నాటకం!" గద్దించాడు ఇంటాయన

భానుమూర్తి గుండె గొంతులోకి వచ్చేసింది! మలేరియా పేషెంట్‌లా వణికిపోతూ "నేనే పాపం ఎరగనుసార్! భగవంతుడి సాక్షిగా చెప్తున్నాను. ఐయాం వెయిటింగ్ ఫర్ ది ట్రైన్" అన్నాడు దీనంగా. ●

సుఖాతానభవతి

— పాణ్యం దత్తశర్మ

"శ్రీ రామసెంద్రా! ఇశ్శో!" అంటూ పాక ముందున్న మట్టి అరుగుమీద కూరల బుట్ట దించినాది బోడెమ్మ. "పాడు రైలు. ఇంతాలీసమై పోయినాది. కూడొండేతలికేయాలైతదొ" అనుకుంటూ లోపలికెళ్ళింది.

"తోకోదోయ్! ఒరే తోకోడా!" అంటూ కొడుకును కేకేసింది. తోకోడు ఆమె కొడుకు. వాడంటే ప్రాణాలు విడుస్తుంది బోడెమ్మ. ఒక్కగానొక్క కొడుకు. శాస్త్రులుగారు వాడికి కూడా "హనుమంతు" అని నామకరణం చేసినా అదేమిటో వాళ్ళ వంశంలో అందరికీ హనుమంతుడిపేరే. కాని ఎవ్వరూ అలా పిలవరు. తోకాడనే పిలుస్తారు. వాడు కూడ "హనుమంతూ!" అని పిలిస్తే పలకడు.

"ఈ మూడు గానుల్లోను పైటాం బండికొచ్చి సావచేస్తుంది" అనుకొనింది బోడెమ్మ. "తోకలు కొచ్చుంటే ఇయ్యాల అవు రావాలి. అల్లరెదవ వంటలో ఎంకట్రావి కొస్తరేమో! చెక్క తండంగాడ గొలుసు నాగటం అలవాటై పోయిందెదవకు." అని గొణుక్కుంటూ పొయ్యి రాజేసి, నూకలన్నం వండింది. వండ కోంచి చింతకాయ తొక్కుతీసి, రోట్లో ఉప్పు, మిరపకాయలు దంచుకొని దాన్లో తొక్కువేసి మెత్తగా దంచుతుని, "సాదకం" తయారు చేసింది. బుడ్డిదీపం వెలిగించి పొయ్యి దిమ్మకాడ పెట్టి ఒక్క 'చనం' సంజె దీపాన్ని ధ్యానించింది. తడిక తలుపు సేరేసి, 'మట్టా అరుగుమీద కూకొనింది'

ప్రక్క పాకలోంచి "మేకంమ్మ" పలుకరించింది "ఏంటే బోడెమ్మ! తోక నాయిట్ట ఇంకా రాలేదా యేమి?"

"లేదు సూడే! ఎంకట్రావికి రాగా కూడా, పోలీసోళ్లకు గీసు దొరికితే ఒల్లు వాయగొడురారని సెప్పినా ఇనడు" అన్నది బోడెమ్మ.

ఆ వూరు కర్నూలుకు 30 కి.మీ. దూరంలో వుంటుంది. గుంతకల్-సికింద్రాబాద్ సెక్షన్ అది. ద్రోణాచలం జంక్షన్ నుండి కర్నూలు టవున్‌కు లోకల్ రైలు 'షటిల్' తిరుగుతుంది. ఆ ప్రాంతంలో పేద, బిక్కికి ఆ రైలే జీవ



నాధారం. రోజూ దాదాపు వెయ్యిమందికి పైగా ఆ రైల్లో కర్నూలుకు వెళుతూంటారు. కట్టెల మోపులు, నెయ్యి, పెరుగు, పాలు, లేనె, గడ్డి మోపులు అమ్ముకొనేవాళ్లు ఆ రైలుకు ఉదయమే కర్నూలు వెళ్ళి ఏదో కొంత సంపాదించుకొని వస్తారు. విచిత్రమేమిటంటే దాని పేరు "ఇందిరమ్మ నోకలు".

కుర్ర వెధవలు చాలామంది కర్నూల్లో రిక్షాలు తొక్కడానికి వెళతారు. ప్రతివాడూ ఇరవై ముప్పై రూపాయలకి తక్కువ సంపాదించరు. సినిమా చూసి

రావాలంటే 'నోకలు' అందదు. అందుకే "ఎంకటాద్రి" ఎక్కేస్తారు. సికింద్రాబాదునుండి తిరుపతి వెళ్ళే ఎక్స్‌ప్రెస్ రైలది. కర్నూలు వదిలితే ద్రోణాచలం దాకా ఎక్కడా ఆగదు. కాని లోకలు మిస్సయిన వాళ్ళంతా వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ ఎక్కడం, గొలుసు లాగి దిగి పరిగెత్తడం పరిపాటి. రైల్వే అధికారులు ఎంత ప్రయత్నించినా అదుపు కాలేదు. ఆ లైన్లో ఏ రైలుకూ, ఎవరూ టికట్ కొనరు. సర్కారు జిల్లాలో టి. టి. ఇ. లకైనా కనీసం కొంత డబ్బు ఇస్తారు. రాయల సీమలో ఆ దీ లేదు. ఏమన్నా అంటే ఆ టికెట్ ఎక్జామినర్‌ను తన్నడానికైనా సిద్ధమే.

"యమ్మా ! యమ్మోయ్ !" అనుకుంటూ తోకాడు వచ్చినాడు.

"నీకేమి పొయ్యేకాలంరా ! దినరోజూ ఎంకటాద్రి కే సత్తన్నవు ?" అన్నది బోడెమ్మ లేచి.

"జల్ది బువ్వబెట్టు. రాములవారి గుడికాడికేల్లాల" అన్నాడు వాడు విన్పించుకోకుండా.

అన్నంతిని బయట పడినాడు తోకోడు ముసలమ్మ గోని బొంత పరచుకోని పడుకుంది. తానూ ఇంత తిని. ఆమె ఆలోచనలు రకరకాలుగా సాగుతున్నాయి.

"లగ్గం జేత్తామంటే దుడ్డు గావాల. సెడు సావాసాలు మరిగినాడు దొంగెదవ ఇంటికాడ పెళ్లాముంటే సొంగ కారుస్తూ ఆడే వొస్తడు. ఇలటికి ఒక్క రూపాయ ఇవ్వడు. కూరలమ్మిన దాంతోటే ఇల్లు గడపాలంటే ఎన్నేళ్ళు లాగుతది బండిని." అనుకున్నది.

రేత్తిరేల ఎప్పుడో వచ్చినాడు తోకోడు తల్లికాడే పడుకున్నాడు. ఏకుజామున సల్లి పెడతాంటే బొంత తీసి వాడికే కప్పింది. "తిక్క సన్నాసెధవ! నోకం తెలీనోడు! ఎట్ట బతుకుతడో !" అంటూ ప్రేమగా తల నిమిరింది.

పొద్దున్నే కూడొండి, ఊర్లోకి బయలెల్లినాది బోడెమ్మ. కూరలమ్ముకొని ఇల్లు సేరి, కూడు తిని, కుసింత నడుము వాన్చినాది. ఇంతలో పక్కింటి మేకలమ్మ ఒకన్నెం చేసుకోనొచ్చింది.

"బోడీ ! ఈనది బేతంసెర్లట. తోకోడికి పిల్లనిస్తానని వొచ్చినాడు" అంది.

"కూసో" మనింది బోడెమ్మ. పిల్లకు 'ఎంతీడు' అనటిగింది. సవర్తాడినాదా లేదా తెలుసుకుంది. "నలుపైనా నచ్చికల" అన్నాడా పెద్ద మనిషి. పిల్లకు పుస్తెలు చేయించి, వచ్చినోల్లకు సక్కెర బువ్వ, పుగ్గాలు పెడితే చాలన్నాడు.

"మా వోడు రానీ, మూడంబోనీ, ఇంటితనం మూస్నీ కొత్తాం" అన్నది ముసలమ్మ.

"మీ రాజీ" అంటూ వెళ్ళిపోయినాడు "ఇయ్యంకుడు."

కొడుకొస్తూనే సంబరంగా సంబంధం గురించి చెప్పింది ముసల్ది. "పల్లెటూరోల్ల సంబంధమా ! స !" అన్నాడు వాడు.

తర్వాత కొన్ని దినాలకు 'నోకలు'కు మాంచి కుర్రదాన్నెం చేసుకోనొచ్చినాడు. "యమ్మోయ్ ! దీనిపేరు "రత్తం" దీని బాబు మేత్రీపని సేత్తాడు. నీ వొప్పుకుంటే దీన్ని లగ్గమాడతాను" అన్నాడు.

తనకు చెప్పకుండా కొడుకు స్వతంత్రించినందుకు బాధ పడింది బోడెమ్మ.



కాని "నీ వొప్పుకుంటే" అన్నందుకు కొంచెం ఓదార్పు చిక్కింది. ఒప్పుకోకున్నా వినడని తెలుసు.

మూడం బోయినాక లగ్గం జరిగింది.

రత్తం పట్టవాసం పిల్ల. 'గిల్టు జుంకీలు' 'నెక్కిలేసు' వేసుకొనేది. అద్దం, దువ్వెన, నూని, పవుడర అన్నీ రేకు డబ్బాలో కర్నూలునుండే తెచ్చుకునింది. ముసల్దంటే లెక్కలేదు. పొయ్యి దగ్గరికి పొరపాటునైనా పోదు.

తోకోడికి కొత్త బారియ. దాంట్లో పట్టం పిల్ల. అదేంసేసినా కోపం వచ్చేది కాదు. కొడుకూ, కోడలూ లోపల పడుకుంటే తాను బయట అరుగుమీద పడుకునేది బోడెమ్మ.

రాత్రాను 'రత్తం' దురుసుతనం ఎక్కువయింది. 'పాడుకొంప' అని విసుక్కునేది. మొగుణ్ణికూడా ఇష్టం వచ్చినట్లు మాట్లాడేది. "మడ్డోడు మడ్డి సచ్చినోడు" అని తిట్టేది. తననేమన్నా పడేది కాని, కొడుకును తిడితే సహించేదికాదు బోడెమ్మ.

తోకోడికి తాగటం అలవాటయింది. దానికితోడు వస్తూనే ముసల్దానిమీద ఇన్ని చెప్పేది రత్తం. తల్లిని పట్టుకొని కొట్టేవాడు.

ఒకరోజు తెల్లారంగానే కొడుకూ, కోడలూ ఏవో మూటలు సర్దుతూండగా అడిగింది బోడెమ్మ. "ఏందిరా ! యాడికి పయానం ?"

"నీ పీడ వదలేమే ఆయిగ కర్నూల్లోన వుంటాం. ఆడైతే నేను బీర్ల కంపిన్లో కెల్తాను. నీ సావు నువ్వు సావు" అన్నది కోడలు.

కొడుకేం మాట్లాడలేదు.

నిజమేనా తోకోడా ?" అనడిగింది బోడెమ్మ. "సన్నిడిసి పెట్టి పోతవా ! నానుండరేను కొడకా, నా కూడు నేను సంపాచ్చుకుంట నన్నూ దీసుకపో నాయనా, నీకాడే బడుంట," అన్నది కళ్ళనిండా నీళ్ళతో,

"సువ్వోస్తే రత్తం ఇనదు" అన్నాడా పుత్రరత్నం.

ముసల్ది ఎంతగానో బతిమిలాడింది. కోడల్ని పల్లెత్తుమాట అనని 'ఎల్లమ్మ' మీద బాస చేసింది. కొడుకును పట్టుకొని ఏడ్చింది. కోడల్ని ప్రాధేయ పడింది. వాళ్ళు వినలేదు. కనికరం లేకుండా వెళ్ళిపోయినారు.

బోడెమ్మ "కుల్లి కుల్లి" ఏడ్చింది. ఎప్పుడూ తోకోడే గుర్తుకొచ్చేవాడు. "సింతకాయ తొక్కు నేకుంటే ముద్ద ఎత్తే వాడు కాడు తిక్కెదవ" అనుకునేది విచిత్రమేమిటంటే భార్య మోజులో నిర్లక్షనా చేసి వెళ్ళిపోయినాడనే ఆలోచన వచ్చేదికాదు. "వాడు లేకుండా ఉండాల్సి వచ్చెననే" అని, బాద.

కూరలమ్మి డబ్బు 'తాడికర్సు'కు పోను మిగిలేది. చూరు మీద ముంత్తలో

దాయసాగించి. రోజూ కర్నూలుకు బోయి "ఎత్తండం" (హోల్‌సేల్) కూరలు తెచ్చుకునేటపుడు కొడుకొను చూడాలని ప్రాణం పీకేది బోడెమ్మకు. కాని కోడలు గయ్యాళి తనానికి జడిసి ఊరుకొనేది.

దిర్లాకాడనే గుడిసేసు కున్నారని, కోడలూ వన్లో కెల్తదని తెలుసుకుంది. ఒకనాడు మేకలమ్మ వచ్చింది. "పొయ్యే కాలం గాకపోతే, సోద్దేంసూడు!" అంటూ

"పట్నం జెరిన తర్వాత రత్తం బిర్లాలో పనికి బోతున్నదట. అక్కడ హమాలీ గాడొకడు దాన్ని తగులు కున్నాడట. తోకోడికి తెలిసి దాన్ని కొట్టబోయినాడట సెయ్యపడితే మరేద దక్కదు" అని వాడి మీదికే వెళ్ళిందటది. ఇంకోరోజు ఈడు రిచ్చా కెల్లించే గుడిసెలోనే వాడితో తొంగుందట. ఆడూ ఈడూ కొట్టుకున్నారట. ఏంటో గోరకలి!"

తర్వాత కొన్ని రోజులకు బోడెమ్మకు తెలిసింది రత్తం వాడిని వదిలేసి వెళ్ళిపోయిందనీ, మద్దెదవ! సరసంనీతెలీదు! ముద్దీ దానికి పుట్టినోడు! అని తిట్టిందనీ, దాన్ని పట్టిన హమాలీ గాడు రాత్రిదాకి కాసి తోకోడిని కొట్టించాడనీ.

ముసల్దానికి 'కాలు సేతులాడలేదు.' వెంటనే పాసింజర లో బయలు దేరింది. ముంతలో దాచిన డబ్బు తీసుకుంది. టేసన్ల దిగ్గానే, 'రిచ్చల' బిర్లాకాడి కెల్లింది.

"నాయినా. ఎల్లుర్తి కాడినుంచి తోకోడనే వోడు గుడిసేసు కునుంటున్నాడు యాడ నాయినా? అంటూ వాకబు చేసింది చివరకు గుడిసె కనుక్కో గలిగింది.

లోపల ఒక మూల ఈత చాప మీద తోకోడు పడివున్నాడు. జ్వరంతో ఒళ్లు కాలిపోతూవుంది. ముఖం పీక్కుపోయింది. బాగాచితక్కొట్టారేమో ఒళ్ళంతా వాచి వుంది.

"ఒరే నాయినా తోకోడా," అని ఆక్రోశిస్తూ కొడుకు మీద పడిపోయింది బోడెమ్మ." ఓర్నాయినో! నాకొడుకుకేమయినాదిరో! నాతో కొన్ని సంపేసినారమ్మో! అంటూ గుండెలు బాదుకుంటూ ఏడ్చింది. తోకోడు స్పృహలో లేడు.

చివరికీ ధైర్యం తెచ్చుకొని రిచ్చా మాట్లాడి సాయంపట్టించి టేసన చేరింది నోకలులో ఊరు చేరింది. మేకలమ్మ, మొగుడూ కలిసి ఎట్లో గుడిసె చేర్చినారు.

తక్షణం తన చీరలు రెండు ఈత చాపపై పరిచింది. గోనె బొంత కప్పింది. వాడు అస్పష్టంగా "యమ్మా!" అన్నపుడల్లా "ఓ నా తోకోడో!" అంటూరాగాలు తీస్తూంది.

"గులుకోసు నీలు పోస్తే జొరం తగ్గుతది" అంది మేకలమ్మ. వెంటనే డబ్బిచ్చి పంపింది ముసలిది. పొయ్యి మీద నీళ్ళు మరిగించి ఒళ్ళంతా కాపడం కాసింది. 'గులుకోసునీలు' తాపించింది. రాత్రంతా జాగారం చేసింది. తోకోనికి కొద్దిగా తెర పిచ్చింది.

"పొద్దునే డాకటరు కాడికెల్లి సూది మందేయించాల" అనుకుంది బోడెమ్మ. నరాలు తేలి, ఎముకలూ, చర్మమూ మాత్రమే వున్న ఆమె చేతులు ఆప్యాయంగా తోకోడిని స్పృశిస్తూ వున్నాయి. బుడ్డిదీపం వెలుగులో ఆమె మాతృత్వం రూపుదాల్చినట్లుగా ప్రకాశిస్తూంది. అది శంకరుల శ్లోకానికి ఆకృతిలాగుంది. ●




కూనలమ్మ పదాలు
ఆరుద్ర



వెన్న మీగడ పాలు
వెలది సౌందర్యాలు
బాలకృష్ణుని పాలు
ఓ కూనలమ్మా!


పుణ్యగాథల బూతు
బూజుపట్టిన ట్రూతు
అంతుచిక్కదు లోతు
ఓ కూనలమ్మా!




గ్రోలెనే స్తన్యమ్ము
గుద్దెనే ఆ రొమ్ము
వాడెపో దైవమ్ము
ఓ కూనలమ్మా!

భక్తి తేనెల యేరు
పసిడి కలల బిడారు
కలసి పోతనగారు
ఓ కూనలమ్మా!


తగిన సమయము చూచి
తాను వేయును పేచి
పొలిటిక్సుల బూచి
ఓ కూనలమ్మా!



చెలుల చీరలు దోచి
చెల్లి చీరను గాచి
చేసెనే లాలోచి
ఓ కూనలమ్మా!



పరులయింటను పెరిగె
పదుల పడతుల మరిగె
పరతత్త్వమై సురిగె
ఓ కూనలమ్మా!




మేనమామకు యముడు
మేనయత్తకు మరుడు
ఘనుడుకద మాధవుడు
ఓ కూనలమ్మా!



బండి కూల్చెను తొల్లి
బండి తోలెను మళ్ళి
దండి ఊసగివెల్లి
ఓ కూనలమ్మా!





మూగ మురళి

సి. నారాయణరెడ్డి

మోవి చివురుపై మురళిని మోపి
మ్రోయింప వదేలా। కృష్ణా
మూగవైతివేలా ॥ మోవి ॥

ఈ యమునాతటి, ఈ బృందావని
నీ చిరుపాటకు వేచియుండెరా
తీయనైన సరళి। ఏదీ
వాయించరా మురళి ॥ మోవి ॥

వేణువుపైనే విసుపు కలిగినా
బృందావనిపై ప్రేమ తరిగినా
ఈ నా గుండియ వేణువురా। నా
తనువే వనమై పూయునురా ॥ మోవి ॥



[బైట, హోరుగాలి వీచి వీచి ఆగుతుంది; వానజల్లు పడి పడి ఊరుకుంటుంది. తర్వాత ఉంటుందేం నిశ్శబ్దం, ఆ గాఢ ఉంటుంది.
నందునియింట్లో, గదిలో. యశోద, రేవతి, రాధ]

యశోద : (మూలుగుతూ) ఏం(వమ్మా రాధా ! అబ్బా ! ఊ(! ఎందుకమ్మా ఇలాగా ? ఊ(.

రేవతి: సరిసరి, రాధా ! అలా పెడుతున్నావేమిటి మొగం ? ఇప్పుడు పాట మొదలెడుతున్నావేమిటి ? ఉపిచ్చి నిన్నువదలదు.

రాధ: ఊరుకో, ఈవేళ పాడకపోతే ఎలాగ ?

[పాట: ఆనందభైరవి - ఝంపె]

ఈ వింత లీలాటికి వేరేయి చూచేన!
ఏ వీటి యతిథి ఇపు డేగుదెంచేన?



వేగు కన్నులు విచ్చి వేచియుంటినిగాని
తూగదే, నిదురలో తోగదే మాయిల్లు !
(వేపల్లెవాడలో ఏ పున్నె మోగాని
విశ్వ విశ్వమ్ములే విచ్చేసి విడియునే !
పెరటిలో కడిమిశాఖ రవంత యోరగా
ఒరిగి, కనువిరిసి, మందిరములోనికి చూచు.

రేవతి: హాయ్యో ! హాయ్యో ! నిజంగా ! ఇందాక నేనూ ఇలాగే అనుకున్నాను సుమా. మాయింట్లో దొడ్డివైపు గవాక్షంలోనుంచి కడిమిపూలు అలా కళ్ళువిప్పి లోపలికి చూస్తున్నట్టు - సరిగ్గా - సరిగ్గా

యశోద: ఊ(ఊ(ఊ((మూలుగు)



రాధ: వినువదినా, మరి:

మోసాల పకుళమ్ము, మైసోల, పూల, కు
ప్పలుగ తిప్పలుగ కొండలుగ రాలుచు నేల!
ఈ వింత లీలాటి వేరేయి చూచేన
ఏ వీటి యతిథి ఇపు డేగుదెంచేన !

యశోద: (మెల్లగా నవ్వుతూ) మా రాధమ్మ ఏమిచెప్పినా పాటతోనే చెప్పాలి. రేవతీ !

రేవతి: దానికేమిగాని. ఇందాక శశిరేఖా నేనూ వస్తుంటే అనుకున్నాం గూడా వదినా! మీ నూ పొగడ మీ పొగడేనాడు, తోవపొడుగునా పొగడలన్నీ నుజ్జు నుజ్జుగా కురిపించేశాయమ్మోయ్ పువ్వుల్ని ఈనాత్రి చిత్రం!



యశోద: రాధా ! (మూలుగు)

రాధ: ఇదిగోనమ్మా ! వినుమరి.

పొదువెల్ల కరగగా, మొదవు వెన్నెలపాలు
కాలువలు చాలులా కనవు నామిని చుట్టి
ఈ వింత లీలాటి వేరేయి చూచేన !
ఏ వీటి యతిథి ఇపు డేగుదెంచేన ?

రేవతి: ఒట్టు ! నిజంగానే ! ఒట్టు ! మాయింట్లో పాకలోనుంచి పెరట్లోకి కారాయి తెలుసునా. మా కర్రావుపాలు ! ఇప్పుడే ! ఓరికే !

యశోద: ఏమవమ్మా రాధా ! (మూలుగు)

రాధ: (నవ్వుతూ) వదినమ్మా. వినవమ్మా



ఏ పాలకడలి నీలో పొంగునో కాని
తడియు నీ తెల్లిరైక ! తడియు నీ వెల్లిపైట !
ఈ వింత లీలాటి వేరేయు చూచేన !
ఏ నీటి యతిథి ఇప్పు డేగుదెంచేన ?

[రేవతి కిలకిల నవ్వుతుంది. గదిఅవతల నందుడూ, ఉద్ధవుడూ, రాయణుడూ.]

నందుడు: ఏమయ్యా ఉద్ధవా ! దూరాన ఏ నవ్వేది వినబడ్డా ఆ దేవుడు వస్తున్నట్టే అనిపిస్తూంది. దైవజ్ఞులు చెప్పిందే నిజమైతే, ఇక్కడ మన ఇంట్లోనూ, అక్కడ దేవకమ్మకూ ఒక్కసారే పురుడు రావాలి.

ఉద్ధవుడు: అంతేకాదు నందా ! పురుడు రాగానే యశోదమ్మకు నిద్రలాంటి



దేదో మగత కమ్ముకుంటదట. ఆ సమయంలోనే దేవకీదేవిబిడ్డ ఇక్కడ యశోదమ్మ పొత్తిళ్ళలో ఉంటాడట.

నందుడు: నా కీమాట్ప బాధగా తోచడం లేదయ్యా. ఏదో అంతా త్వరగా జరిగిపోవాలనీ, ఎందుచేతో మహానందంగానూ ఉంది. ఏమిటో చెప్పలేను తెలుసునా ?

ఉద్ధవుడు: ఇది గొప్పసమయం నందా ? అహాహా !

[వెదుళ్ళపాట వినబడుతుంది.]

అదిగో అలా వింటున్నావా ?

కొసరు పిసలి వలివేలి కొసలుకూడ
వేగిరింపవు, వేధింప, వేలో కాని

ఊరి పొలిమేర పుంతల మోరలెత్తి
నిదురవిడి పాడు నీ రేయి నెదురుపొదలా.

రాయణుడు: అవునయ్యా. ఆ వెదురుపొదలు మాత్రం మేలుకుని పాడుతున్నాయి ఈ రేయి.

నందుడు: ఆహాహా! ఏమి రాత్రయ్యా ఇది ఉద్ధవా!

ఉద్ధవుడు: అయ్యా! నాకేనా, మీకూ ఇలాగ తోస్తుందా?

ఒక తెలిరుటాకు తునకయేని, ఒక లతాగ్ర
మేని తల యూప, నొక సూనమేని వలచి
ఉస్సురన, దే నిరీక్షణమున్న యటిదొ.
ఈ విభావరి వేళ బృందావనమ్ము

రాయణుడు: యమునదాకా ఆ పొన్నలు జపం చేస్తున్నట్లున్నవి.

నందుడు: యమున అంటే తోచింది. యమునానది కెరటాల చప్పుడు ఏమీ వినబడదేం ఈ రాత్రి?

ఉద్ధవుడు: ఇందాక నేను వస్తున్నప్పుడే అలాఉంది. ప్రక్కనున్న సైకతవీథి కంటె మూగగా ఉంది యమున.

కదల, కూపిరి వదలక, మెదుప తెరువు
లరసినట్లు, ఎవ్వరో కాని దరిసినట్లు
తరగ మెగయక, పొగయక నురుగు, యమున
నిదురగాని నిదురమున్గి కదలలేదు.

రాయణుడు: (ఆశ్చర్యంతో) ఆఁ ఆఁ అదేమిటి?

ఉద్ధవుడు: ఆహా! ఆహా! నందా! మహాముహూర్తం వచ్చిందయ్యా!

నీల గగనాంచలమునుండి నేలపైకి
శ్రావణ వలాహక స్నిగ్ధ శకలమొకడు
జారగా—

రాధ: (లోపలినుంచి) శీర్షోదయమైంది.

రాయణుడు: ఓహో! ఓహో! అదేమిటి?

ఉద్ధవుడు: —తోడనోరగా జాలువారె

చంచలా కాంచనాంచిత కాంచి యొకటి.

అబ్బా! ఒక్కనాలుగు గడియలు ఓపికపట్టాం.

రాధ: (ఇవతలకొచ్చి) నాలుగు గడియలు ఎలాగ ఓపికపట్టడమూ? అన్నయ్యా, ఆడపిల్ల. వదిన మగతగా పడుకుంది. ఇంకా రాడేం వసుదేవుడు? అబ్బా! నాహృదయం లోపల ఇమిడివుండడంలేదు.

[లోపలినుంచి చంటిబిడ్డ ఏడ్పు వినబడుతుంది. దూరాన్నుంచి మధ్య మధ్య చంటిబిడ్డ ఏడ్పు వినబడుతున్నట్లుంటుంది. వసుదేవుడూ, అక్రూరుడూ మాట్లాడుతూ అంతకంతకు దగ్గరకు వస్తారు.]

వసుదేవుడు: పాపం, అక్రూరా! బిడ్డను వదలలేక ఎంత ఏడ్చింది దేవకి!

అక్రూరుడు: ఔనయ్యా, వసుదేవా! కాని ఎటువంటి గొప్ప హృదయం ఆమెది! పిల్లవాణ్ణి నీకిచ్చేటప్పుడు నీవామెను చూడలేక పోయావు! కాని నేను చూశాను.

వసుదేవుడు: అలాగా?

అక్రూరుడు: ఆమెకళ్ళు రెండూ రెండుసూర్యమండలాలలాగ ఒక్కచిటికె ధగధగా మెరిశాయి. వాటిలో తన భావ్యానందమేకాదు, కంసమర్దనమే కాదు; అఖిలలోక కల్యాణమూ, అమరగీతా సందేశమూ, ఏవో ఎన్నో. ఆఁ ఆఁ! జాగ్రత్త! యమున ఒడ్డుకు వచ్చాము.

వసుదేవుడు: ఇదేమిచిత్రం! భగవతి యమునకెంతదయ మనమీద! కత్తితో కోసినట్లు సరిగ్గా రెండుముక్కలై, ఎలాగ దారిచ్చిందో!

అక్రూరుడు: ఈ ఇసుకతిన్నెలు కాస్త శ్రమపడి దాటాలి.

వసుదేవుడు: అక్రూరా! ఇది బృందావనమా?

అక్రూరుడు: అవును. అదిగో అది వ్రేపల్లె. ఇటు ఇటూ. ఈవైపు వెళ్ళాలి. అదిగో అది, తూర్పువైపు పెద్ద ఇల్లు; నందునిది. అదుగో, గుమ్మం దగ్గర నందుడూ, ఉద్ధవుడూ! అదిగో చంటిబిడ్డ నెత్తుకుని రాధ! ఎదురుగా పరుగెత్తి వస్తున్నారు.

[అడుగుల చప్పుడు]

నందుడు: వసుదేవా!

వసుదేవుడు: నందా!

రాధ: అబ్బ!

[ఇద్దరు చంటిబిడ్డలఏడ్పు. తర్వాత వేణుగానమూ. అంభారవమూ. దూరాన యమున గలగలా వినబడతాయి. తర్వాత ఒక్కనిముషం నిశ్శబ్దం. కొక్కొరోకో అని కోడికూత. చల్ల తరిచినట్లు చప్పుళ్ళు. ఇంట్లో చంటిపిల్ల ఏడుపు.]

రాధ: ఊరుకో. ఊరుకోవయ్యామరి. ఎంతదొంగవు! అప్పుడే ఎన్ని నేర్చావు? ఇప్పుడు విప్పావా నీకళ్ళు. రాధ ఒళ్ళో పడుకున్నాక!

[పాట: సింధుభైరవి - జంపె]

ఈ కేల ఈ డోల ఈ లీల నినుచాల

నీ నూపురమున బాలకృష్ణా!

రాకాశశాంక వదనా! బాల మదనా !

వ్రజాంగనాహృదయసదనా !

అదిగో మళ్ళా కళ్ళు మూసుకున్నావ్ దొంగా. నిద్రపోతున్నట్లు !

అబ్బో ! నీసంగతి నాకు తెలుసులే.

[పాట: అఠాణా - త్రిశ్రత్రిపుట]

అదిరా, అది మాయనిదర కదరా!

కదిలే రెప్పలవెనుక మెదిలే తుమ్మెద లవిగో....అది

నా చక్కిలిగిలి సైచి, నంగనాచి ఏమారుదువు ?

పూచేనవ్వులు మంకెనపూ పెదవుల దాచలేవు....అది

మేలుకొన్నవానిలేప బేలయశోదమ్మగాను

ఏలా నీ లీలలు నా ప్రేమాల నీలమోహనా....అది

[జోకొట్టుతున్నట్లు కూనిరాగం తీస్తుంటే. దూరాన్నుంచి పరుగెత్తుకుని వస్తున్నట్లు అడుగులవిరుపు. తలుపు. తలుపు. తలుపు అని ఆడగొంతుల కేకలు.]

గోపిక 1 : తలుపమ్మోయ్.

గోపిక 2 : పురుడొచ్చిందమ్మా ?

గోపిక 3 : అదుగో, రాధమ్మ కూనిరాగం తీస్తోంది.

అందరూ: తలుపు. తలుపు. తలుపూ. తీయవమ్మా. (తలుపుతీసిన చప్పుడు)

రాధ: ఇంకా తలుపేమిటర్రా, వెర్రివాళ్ళల్లారా !

[పాట : హిందోళ - ఝంపె]

వేయబోవని తలుపు
తీయమంటూ పిలుపు
రాధకెందుకో నవ్వు కొలుపు !

నీలోన నాలోన
నిదురపోయే వలపు
మేలుకుంటే లేదు తలుపు !

విశ్వమంతా ప్రాణ
విభునిమందిరమైన
వీధివాకిలి ఏదీ చెల్లెలా !

విశ్వవిభుడే రాధ
వెంట నంటి రాగ
పిలుపేది తలుపేది చెల్లెలా !

[అందరూ గొల్లున నవ్వుతారు]

రాధ: నవ్వండి, నాకేంసిగ్గులేదు. నేనూ నవ్వుతాను. (నవ్వుతుంది) రండి లోపలికి. రేవతీ రా. శశిరేఖా, మంజుఘోషా, అందరూ రండమ్మా: ఉయ్యాల దగ్గరకి. లాలిపాటనేర్పనా ? ఇదొక్కటే. అందరూ అనండి. ఊఁ తండి.

యశోద: (మెల్లగా) నేనో ?

రాధ: నువ్వుకదలకు వదినా !

[పాట. శహన - ఝంపె]

జోజో చిన్నికృష్ణ జో ముద్దుకృష్ణా
జో కృష్ణ జో కృష్ణ జో బాలకృష్ణా

ఆగండి. వినండి. ముందునేర్చుకోవాలి.

రేవతి: ఏం నేర్పుతావు. అలాఒళ్ళుమరచిపోయి ! ఆ నవ్వేమిటి ? కళ్ళంట ఆ నీళ్ళేమిటో?

రాధ: జోజో చిన్నికృష్ణ అన్నది ఒక్కటే అందరూ పాడండి. తెలిసిందా?

అందరూ: (పాట) జోజో చిన్నికృష్ణ జో ముద్దుకృష్ణ
జోకృష్ణ జోకృష్ణ జో బాలకృష్ణా!

రాధ : వెన్నెల్లుపరచిన విన్ను పానుపుమీద
కన్నువిప్పక తానపన్నుండె కరిమబ్బు !
చల్లగాలులు తెచ్చి, చామరమ్ములు తెచ్చి,
ఉయ్యాలనచ్చరల్ ఊపేరె వాని !

అందరూ: జో జో చిన్నికృష్ణ జో ముద్దు కృష్ణ
జో కృష్ణ జోకృష్ణ జోబాలకృష్ణా !

రాధ : నురుగుల్లు పరచిన తరగపై, కలువపై
ఒరిగి గాటపునిదుర మరగనే చిరుతేటి
విసరు ఊర్పులు తెచ్చి, వింజామరలు తెచ్చి
ఊగించిరే వాని నాగకన్యలువచ్చి !

అందరూ: జోజో చిన్నికృష్ణ జోముద్దుకృష్ణ
జోకృష్ణ జోకృష్ణ జోబాలకృష్ణా !
[అవతలినుంచి వస్తున్న మగవాళ్ళదవ్వు వినబడుతుంది.]
రాధ: అదుగో అన్నయ్యా, ఉద్ధవుడూ, వాళ్ళూవచ్చారు. ఏది అన్నయ్యా !
మీరూ నేర్చుకుంటారా పాట ?
నందుడు: (నవ్వుతూ) నేర్పమ్మా అమ్మాయీ ! రండయ్యా అందరూ.
రాధ: మీరు అటూ, మేము ఇటూ, కమరు పదుకోండి యశోదమ్మగారూ.
అందరూ: [పాట: తిలక్ కామోద్

జయ జయ కృష్ణా జయ జయ కృష్ణా !
జయ జయ జయ జయ జయ గోవిందా !
జయ జయ గోపకిశోర, యశోదా
నందా నందకుమార ! మనోహర
జయ జయ శ్రావణ జలదేందీవర
తరుణ తమాల కిసాల సమాన
శ్యామల కోమల చారు శరీరా !
మామక హృదయాంతర సంచారా ! జయ జయ కృష్ణా

జయ జయ నవనవ సుందర సుమధుర
దర హాసితోన్మిషి తానన మోహన
రజనీకర ! మధుకర మృదు చికురా !
రాధా మానసధన పాటచ్చర ! జయ జయ కృష్ణా !

జయ జయ కదంబ కకుభ ప్రసూన
కేసర కేసర నవ కువలయ దళ
సురభిళ మృదుశయ్యావ్యాప్త విహారా !
గోపీజనతా ఘన తాపహరా ! జయ జయ కృష్ణా !

[వేణుగానము - పక్షుల కూతలు - యమున గల గల- చిరుగాలి సవ్వడి]



హాలుని గాథలలో గోపాల బాలుడు

తిరుమల రామచంద్ర


[లౌకిక సాహిత్యంలో కృష్ణుడు మనకు తొలిసారిగా సాక్షాత్కరించేది గాథాసప్తశతిలోనే నని నా నమ్మకం. కృష్ణుని లీలలు తెలిపే నాలుగు గాథలను హాలుడు తన సప్తశతిలో చేర్చాడు. ఒక గాథలో రాధ కని పించడంవల్ల, రాధా రూపకల్పన అర్వాచీన మయినది కనుక, సప్తశతి క్రీస్తుశకం ఐదవ శతాబ్దికి తర్వాతిదనో, ఆ గాథ ప్రక్షిప్తమనో వాదించే వారున్నారు. రాధా రూపకల్పన సూత్రకాలానికే కనిపిస్తున్నట్లు శ్రీ కావ్య కంఠులవారు అంటున్నారు. కనుక గాథల కవులు రాధను గ్రహించడం సప్తశతి ప్రాచీనతకు బాధ కలిగించదు.]

అబ్బ ! ఈ కృష్ణుడు ఎప్పుడూ ఇంతే. ఏదో రీతిగా తలవంపులు తెస్తూనే ఉంటాడు మాకు. పంక్తిలో పరపక్షం అనేది ఏమి న్యాయం ? పదిమందిలోను తన వలపులు ఒలకబోస్తే గాని తీరదా ? ఏమిటి ఈ చేష్ట లన్నీ మమ్మల్ని ఏడిపించడంకోసం కాక పోతే ? అమ్మమ్మ ! వీడు పెట్టే ఆరడి అంతా ఇంతా కాదు. ఆ నాటిసంగతి తలచు కొంటే వెర్రెత్తి పోతుంది.

గోధూళివేళ. వాకిట్లో నిలబడితే ఎవరి పైన అయినా ధూళి పడుతుంది. చేత్తో తుడుచుకుంటే పోతుంది. చేలాంచలంతో విసురుకుంటేనూ పోతుంది ధూళి. 'కపోలం మీద ఏమిటా దుమ్ము ?' అంటే పోదూ అంతగా తను వికారం అనుకుంటే ? ఇంత మందీ వాకిట్లో వేయికండ్లతో వేచి ఉన్నాము గదా ! అందరిపైనా గోధూళి పడలేదా ? ఆ రాధమ్మగారిపైనే విరుచుకు పడిందా ? ఆమెగారి కపోలాలపైని మకరికా పత్రాలే మాసిపోయాయా ? అందాలు అవిసి పోయాయా? అందరితోపాటు తిరిగి వస్తున్న వాడు తన దారిని తాను పోవచ్చుగా. తనకు ఇష్టంపుడితే తలఎత్తి చూడవచ్చు. ప్రేమలు పారిపోతున్నట్లు, పదిమందీ చూస్తుండగా ఏమిటా పని ? గబగబా ముందుకువస్తే 'ఏమిటి ఈనాటి అదృష్టం ?' అంటూ ఆనందిస్తుండగా, ఈ పిడుగుపాటూ ? మా ముందునుంచే అంగలు వేసుకుంటూ వెళ్ళి రాధమ్మగారి చెక్కిలి దగ్గరికి ముఖం పోనివ్వడమేమిటి ? ముంగమూతి పెట్టి తను గోధూళిని ఊదటమేమిటి - ఆమెగారు నగరపుతీగ అయిపోవడమేమిటి ? ఆమె గారికైనా సిగ్గూ ఎగ్గూ ఉండవద్దూ అంట ? ఆమెగారిని ఏమంటాములే పాపం. ఈ మహానుభావుడు అకస్మాత్తుగా వెళ్ళి ఊదడం ఆరంభిస్తే ! అది తలచుకుంటేనే. నా ఒళ్ళు వడగాలి తాకిన మాధవీలత అవుతుంది. మనసేమో మంచుగాలి సోకిన కలువతీగ అవుతుంది.

ముహ మారుఏణ తం కణ్హ
గోరఅం రాహిఆఏ అవణేంతో,
ఏ తాణం వల్లవీణం
అణ్ణాణ వి గోరఅం హరసి. 1-89

(ముఖ మారుతేన త్వంకృష్ణ
గోరజం రాధికాయా. అపనయన్.
ఏ తాసాం వల్లవీనాం
అన్యాసామపి గౌరవం హరసి.



అవతార పురుషుడు!

కొడవటిగంటి కుటుంబరావు

ఆయిదేళ్ళవాణ్ని. అమ్మలక్కలుచేరి దశమస్కంధం చదివి రసంగ్రోలు తూంటే. సినిమాలో ముసలి మొగుడు తన పడుచు పెళ్ళాంగాని, అవిణ్నిగురించి ఇత రులుగాని, అనుకునేమాటల్లో తన అనుమా నాన్ని ధ్రువపరచే భాగాలుమాత్రమే విన్న ట్టుగా మధ్య మధ్య కృష్ణుడి అభావచేష్టలను గురించి వింటూండేవాణ్ని. పెద్దవాళ్ళలాగా చిన్నపిల్లలు ఒకేవిషయాన్ని గురించి బుర్రలు సానపట్టాలిసిన కర్మేమిటి? ఉన్నట్టుండి గోరింటపూల చికుపేడు సువాసన జ్ఞాపకం వస్తుంది. అంతలోనే కిటికీలోంచి అవుమూత తలకాయగల మబ్బుకనిపిస్తుంది. మిగిలిన దూత ఆకారంకోసం వెతుకుతూండగానే తలకాయ ఇంతపొడుగ్గాసాగి ఏఆకారమూ లేకుండా పోతుంది. అమబ్బును చూస్తుంటే ఆనాటి అర్ధరాత్రి ఇవ తగలపడటమూ పెటాపెటా గొంగుయపగిలే చప్పుడూ జ్ఞాప కం వస్తుంది: ఆ చప్పుడుతోయి మంత్రి పుష్పం వినిపిస్తుంది. పారిజాత పూలవాసన ముక్కుకుతగిలి వంతవనీ అవుతుంది.

....ఓయమ్మ నీకుమారుడు... మాయిం డ్లను పాలు పెరుగు మననీడమ్మా....

పాలూ, వెన్నావాసన తగిలితే చాలు నాకువాంతి అయేది. అవలునాకూ కృష్ణుడికీ అక్కడే చెడిపింది. అస్తమానమూ పాలుతాగి వెన్నతినేవాణ్ని నేను ఊహించు కోను కూడాలేను. అందులోనూ దొంగిలించి తినటం!

దశమస్కంధంలో కృష్ణుణ్ని గురించిన అసభ్యపువార్తలు రోజూ వినడంచేతనేమో వాడు వొట్టి బూర్జెట్అని నామనస్సులో అభి ప్రాయం ఏర్పడింది. నేను పాలూ, వెన్నా ఆరగించలేను. ఆడలాడుకోలేను! దొంగతనం చెయ్యగలుగుదునా? ఇంటికోడలి మూతికి వెన్న రాయగలుగుదునా? ఆడాళ్ళ జడలు ముడెయ్యగలుగుదునా? ఆడాళ్ళ స్నానం చేసే చోటికి పోగలుగుదునా? చేతులెత్తి నమ [illegible]

ఇటువంటిపనులు చెయ్యటానికి పెద్ద తెలివి బలమూ కావాలని కాదు. ఇందులో సహస్రాంశంచేసినా పెద్దవాళ్ళు మక్కెలు విరుగగతంతారే! మాటపడటానికే నాకు ఎంతో చిరియంగదా. తన్నులు తినేపనులు ఎక్కడ చెయ్యను? ఒకవేళ చేస్తేమాత్రం అందులో ఏమానందం ఉంది?

దశమస్కంధంలో కొన్నిభాగాలు అంతా [illegible] — ఏపీ ఏపీ కృష్ణుడు వొట్టి వెకిలివెధవని. వాడికి జీవి తంలో ఆనందం తెలీదని తిట్లు తన్నులూ తినటానికి అభ్యంతరం లేదని తేల్చేసు కున్నాను.

ఇంతలోనే నాకు పెద్దశిక్ష తగిలింది! వాడు దేవుడట! అదంతా అల్లరికాదుట! లీల లుట! తనపిల్లలు తినటానికి బెల్లంముక్క అడిగితేనే చిచ్చుబుడ్డీ వెలిగించినంత హంగా



మా చేసే ఈ అమ్మలక్కలు కృష్ణుడుచేసిన పనులన్నీ మళ్ళామళ్ళా చదివి ఆనందించే వాళ్ళంటే దానిక్కారణమేమై ఉంటుందో నాకు చచ్చినా అర్థంకాలేదు....కృష్ణుడిగొడవ మరచిపోయాను.

కొంతకాలమయాక కృష్ణుడు నాకు మళ్ళీ తగిలాడు-అడ్డిమొదలు ఆడపాదడపా తగులు తూనే ఉన్నాడనుకోండి. కాని ఈసారి కృష్ణుడుకూడా నాతోదాటు పెరిగాడు. నా కిప్పుడు కొత్త అనుమానాలు పుట్టుకొచ్చాయి.

వల్లటివాడు ఆడవాళ్ళలో ఇంతపాప్యులర్ కావటానికి కారణమేమిటి? ఒకగోపికకి తెలీ కుండా మరోగోపిక అతగాడికి డేట్ ఎలా ఇచ్చింది? గోపికలంతా అందగత్తెలేనా? లేక కృష్ణుడికి అందచందాలతో ప్రసక్తి లేదా, ఆడదైతేచాలు ననుకునే జాతివాడా? నింఫో మేనియకా? ఫ్లీంప్ తియకీవాడా? ఫ్లిలప్ తియకీవాడైతే ఒంటరిగా ఆపరేట్ చెయ్యడే? (చిన్నతనంలో: దశమస్కంధం కళ్ళకద్దు కునేవాళ్ళు చలం పుస్తకాలెందుకు తగలెయ్య టం?)

కృష్ణుడు గోపికలను కొంతవరకు ఫూల్ చేశాడంటే నాకాశ్చర్యంకలగలేదు. భారీఎత్తున ఫూల్ చేయకుండా అంతమంది గోపికల్ని మేనేజ్ చెయ్యటం మాటలు కాదు. (చూడుము బ్లిట్జ్‌లో ఆధునిక కృష్ణావతార పన్యాసి లీలలు.) కాని గోపికలు చివరెళ్ళా ఫూల్ కావటం ఆశ్చర్యం. అలాటి అమాయి కలు మరి పుట్టరుగద! రోడ్‌సైడ్ రోమియోల మీద హైహీల్డ్ షూజ్ ఎత్తేరకం ఆడవాళ్ళు జాస్తికావటానే ఇది కలియుగమై కూర్చుం దేమో! కృష్ణుడు పరిఅయినయుగమూ, నర యిన స్థలమూ చూసి పుట్టాడని ఒప్పుకోక తప్పదు....

తరువాత మనం కృష్ణుణ్ని రాజుగా చూస్తాం. రాజుకు శౌర్యపరాక్రమాలు ప్రధా నం. కృష్ణుడిలో అవి ఉండే ఉంటాయికాని చాలాగోప్యంగా ఉండటంచేత మనకు కని పించవు. పసితనంలోనే కృష్ణుడు అనేక మంది రాక్షసులనుచంపాడన్నారు.కాని వాళ్లు మలుపుగా చావటానికి కాటోలు రాక్షస రూపంలో రాక జంతువులుగానూ, ప్రాణం లేని చక్రాలు మొదలైనవిగానూ వచ్చారు. దోమల రూపంలోనూ, నల్లులరూపంలోనూ ఈగల రూపంలోనూ, తేళ్ళు జెర్రులూ పాములూ మొదలైన రూపాలలో వచ్చిన మహాభయంకర రాక్షసులను నేను కూడా చాలామందిని చంపాను. వాళ్ళునిజరూపంలో వచ్చిఉంటే చంపలేకపోదునని చెప్పటానికి నాకేమీ సిగ్గులేదు.

తనతో యుద్ధం చెయ్యనివారిని ఆకస్మి కంగా చక్రప్రయోగంచేసి కృష్ణుడు కొంద రిని చంపాడు. ఇ న్యాయంగా మర్డర్స్ జాబితాలోకి వస్తాయి. కంసుడూ, శిశు పాలుడూ కృష్ణుడిచేతిలో మర్డరయిపోవ్వు. జరాసంధుడి చావులో గూఢచారితనంకూడా చేరివుంది. ఇవన్నీ పొలిటికల్ ఎసాసి నేషన్ లే!

నిజంగా జరాసంధుడివంటివాడు తనమీద దండెత్తి వచ్చినప్పుడల్లా కృష్ణుడుపారిపోయి దాక్కున్నాడు. వినిపించే గీతాలకన్నా విన పడని గీతాలు మరింత శ్రావ్యమైనవట! కృష్ణుడిపరాక్రమం అప్రదర్శితం కావటం

[illegible]

చేతనేమో అందరి పరాక్రమంకన్నా హెచ్చు కీర్తి సంపాదించుకున్నాడు!

కృష్ణుడి రాజకీయాలెటువంటివి? భారతం నాటి రాజకీయచక్రాన్ని తానే తిప్పినట్టు కృష్ణుడుఅక్కడక్కడా కోతలుకోసి ఉండటం చేత భారతయుద్ధంవరకూ జరిగిన కర్మకాండ కృష్ణుడి అంచనాప్రకారమే జరిగిందను కోవచ్చు. అలాఅయితే కృష్ణుడిరాజకీయా లేమిటో నాకు తెలియదు. కౌరవ పాండవ వంశాలపతనమే కృష్ణుడు కోరివుండాలి. అది కోరినవాడు అచ్చమైన రాజకీయ "మఫ్"అను కోవాలి. లేదా పార్టిజాన్‌గా పాండవుల విజ యమే కోరినవాడైతే అప్పుంపట్టి యుద్ధం చెయ్యక రధంలోలివందుకు పిరికివాడను కోవాలి. ఏవిధంగాచూసినా కృష్ణుడి రాజకీయ పాత్ర ఏమంత ఘనంగాలేదు.

"ఈ కృష్ణుణ్ని అవతారపురుషుడు చేసిన దెవరు? ఎందుకుచేశారు?" అని ఒకప్పు డాశ్చర్యపడేవాణ్ని. కాని ప్రపంచంపోకడ చూస్తున్నకొద్దీ అటువంటివాడే అవతార పురుషు డనిపించుకుంటాడని తోస్తుంది. మామూలు మనుషులు పాటించే నీతి నియ మాలకు అతీతుడుగా ఉండటం, తన శక్తు లకూ ఆదర్శాలకూ నిజమైన పరీక్షవచ్చి నప్పుడల్లా ఎక్కడోపోయి దాక్కోటం, యాదవవంశం తప్పతాగిఆత్మహత్యచేసుకుం టున్న క్షణంలో ముసలికృష్ణుడు దూరంగా వెళ్ళి ఎక్కడో దాక్కోటం గమనించాలి!-- రాజకీయహత్యలు చెయ్యటం చేయించటం. మంచిజరిగినా చెడుజరిగినా తన నిర్ణయం ప్రకారమే జరుగుతున్నట్టు పదిమందినీ నమ్మించటం - ఇవన్నీ సూపర్‌మాన్ లక్ష ణాలే! సూపర్‌మాన్ అంటే అవతార పురుషుడే!

హిట్లర్‌చచ్చి ఇరవైఏళ్ళు దాటుతున్నా అతడిభక్తులింకా అనేకదేశాలలో అర్భాటాలు చేస్తూనే ఉన్నారు. దక్షిణాఫ్రికాలో కొందరు "హైల్ హిట్లర్" అనటానికి భయపడి "88" అని ఒకరినొకరు ఎకాస్ట్ చేసుకుంటు న్నారట. ఇంగ్లీషులో 8వఅక్షరం "హెచ్." "హైల్" లోనూ "హిట్లర్" లోనూ అది మొదటి అక్షరం! హిట్లర్ ప్రభావం ఇంకా నిలబడిఉన్నందుకు అమాయకులు ఆశ్చర్య పడతారు. కృష్ణుడిపేరు ఇన్ని(?) వేలఏళ్ళు నిలబడి ఉన్నందుకు ఎవరూ ఆశ్చర్యపడరు అదే ఆశ్చర్యం!



● చెలికత్తె : "శ్రీకృష్ణులవారు సత్యభామగారింట్లో వున్నారమ్మా?"
రుక్మిణి : "అంతా నా గీత."


కేళీ గోపాలమ్

మల్లాది రామకృష్ణశాస్త్రి

[నమశ్శివాభ్యామ్....శంకరపార్వతీభ్యామ్ । మంగళాచరణానంతరము, నాట్యాచార్యుడు సభవారిని ఉద్దేశించి పలికే వచనం]

వెన్న దిన్న చిన్నవాని కొలిచే వేడుకతో మైమరచే సరసుల మన్న నతే శిరసా వహించు భాగవతులు ప్రదర్శింపు కేళీ గోపాలమనే యక్షగాన ప్రబంధమ్ము కనుకలి వినుకలి కలిమికి నోచినవారికి విందయ్యేనని సవినయాన సాభినయాన విన్నవించేను - జయ హరి హర నాథ । యిందులకు పూర్వ కథాసందర్భం బెలాటిదనగా । లీలామానుష విగ్రహులైన గోపాలదేవుడు, ద్వారకానగరిలో, పుత్రపౌత్రాభివృద్ధిగా, నిత్యానందులై, సంసారసుఖాన, ఉన్నటువంటి వాడు కాగా___

ఒకానొక తరుణాన సదరుహీ కృష్ణపరమాత్మ మనుమడైనటువంటి అనిరుద్ధ కుమారుడు అనే సుందరాంగుణ్ణి, పార్వతి అమ్మవారి కటాక్షం పరిపూర్ణంగా లభించినటువంటి ఉషాబాల అని పేర్గాంచిన బాణాసురుని ఏకైక పుత్రిక కలలో జూచి, వరించి, తనకు కూరిమి చెలికత్తెగా మెలగుతూ,మంత్ర తంత్రాదులలో బహు నిపుణురాలైన చిత్రలేఖ అనే చిన్నదానికి తాను మరులైన వైనం తేటతెల్లము సేయగా, ఆ జాణ శాంబరీ విద్యను ప్రయోగించి నదై,ద్వారకానగరిలో సుఖ నిద్రలో



వున్న ఆ సుకుమారుణ్ణి ఉషాబాల పడకటింట జేర్చినదాయెను ।

అపై ఆ జగన్మోహన అనుగ్రహాన వారిరువురూ గాంధర్వమాడి, యిష్ట భోగాల దేలుతూ ఉండంగా, యీ సల్లాపము బాణాసురుడికి తెలిసి, అనిరుద్ధ కుమారుణ్ణి నాగపాశం వేసి బంధింపగా, ఆ చిన్నవాడు మరియాదకు అలా అక్కడ కట్టుబడి ఉండగా___

ఈ వర్తమానం ద్వారకలోవారికి నారదులవారి వల్ల తెలిసింది. అంతట శ్రీకృష్ణులవారు హుటాహుటి శోణపురానికి తన బలగంతో తరలివచ్చారు.

వచ్చింది ఏతీరున - వీరోచితమైన అట్టహాసంతోనా ?

కాదు ।

వియ్యమొందినవారు కయ్యమాడేరా ?

మెత్తగా మందలించి, మేలమాడి, మాయజేసి, తన మనుమని మామను చరితార్థుని చేయవలెనని ఆ వేషధారి వేషం కట్టినాడు.

ద్వారకనుండి కదలినవారు యాదవులు.

శోణపురం జేరినవారు భాగవతులు ।



తీరా. కోటగుమ్మంవద్ద కాపున్న దెవరు - ఆ యీశ్వరుడు ! సర్వమూ తెలిసిన-వారిఅనుమతి పొందినట్టివారై, యీ భాగవతులు బాణుని సభాభవనంలో పార్వతీపరమేశ్వరుల సాక్షాత్ సన్నిధిలో గిరిజాకల్యాణం, నాట్యాభినయాల ప్రదర్శింపనున్నారు - జయ హరగోవింద !

[సూత్రధారుడు చేసే ప్రార్థన]

(శంకరాభరణం)

వరదాభయ లీలామయ - లేలిహాన మణివలయా

అరిందమా ఉమామనా - కరుణా వరుణాలయా !- సాహో

పరమేశ్వరా !

(ఆనందభైరవి)

సుమలాలిత మలయానిల - లోల చూర్ణకుంతలా

పురసూదన వరపర్ణిని - బాహులేయ జననీ !-సాహో

పరమేశ్వరీ!

[బహుపరాకులు]

(హంసధ్వని)

ఉమా మహేశ్వర ప్రసాద లబ్ధపూర్ణ జీవనా !....
చండ భుజామండల దోర్ధూయమాన వైరి గణా! బహుపరాక్ !
దిక్కరీంద్ర ఘీంకరణా బహు పరాక్ ! బహుపరాక్ !
శోణపురీ మండనాయమాన బాణ సార్వభౌమ ! బహుపరాక్ !

వచనం :- అవధారుదేవా ।

(మధ్యమావతి)

మిము దీవించి మీపీట నిలచి
సేవలందుకొను దేవీ దేవర
పావన సన్నిధిలో — జయ్ మహాదేవ !
ఈశుని మోళిల హిమగిరి బాల
కన్నెతనము ధన్యమైనగాథ! జయ జయ, హో
తన తాపముతో మారుని రూపము బాపీ,-ఆ కోపీ
కాకలుదీరి,- కనుదెరచీ తను దెలసీ,- తన
లలనను పరిణయమైన ప్రబంధము—
బంధుర నవరసగీతుల పటవల రీతుల
రూపక రూపమునా—
అభినయించ మిమ్మును కరించ మ
మ్మను మతించరో,- జయ జయ జయ హో!

వచనం :- యీ ప్రకారంబుగా యిష్టదేవతా వందనంబు గావించీ, ఎదుటనున్న ఏలికను సంభావించీ. సభలోనున్న పిన్నలను పెద్దలను మన్ననజేసి యితివృత్తంబు సూక్ష్మంబుగా విన్నవించి ఆదిమూర్తుల ముగుదలనంది.యింక అనంతర కరణీయం బావరం చేమయా।

(తాళ - రవళి) యిదిగో, యీ హిమగిరి సానువుల నిత్యోత్సవ విహారములమెలగే చెలికత్తెలు నగరాజ కుమారిని ఎటువలె ఆహ్వానించే రనగాను —



(కాంభోజి)

రావో, లోల లోల లోలం బాలక
రాజస లోచన రాజాననా !
లోకోత్తర మహోన్నతుని తనయా – మేనా కుమారి !
రావో !

వచనం :- తమ చేరవచ్చిన ఉమాబాలతో చెలిమికత్తెలు చెలిమిబలిమిని అమీన లోచని భావమెరుంగ పలుకాడే తీరు ఎట్టిదనగాను—

(అఠాణా)

చెలువారు మోమూన లేలేత నగవూల
కలహంస గమనాన కలికీ ఎక్కడికే ?
మానస సరసీని మణిపద్మదళముల
రాణించు అల రాజహంస సన్నిధికే !
వావిలి పూవూల మాలలు గైసేసి
వయ్యారి నడలా బాలా ఎక్కడికే ?
కన్నార నన్నేల కైలాస నిలయాన
కొలువైన అల దేవ దేవు సన్నిధికే !

వచనం :- అప్పుడా నెచ్చెలులు ఉమాబాలను సాగనంపే రెట్లనగాను-

(కేదారగౌళ)

పోయిరా శిరీష కోమలా, బాలా లలామ
పోయిరా మరాళగామినీ,
బెదురులేక బిడియ పడక – చేరబోయి సేవలుజేసి
వకుళ దామమున స్వామిని వశంవదునిగా జేకొన
పోయిరా అరాళ కుంతలా
ఐదువరాల -పోయిరా!

(మన్మథుని దరవు - వసంత



తగదిది – తగదిది – తగదిది
ధరణీధరవరసుకుమారీ – తగదిది!
అండగా, మదనుడుండగా, మన
విరిశరముల పదనుండగా,
నినుబోలిన కులపావని లానై
వరునరయగ బోవలెనా ?– ॥

కోరినవాడవడైనా ఎంతటి ఘనుడైనా
కొలనేయనా, సరసను కూలనేయనా !
కనుగొనల సనమొనల
గాసి జేసి నీదాసు జేయనా !

వచనం :- అప్పుడు పార్వతి చలికే ప్రతివచనము ఎలాగంటేను—

(రీతిగౌళ)

ఈశుని దాసుని జేతువ అపసద !
అపచారము గాదా !
కోలల కూలె ని అలసుడు కాడూ
ఆదిదేవు డతడూ !
సేవలు జేసి ప్రసన్నుని జేయ
నాస్వామి నన్నేలు నోయీ !—
నీసాయమె వలదోయీ !

(దురితం - శహన)

కాని పని మదనా !
అహంకరింతువ హరుని జయింతువ
అది నీ చేతకాని పని మదనా !

వచనం :- మన్మధుడు అంతటితోనైనా యింగితము లేక మరల హుంకరింపగా చెలికత్తెలు హితము చెప్పేతీరు—

(సరస్వతి)

చిలుక తత్తడి రౌత ఎందుకీ హుంకరింత ?
వినకపోతివా, యింతటితో నీ విరిశరముల పనిసరి
సింగిణిపని సరి తేజీపని సరి
చిగురుకు నీపని సరి మదనా !

వచనం :- ఉమాబాల ధ్యాన నిష్ఠలో ఉన్న సదాశివుని సేవించే విధ మెలాటి దనగాను :

(హిందోళ)

సామగ సాగమ సాధారా!- శారద నీరద సాకారా !
దీనాధీనా ధీసారా !

యివె కైమోడ్పులు - యివె సరి జోతలు
వినతులివే అరవిందోజ్జ్వలా
యిదె వకుళాంజలి మహనీయా
యిదె హృదయాంజలి ఈశ మహేశ !



వచనం :- ఉమాబాల వకుళమాలను స్వామివారి హస్తముల నుంచగా, పొంచి వున్న మన్మధుడు బాణము వేయగా, వారు ఉగ్రులై, మన్మధుణ్ణి రూపుమాపి వేసిన వారు కాగా, రతీదేవి స్వామిని వేడుకొనే విధమెలా గంటేను—

(నాదనామ క్రియ)

ప్రతిభితు ప్రభూ !
విరుల న్నిను పూజసేయగా
విధిగా నిన్నొక గేస్తు జేయగా
దారకొన్న రసావతారు చి
చ్చర కంటన్ పరిమార్తువా ప్రభూ !

(కన్నడ)

కరుణన్ గిరిరాజ కన్యకన్ - సతిగా తాము పరి గ్రహింపగా
మరుడేపున రూపున వర్ధిలుగా - రతిమాంగల్యము రక్ష సేయవా!

వచనం :- ఉమాబాల విన్నపము

(సామ)

అంబా ! అని అసమ శరుడు నను బిలిచెను వినవో
జనకుడవై ఆదరణగ తనయునిగా జేకొనలేవో !
మనమే నీ మననమై, తనువే నీ ధ్యానమై
నీ భావన లీనమైన గిరిబాల నేలవో !
శరణం భవ శరణం భవ శరణం భవ స్వామిన్ !
పరిపాలయ పరిపాలయ పరిపాలయ మాం స్వామిన్

వచనం :- లోక సంగ్రహార్థము యీ తీరున లీలావినోదులైన ఆదిదేవులు తన యిల్లాలిని తాను చేపట్టగా—

(సౌరాష్ట్రి)

బిడియపడి భీష్మించి పెండ్లికొడుకాయెనూ
మా తండ్రి మేలు మేలు !
విరులచే వరునిచే కరము చేకొన జేసె
మా తల్లి మేలు మేలు !

నాట్యాచార్యుని వచనం :- ఆదిదంపతుల పరిణయ గాథను ప్రదర్శింప నోచిన ఆనంద పారవశ్యములో భాగవతులుగా వచ్చిన గోపాలురందరూ జయ ద్వారకావాసా ! అని ఎలుగెత్తగా, అప్పటికి బాణుడు నడిచిన నాటక మిదియా అని గుర్తించి, కృష్ణునితో పోరుకు దిగి, పరాభూతుడై, బహూమానితుడై ఐహికానందము పరిపూర్ణముగ అనుభవించిన కథావిధానము లోక విదితమే కదా ! యీ నాట్య ప్రబంధము కన్నవారిదే కలిమి, విన్నవారిదే భాగ్యము ! జయలీలావినోద !



"రాధ ....ఊఁ....శశిరేఖ ....ఊఁ...మంజుభాషిణి....ఊఁ....
సుజాత....ఊఁ....పద్మలత....ఊఁ....సులోచన....ఊఁ...."



శ్రీ కృష్ణునకు మీసము ఉండెడిదా?

ఉండెడిదని కొందరూ, ఉండెడిదిగాదని కొందరూ ముప్పదేండ్లకు పూర్వము తీవ్ర స్థాయిలో వాదోపవాదాలు జరిపారు.

కృష్ణుడు భువనమోహన రూపుడు కాబట్టి పుండిపుండదని కొందరు అన్నారు. కాబట్టి ఉండేదని, మగనికి 16008 వరాలో హాలనే లిన కృష్ణుడి తరవాత మరొకరని చెప్పుకో వాలని, మగసిరికి ముఖ్య బాహ్య లక్షణం మీసకట్టు కాబట్టి కృష్ణునికి విధిగా మీసా లుండే ఉండాలనీ కొందరు అన్నారు. ఉంటే వాటిగురించి మహా కవులెవరూ వర్ణించలేదేం అని మరొకరు అన్నారు.

ఆడవాళ్ళకైతే ప్రత్యంగ సౌందర్య వర్ణనం చేస్తారుగాని. మగాళ్ళని సాధారణంగా టూకీగా కొట్టెయ్యడం రివాజు కదా అని మరొకరన్నారు. ఉండేవుంటాయి. మగాడయ్యే రాకేండేస్తాయిగావి. కృష్ణుడు ఎన్నాళ్ళు పదారేళ్ళ బాలాకుమారుడిగానే చెలామణి అవాలన్న పరదా చొప్పున మీసా లుంచుకునేవాడు కాదని. బృందావనం వదిలి హస్తినకు వచ్చి రాజకీయాల్లో దిగిన దరిమి లాను-పెద్ద మనిషి తరహాగా ఉంటుందని కొందరు పైమీద కండువా వేసుకున్నట్టు ఈయన మీసాలు పెంచి వుండాలని కొందరు భావించారు.

అందువల్లే బెల్లంకొండ సుబ్బారావుగారు మీసం పెట్టి మరీ వేషం కట్టారు అన్నారొకరు.

ఆనాటి రచనకు [భారతి 1928-29] కారణం—ఆ పత్రిక ప్రచురించిన ఈ మీసాల కృష్ణుడి ఫొటోలే. ఇంతకీ సుబ్బారావుగారి అభిప్రాయమేమిటి ? కృష్ణుడికి మీసా లుంటాయని ఆయన దృఢవిశ్వాసమా! ఉంటే రాజకీయవాది అయిన తరువాతనే ఉండాలనా ?

"అదేమీ కాదబ్బాయ్. సుబ్బారావు నియోగప్పింతులు. విలువెత్తు ధనం గుమ్మరించినా మీసం తియ్యడు. అంతే కారణం. పెద్ద కృష్ణుడుగాదు బాలకృష్ణుడి వేషం కట్టినా, కృష్ణుడుగాదు ద్రౌపది వేషం కట్టినా మీసాలు మీసాలే. వాటినిబట్టి మనం శాస్త్ర చర్చలు చేస్తే లాభమేమిటి ? లోపాయకారీగా అతగాడు నవ్వుకోడం తప్ప" అన్నారు ఆయన్నెరిగిన ఒక పెద్దమనిషి.



రాధ బాధ

ఆత్రేయ

రాజకీయాల కుట్రల
రభసలోన
చిక్కువడి పోతివేల నా
చిన్ని కృష్ణ !
రాస లీలల తేలిన
రసికరాజ !
తగవు నీవంటి వానికీ
తగవులెల్ల !

బ్రదుకలేనివారు, పదవుల
కోసము
ప్రాకులాడువారు, ప్రజల సొత్తు
మ్రింగి త్రేపువారు, మేక తోల్
కప్పిన
పులులె రాజకీయములకు
ఘనులు !

పోడి తలలకు మోకాళ్ళు
ముడులుపెట్టి
తిమ్మి బమ్మిని బమ్మిని
తిమ్మిచేసి
సిగ్గు ఎగ్గుల విడనాడి
చిక్కినపుడు
జుట్టు,లేకున్న కాళ్ళను
పట్టవలయు

ఇంత చండాలమును లోక
శాంతి కొరకు,
ప్రజల సుఖము కొరకు, వారి
బ్రదుకు భద్ర
తలకు, ధర్మము ధరణిలో
నిలుపు కొరకు
ననుచు నిట్టనిల్వున బొంకు
లాడవలయు !

ఎత్తులకు ఎత్తువేసెడి
జిత్తులరసి
రంగులనుమార్చి, బురఖాలు
రకరకాలు
తొడిగి విడిచెడి పెనువిద్య
తొలుత నేర్చి
గురువుకే నామమును బెట్ట
నెరుగవలయు !

రాచ రణము బోలు
రాజకీయాలలో
తగులుకొన్నవాడు
తాగుబోతు

కన్న హీనుడగును
కడతేరి రాలేడు
మదిరకన్న మిన్న
పదవి మత్తు !

తిండిలేద ? బ్రదుకు
తెరవులేదా నీకు ?
పేరు వూరు లేద ?
ప్రేమకోర
నిన్ను కోరువార
లెన్నివేలున్నారు
విడిచిరమ్ము పాడు
గొడవలింక !

మురళి నేమూలొ పడవైచి
మరచినావు
నుదుట కస్తురి దిద్దుట
వదలినావు
సిగను పింఛము లేదు, నె
చ్చెలులు లేరు
నీలవర్ణమ్ము నలుపాయె
జాలిపుట్టె !

కరుడుకట్టిన స్వార్థమ్ము
కనులగప్పి
నీతి నియమాల విలువున
పాతిపెట్టి
ప్రజలపేర, ధర్మమ్ముపేర,
పాడుపనులు
సేయు దుర్గతి నీకేల
చెప్పవయ్య !

అలమందల విడిచి తో
డేలు గుంపు
మేపుచుంటివి; తుదకిదే
మిగుల గలదు
భారతమ్మున కృష్ణుడు
పక్షపాతి
గొల్ల రేపల్లె బాలుడే
గొప్పవాడు !

రాయబారాలు, ధర్మసూ
త్రాలలోని
మతలబులు, చాటు ప్రేమల
మంతనాలు,
రాజకీయ తంత్రాలును,
రంకు కథలు
నిండి నీజీవితము నేడు
బండబారె:

వాడుకొన్నారు పాండవుల్
వారి వారి
స్వంత పనులకు నిన్ను కొండంత
పొగిడి !
తుదకు రణ రంగమున వైరు
లెదుట నీకు
తేరు నడిపెడి పనిపెట్టి
నారు కృష్ణ !

అరయ కౌరవుల్ వేరెట్లు
మెరుగు కాద ?
దేవుడని నిన్ను వుబ్బించి
దేబిరించి
అరవ చాకిరి చేయించి
అడ్డమైన
కల్లలాడించి, గెలుపొంద
నొల్ల లేమ !



యశోద

జలసూత్రం రుక్మిణీనాథ శాస్త్రి

యశోదా, నీకున్న పేరు ప్రఖ్యాతులెవరికున్నాయి? అదృష్టం అంటే నీదేనే, అంది ఒకావిడ. అవడానికేం, అనేవారు ఏదో ఒకటి అంటూనే వుంటారు.

నాదేముందమ్మా, అని అన్నాను. ఏదో సభ్యతకోసం అల్లాగ అన్నా ననుకుంటారు. కాదు నిజం.

ఏముందీ నిజానికి. ఏదన్నా గౌరవం అంటూ వస్తే అది మా అబ్బాయివల్ల వచ్చింది. అంతే.

అనుగో, నోరు జారింది మళ్ళీ. మా అబ్బాయి అనకూడదు. ఆ లోకేశ్వరుణ్ణి అనుకున్నా నెన్నిసార్లో. నోరు జారుతూ వుంటుంది.

పైపై చెప్పుకోడం కాదుగాని. సర్వేశ్వరుడు అబ్బాయి ఏమిటి? మొట్టమొదటిసారి కన్నులపండుగ అయినప్పటినుంచీ అతను ఏదో వెలుగుగా కనిపిస్తాడు కాని. మామూలు బిడ్డడుగా తోచడు.

ఆడపిల్ల, ఆడపిల్ల....యశోదకు ఆడపిల్ల అన్నారు అందరూ. నవ్వులాటకే అన్నారో, నిజంగానే అన్నారోగూడా తెలీదు నాకు. సొమ్మసిల్లిపడుకున్నాను. మళ్ళీ తెలివివచ్చి చూద్దునుకదా పక్కలో, పొత్తిళ్ళలో ఉన్నాడు కన్నతండ్రి.

కళ్ళు తెరుచుకుని చూస్తున్నాడు. ఆశగా, ప్రేమగా, భక్తిగా పాప కళ్ళల్లోకి చూద్దును గదా, అవి కళ్ళా? అబ్బే. సూర్యచంద్రులు. ఒక్కసారిగా వికసించిన సూర్యచంద్రులు. ఇలుగమ్మలూ వచ్చారు. పేరుగమ్మలూ వచ్చారు. అంగరక్షలు వేశారు. జో జోలు పాడారు. కలకలలాడుతూ నవ్వుముఖాలతో అమ్మలక్కలు ఎవరి దారిన వారు వెళ్ళారు.

ఆయన తొట్టిలో నిద్రించేవాడు. బ్రహ్మండం అంటూ తన ఉయ్యాల తొట్టి చేసుకున్నాడు – మాయింట వ్రేపల్లెలో ఒక అయ్య యింట. ఒక అమ్మ గుండెలలో. చిన్ని ఉయ్యాలతొట్టిలో నిద్రిస్తున్నాడు అని అప్పుడు మాకు తెలియదు.

ఎక్కడ్నుంచి వచ్చిందో, చప్పనాతిది. పూతన రాక్షసి వచ్చింది. బాలుణ్ణి చూసింది. నవ్వింది. ముద్దాడింది. ఎత్తుకొంది. అసలు నేను పాపను ఎవరిచేతికీ యివ్వను. ఎత్తుకోడం తెలీక ఏం చేస్తారో అని.

వద్దమ్మా అని అంటూనే వున్నాను. ఎత్తుకొంది. పాలు ఇస్తా అంటుంది. చెప్తే వినదు. ఇంటికొచ్చినవారిని ఏం అంటే తప్పో అని. దైవంమీద భారం వేసుకుని చూస్తున్నాను. కన్నయ్య పాలుతాగాడు. పాలేం. దాని ప్రాణాలే త్రాగేశాడు. హుం హూం....అంది. వణికింది. గింజుకుంది. గిలగిలలాడింది. కళ్ళు తేలేసింది. దాని వికృతాకారం చూశాక అప్పుడు తెలిసింది. అదో దుర్బుద్ధులది అనీ. చంపబోయి చచ్చింది అనీను. వ్రేపల్లె అంతా గుప్పుమంది. ఎక్కడెక్కడివారూ వచ్చారు. చూశారు. ఎవరు వస్తేనేం. ఏమయితేనేం. నాన్న తనలోకంలో తానున్నట్లుగా ఉయ్యాల తొట్టిలో కట్టిన గిలక్కాయ ఊపుతూ తనకేం పట్టనట్లు పడున్నాడు. మొదట్నుంచీ అంతే వాడిపని. చేసేది చేస్తాడు. ఏమీ ఎరగనట్టుంటాడు. ఏమిట్రా నాన్నా అంటే – వంగనాచి—నాకేం తెలీదమ్మా అంటాడు. ఏం అంటాం, అట్లాంటివాళ్ళను.

మరోనాడు—

ఏదో, పండగో పబ్బమో వచ్చింది. ఊరెల్లా నోములూ, పూజలూనూ. ప్రతివారికీ చేతినిండా పని. ఎక్కడ్నుంచి వచ్చిందో.... ఒకబండి దాన్నిండా ఏవేవో వస్తువులు. తొట్టెదగ్గిరికి వచ్చింది—కిష్టయ్య కాలు సాగతీసి—అంత బండినీ ఒక్క తన్ను తన్నాడు. బాలుడెక్కడ? బండి ఎక్కడ? అంతబండీ—ఫెళఫెళా విరుచుకుని పడింది. బండినిండా వున్న వస్తువులు—మట్టిపాలయినయ్. అవికూడా విషం వస్తువులట. మనకేం తెలుస్తయ్. మహాయోగులకు, యోగీశ్వరులకే తెలియాలిగాని. అందుకే — ఒక్క తన్నుతో నేలపాలు చేశాడు స్వామి.

చల్లని వెన్నెల. ఆరుబయట మంచాలు వేసుకున్నాం. తీరికగా కబుర్లు చెప్పుకుంటున్నాం. మంచంమీద వెల్లకిత్తలా పడుండి చూస్తున్నాడు కన్నయ్య. ఎక్కడనుంచి వచ్చిందో సుడిగాలి. రావడం ఏమిటి? గిరుక్కున పసివాణ్ణి ఎత్తుకొని పైకి పోవడం ఏమిటి? అందరం చూస్తూనే వున్నాం. ఏం చేస్తాం? కృష్ణా, కృష్ణా అంటూ అలగోలు వాలగోలుగా వున్నాం. అలివితప్పి వచ్చినప్పుడేం గతి?

అంతలో — మిన్ను విరిగి పడ్డట్టు అయింది. దయ్యం మొహమూ వాడూ పీడూ రాక్షసుడేట—నేలపడ్డారు. కిష్టయ్య నవ్వుమొహంతో మంచంమీద చేరాడు. తామరపువ్వు రెక్క. సంపెంగపువ్వుమొగ్గ. నలిగలేదు. అంతలేదు. కలతలేదు. కిలకిలలాడుతున్నాడు.

ఇక చూడండి. ప్రతివాడూ మా యింటికి అంటే మా యింటికి అంటూ పిలుచుకెళ్ళేవారే. ముద్దుచేసేవారే. సర్వవముడు—ఒక

యింట్లో ఒదుగుతాడా ? మ్రేపల్లె అంతా వాడి యిష్టారాజ్యం అయింది. అంతే కాదూ?

దాబుకు పొద్దున్నే మేల్కొలుపులు పాడాలి. కళ్ళువిప్పడు ఓపట్టాన. ఎక్కడలేని మారాం చేస్తాడు. దొంగనిద్రపోతాడు. ముఖానికి చేయి అడ్డం పెట్టుకుని—వేళ్ళ సందుల్లోంచి చూస్తాడు. ఊఁ-ఆడింది ఆట. పాడింది పాట.

వెన్నంటే అమితమైన యిష్టం. కవ్వం మొదట్లో మజ్జిగగాని పయించదు. ఈ వెన్న నానారొష్టూ పెట్టింది. నాయనా మనకేం పాడితక్కువా. వెన్నకు యింతలోటా ? అని ఎంతో చెప్పి చూశాను.

చిలకల్లే పింటాడు. ఊరు ఊరంతా ఓ కొలిక్కి తెచ్చాడుగద. వీడికి తోడు రోహిణి కొడుకు రాముడూ కలిశాడు. ఇంక పట్టవగ్గాలేమున్నాయ్ ?

గోపికలు రావడం - మీ అబ్బాయి ఇట్లా చేశాడు. మీ అబ్బాయి యిట్లా చేశాడు అనడం. యిదో మేళం.

వాళ్ళకు తెలియాలిగాని. మా అబ్బాయి చేవుడ రాత్రి మీ యింట్లో వాడు అల్లరి చేయటం మీ అదృష్టమరాత్రి....అని మనం చెప్తామా ? చెప్తే బాగుంటుందా ? ఎన్ని చెప్పినా వింటారా? ఒకరా, ఇద్దరా? గుంపులుగా గోపెమ్మలు రావడం — యశోదా, చూడు—వీడేం చేశాడో, యశోదా చూడు ఏం ఏం చేశాడో మీ అబ్బాయి అనడం. ఇదేమన్నా చాటు మాటా ? వాళ్ళు అల్లా గట్టిగా చెప్తుంటే నా చిరుకుచ్చెళ్ళు పట్టుకుని వాడూ అక్కడే వుంటాడాయె. నాన్నా నిజమేనా? అని అంటే—నాకేం తెలీదమ్మా అంటాడు. నా తండ్రి అబద్ధం ఆడడు. బాబూ, యింకెప్పుడూ అల్లా చెయ్యకమ్మా అంటే, వుత్తదమ్మా పోనీ నేనేం చేశానో వాళ్ళనే చెప్పమను అంటాడు. వాళ్ళు చెప్పరు. వీడా ఏం ఎరగనంటాడు. ఏం దారి ? మా కోడల్ని యిట్లాగన్నాడు. మా అమ్మాయిని యిట్లాగన్నాడు అన్నారు చివరికి నేను నిగ్గదీసి అడిగితే.

పోండి. పసివాడికి పాపాలు అంటగడ్తున్నారు అన్నాను. వెళ్ళారు. వెళ్ళకేం జేస్తారు ? నిజమైతేగా....నిష్ఠూరం వెయ్యడానికి.

* * *

ఛీ. ఛీ. మన్ను తింటారా ఎవరన్నా— అంటూ కసురుకున్నాను. నిజమే. ఇప్పుడనుకుని ఏం లాభం ? అన్నానమ్మా. అన్నాను. ఊరికే అనడంకాదు, దండించేట్లే అన్నాను.

ఉత్తదమ్మా....అన్నాడు నవ్వుతూ.

వాడు నవ్వినప్పుడల్లా, నా కోపం ఎగిరి చక్కాపోతుంది. నటశేఖరుడుమరి. దొంగ నవ్వులు నవ్వేవాడు. ఆ నవ్వు వొక్కటి చాలు. కోటి జన్మలు సార్థకం అయినట్లె అనిపించడానికి. అట్లాగే దొంగనవ్వు నవ్వాడు అనుకుని—చిట్టిదెబ్బ యిస్తే వేశాను.

అమ్మా - నేనెందుకు మన్ను తింటానమ్మా అంటూ నోరు తెరిచాడు. మన్నెందుకు వుంటుందీ ఆ నోట్లో—

మన్ను; మన్ను, నా మాటే మన్ను. ఆ నోట్లో—విరాట్ స్వరూపం వుంది. విశ్వేశ్వరుడి-నోట్లో విశ్వం విశ్వమే వుంది.



నన్ను నేనే నమ్మలేకపోయాను. నేను యశోదనేనా ? కళ్ళు చెదిరిపోయాయినాకు. చప్పున తెలివి వచ్చింది. కృష్ణా, జగంపతీ, నిన్ను కనిపెంచడం నా అదృష్టం. నీ ముద్దు ముచ్చటలు చూడడం నా జన్మకు సాఫల్యం. నీ అందచందాలు నీ హొయలు నీ లీలలు కళ్ళారా చూడడం. నేనేం జన్మల తపస్సుకు ఫలితం. నాన్నా నన్ను

మన్నించు. ఈ లీలస్తోరించు. చూడలేను. అన్నాను. చేతులు జోడించాను. పాదాలు ముద్దెట్టుకున్నాను. కూలబడ్డాను. బాబు ఎగిరి నా వొళ్ళోకి దూకాడు.

ఓః....

విజమే. నాదే అదృష్టం.

ఏం అదృష్టం. సర్వేశ్వరుడు కుమారుడు కావడం. ఎంత ఇదో చప్పు చప్పున తెలిసి వచ్చింది.

నాన్నను మాట అనలేను. ఎవరన్నా అంటుంటే సహించలేను. నా కిదో వెర్రి అనుకునేవారూ వున్నారు. అనుకున్నారు గూడా.

ఎవరో కొద్దిమంది. లేక లేక కలిగిన వంశానమమ్మా యశోదకు. ఆ కొడుకు ఏం చేసినా చూస్తూ వుంటుంది అనేవారు.

వాళ్ళకేం తెలుసూ? పిచ్చివాళ్ళు. నా బిడ్డ దేవుడు.

పువ్వును చూడచ్చు. చూడకపోవచ్చు. పరిమళాన్ని చూడకపోవడం ఎవరితరం?-

కొండ ఎత్తాడు నా బిడ్డ. ఊరు ఊరంతా దణ్ణాలు పెట్టారేమరి. దేవతలకు దేవతలే దాసోహం అన్నారే మరి.

నాన్నా. ఈ దుడుకు పనులు మానుదూ. అన్నాను. నవ్వాడు.

లాలనగా, బుజ్జగిస్తూ - నాకోపం - నా కోపం-యీ దుడుకు పనులు అంటున్నాను.

చప్పున నా నోరు మూసినట్లు. నన్ను ముద్దుపెట్టుకుని మరి అన్నాడు - అమ్మా. నామీద బెంగపెట్టుకోకు. అంతగా అయితే నీకు ముందు చెప్తాలే అని.

ఇదేం వరం. ఇవాళ ఈ అఘాయిత్యం చేస్తా అని ముందే చెప్తాట. అమ్మో. నా గుండెలు ఆగుతాయా? నేనేమై పోవాలి??

ఇదీ మహానుభావులకు తల్లులైనవారు పడే కష్టం.

కాళింది మడుగు కథ ఎవరెరుగరు. ఆ చాయలకు ఏప్రాణి అయినా పోయిందా?

అలా వెళ్ళి ఎవరైనా బతికి బయటపడ్డారా? అమ్మా కాళిందిమడుగుకు వెళ్తున్నా అన్నాడు. వొద్దు వొద్దు అన్నా వింటాడా? ఒద్దు అని అపశకునం మాట నేను అన గలనా? అల్లాగని ఛీ పోయిరా నాయనా అనీ అనగలనా?

కృష్ణా. నాకు యిదేం పరీక్ష? .... అని కళ్ళనీరు అవుకొన్నాను.

అమ్మా. పోసి నవ్వారా....అన్నాడు. ఆ ధీమా ఏ బిడ్డకు వుంటుంది. వెళ్ళాడు.


ఊరు వూరంతా. వ్రేపల్లె వ్రేపల్లె అంతా అక్కడే వుంది. ఏమయింది? అతి సుకుమారమయిన పాదాలు. తామరరేకులవంటి పాదాలు, మతిమెత్తని యోగుల మనస్సులలో చిందుతొక్కే నా బిడ్డ పాదాలు కాళీయుడి తలపై నాట్యమాడినవి. ఆశ్చర్య పోయాను. నాన్న. అన్నంతపనీ చేశావు గద అనుకున్నాను.

నా బిడ్డ నటసార్వభౌముడు నాకేవిమాని నవ్వాడు. ఆః. ఆ నవ్వుకోసం—ఎన్ని జన్మలయినా ఎత్తుతాను. ఎంత తపస్సు అయినా చేస్తాను.

పిల్లనగ్రోవిని ఎవరెరుగరు? గోపాల కృష్ణుడు. వేణుగోపాలకృష్ణుడు అయ్యాడు. గోపాలకృష్ణుడి మురళీనాదం — మురళీ నాదమా? ఆ వేణునాదం వేదనాదం కదా.

పెద్దవాడయ్యాడు. బృందావనం పులకించింది. మీ అబ్బాయి చూడవమ్మా. చెప్ప రాని పనులు చేస్తున్నాడన్నారు. కల్లబొల్లి చాడీలు చెప్పారు. వారి మాటలే దీవనలైనవి. వెన్నెలరాత్రులు. బృందావనం— కలకాదు. కల్లకాదు. కళ్ళారా చూడండరా అని సర్వమయుడు లీల సలిపాడు.

ఆ వెన్నెల రాత్రులు నాకు తెలుసు. ఆ లీలలు నాకు తెలుసు. ఆ వేణువాదం, గాయక సార్వభౌముడు గోపాలకృష్ణుడి మురళీనాదం. నాకు తెలుసు. నా హృదయానికే తెలుసు. నేనింత వందజన్మలు,



"నీవు నేర్పినవిద్యయే నీరజాక్ష"

వేనవేలజన్మలు ఎత్తని—ఈ నా బిడ్డ — మళ్ళీ అంటున్నాను. అనకూడదు అని తెలిసిగూడా అంటున్నాను. నా బిడ్డ మహాజ్ఞాని. భగవంతుడు. సర్వేశ్వరుడు. నా బాలకృష్ణుని మురళీనాదం. నా తనువు నిండుతుంది. నా హృదయం నిండుతుంది. అదే నన్ను బతికిస్తుంది. కృష్ణా. జగద్రక్షకా అని చేతులు జోడించడం తప్ప; నా హృదయం సమర్పించడం తప్ప—నా దేముందీ? నాకేం పేరు ప్రఖ్యాతులు వద్దు. కృష్ణుడు నా బిడ్డడు అని తప్ప.—చాలు.



వంశీకుంజం

'లత'

[రాత్రిళ్ళు వెదురుపొద చూశారా మీరు ? దేనికోసమో అది చేసే ఆక్రందనే మనం వింటే గాలివల్ల ఈలవేస్తోంది అనుకుంటాము. కాని దానికి అర్థంవేరు....దాని పిలుపు వేరు. అదే ఈ కథ.]

లేతసందె విడిపోలేదు. వెన్నెల రేకలు విరుసుకోనూ లేదు. ఆ అసుర సంధ్యలో వంశీకుంజం ఎదట నీరవమై నిలబడిన నీరజకొంగు ఎవరో లాగినట్టయింది.

ఆశతో వెనుతిరిగిన ఆమెకు చీకటి తప్ప మరేమీ కనిపించలేదు.

"ప్రేమతో ఆర్ద్రమైన హృదయమూ, కన్నీటితో నిండిన కన్నులూ, ఆరాధనతో పరవశమైన బ్రతుకూ వెలలేనివి అన్నావు. ఈ పారిజాత సుమమాల అపూర్వమైనది. అది వాడిపోక మునుపే వస్తానన్నావు.... కాని రానేలేదు. నన్ను మర్చిపోయావా దొరా" అనుకుంది ఆమె.

క్రిందటిసారి మధురా పురోద్యానంలో కృష్ణుడిని కలుసుకొన్నప్పుడు వసంత కాలపు పదునుదనంతో ఆకులు రాల్చిన చెట్లు తనలా కొత్త ఊహల చిగుళ్ళువేసిన సమయం.

వంశీ మోహనుని సుందర నేత్రాలు ఏ అనంతంలోకో ఉద్దేశ రహితంగా చూస్తున్న సమయంలో తను పోయి అతనిమీద వాలిపోయింది. తన బంగారు వర్ణపు మృదు కేశాలు అతని నీల వర్ణం ప్రతిఫలించి కాబోలు కొన్ని క్షణాలు నల్లపడినయ్. కృష్ణుడు తనని లేవదీస్తూ.

"ఇందుకే స్త్రీత్వం నన్ను ఆశ్చర్య పరుస్తూ వుంటుంది. స్త్రీముందు నేను అల్పుడ నని పిస్తుంది" అన్నాడు.

ఆక్షణంలో అతన్ని తేరిపారచూసింది తను. మురళిని మోహనంగా పట్టుకున్న అతని చేతిమీద దృష్టి నిలిపింది. ఆ చెయ్యి ఎంతో మృదువుగా, నీలంగా, కఠినంగా వుంది.

ఆమెదృష్టి భుజాలమీదికి తిరిగింది. ఎంత బలంగా వున్నాయ్ ఆ భుజాలు.... అవి ఎంత దృఢమయినవి కాకపోతే, అంత శౌర్యవంతా లనిపించుకుంటున్నాయ్, మధురలో కోను పువ్వు అని ఒక రకం పువ్వు వున్నది. దానిని తింటారు జనం. బరువుగా పెద్దవిగా నరాలు తేలినట్టుండే ఆ పువ్వు నీలంగా వుంటే ఇలాగే వుంటుందేమో అనిపించింది ఆ భుజం చూస్తుంటే.

ఆమె చూపు అతని కన్నులమీద నిలిచింది....అంత పెద్దవీ చిన్నవీ కాని ఆ కన్నుల సమ్మోహనశక్తి అనుపమానం. అమితంగా మెరుస్తున్న ఆ నల్లని కనుపాప చుట్టూ చంద్రికలా వెలుగుతున్న తెలుపు, ఆ తెలుపు కనుకొలకులకు వచ్చేసరికి ఎరుపుగా మారింది. ఆ ఎరుపుకి అంచుగా నల్లని కనుబొమలు, ప్రధాన వర్ణమైన తెలి నీలపు దివ్యకాంతితో వంక జాబిల్లిలా వెలిగిపోతున్న నుదురు.


అతని సుందర నేత్రాలు ఆమెని మోహపెట్టినయ్. అక్కడినుంచి ఆమె దృష్టి అతని పెదవులమీదికి జారింది.

ఆ పెదవులు కాని—కొద్దిగా నలుపు కలిసిన అతని పెదవులు ఒక మహా గాయకుడూ, మరో మహా రచయితా కలిసి రచించిన గీతంలా తేనెలు కురుస్తున్నాయ్.

పై పెదవికి పైన సన్నని మీసకట్టు— ఆ పైన చెయ్యితిరిగిన చిత్రకారుడెవరో పనిపెట్టుకు పది సంవత్సరాలు చిత్రించినట్టున్న అందమైన ముక్కు-కింది పెదవికి కిందుగా పట్టువలని సూచిస్తున్న గడ్డం.... దానిమీద చిటికెనవేలితో నొక్కినట్టున్న చిన్న గుంట ...అందులోనే ఎందరో ఆడవాళ్ళు తమ హృదయాల్ని పారవేసుకున్నారు....తనూ పారవేసుకుంది.

నిట్టూర్చింది నీరజ — అదివరకున్న అసూయనీ గర్వాన్నీ కూడా ఆరాధన జయించగా తనవంకే వెర్రిగా చూస్తున్న నీరజను దగ్గరికి తీసుకుని.

"నేను నీ ప్రేమని అర్థం చేసుకున్నాను నీరజా!....అది నా ఆత్మలో అంతరా



గంగా విలిచింది-ప్రస్తుతం రేపల్లె వదిలి మధురానగరపు యువరాజు నైనప్పటికీ ఆ నాటి నీ ప్రేమ మూల్యాన్ని పూర్తిగా ఎరుగుదును .... మానవుడి మానసిక గతి ఎప్పుడూ ఒక మాదిరిగా వుండదు. మనసుకి విషాదం సంభవించినప్పుడల్లా ప్రతుతు భరించలేనంత బరువుగా తయారయినప్పుడల్లా నీ ప్రేమా, ఆప్యాయతా, ఆరాధనా నాకు ఆధారమవుతూ వుంటాయి" అన్నారు.

"కాని, కృష్ణా! నేను నీ కెంత ఆధారం కావాలని అనుకుంటున్నానో, అంతగా కాలేకపోతున్నాను" ఈ మాటలు మనసులోనే అనుకుంది తను. అది గ్రహించినట్లు సమాధానం చెప్పాడు కృష్ణుడు.

"నేను ఒక స్త్రీ విషయం అనటంలేదు. స్త్రీత్వం విషయం అంటున్నాను. ప్రతి మనిషిలోనూ ద్వివిధాలి ప్రాయాంతు సంఘర్షణ జరుగుతూ-వుంటుంది. దానివల్ల మనం సహనాన్నే చూపిస్తూ వుంటాం. ఎందుకంటే అవి అభిన్నాంగాలు'

"దొరా !"

"ఏమిటి నీరజా !"


"వేచియుండేనా !".

"వేలుపునా నీరజా నేను !"

"వేలుపేల దొరా నాకు !....నా గుండె గూటిలో నీవుండగా, మనసుకన్న దేవాలయమూ లేదు. మమతకన్న పూజలూ లేవు."

"నీరజా !"

"నిజం దొరా ! ఈ లోకాన అన్నిటికీ



మమతే కారణం....అదే పూజ. ఈ పూజలోనే వుంది లోకం."

"నీరజా ఈ పూజకి ఫలితమూ లేదు, అర్థమూ లేదేమో."

"మనసూ మమతా కలిస్తే పూజకి అదే ఫలం దొరా" అన్నది తను.

"నీరజా"

"వేచియుండేనా దొరా వరానికి."

"సరే"

వేచియున్నది తను—వయసు తెల్లవారేదాకా వేచేవుంది. తను యువతిగా ఉన్నప్పుడు, అతను యువరాజుగా ఉన్నప్పుడు జరిగిన ఆ సంఘటన ఇన్నేళ్ళ అనంతరం కూడా తనని వేచి వుండేటట్లు చేసింది.

ఈ వంశీకుంజం కూడా ఇప్పుడు పెద్దదైపోయి, మాంసరహితమైన శరీరంలా తయారయింది.

ఇక్కడే వెదురు చెక్కి వేణువుచేస్తున్న కృష్ణుడిని మొదటిసారి తను చూసింది. అప్పుడు తను రేపల్లెకి కొత్త కోడలు. మరునాడు గోవర్ధనగిరి పాద సమీపంలో రాధతో నృత్యం చేస్తున్న కృష్ణుడిని చూసి అవినీతి వసుడనుకుంది. మరో రోజు తనూ, తనతో,

చంద్రికా యమునలో స్నానం చేస్తుంటే చీరలెత్తుకు పోయినప్పుడు కోపించింది. చివరకు రేపల్లె వదిలి అక్రూరుడితో మధురకి పోతున్నప్పుడు తపించింది .... చివరిసారి మధురాపురోద్యానంలో హఠాత్తుగా కలుసుకున్నప్పుడు ఆరాధించింది.

ఆరాధిస్తూనే వుంది నేటికి.

ఇక్కడినుంచేకదూ నీలోంచి వెదురు కోసుకున్నాడు దొరా" ఆ వెదురు పొదని అడిగింది ఆమె. సమాధానం రాలేదు—రేపల్లెలో కృష్ణప్రేమ సామాన్యమే అయినా తన యీ వెర్రికి అందరూ నవ్వేదని అనేవారు. ఇన్నేళ్ళలోనూ కృష్ణుడు ఎన్నిసార్లు రేపల్లెవచ్చినా తనని చూడటానికి రాలేదు. తనూ పోలేదు.

దొర తానే వచ్చును....

కాని రాలేదు. ఉన్మాదంతోనే కాలం అయిపోయింది. వెదురు పొదలాటి యవ్వనం వాడిపోయింది. తనభర్త పిచ్చిదని వది లేసినా వెదురు పొద తనకి ఆశ్రయం ఇచ్చింది. యశోదమ్మా నందయ్యా ఇప్పుడు లేరు. రాధమ్మ తమాల వృక్షంక్రింద తపస్సు చేసుకుంటూ ఒకనాడు మాయమై పోయింది. అప్పటినుంచి ఆమె జాడేలేదు. తన చిన్ననాటి చెలికత్తె లెవరూ లేరు. లలిత. చంద్రిక అందరూ పోయినారు.

తనూ పోయేదే కాని. దొర వచ్చేదాకా వేచివుంటానంది మరి. ఇహ ఈ ప్రాణాల్ని ఎండిన వెదురు పొదలాటి శరీరంలో నిలపటం తనవల్ల కావటంలేదు.

"దొరా ! పారిజాత సుమమాల జీవన సూత్రంవించి రాలిపోబోతున్నది. ఇన్నాళ్లు కన్నీళ్ళచల్లి హృదయంలో దాచాను. కాని ఇప్పుడు కన్నీళ్ళు లేవు. గుండెకూడా ఎండి పోయింది" అనుకుంది ఆ వృద్ధురాలు.

తన యీ దీర్ఘ వియోగంలో కృష్ణుడిని గురించి చాలా కధలు వింటూ వచ్చింది. ఇప్పుడాయన రాజ రాజేశ్వరుడట. మొన్నా మధ్య ఎవరి కూతుర్నో మనమడు అనిరుద్ధుడు ప్రేమించి చిక్కుల్లో పడితే. విడిపించాడట. ఆయనకి మనుమలూ. మనుమరాళ్ళు రాజ్యం. కీర్తి అన్నీ వున్నయ్. తనకి అవన్నీ లేవు కాని. ఆయన మాత్రం వున్నాడు.

ఆయన్ని భగవానుడంటున్నారట అందరూ.

తన చిన్ననాటి ప్రేమికుడు భగవానుడై తనని ఉద్ధరిస్తాడా ?

"కృష్ణా ! భగవానుడివా నువ్వు ?" తనలోతనే నవ్వుకుంది ఆమె.

ఆయన ప్రేమకధలు కూడా చాలా విన్నది....శ్రీత్వం ఆయన్ని ప్రేమించి తనని తాను అర్పించుకుంది.

"ఇన్ని సంవత్సరాల్లో ఒక్కసారీ కనిపించని మనోహరుడి కోసం ఎదురు చూస్తానిహ" అనుకుంది ఆమె.

చిత్రం భగవంతుడూ మనోహరుడుగానే కనిపిస్తున్నాడు.

కళ్ళు తెరిచింది ఆమె. గుడ్డివెన్నెల పరుచుకుంది. ఏదో తెర తీస్తున్నట్టుగా ఉంది తనలో.

ఆ శీతాకాలపు చిరుచలిలో ఒంటిగా కూర్చున్న ఆ వృద్ధురాలికి తన జీవితం జ్ఞాపకం వచ్చింది. అది కృష్ణుడిలో అంతర్భాగం - మధురవేదనా భరితమైన ఒకనాటి అనుభూతులు. అనుభవశూన్యమైన ఆనాటితన యౌవన నికుంజంలో ఏదో అస్పష్ట మనోహరమైన వంశీనాదం....తనని అననుభూతమైన జీవన ప్రాంగణంనుంచి పడత్రోసిన ఒక మనోహరమైన ప్రేమ ప్రవాహం తను కృష్ణుడిగా అయిపోయినది.

ఆమె అంతరాత్మలో అవర్ణనీయమైన ఒక మాదకత పొటమరించింది. ఇంతలో విలక్షణమూ. ఆనందమయమూ అయిన ఆమె భావలోకం ఇంద్రజాలంలా కరిగిపోయింది.

"దొరా ! నీవు నా జీవితాన్ని రెండుగా చీల్చివేశావు" అనుకుంది ఆమె.

ఆమె మనస్సును బాల్య ప్రేమికుని దివ్యరూపం తేజఃపుంజంలా ఆక్రమించుకుంటున్నది. కొంతసేపటివరకూ ఆమె ఆలోచనా ప్రవాహం కొండవాగులా పరిగెడుతూ అడ్డు పడుతున్న రాళ్ళను నెట్టివేస్తూ - ఆ ఉద్దండ ప్రయత్నంలో విఫలమవుతూ - తన వేగానికి తనే విసుపోతూ ఆ రాళ్ళమీదనే పడి ఆశ్రాంతమైన ఆక్రందనం ప్రారంభించింది.

ఆమె ఆక్రందనానికి ఒకటే రాగం. ఆమె హృదయానికి ఒకటే లయ. ఆమె జీవన రాగానికి ఒకటే స్వరం.

"దొరా ! దొరా !"


"నీరజా"

....

"నీరజా"

"దొ....దొరా....వ....చ్చావా ?"

ఆనందంతో మాట్లాడలేని ఆవృద్ధురాల్ని తొడమీదికి తీసికొన్న రాజ రాజేశ్వర మూర్తికి వెదురుపొద తలవంచింది.



మెల్లిగా కళ్ళుతెరచి అస్పష్టంగా అంది నీరజ.

"దొరా ! పారిజాత సుమమాల వాడి పోతున్నది" ఆమెను మెల్లిగా తన పెదవులతో స్పృశించాడు. ఆ వృద్ధ సుందర గంభీరమూర్తి శ్రీకృష్ణ భగవానుడు.

తన బాల్య ప్రేమికురాలు. భగ్నతపస్విని నీరజ అతని సర్వహృదయంలోనూ నిండి వున్నది ఆ క్షణంలో.

"దొ....రా....వర....మియ్య....వా !"

"కోరుకో నీరజా"

"రెండు వరాలు....కావాలి....దొరా"

"సరే"

"జీవితం అంటే ఏమిటి !" తన జీర్ణ హస్తాలు ఆయన మెడకి పెనవేసి అడిగింది నీరజ....

నవ్వాడు ఆయన.

"భగవంతుడుగా సమాధానం చెప్పు దొరా. నాయీ జీవితానికి ప్రయోజనమేమిటి?"

"మనుష్య జీవితం అనేక సంస్కారాలతో నిండి వుంటుంది. మానవుడు చేసే అసంఖ్యాక క్రియల్ని లెక్కపెట్టడం ప్రారంభిస్తే కాలవ్యయం అవుతుంది— తినడం, త్రాగడం, దేహవాంఛల్ని తీర్చుకోడం మొదలైన శరీరావసరక్రియలే కాకుండా — రకరకాల స్వప్నాలు, సుఖ దుఃఖాలు, రాగద్వేషాలు, మానావమానాలు మొదలైన ఎన్నో మానసిక క్రియలు కూడా అవన్నీ పెనవేసుకుని వుంటాయి. అతని మనస్సుమీద ఈ పనులు తమతమ సంస్కారాన్ని బట్టి అంకిత మవుతూ వుంటాయి. జీవితమంటే ఏమిటి అనే ప్రశ్నకు ఈ సంస్కార సంచయమే జీవితమని నా సమాధానం."

భగవంతుడి సమాధానం ఆమె ఎంత వరకు తృప్తి పరచిందో గాని. "దొరా.... మరో కోరిక. నీ వంశీమోహన సంగీతంతో నాకు జోల పాడవూ !" అన్నది నీరజ.

ఆ కోరికకి అర్థమేమిటో ఆయనకి తెలుసు. ఈ మహాతపస్విని మహాప్రస్థానానికి అది నాంది. కాని తను మురళిని తేలేదు.

"మురళి లేదు నీరజా"

చివరిమెరుపులాటి చిరునవ్వుతో సమాధానం ఇచ్చింది నీరజ.

"వంశీకుంజం పక్కనే వుందిగా దొరా!

మొదటిసారి మనిద్దరి పరిచయం ఇక్కడే. చివరిసారి మనిద్దరి కలయికా ఇక్కడే"

గానం ప్రారంభమయింది. గీతాశ్లోకాల్లా. ప్రణవ ప్రవాహంలా. ప్రణయ తరంగిణిలా నినదిస్తున్న ఆ గీతానికి అర్థం ఇలా వినిపిస్తున్నది.

"ఎవరికి ప్రపంచంలో ఎవరితోనూ వైరంలేదో, ఎవరు తటస్థుడుగా వుండి, నిరపేక్షగా జీవితం గడుపుతాడో, ఎవరు తను చేసిన దానినంతటినీ నాకే సమర్పించి క్షమాశీలుడూ, నిస్సంగుడూ, ప్రేమమయుడూ అవుతాడో అతడే నేను"


ఆ మహాగానం చివరి స్వరం తరువాత మురళిని కిందపెట్టి, నిద్రించిన నీరజ తలని నేలమీద వుంచి నిలబడిన భగవంతుడి కళ్ళ నుంచి రెండు కన్నీటి బొట్లు రాలి ఆ వృద్ధురాలి నుదుటిని తడిపినయ్. ఏదో ఒక దీపకళిక ఆమె నుదుటినుంచి లేచి ఆయనలో ఐక్యమయింది. ఈ చిర విరహిణి వియోగానికి కృష్ణభగవానుడు అశ్రుతర్పణ చేసి అక్కడినుంచి వెళ్ళిపోయాడు. ఆనాటి నుంచీ ఆయన మురళిని ముట్టుకోలేదు.... మసువాడు ప్రేమసౌరభాల పారిజాత సుమరాశి కనిపించింది నీరజకి బదులు అక్కడ.

అందుకే ఇప్పటికీ నీరవ నిశీధిలో వెదురు పొదలు కృష్ణవియోగానికి రోదిస్తూ వుంటయ్. వంశీకుంజం నాటికీ నేటికీ కృష్ణ స్పర్శకోసం వేచివుంది ఒక్కసారి. ఒక్కసారి మాత్రమే ఈ లోకంలో తిరిగి వేణుగీతం వినిపించదా అనే ఆశతో ప్రాణాల్ని నిలుపుకుని నిరీక్షిస్తున్నది వంశీకుంజం. ●





"స్త్రీల్లో ఆ తాండవాలూ అవీ ఒద్దు!!" కన్నయ్యా అంటే వింటావా ?!!



రాధా విలాపము

పద్మిని

కృష్ణా !
శ్రీకృష్ణా ! ఛీకృష్ణా !
రాధా నిరాకరిష్ణా
నా యుష్ణాత్మకు తీయని
సుధ నీయని

మృగ తృష్ణ
రూపమ్మా ! ఓయీ కృష్ణా !

నాథా
రారాదా ! మర్యాదా ?
నీ కోసరమ్మ కాదా
ఈ రాధా హృది మండుట,
పడుచుండుట

కడుబాధ,
ఓ మాధవ ఓయీ నాథా !

స్వామీ !
నా స్వామీ ! రావేమీ ?
నాతో సుఖమ్మగామీ
రీ భూమిజము నీడను
సుఖ క్రీడను



చేరేమీ ?
ఓ మోహన! ఓయీ స్వామి !

రాజా !
నా రాజా ! ఉత్తేజా !
సమ్యగ్వదన సరోజా !
చేతోజాత సుమాయ ధు
నికి చేయుదు

మురహూజ
ఓ సుందర ! ఓయీ రాజా !

దేవా !
నీ సేవాశ్రీ నీవా ?
నీ చిత్తమందు గ్రావా
మయభావాల్విడ వేలర
నన్నేలర

ఇకనీవ
ఓ కేశవ ! ఓయీ దేవా !



గోపిక

ఆచంట జానకిరామ్

శ్రీకృష్ణునికి తలనొప్పి వచ్చింది.

భాద్రపద శుద్ధ త్రయోదశీ సోమవారము ఉదయము ఎనిమిది గంటలకు రుక్మిణీదేవి అంతఃపురము నుంచి సత్యభామాదేవి నగరుకు విచ్చేసిన శ్రీకృష్ణునికి అరగంటలో విపరీతపు తలనొప్పి వచ్చింది.

అభ్యంగన స్నానానికి అన్నీ అమరి ఉన్నాయి. బంగారపు పువ్వులు తాపిన వెండి ముక్కాలి పీటపైన శ్రీకృష్ణుడు ఆసీనుడై వున్నాడు. ఎదుట కొంచెము దూరముగా ఉన్న అటువంటి పీటపైనవే సత్యాదేవి కూర్చొని చూస్తోంది ఈమాటా ఆమాటా మాట్లాడుతూ. శ్రీకృష్ణుడు విసరిన ఏదో ఛలోక్తికి సత్యభామ పకపకా నవ్వింది కూడాను.

నవ్వితే సత్య బుగ్గలు సొట్టలు పడతాయి. అటువంటప్పుడు అందాలు విరబూస్తే ఆమె ముఖమును చూస్తూ ముల్లోకాలనే మరచి పోతాడు శ్రీకృష్ణుడు. ఆమెకేసే రెప్ప వాల్చక చూస్తున్నాడు శ్రీకృష్ణుడు. ముఖాన చిరునవ్వు తాండవిస్తూంది.

పరిచారిక సులోచన శ్రీకృష్ణుని నడినెత్తిని గోరువెచ్చని సంపెంగనూనె ఉంచి, తన మెత్తని అరచేతులతో మృదువుగా తడుమ నారంభించింది. శ్రీకృష్ణునికి తలంటి పొయ్యడము సులోచనకు చాలా ఇష్టము. అదొక గొప్ప అదృష్టముగా భావిస్తుంది ఆమె. అతనికి ఆమె చేత తలంటించుకోడము మహా ప్రీతి. ఆమె పెద్ద కళ్ళల్లోకి సూటిగా చూస్తూ, ఆమె చూపులను కట్టివేస్తాడు కొంటెగా అప్పుడప్పుడు శ్రీకృష్ణుడు. ఆ నిమిషము ఏమైపోతుందో ఆమె ! కాలమే ఆగిపోయినట్టని పిస్తుంది ఆమెకు అతనలా చూస్తే. తన సర్వాన్నీ శ్రీకృష్ణునికి అర్పించి వేయాలని ఉంటుంది అటువంటప్పుడు ఆమెకు.

కాని, ఈరోజు తన తలపైన ఆమె యి తాకినదో లేదో 'అబ్బ !' అంటూ ఆక్రందించాడు శ్రీకృష్ణుడు.

సత్య త్రుళ్ళి పడింది. సులోచన బెదిరి పోయింది.

"అబ్బ ! తలనొప్పి ! తలనొప్పి ! !" అంటూ రెండుచేతులతో తల గట్టిగా అదిమి పట్టుకున్నాడు శ్రీకృష్ణుడు.

చుట్టూ ఉన్న పరిజనము దిగ్భ్రాంతులై పోయారు. గొజ్జగి నీరు అందించే గోమతి వెర్రిగా చూస్తోంది. కస్తూరి పసుపూ శ్రీచందనమూ కలిపిన మున్నిపిండి పళ్ళెములో పెట్టుకొని బొమ్మలా నిలచిపోయింది మజాత.

"అబ్బా ! భరింపలేకుండా ఉన్నాను ఈ తలపోటును" అన్నాడు శ్రీకృష్ణుడు ఇంకా బాధపడుతూ.

అప్పుడు సత్య లేని ధైర్యం తెచ్చుకొని, సులోచనకు కనుసన్నచేయగా, ఎలాగో అలా చప్పున పూర్తిచేశారు శ్రీకృష్ణుని అభ్యంగన స్నానము. అంతసేపూ అతను బాధపడుతూనే ఉన్నాడు పాపము.

అగరు సాంబ్రాణి ధూపాలతో అతని దీర్ఘశిరోజాలను తడి ఆర్చింది అమృతవల్లి. తరువాత అతనిని మెల్లగా పర్యంకముపైకి జేర్చి, పరిచారికలను పంపించివేసి వట్టివేళ్ళ విసనకర్రతో విసురుతూ ప్రక్కనే కూర్చుంది సత్య.

కళ్ళు గట్టిగా మూసుకుని మూలుగుతూ బాధపడుతున్నాడు శ్రీకృష్ణుడు.

సత్య మెల్లగా అతని కణతలను నిమురుతూ అన్నది "ఎలా వచ్చిందో ఈ మాయ తలనొప్పి ! ఏమి తిన్నారో అక్కడ ! !" అని.

వంతు ప్రకారము శుక్ర, శని, ఆది వారాలు రుక్మిణీదేవి ఇంట గడిపి వచ్చాడు శ్రీకృష్ణుడు. సోమ, మంగళ, బుధ సత్యభామ అంతఃపురాన ఉంటాడు అతను. గురువారాలు, ఒక గురువారము మిత్రవింద ఇంటా, ఒక గురువారము జాంబవతి ఇంట. ఇలా మిగిలినవారి వంతున్నూ. ఒక మోస్తరు శాంతియుత సహజీవనము కోసము అమరినవి ఈ ఏర్పాటు.

కాని, వచ్చిరావడముతోనే ఈ తలనొప్పి ఏమిటి శ్రీకృష్ణునికి !

బయట ఎవరో మెల్లిగా దగ్గారు.

ఎవరు ? అన్నది సత్య.

సులోచన తోడ్కొనిరాగా రాజవైద్యుడు లోనికి వచ్చాడు. నాడి చూచి, తల పంకించి ఒక క్షణం తీవ్రంగా ఆలోచించి "నే వెళ్ళి మందు పంపుతాను, అల్లపు రసంతో ఇప్పించండి. ఈపూట ఆహారం ఏమీ ఇయ్యవద్దు" అని సెలవు తీసుకున్నాడు రాజవైద్యుడు.

కాని అతను పంపిన మందు పని చెయ్యలేదు. ఆ తర్వాత అంతఃపురంలో ఒకొక్కరూ ఒక్కొక్క మందును చెపుతూ సలహా ఇచ్చారు. ఏదీ పని చెయ్యలేదు. ఇంకా ఎక్కువైంది కూడా బాధ.

సత్య భరించలేకపోయింది ఆ బాధను. ఆమె ముఖం వెలవెలబోయింది.

వృద్ధురాలు మందారమాల ఆ... దీర్ఘాలు తీస్తూ "దృష్టి తగిలింది... లేకపోతే ఇలా ఉన్నట్టుండి ఈ ...



మిటీ ! ఉంటుంది !" అంటూ వసంతపు నీళ్ళతో హారతిచ్చి దృష్టి తీసింది.

కాని తలనొప్పి ఏమీ తగ్గలేదు. మూలుగు అల్లానే ఉంది.

ఆ ప్పుడు రుక్మిణీదేవి పరిచారికలతో ప్రవేశించింది. "ఏమిటీ వింత ! ఉదయము నవ్వుతూ ఉత్సాహంగానే ఉన్నారుగా !" అన్నది ఆమె.

సత్యభామ ఆమెకేసి చూడకుండానే "ఏమినవ్వో. ఏమి ఉత్సాహమో ! చూడ లేకుండా ఉన్నాము బాధను. ఏం తిన్నారో. ఏమిటో !" అన్నది కొంచెం తీవ్రంగానే. రుక్మిణి "ఏం తిన్నారూ ! ఆయనకు పడని పదార్థమువేం పెడతాము మేము మాత్రము"

కళ్ళుమూసుకు పడుకున్న శ్రీకృష్ణునికి ఈ సంభాషణ వినిపిస్తోందో లేదో కాని, అతను గట్టిగా "అబ్బబ్బ :" అన్నాడు.

చిలికి చిలికి గాలివానవుతుంది ఈ ప్రస్తా వన అని కూడా అతనలా అని ఉండ వచ్చును . తలపోటూ ఎక్కువై యుండ వచ్చును.

అతనిని పలుకరించాలని ఎంత ఉన్నా. ఆ కోరికను అణచివేసికొని. గిర్రున తిరిగి వెళ్ళిపోయింది రుక్మిణీదేవి పరిచారికలు త్రోవచూపగా తన అంతఃపురానికి.

త్రోవలో ఏమేమో ఆలోచనలు పెన వేసుకున్నాయి ఆమె మనస్సులో. ఈ పూట కాకపోయినా. రేపటికైనా శ్రీకృష్ణుని తలనొప్పి తగ్గవచ్చును. కాని సత్యభామ అన్నమాట ! శ్రీకృష్ణుడు తన ఇంటినుండి వెళ్ళి వెళ్ళడముతోనే రావాలా ఈ తల నొప్పి. సత్యభామ చెప్పినట్టు అల్లాగే

ఉండిపోతుంది ఎన్నాళ్ళకీను ఇక. సత్య భామ....

రుక్మిణీదేవి అంతఃపురంలో అడుగు పెట్టేసరికి పరిచారిక పద్మలత మనవి చేసింది. "దేవిగారి కోసము ఈ గోపిక కని పెట్టుకుంది" అని.

పొగడచెట్టు నీడను నిలచి ఉన్న గోపిక రుక్మిణీదేవికి నమస్కరించింది.

ఎందుకో ఆమెను చూచీ చూడడముతోనే ఆప్యాయత ముంచుకొచ్చింది రుక్మిణికి.

పొగడ చెట్టుక్రింద చలువరాతి తిన్నె పైన తను కూర్చొని. గోపికను కూర్చో మన్నది రుక్మిణీదేవి. కాని గోపిక నిలబడే ఉండిపోయింది.

గోపిక సహజ సౌందర్యము రుక్మిణికి కన్నుల పండువుగా కనిపించింది. ఆ కోల ముఖమూ. ముఖాన అరకాసంత ఈ దా కుంకుమ బొట్టూ. వయ్యారమైన కొప్పుతో ఆ నల్లని తలకట్టూ. పల్లె ప్రజలు పెట్టుకునే ముక్కెరా. దావిలీలు. వెండి వడ్డాణము. ముద్దులొలికే అర్ధదావ ఆమెకు ఎంతో లావ ణ్యాన్ని ఇచ్చాయి. ఆ గువ్వ కళ్ళచుట్టు చెంగావిచీరె. ఆ చింతపువ్వుల రవికె ఆమె చుట్టూ ఏదో వింత వాతావరణాన్ని కలిపిం చాయి

"గోకులమునుంచేనా నీరాక ?" అన్నది రుక్మిణి ఎంతో స్నేహభావంతో

గోపిక మాట్లాడలేదు కాని. అవును అన్నట్లు తల ఊపింది.

పద్మలత అన్నది. "అయ్యగారిని చూడా లని కనిపెట్టుకుంది" అని.

రుక్మిణీదేవి "అల్లాగా ! ఇవాళ సోమ వారం కాదూ ? శ్రీకృష్ణుడు అక్కడ— అక్కడే వుంటాడని చెప్పలేదా ?"

పద్మలత "చెప్పాను. అక్కడకు వెళ్ళ డానికి భయమనీ దేవిగారు శ్రమ అనుకోక పోతే కూడా తీసుకువెళతారేమోననీ...."

రుక్మిణీదేవికి ఇప్పట్లో మళ్ళా సత్యభామ గడప త్రొక్కాలని లేదు. "నేను ఇప్పుడు రాను" అనబోతూండగా గోపిక తన నిండు కళ్ళతో ఆమెకేసి చూచింది. ఆ చూపుల లోని అమాయకత్వమూ వేడికోలూ ఆమెను క్రమ్మివేశాయి. రానని అనలేకపోయింది.

"సరే ! పూజ ముగించుకు వస్తాను. అంతవరకూ ఈమెకు తోట చూపిస్తూ ఉండు" అని పద్మలతకు పురమాయించి. అంతఃపురములోకి వెళ్ళిపోయింది రుక్మిణీ దేవి.

రుక్మిణి ఇంత చప్పున మళ్ళా వస్తుంది అనుకోలేదు సత్య. కూడా వచ్చిన గోపిక ఆమెకు మరీ ఆశ్చర్యాన్ని కలిగించింది. కాని ఆ ఆశ్చర్యాన్ని పైకి ప్రకటించలేదు సత్యాదేవి.

రుక్మిణీదేవి శ్రీకృష్ణుని సమీపించి మెల్లిగా అన్నది "తలనొప్పి ఎలా ఉంది ? మిమ్మల్ని చూడడానికి గోకులంనుంచి గోపిక వచ్చింది" అని.

నిద్రలో ఉన్నట్టున్న శ్రీకృష్ణుడు పలుక లేదు.

రుక్మిణీదేవి మళ్ళా అన్నది కాస్త గట్టిగా 'గోకులంనుంచి గోపిక వచ్చింది మీకోసం' అని.

"ఆ !" అన్నాడు శ్రీకృష్ణుడు కళ్ళు తెరవకుండానే.

గోపిక ఒక అడుగు ముందుకువేసి, శ్రీకృష్ణునివైపు చూస్తూ మెల్లగా పలుకరించింది "కృష్ణయ్యా !" అంటూ.

ఆ పిలుపు మెరపులా మెరిసింది ఆ గదిలో.

అందరూ విస్తుబోయారు - సత్యభామ మరీను.

రుక్మిణీదేవి చలించిపోయింది ఆ పిలుపులోని ఆర్ద్రతకు.

మళ్ళా పిలచింది గోపిక 'కృష్ణయ్యా!' అని.

శ్రీకృష్ణుడు కళ్ళుతెరచి చూచాడు.

గోపికను గుర్తించాడో లేదో కాని.అతని ముఖాన లేత చిరునవ్వు అంకురించింది. గోపికకేసి ఏకదీక్షగా చూచాడు శ్రీకృష్ణుడు.


ఒక్క క్షణం వారి చూపులు కలిశాయి. గోపిక తల వంచుకుంది.

కృష్ణుడు లేచి కూర్చున్నాడు.

సత్య చప్పున అతని ప్రక్కకు చేరి. ఇరువైపులా దిండ్లను సరిజేసి. అతని ఎడమ వైపున దగ్గరగా నిలుచుంది.

గోపిక తన పైట కొంగులో కట్టిన చిన్న మూటను విప్పి.దోసెడు అల్లనేరేడు పండ్లను ఉంచింది కృష్ణుని దోసిలిలో "నీకు అల్లనేరేడు పళ్ళు చాలా ఇష్టంగా" అంటూ.

సత్యభామ చూచింది. తమ తోటలో పండ్లకంటే బాగున్నాయి ఈ పండ్లు. తనే స్వయంగా కృష్ణునికి అల్లనేరేడు పండ్లను తినిపించడం జ్ఞాపకం చేసుకుంటూ గోపికను ప్రశ్నించినది సత్యాదేవి "గోకులము నుంచే



తెచ్చావా ఈ పండ్లు !" అని.

"లేదండి. ఈ ఊళ్లోనే మా మేనమామ తోటలోవండి. మా అక్కను ఇక్కడే ఇచ్చామండి. అక్కను చూచి వెళదామని వచ్చి. కృష్ణయ్యకు అల్లనేరేడు పళ్ళు ఇష్టమని తీసుకొచ్చానండి" అన్నది గోపిక అమాయకంగా.

ఈ సంభాషణ జరుగుతూండగా అప్పుడే నాలుగైదు పండ్లు తినివేశాడు శ్రీకృష్ణుడు.

అతని ముఖము వింతగా వెలుగుతుంది.

కళ్ళు ప్రకాశిస్తూన్నాయి.

[illegible]మను నిమిషము గట్టిగా నవ్వాడు శ్రీకృష్ణుడు - ఏదో జ్ఞాపకంవచ్చి కాబోలు.

ఆ నవ్వుకు కనక కంకణాలలోని చిలుకలన్నీ ఒక్కసారి అరచాయి "అక్కా ! అక్కా ! !" అంటూ.

పరిచారికలతో పందిరి బయలుదేరింది. ఒకొక్కరూ ఒకొక్క పనిమీద వరుగెత్త సాగారు.

అప్పుడన్నది సత్య రుక్మిణిని ఉద్దేశించి "ఇంతసేపూ నిలుచునే ఉండిపోయారు అక్కా.. కూర్చోరూ !" అని కనక పీఠము అమర్చింది. గోపికకూ సముచితమైన ఆసనమును చూపింది. కాని గోపిక తిన్నగా వెళ్ళి కృష్ణుని పాదాలవద్ద చతికిలబడి మెల్లగా అతని పాదముల నొత్తసాగింది.

శ్రీకృష్ణుడు పరమానందము పొందుతున్నారని సత్యకూ తెలుసు. రుక్మిణికీ తెలుసు.

శ్రీకృష్ణుడు సత్యకేసి చూశాడు. అతనికి దాహమేసింది అని గ్రహించి. కలకండా ఏలకపొడుమూ నిమ్మరసమూ కలిపి చేసిన పానకమును వెండిగిన్నెలో అందించబోయింది అతని పెదవులకు సత్య-గిన్నెను అంది పుచ్చుకొని. మెల్లగా చప్పరిస్తూ త్రాగసాగారు శ్రీకృష్ణుడు. గోపిక తలయెత్తి అతనికేసి చూస్తోంది అదేపనిగా.


"జ్ఞాపకమున్నదా. ఒకరోజున అల్లనేరేడు చెట్టుక్రింద నిలచి నీవు వేణువు ఊదుతున్నావు. నేను పరుగు పరుగున నీవేపు వచ్చాను. ముల్లు గ్రుచ్చుకు క్రింద పడిపోయాను. వేణువు నాపి నా దగ్గరకు వచ్చి. నా కాలిలో ముల్లు తీశావు జ్ఞాపకముందా !" అని ప్రశ్నించింది గోపిక.

శ్రీకృష్ణుడు చిరునవ్వు నవ్వాడు. ముల్లు విషయము అతనికి జ్ఞాపకమున్నట్లు పైకి

● "సత్యా ! రథం సిద్ధంగావుంది. త్వరగా తెమలాలి" కృష్ణుడు గావుకేక పెట్టాడు.

"వచ్చె వచ్చె" అని సత్యభామ సమాధాన మిచ్చింది.

ఆవిడ ముస్తాబు పూర్తి చేసుకుని అంతఃపురంలోంచి అడుగిడి [illegible] సరికి హాల్లో ఎవరో నల్లటాయన మాటూ. బూటూ వేసుకుని [illegible] సత్యభామ హడలిపోయి వాకిట్లోకి పరిగెత్తింది. స్టడీ టేకర్ [illegible]



ప్రకటింపలేదు. కాని ఆ పూర్వస్మృతి అత నికి అపరిమితానందమును కలిగించినదని మాత్రం గ్రహించారు రుక్మిణీదేవీ సత్య భామా కూడా.

కొంతసేపు ఎవ్వరూ మాట్లాడలేదు.

కాస్సేపయాక సత్యభామ గోపిక నుద్దే శించి అన్నది "అమ్మా! గోపికా!! నీమూలాన శ్రీకృష్ణులవారికి ఆరోగ్యము చేకూరినది. నీ ఋణము ఎలా తీర్చుకోము మేము?" అని.

గోపికకు ఈ మాటలు అర్థమైనట్టు లేదు.

సత్యాదేవి మళ్ళా అడిగింది "నీకేమి కావాలో కోరుకో! ఏదైనా సరే. సంతోష ముతో ఇస్తాము. నీ మేలు ఎన్నటికీ మరువ లేము!" అని.

గోపికకు ఏమనాలో తెలియలేదు.

అప్పుడు రుక్మిణీదేవి లేచి వచ్చి, గోపిక చేతిని తన చేతిలోకి తీసుకొని ఆప్యాయత వెల్లివారగా "సత్యాదేవికి ఏపైన అనుగ్రహం కలిగింది. నిన్ను చూడకముందు వారు, భరింపలేని తలనొప్పితో బాధపడుతున్నారు ఇప్పుడు చూడు. కోరుకో నీకేమి కావాలో కోరుకో! మేమంతా సంతోషిస్తాము" అని బుజ్జగించింది.

గోపిక నిలబడి శ్రీకృష్ణుని ఉద్దేశించి అన్నది "ఒక్కసారి నీ వేణువును వినాలని ఉన్నది కృష్ణయ్యా!" అని.

అందరూ ఆశ్చర్యపోయారు. సత్య మరీను.

కాని వెంటనే తేరుకుని "ఎవరక్కడ!"

అంటూ పరిచారికను పిలిచి వేణువును తెప్పించింది సత్యాదేవి.

ఎన్నాళ్ళయినదో శ్రీకృష్ణుడు వేణువు నూది. పట్టుకుచ్చులు సరిజేసి, అందించింది సత్య వేణువును శ్రీకృష్ణునకు.

ఒక్కసారి రుక్మిణివైపు చూచి కృష్ణుడు వేణువు నూదనారంభించారు.

కొద్దిక్షణాలలో వేణునాదము కెరటాలు కెరటాలుగా వెల్లువ కాజొచ్చినది.

శ్రీకృష్ణుడు కళ్ళుమూసుకొని రాగవాహి నిలో లీనమైపోసాగాడు.

కళ్ళు మూసుకుని వింటూన్న గోపిక కనుకొలకుల నుండి ఇందుప గింజలంత లేసి కన్నీటి బొట్లు రాలినవి.

వేణునాద మతిశయించిన కొలదీ గోపిక కన్నీరు ధారలు ధారలు [illegible].

శ్రీకృష్ణుడు తన్మయుడై ఆలాపిస్తున్నాడు దివ్యవేణువును.


గంగాయమునా సదృశమైనది! గోపిక కన్నీటి ప్రవాహము.

రుక్మిణి గోపిక ప్రక్కన నిలచి, తనకుడి చేతినిగోపికకుడిభుజముపైకి పోనిచ్చిఆమెను దగ్గరకు తీసుకొని గట్టిగా హత్తుకున్నది. ఏదోవింత ఆవేశముతో పరవశురాలైపోయి. సత్య శ్రీకృష్ణుని గట్టిగా కౌగలించుకుంది.

సత్య కౌగిలిలో ఇమిడిపోయిన కృష్ణుడు విశ్వమోహనమైన మురళిని మ్రోయిస్తూనే వున్నాడు ఇప్పటికీను, ఎప్పటికీను! గోపిక పుణ్యమాని!

గోపిక పుణ్యమాని!!





"శ్రీకృష్ణుడు. జన్మించిన దెక్కడ ?" అన్నారు మధురలో.

మావారు. పూర్వకమే ముందు "మా బంద రులో—

అన్నారు - బందరులో. గొడుగుపేటలో గొల్లగూడెంలో -

అప్పటి వర్కారువారికి యిప్పటి ప్రత్యేక ఆపామంకున్నటువంటి చారిత్రాత్మక పరిజ్ఞానం. ప్రగతిశీలం. మన్మూగాలేని కారణాలో ఏమో. గొల్లవారిని యాదవులను చేయకుండా. వారంతకుముందు తర తరాలుగా బ్రతుకుతున్న తీరునే బ్రతకనిచ్చారు

ఆ గొల్లగూడెంలో. ఓ తగుపాటి గుడిసెలో. ఓ వెర్రిగొల్లాడి కడుపున. అప్పటికి పది పద్దెనిమిదేళ్ళవాడు, ఓ ఆడపిల్ల పుట్టింది: తెలివితేటల్లో వాళ్ళ అయ్యే. మెరుగనిపించింది. పిల్ల చిలకలాగుండేది. పొద్దస్తమానం నవ్వుతూ ఉండేది; ఉదాపికికోనవ్వు నవ్వేది. దీన్ని చూసి. తీరుబడి ఉన్నప్పుడల్లా వీళ్ళ అయ్య నవ్వేవాడు. ఆనవ్వు ఆ నోటా ఆ నోటా. కమ్ముకుపోయేది. ముప్పొద్దులా, గూడెంలంతా ఆనవ్వులు మాపేటలోవాళ్ళకి గుమ్మపాలు:

వాళ్ళఅయ్య. పేరు చెన్నయ్య. చెన్నగాడంటేకాని. తెలియదు. మనిషి మాంచి ఉత్సాహంగా ఉండేవాడు. చేతికందినంత మేరా నామాలు పెట్టుకునేవాడు: నవ్వుగా. కంటి పోయి ఉండేవాడు. మెత్తగా మాట్లాడేవాడు.

అప్పటికే దేశవ్యాప్తమై ఉంటున్నా. పాలల్లో నీళ్ళుకలిపే ప్రక్రియ వీళ్ళ అజ్ఞానం కావడంతో, తెలిసిరాలేదు. వాళ్ల పెండినా. మేంపుచ్చుకున్నా అవి నిఖరాగా పాలే. అలాటి పాలు పుచ్చుకున్నవాళ్ళ పాలిట దైవం ఎందుకుండడంట ?

యీ చెన్నగాడు. మద్దులు చెప్పడంలో మొనగాడు. వారినోరు క్షణం ఊరుకుండేది కాదు. ఎప్పుడూ కృష్ణునిపేరు రాపాడుతూనే ఉండేవాడు. అడగనివారిది పాపం. కృష్ణలీలలు విప్పి. తలకెత్తేవాడు ఎదుట. వినేందుకు మనిషిలేడో. ఏమంటేదానికి చెట్టైనా పుట్టైనాసరే. కృష్ణకథామృతం. ఉగ్గుపట్టేవాడు. విన్నవన్నానే !

వారికూతురు. ముత్తెం (వాడిని. "వాడు" అనడం. ఏడుకొండల వాడిని. "వాడు" అన్నట్టే. కాని, నవ్వుపట్టం వంటబట్టిన వాడిన తలబిరుసుతనం కాదు.) అందరూ. ముత్తెమంటే ముత్తెం అనేవారు.... పెట్టింది పేరు యశోద అయినా....

పిల్లకు యీడొచ్చి. మిటారింపొచ్చింది. వచ్చినా. తనమానాన. నవ్వుల్లో పడితుండేది కాని. ఆనవ్వు వాయిగించాలనుకాలేదు. ఆనవాయితీగా. ఓరచూపులు చూచే ఏమగరాయడు కాని. ముత్తెంవంక- వరకాయించి చూసిన పాపాన పోంచే: అనువిషని పరకాయించి చూడటానికి ఎవరికి తరం ?

కాని ఎవరికి అలవికానిపని. ముత్యానికి అతిసులువు. అదేమిటంటారా: పిట్ట మధ్యాహ్నం. రెండుజాముల వేళకు పిరంగివేసే వేళ, ఆరుబయట నిలుచుని. మాంచి భగభగమండేవంక. ఒక్క అరఘడియపాటు చూసేది. అది. ఎవరితరం? మొగాడికి ఎండ కొట్టేది కాదు. పిల్లని కమగందేదికాదు. అంతసేపూ పిడతలోపున్నట్టే. ఆచూపుచల్లగా ఉండేది.

ఆ యేడు పిల్లకు మనువు చేద్దామనుకున్నారు. కులపువాళ్ళందరూ కలిసి. చెన్నగారికి. యింటిపోరి. శోక్యం ఎన్నడూ లేదు. వారిపెళ్ళాం లక్ష్మి. నవాలమూ దిద్దుకుపోయేది. దాని తమ్ముడి కొడుకోవాడున్నాడు. వీళ్ళ మందలోనే పెరిగేవాడు. పోట్లగిత్తలాంటివాడు. వారికేదో దబ్బు ఎర పెట్టి. అమూతు ముత్యాన్నేయించేద్దామనుకున్నారు. దాంతో ఆమొక్కు తీరిపోతుందనుకున్నారు. యిలా అనుకుంటూన్న సమయంలో. ముత్యానికి జెంపనలింది. మొదట్లో రెండు మూడు మాసాల పాటు ఎవళ్ళూ పట్టించుకోలేదు. ఆ తరువాతనైనా. పిల్లని వెంపల తేరడం లేదో. యేదో కట్టుతేలిందని. చేతనైనమందూ మాకూవాడి చూశారు. వాటికేం గుణమియ్యకపోగా, అనాటికానాడు మనువు తేలుకుంటూ రావడంతో. పిల్లది పిక్కోళ్ళుకున్నదని. రూఢిగా తేలిపోయింది.

ఏమిటీమాయ అనుకున్నారేకాని. ఎవరూ వంకబెట్టినా ? అందరూ ముక్కుమీద వేసుకున్నవేలు దించకముందే ఆయిదోమాసం వెళ్ళింది. వెన్నెలవ మసనైంది. ఆరోమాసంవచ్చింది. నెల్లాళ్ళపాటు కేవలం మీగడతప్ప మరోవాటి నోటబెట్టలేయిహ. వేవిళ్ళు. అనపోసాలూ. ఓకిలింపులూ. అవా అరా వెరలు వింటినాయ్. కృష్ణాష్టమి దగ్గిర పడుతూంది: మాసు పొద్దులు. మూగనొప్పులు వచ్చి నిలిచిపోయినాయ్. వందగరేవనగా. అనాడంతా. పిల్లని మనలో లేదు. ఏదురుద పట్టుకున్నా ఎగిరిపడేది: ఓవళానికి. తెప్పున తేకపెట్టి. సొమ్మసిలిపోయింది. ఒక్కక్షణం అలాగే మాటా పలుకూ. కదలికా మెదలికా. లేకుండా పడి ఉన్నదల్లా పుట్టినబిడ్డ, పోరెత్తుతూన్నట్టు అలాగుక్కపట్టి. కన్నా కన్నా! అంటూ. మళ్ళీ నవ్వులోపడ్డని. పిల్లవాడు ప్రాకుతూంటే వాడివెంటపడి తానూ ప్రాకేది. తారంగంవేసేది: కాళ్ళగజ్జెలు కట్టేది. అలా గాలితో ఆడుకుంటూన్నా. కృష్ణుడు. దాని కళ్లెదుట ఉన్నట్టే. పిల్లవాడికి చిందులు ద్రొక్కే యీడొచ్చినట్టుంది. ముత్తెం. కాళ్ళకు గజ్జలు గట్టుకుని. ఉన్నట్టుండి చిన్న ఓ చిందు వేస్తూంటేను. పిల్లవాడు. చేతికందకుండా పారిపోతే ఎక్కడెక్కడికో తరుముకుపోయి. ఎక్కడో వెదకి పట్టుకుని. బుజ్జగిస్తూ. యింటికి తీసుకువచ్చేది. ఎలా కాన్పేను చెన్నవేసుకుని. మరోనాస్నేహ బుజాన ఎక్కించుకుని: అలా ఒక్క ఏ... పాట సాగింది. ఆ చిక్కలాటలు... ఉన్న మనుష్యులు. ... గూడెంకాడ ...

పెరుగుతూన్న కానరానిపాపదు. సయాం తమవాడే. అనిపించింది. చూద నోచిన నేత్రాలు జోలలుపాడగా. మౌనంగా. ప్రమాగమ్నగా జేకొట్టంగా. సాలు తిరిగింది. యిహ. కృష్ణాష్టమిరోజులు. ముత్యం ఉన్నట్టుంది. తొలినాటికి మన్నాదుకల్లా. పడుచు పిల్లల్లా. పండుముత్తైదువైపోయింది. చిన్నప్పటి అనేవళం. తగ్గలేదుపరికదా. అదో తీరు,విగారిం పొచ్చిందా మొగానికి: అయితే వేం. ఈక్షణానచూస్తే. వెయ్యేళ్ళకు ముందు పుట్టిందా అన్నట్టుండేది. మరోక్షణాన అప్పుదే ఉయ్యాలలూగి నిదురలేచిన పసిపాపవతు: కాని. ఏవేళప్పుదు. ఏకళనున్నా. మనిషికి ఒక్కటేకళ. పున్నమినాదు. నెల పొడిచినట్లు:

ఆ పండుగల్లో. ఉట్టి కొట్టడం అనేది_. అనాదిగా వస్తూవున్న వేడుకే: వేడుకంటే. ఎదుటి వాళ్ళకు చూడ వేడుకే గాని. నిజానికి అవంతు ఓ మిడిమేళం.

అప్పట్లో ఏం జరిగేదంటే___

ఆ కులంవాళ్ళు. నదికారువాళ్ళు వలుగురూ చేరి. ఒళ్ళుతెలియని పాటానికి కదుపు వింపుకుని- తూలుతూ. తూగుతూ అగుగేయ లోయినప్పుదల్లా లెక్కతప్పి. క్రమం తప్పి. బెడిసివడి పక్కవాడి మీదికి చిందేస్తూ___ వుండుండి గాలిలోకి ఎగిరి పిల్లిమంతరం వేస్తూ. వుట్టికట్టిన చోట జేరి, వల్లమాలిన గందరగోళం చేసేవారు. కొంత. సేపటికి. ముందటి ఆ ఎక్కు దిగిపోవడంతో- మనుషులు నిదానంలో పడి. రోసాలు పుట్టుకొచ్చి ఎవరికి వారే విద్దెలు చూపించేవాళ్ళు. అప్పుదు మటుకు నిజంగా కనుల పండువే.




ఉట్టి కొట్టదమంటే-పిల్లకాయలు జామ చెట్టున కాయలందుకున్నట్టు కాదు. దానికోలెక్క ఉంది - ఓ పద్ధతివుంది. దానికో పాటుంది-అందుకు తగిన ఆటుంది.

"రేపల్లెవాడలో గోపాలయ్యా!
నువ్వు-మావున్నె మేనయ్య గోవిందయ్యా!
ఉట్టిమీద వున్న చట్టిలోన వెన్న
యిట్టె మాయంజేసె సిట్టీ బుల్లెయ్యా!
చల్ల లమ్మటోతె పాటోరి పిల్లకాయ
బెల్లించి వదుపేసె బెమ్మాండయ్యా!...."

యిలా. చెమ్మ కొడుతూ - (చెమ్మ అంటే. చప్పట) అడుగేస్తూ. పాట పాడుతూ. అపై దరువు. (చెక్క) అందుకుంటారు (చెక్క అంటే మనిషీ మనిషీ- ఎదురై వేసే చేతాళం)

"సిటుకు సిటుకు సిటుకూ
సిక్కని యెన్న సినుకూ-
కొండమీద మొయిలేసి. కొండక్రింద మనకేసి-
సిటాపటా సినుకోసి గోవులన్ని గొల్లమందె-



గోటిమీద గొడుగట్టాదే-కిట్టమ్మ
గొల్లోళ్ళకు దేవుడయ్యాదే!"

దీనితరువాత యిసకు -(అంటే తాళం మరో లెక్కన)

"మేదలోనే పుట్టి. మేనమామనె గొట్టి
తాతకే పట్టంబు గట్టావు రన్నా....
అమ్మోరి పూతకూ అడకూతురు రాగ
అందలం దించావు అరద మెక్కించావు
మన్ను దిన్నా నోట యెన్న దింటావంట
ఎల్లకాలం నీవు బుల్లోదివేనంట....
ఎంత గట్టోదివిర కిట్టయ్యా
నువ్వు ఎంత గడుసోదివిర కిష్టయ్యా!...."

యిలాటివి ఆ సందర్భంలో పాడేవి. పెద్దలు చెప్పిన పాటలూ ఎదాలూ చాలా వున్నాయి. ఎవరికి వచ్చినవి వాళ్ళు పాడుతారు.

పాడటం అంటే - పదమెత్తుకునే పాటగాదు ఒక్కడే ఉంటాదు. తతిమ్మా వాళ్ళు దరువుకు చిందేస్తూ. వంత పాడుతారు.

యిక వుట్టి కొట్టడం — దాని పద్ధతి ఎలా అంటే. ఉట్టి కొట్టే. పిల్లగాళ్ళందరూ. దానికి ముమ్మారు చుట్టూ తిరిగి వచ్చిన తరువాత. ఒక్కొక్కడే ఎగ్గా. మొగ్గా వేసుకుంటూ. (ఎగ్గ అంటే కూచుని కుప్పించడం) వుట్టికి అంగ దూరంలోకి వచ్చిన తరువాత - ముమ్మారు చొప్పున [illegible] మూదొంతుల లెక్కను. ఎగి [illegible] ఎగురుతున్నప్పుడు [illegible] చేస్తూ [illegible]

చేస్తూ, కేరింత లాడుతూ చిమ్మన గొట్టా లతో వసంతం కొడుతూ, ఉంటారు. ఓ చెంపను అంచివల్లే ఉన్న ఉట్టి కాస్తా వి దెగిరేవరికి అది పైకి వెగురుతూంటుంది— (ఎలా? దానికి గిలకేసి గిలక్కు తాడేసి ఓ మనిషి ఎగదీస్తూ దిగదీస్తూ వుంటాడు.)

చివరకు ఎవరో ఒకరు, ఉట్టి కొడ తారు-

అంటే పగుల గొడతారని కాదు. ఎగిరి అందుకుని అవలీలగా క్రిందికి దించుతారు. దుత్తలో ఎంతో కొంత ధనం వుంటుంది. అదిపెట్టి ఊరు మ్మాటు మణగే దాకా అందరూ చిత్తుగా వంతగ చేసుకుని బడలిక తీర్చుకుని వండుకుంటారు.

యిదీ మామూలుగా పరచే వేడుక.

కాని, ఆ యేడు అలా జరగలేదు. ముత్యం చెప్పినట్లు జరిగింది-ఎలా?

పలావతోట ఉట్టి కరతా మనుకున్న తరువాత, అక్కడ కల్లాపి జల్లి, పరకేరి పారేసి అంతమేరా అద్దమల్లే జేసి -

కోపు కోలకి కుంకుమా పసుపూ పెట్టి-

(కోపు కోలంటే, రెండు వచ్చి వెదుళ్ళ మాంచి బవ వున్నవి లోతుగా పాతి తల కట్టు గోపుర మల్లే చెక్కి కట్టి, మయూర గంటకట్టి, అద్దుకమ్మీ వేసి-దానికి పొన్న మండలు కట్టి, దానికి మయం జేసి వుట్టి వేల్లాడ కట్టడం -)

అలా కట్టిన ఉట్టికి ఎనిమిది శేర్ల -

ఉట్టిమీద మూడు దుత్తలు

౨ దుత్తలకు పసుపూసి, సున్నంబూసి కుంకుమ పెట్టి-

పై దుత్తలో వెన్న, కొరిదుత్తలో మీగడ, మరి దుత్తలో పాలు వుంచి ఆ పరుసన దుత్తమీద దుత్త పెట్టి వుట్టికెక్కించి-

చే బ్రాకుడు ముస్వాలు కట్టించగా

వుట్టికొట్టే మనుషులు కులగా, మల్ల రంగా కట్టుచెంగు ని పెచ్చికట్టి, వసుపుకు కావెకట్టి, కాళ్ళకు మువ్వలు గట్టుకుని-ఉట్టికి ఎగరగా-

ఏ మనిషి చేతికి అందితే ఆ మనిషి అట్లానే తెచ్చి, కుంపెద్ద ముందుంచాలి.

అతడు, అలా అందుకున్నవాడి జబ్బకు దాలు బందుకట్టి, పిగలో పెమలి కమ్మి పెట్టగా.

అందుకున్నవారు, దుత్తలోని ప్రసాదంగా అందరికీ పంచిపెట్టాలి.

ఆ నాటినుంచి, మా నాటిదాకా, అంత ముచ్చటగానే అన్నికట్టుబాట్లతోనే ఆవేడుక సాగింది. క్రమంగా అన్ని వర్ణాలవారికీ, అది పండుగే అయింది. మేమందరమున్నా ఒకటో ఆరో ఉట్టికొట్టిన వాళ్ళమే. కోలా కోపూ వేసినవాళ్ళమే. గిరేళ్ళనట్టి, దేవుడి ఉత్సవాల్లో ఊరేగినవాళ్ళమే.

యీవేడుక, ఒక్క మగవాళ్ళకే కాదు, ఆడువారికీ యిష్ట వేడుకే అయింది. కేవలం చూడ వేడుకే కాదు. పాల్గొనింది. మాలాటి కుర్రకారే. కాని, వాళ్ళు మహోత్సవంగా అందుకుపోయినారు.

గొడుగుపేట కంచెపి కోటలో ఉట్టికట్టే వారు. ఓ కారు పిల్లలకు కృష్ణవేషాలు వేయించి, వాళ్ళచేత ఉట్టి కొట్టించేవారు. అప్పట్లో ఊరిలో వేడుకలన్నీ ఒకఎత్తూ, అదిఒకఎత్తుగా ఉండేది. యిప్పుడు, ఆముచ్చటాలేదు మనుషులకావేడుకా తెలియదు.



శ్రీకృష్ణా టెలివిజన్ : "సకలభువనములు చూడర బాబూ!"

యీ వుట్టి కట్టడంలోనూ, రెండువద్ధతులున్నాయి : ఆదిలో దశమినాడు వుట్ల పండుగ. కాని కొంతకాలానికి అష్టమి నాటికే వచ్చింది.

దేవుడూరేగుతూ వస్తూంటే ముందు నడిచేవాళ్ళ అక్కడక్కడ కొప్పుకోలు నాటుతూ ఊరేగింపు చేరవచ్చే దాకా ఉట్టి కొడుతూ ముందుకు సాగిపోతూంటేవాళ్ళ అదే ఎక్కువగా రివాజు, విడిగా, కోపుకోలు పండుగచేసుకోవడం, చాలాతక్కువ.

ఉట్టికొట్టడం సాధారణంగా పొద్దుతిరిగే వేళకేసాగేది. ఓ చెంపను యిది [illegible] సాగుతూండగా మరో చెంపను గరుడకంబం నాటే వాళ్ళు.

దానికి మాప్రాంతాల వాడుకలో ఉన్న పేరేమిటీ! కంబం పదునాలు గంగుళాల కైవారం. పదునాలుగు అడుగుల నిడివిఉన్న పాలమాను. అవలే అతినునుపు. [illegible] యింత వెన్నపూసేవారు. [illegible] గరుడవకి వెక్క [illegible]

ముమ్మారవేళోపున ఎక్కినట్టుగానే దిగి రావాలి: యీవేడుక ప్రొద్దు పోయేదాకా యిలాయిల వెలుతురులో సాగేది.

గరుడకంబం వాల్చగానే, చడ్డీవరుస అది ఏతెల్లవారుఝాముదాకానో అలా సాగు తూనే ఉండేది:

యిలా ఊరిలో తలోమూలా తలోవేడుకా తలకొక వేడుకగా ఉండేది:

సంజెదీపంపెట్టగానే స్వామివారు పొన్న వాహనంమీద ఊరేగుతూవచ్చేవారు: ముందు భోగంమేళం (మా బందరులో స్వామివారి ఊరేగింపుదాకా విందుకూ ఉపాకర్మకైనా ఆకనువిందు హమేషా ఉండితీరవలసిందే) వాళ్ళకి ముందదుగ్గై భజనపాళి. దాణా చడ్డీ చేసేవాళ్ళు. పల్లటీకొట్టేవాళ్ళు, తల్వార్‌సాము చేసేవాళ్ళు. వాళ్ళకిముందు గిరేళ్ళు. మును ముందు పన్నాయి. షనసెట్టు, తాషానౌబత్ వగైరాలూ అందరికీముందు అడుగుగా దేవ కంటి ఓ బ్రాహ్మణ పిచ్చివాడూ:

అప్పటి గిరేళ్ళజట్టు ఎలావుండేదని:

అందరూ ఒకేసైజు మనుషులు (లావూ పన్నం తేడా మినహాయిస్తే) అందరూ ఆ నెమలికన్ను తురాయి పెట్టుకుని లేతపసుపు రంగు కుచ్చితపీలేసుకుని కావి ధోవతులూ కాళ్ళగజ్జలతో ముక్త కంఠాన.

చందమామ కన్నా నేను చక్కనిదానిరా
చక్కానిదాన్నిరా
సంపుజాని నాకు ఐన్న పరా లంపరా:
లలన—
మగడు ఊరలేడు మంచి మాటలాడరా
మురళీ పాట పాడరా
అగడు కాయాక అకులుపోక లంపరా.
లలన....
అత్తమామ గలాదాన్ని అరడోదురా.
అన్యాయమౌదురా
కత్తి పదునువంటి మగడు కలాదాన్నిరా
లలన...
చంచమామ (చముపతేను) వేతి
వెన్నెల
కాయసాగెరా నే తాళ లేనురా
చెంగల్వరాయ. కాట్పాడి చెన్న కేశవా
లలవ
నీ:కాయతాళ నేను నిల్వలేనురా
నిల్వంగ లేనురా:"

వగైరా యీలా పాటుకుంటో చెంగువదరు వందుకుని


"అదిగో చంద్రుండుదయంబాయెను
వదలలేక నీ. వలలో జిక్కితి.—"

మదానమదనా ధిమి మదనా....

యీ ఊపులో కోలాటం వేస్తూంటే అహో. చిన్నికృష్ణమ్మ అక్కడచిందేయకికచూసేనా భక్తిపారవశ్యం అంటే. అదీ: బ్రతుకంటే అప్పటివాళ్ళది:

(ముత్యం మాటఏమిటి? ఆపై బ్రతుకెలా టిది అంటారా? ఏముందీ అయేదే ఎవరో వెళుతూండగా వాళ్ళతోబాటు తీర్థాలుసేవించ బోయింది. కాశీగంగోత్రిదాకా సేవించుకుంది. మళ్ళీ తిరుగు మొగంలో మధురజేరుకుంది మరేమైందో? యింకేమౌతుంది: నిరంతర హరిబోల్ హరి:)

మరొక్కమాట: ముత్యం మా కారు మనిషికాదు. మానాడు లేదు: మాముత్తవ సర్వలక్ష్మమ్మగారనే సర్వజ్ఞురాలు తాను కన్నారాచూసింది విన్నాను.విన్న వైనం విన్న వించుకున్నాను.









Edited & Published by V. Leelavathy Raghaviah, at 1-8-519/11,
Chikkdadpally, Hyd 20 & Printed by P. ... at Raghava ...
Printers, 1-8-4/1/1, Chikkdadpalli, Hyd..



ఉషా కిరణ్ మూవీస్
JYOTI
SEPT'86
Regd No.
H/Sd 73
కారు దిద్దిన
కాపురం
రామోజీరావు • డి.వి.నరసరాజు
మయూరి